ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
విశాఖపట్నం : fb.com/vaartha
PUBLISHED FROM VISAKHAPATNAM , VIJAYAWADA, HYDERABAD, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
30-6-2023 శుక్రవారం సంపుటి : 29 సంచిక : 150, పేజీలు : 10+6 వెల : 6.50

రథయాత్ర ప్రమాదంపై మేజిస్టేరియల్ విచారణ 5లో

అమెరికా కాన్సులేట్ బయట కాల్పులు

కార్మిక భద్రతకు ప్రత్యేక చర్యలు

పరిశ్రమల్లో ప్రణాళికాయుత విధానాలు అమలు

ఎంఎస్‌ఎంఇలకు టెండరు సెట్ల ఫీజు, కనీస టర్నోవరు నిబంధనలనుండి మినహాయింపు: సిఎం జగన్

విజయవాడ, జూన్29,ప్రభాతవార్తప్రతినిధి: కార్మికులు ప్రయోజనాల కోసం ప్రభుత్వం పారిశ్రామిక భద్రతా విధానాన్ని ప్రణాళికగా యుతంగా అమలులోకి తీసుకుని వస్తోంది. పరిశ్రమల్లో పనిచేసే కార్మికులందరి పూర్తి భద్రత, భరోసా కచ్చితంగా కల్పించాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా ఈప్రభుత్వం కార్యచరణ చేపట్టింది. పరిశ్రమల్లో ప్రమాదాల నివారణకు చర్యలను ప్రభుత్వం చేపట్టింది. రాష్ట్రంలో విశాఖలో గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్ జరిగిన నేపథ్యంలో ఎపికి భారీగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రూ.లక్షల కోట్లకు మేర పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. ఈ క్రమంలోనే కొన్ని పెట్టుబడుల ఒప్పందాలుకార్యచరణలోకి వచ్చాయి. ఈ క్రమంలో పారిశ్రామిక భద్రతా విధానాలను ప్రభుత్వం అమలు చేస్తోంది.ప్రతి పరిశ్రమ పరిధిలో కార్మిక భద్రతా చర్యలపై దృష్టిపెట్టింది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు జారీ చేస్తున్న ఆదేశాల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాల్లోని పరిశ్రమలు,ఇండస్ట్రీయల్ పార్కులను వీటన్నింటిని సూచిస్తూ ఇండస్ట్రీయల్ అట్లాస్‌ను రూపొందించాలని నిర్ణయించారు.ఎలాంటి పరిశ్రమలు ఏయే ప్రాంతాల్లో ఉన్నాయన్నదానిపై ఈ అట్లాస్‌లో వివరాలు పొందుపర్చాలన్నారు.కేటగిరి ప్రకారం ఎక్కడ పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవాలన్న దానిపై ఈ అట్లాస్ ఉపకరించే విధంగా ఉండాలన్నారు.ఈ అట్లాస్‌రూపకల్పన వేగంగా అందుబాటులోకి రావాలన్నారు.

పరిశ్రమలు దాఖలు చేసే కాంప్లియన్స్ నివేదికలను ఏడాదికి రెండుసార్లు ఇచ్చేలా చూడాలన్నారు. వీటిపై ఎలాంటి చర్యలు తీసుకున్నామన్న అంశాన్ని సంబంధిత కంపెనీలు బోర్డులపై పెట్టాలన్నారు. కేవలం పరిశ్రమల్లోనే కాకుండా ఇండస్ట్రియల్ పార్కుల్లో కుడా నిబంధనలు అమలు చేయాల్సి వుందన్నారు.ఈ విషయంలో గతం నిర్వహించిన సమీక్షా సమావేశ అనంతరం పురోగతి నివేదికల రూపంలో ఉండాలన్నారు.ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా పర్యవేక్షణ యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పరిశ్రమలో ఎటువంటి దుర్ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశ్రామిక ప్రమాదాల నివారణకు ఒక పారిశ్రామిక భద్రత విధానం ఉండాలని ముఖ్యమంత్రి జగన్ వ్యాఖ్యానించారు.ఈ దిశలోనే గతంలో మనం తీసుకున్న నిర్ణయాలకు అనుగుణంగా సేఫ్టీపాలసీని తీసుకుని రావడం జరుగుతుందన్నారు. పరిశ్రమల భద్రత కోసం ప్రస్తుతమున్న రెగ్యులేటరీ వ్యవస్థలన్ని సెఫ్టీపాలసీ కిందకు తీసుకుని రావాలనే దిశలో ప్రభుత్వం అడుగులు మందుకు వేస్తుందన్నారు..ఏడాదికి రెండు సార్లు కాంప్లియన్స్ నివేదికలు,నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు అమలు చేయా ≫2

మోడీ కేబినెట్‌లో మార్పులు, చేర్పులు!

3న పూర్తి స్థాయి మంత్రివర్గ సమావేశం

ఎన్నికల వ్యూహంపై చర్చలు

సంస్థాగత ప్రక్షాళనకూ అవకాశం

న్యూఢిల్లీ,జూన్ 29: విదేశీ పర్యటన తర్వాత ఆర్థిక వ్యవహారాల కేబినెట్‌కమిటీ సమీక్షను నిర్వహించిన ప్రధానిమోడీ పూర్తిస్థాయికేబినెట్ సమావేశం నిర్వహించేందుకు సిద్ధం అవుతున్నారు. జులై 3వ తేదీ ఆయన మొత్తం కేబినెట్ సమావేశం నిర్వహిస్తున్నారు. ఢిల్లీలోని ప్రగతిమైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్‌లో ఈసమావేశం ఉంటుంది. ఈ ఏడాదివరిలో కొన్ని రాష్ట్రాలకు అసెంబ్లీ ఎన్నికలుండటం, వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలకు ఇప్పటికే ప్రణాళికలు వేస్తున్న నేపథ్యంలో ఇక కేవలం ఏడాది మాత్రమే గడువు ఉన్నందున కేబినెట్ విస్తరణ ఉంటుందన్న ప్రచారం జోరందుకుంది. ప్రగతిమైదాన్ కాంప్లెక్స్‌లోనే జి20 సదస్సును సెప్టెంబరులో నిర్వహించనున్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బిజెపి అధ్యక్షుడు జెపినడ్డా ఇతర కీలకపార్టీ నాయకులతో మోడీ ఇప్పటికే విస్తృత చర్చలుజరిపారు.

కీలక సమావేశంలో బిజెపి అధ్యక్షుడు నడ్డా పాల్గొనడంతోమంత్రివర్గంలో మార్పులు ఉంటాయన్న ప్రచారం జోరుగా సాగుతోంది. ≫2

సిమ్లా కాదు, బెంగళూరులో..

జులై 13న విపక్షాల రెండో సమావేశం

న్యూఢిల్లీ,జూన్ 29: నేషనలిస్టు కాంగ్రెస్‌పార్టీ చీఫ్ శరద్‌పవార్ విపక్ష కూటమి రెండో సమావేశం సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ప్రతిపాదించారు. బెంగళూరులో వచ్చేనెల 13వ తేదీజరుగుతుందని తెలిపారు. ఈనెల 23వ తేదీనే విపక్ష కూటమి సమావేశం పాట్నాలో జరిగింది. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గే ఆ సమావేశంలో స్వయంగా రెండో సమావేశం సిమ్లాలో జరుగుతుందని ప్రకటించారు. మొదటి సమావేశానికి మొత్తం 16 విపక్షపార్టీలు హాజరు అయ్యాయి. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో బిజెపిని కట్టడిచేయడం ఒక వ్యూహం కాగా, ఎన్‌డిఎను గద్దెదించాలన్న ఏకైక లక్ష్యంతో ఈపార్టీలు పనిచేస్తున్నాయి నాలుగు గంటలపాటు జరిగిన ఈ సమావేశం కాంగ్రెస్, ఆమ్ ఆద్మీపార్టీల మధ్య మాటల యుద్ధాన్ని పెంచింది. కేంద్ర ప్రభుత్వం తెచ్చిన ఆర్డినెన్స్‌ను వ్యతిరేకించని పక్షంలో తాము భవిష్యత్తు సమావేశాలకు రాబోమని, కాంగ్రెస్‌పార్టీ వైఖరిని తెలియజేయనిపక్షంలో తాము విపక్షానికి సహకరించలేమని కూడా స్పష్టంచేసింది. ఇటీవలే పవార్ మాట్లాడుతూ పాట్నా సమావేశంలోప్రధాని అభ్యర్థిపై ప్రస్తావనకు రాలేదని అన్నారు. కేవలం ద్రవ్యోల్బణం, నిరుద్యోగం వంటి వాటిపైనే చర్చించామని, ≫2

బహిరంగ చర్చకు రాగలరా?

99శాతం హామీలు నెరవేర్చామంటూ సిఎం చెప్పడం పచ్చి అబద్ధం

హామీలెన్ని? అమలుచేసినవెన్ని?: టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

గురువారం మీడియా సమావేశంలో అచ్చెన్నాయుడు

అమరావతి, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: పాదయాత్రలో ఊరువాడా తిరిగిన జగన్‌మోహన్ రెడ్డి 650కు పైగా హామీలిచ్చి వాటిలో 10శాతం కూడ అమలుచేయలేదని, తన మేనిఫెస్టో తనకు బైబిల్ అన్న జగన్‌రెడ్డి దానిలో 25శాతం హామీలు కూడ నెరవేర్చలేదని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు. 99 శాతం హామీలు అమలు చేశామంటున్న జగన్, టిడిపి, ప్రజల ముందు ఉంచి వాస్తవాలపై బహిరంగ చర్చకు రాగలరా ? అంటూ ఆయన ప్రశ్నించారు. గురువారం మంగళగిరిలోని టిడిపి జాతీయ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు అచ్చెన్నాయుడు నేతలతో కలిసి 'ప్రకాశించని నవరత్నాలు-జగన్‌రెడ్డి మోసపులీలలు' పేరుతో ఉన్న పత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. 99శాతం హామీలు అమలు చేశానని సిఎం, మంత్రులు, వైఎస్సార్సీ మ్మెల్యేలు చెప్పటం పచ్చి అబద్ధమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలెన్ని, అమలు చేసినవి ఎన్ని అనే దానిపైసిఎం బహిరంగ చర్చకు రాగలరా అని సవాల్ విసిరారు. సమయం, స్థలం చెబితే ప్రజలసమక్షంలోనే జగన్‌రెడ్డి బాగోతాన్ని ఎండగడతామని అన్నారు.

జగన్‌మోహన్‌రెడ్డి 2019 ఎన్నికలకు ముందు పాదయాత్ర పేరుతో జనంలోకి వెళ్లి తిరిగి, అందరికీ అడ్డగోలుగా హామీలిచ్చారని అన్నారు. స్వతంత్ర భారతదేశంలో ప్రజల్ని మోసగించటంలో జగన్ రెడ్డిని మించిన ఘనుడు మరొకరు లేదరన్నారు. పాదయాత్రలో ప్రజలకు 650 హామీలిచ్చారని, చివరకు ఎన్నికలు దగ్గరపడ్డాక వాటన్నింటినీ కుదించి, ప్రజలను మైమరపింపజేస్తూ మేనిఫెస్టో రూపొందించారన్నారు. సిఎం అయ్యాక దాన్ని మరింత కుదించి నవరత్నాలు అనే పేరుపెట్టారని, వైఎస్సార్సీ మేనిఫెస్టో తనకు బైబిల్‌తో సమానమని దాన్ని తూచాతప్పకుండా అమలుచేస్తానని ప్రజల్ని నమ్మించారన్నారు. ఆ బైబిల్‌లో జగన్ ప్రధానంగా 9 హామీలిచ్చి, 40అంశాలను పొందుపరిచారని, వాటిలోఈ నాలుగేళ్లలో నెరవేర్చింది ఒకే ఒక్క హామీ అన్నారు. అదేంటంటే.. సామాజిక పింఛన్లు పొందే వృద్ధులవయోపరిమితి తగ్గించటం అన్నారు. గతంలో 65 ఏళ్లుగా ఉన్న వయోపరిమితిని 60 ఏళ్లకు తగ్గించారన్నారు. అది తప్ప జగన్ అంతకు ముందు ప్రజలకు చెప్పిన వాటిలో ఒక్కటీ అమలు చేయలేదన్నారు.

మొత్తంగా చూస్తే రాష్ట్రమంతా తిరిగి ప్రజలకు ఇచ్చిన 650 కి పైగా హామీల్లో, సిఎం అయ్యాక అమలు చేసింది కేవలం 10శాతం మాత్రమే అన్నారు. మేనిఫెస్టోలో కేవలం 25శాతం హామీలు మాత్రమే నెరవేర్చారని దుయ్యబట్టారు. ఎన్నికలకు ముందు టిడిపి ప్రభుత్వం రైతులకు రుణమాఫీ చేసినా, అన్నదాత సుఖీభవ పథకంతో రైతులను ఆదుకున్నా, జగన్ చెప్పిన మాయమాటల్ని ప్రజలు నమ్మారన్నారు.. వైఎస్సార్సీ అధికారంలోకి వచ్చాన ఆయన సిఎంగా ప్రమాణస్వీకారం చేసిన వెంటనే జగన్ ప్రతిరైతుకి ఏటా పెట్టుబడిసాయం కింద రూ.13,500 ఇస్తానని చెప్పారని, కానీ నాలుగేళ్లుగా రాష్ట్రంలోని రైతుల సంఖ్యను కుదించటంతో పాటు వారికి ఇస్తానన్న ≫2

331 స్పెషలిస్టు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

వాక్-ఇన్ ఇంటర్వ్యూ ద్వారా భర్తీ

శాశ్వత, ఒప్పంద విధానంలో నియామకాలు

విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి: ఏపీ వైద్యఆరోగ్యశాఖా పరిధిలో పలు వైద్యుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది.ఇందులో భాగంగా శాఖ పరిధిలోకి రానున్న ఎపి వైద్య విధాన పరిషత్ ఆస్పత్రుల్లో 331 స్పెషలిస్టు డాక్టర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్‌ను ఇచ్చింది.14 స్పెషాలిటీ విభాగాల్లో నియామకానికి జూలై 5,7,10 తేదిల్లో వాక్ ఇన్ ఇంటర్వ్యూ విధానంలో వైద్యుల పోస్టులను భర్తీ చేస్తుంది.అర్హులైన వైద్యులు విజయవాడవ, గొల్లపూడిలోని ఏపీఇవీవీపీ కమిషన్ కార్యాలయంలో హాజరు కావాలని నోటిఫికేషన్‌లో వైద్య ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది.

శాశ్వత,ఒప్పంద విధానంలో గిరిజన, గ్రామీణ ఆస్పత్రుల్లో ఈ నియామకాలు చేపట్టనున్నట్లు నోటిఫికేషన్‌లో వెల్లడించారు.కాంట్రాక్ట్ పోస్టుల భర్తీకి స్థానికత, రోస్టర్ విధానంలో ప్రభుత్వం సడలింపును ఇచ్చింది.ఈ ఏడాది జూన్1వ తేది నాటికి 70 ఏళ్లు పైబడని రిటైర్డ్ వైద్యులు అర్హులని తెలిపారు.5వ తేది జనరల్ మెడిసిన్, జనరల్ సర్జన్, డెర్మటాలాజీ, మైక్రోబయాలజీ, ఫోరెన్సిక్ మెడిసిన్ స్పెషాలిటీల్లో, 7వ తేది గైనకాలాజీ, ఆనస్తీషియా, ఈఎన్‌టీ,పాథాలజీ, 10వ తేది పీడియాట్రిక్స్, ఆర్థోపెడిక్స్, ఆప్తమాలాజీ, రేడియాలజీ, సైక్రియయాట్రి స్పెషాలటీల్లో ఇంటర్వ్యూ నిర్వహిస్తామని వివరించారు.ఈ నోటిఫికేష్‌ను సంబంధించి పూర్తి వివరాల కోసం అభ్యర్థులు హెచ్ఎంఎఫ్‌డబ్ల్యు.ఎపీ.జీవోవి.ఐఎన్‌లో సైట్‌లో చూడాలని సూచించారు. ఇతర వివరాలకు 0630113872కు ఫోన్ నెంబరులోగాని సంప్రదించవచ్చును.

ప్రభుత్వాస్పత్రుల్లో ఒక్క పోస్టుకుడా ఖాళీగా ఉండకుండా చూడాలనే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ఇప్పటికే 48 వేలకుపైగా పోస్టులను భర్తీ చేసింది. ఏపీవీవీపీ పరిధిలోని గిరిజన, గ్రామీణ ఆస్పత్రుల్లో స్పెషలిస్టు వైద్యులను పూర్తి స్థాయిలో అందుబాటులో ఉంచడానికి ఇప్పటికే పలు మార్లు వాక్-ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించారు.వివిధ కారణాలతో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి మరో సారి ఇంటర్వ్యూ నిర్వహించనున్నారు.

మణిపుర్‌లో రాహుల్ కాన్వాయ్ అడ్డగింత

ఇంఫాల్, జూన్ 29: జాతుల మధ్యవైరంతో ఉద్రిక్తంగామారిన ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ పర్యటిస్తున్నారు. గురువారం రాష్ట్రానికి చేరుకున్న ఆయన, ఆ వెంటనే ఘర్షణలకు కేంద్ర బిందువైన చుర్‌చాంద్‌పుర్ జిల్లాకు బయలుదేరారు. అయితే రాహుల్ అక్కడికి వెళ్లకుండా పోలీసులు అడ్డుకున్నారు. మార్గం మధ్యలోనే ఆయన కాన్వాయ్‌ను నిలిపివేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా రాహుల్, గురువారం మణిపుర్ చేరుకున్నారు. పార్టీ వర్గాలు తెలిపిన షెడ్యూల్ ప్రకారం, ఆయన చురాచాంద్‌పుర్ శిబిరాల్లో తలదాచుకుంటున్న ప్రజలతో మాట్లాడతారు. శుక్రవారం రాజధాని నగరం ఇంఫాల్‌లోని శిబిరాల్లో ఉన్న ప్రజలను పరామర్శించనున్నారు. అలాగే అక్కడి పౌర సమాజం నేతలతో మాట్లాడనున్నారు. మైతేయ్- కుకీ జాతుల మధ్య విభేదాలే మణిపుర్‌లో ప్రస్తుత పరిస్థితికి కారణంగా నిలిచింది. మైతేయ్‌లకు ఎస్టీహోదాను వ్యతిరేకిస్తూ మే 3న నిర్వహించిన 'గిరిజన సంఘీభావ ర్యాలీ' తీవ్ర ఘర్షణకు దారితీసింది. అప్పటి నుంచి హింసాత్మక ఘటనలు కొనసాగుతూనే ఉన్నాయి. వీటి వల్ల 100 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు. 300 శిబిరాల్లో 50వేల మంది ఆశ్రయం పొందుతున్నారు. మణిపుర్‌లోని పరిస్థితులపై కేంద్రం, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిజెపిపై కాంగ్రెస్ విమర్శలు గుప్పిస్తోంది. దాదాపు రెండు నెలలుగా మండుతోన్న మణిపుర్‌లో శాంతి స్థాపన దిశగా ప్రయత్నం చేయాల్సిన అవసరాన్ని గుర్తుచేస్తోం ≫2



కిడ్నాప్ అయిన బాలునితో సిపి క్రాంతి రాణాటాటా, ఎసిపి హనుమంతరావు

బాలుని కిడ్నాప్ కేసు గంటల్లోనే పరిష్కారం

నిందితుల అరెస్ట్

విజయవాడ క్రైం,జూన్ 29,ప్రభాతవార్త: భవానీపురంలో కిడ్నాప్ అయిన బాలుని కేసును గంటల వ్యవధిలో పశ్చిమ మండల ఎసిపి హనుమంతరావు పర్యవేక్షణలో ఛేదించారు. ఈ సందర్భంగా నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేసుకు సంబంధించిన వివరాలను తెలిపారు. భవానీపురానికి చెందిన ఓ మహిళ భవానీపురం పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఉదయం నలుగురు వ్యక్తులు వచ్చి తన భర్త గురించి విచారించి లేదని తెలుసుకొని వెళ్లిపోయారని, కొద్దిసేపటికే బయట ఆడుకుంటున్న తన కుమారుడు కనిపించలేదని, చుట్టుపక్కల వెతికినా ఆచూకీ తెలియకపోవడంతో భర్తకు ఫోన్‌చేసి తెలిపిందని పేర్కొన్నారు. కొద్దిసేపటి తర్వాత ఆమె భర్త ఆమెకు ఫోన్ చేసి దేవేంద్ర అనే వ్యక్తి అతనితో పాటు వచ్చిన వారు చుట్టుపక్కల ఉన్నారేమో చూడమని తెలుపగా,ఆమె చూసి లేరని చెప్పిందని, దేవేంద్ర సదరు బాలుని కిడ్నాప్ చేసి రూ.50 లక్షలు డిమాండ్ చేసాడని, లేకపోతే చంపేస్తామని బెదిరించారని ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కిడ్నాప్ కేసును నమోదు చేశారు. నగర పోలీస్ కమీషనర్ క్రాంతి రాణా టాటా ఆదేశాల మేరకు డిసిపి విశాల్ గున్ని సూచనలతో ఏసిపి హనుమతరావు పర్యవేక్షణలో భవానీపురం సిఐ అబ్దుల్ సలాం ≫2

ఆస్కార్ 'జ్యూరీ'లో రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి

రామ్‌చరణ్

ఎన్టీఆర్

ఎంఎం కీరవాణి

చంద్రబోస్

టాలీవుడ్ ప్రముఖులకు అరుదైన గౌరవం

గుంటూరు, జూన్ 29, ప్రభాతవార్త ప్రతినిధి: తెలుగోడి సత్తా ఏంటో ప్రపంచానికి చాటిన అరుదైన చిత్రంగా 'ఆర్‌ఆర్‌ఆర్' నిలిచిన సంగతి తెలిసిందే.. ఈచిత్రం ప్రపంచ సినీయవనికపై చెరగని ముద్రవేసింది.. ప్రఖ్యాత హాలీవుడ్ దిగ్గజాల్లో కూడ ఈచిత్రం చర్చనీయాంశమైంది. ఈచిత్రం ఆస్కార్ అవార్డులను కూడ దక్కించుకుంది. తాజా విశేషం ఏంటంటే.. ఈచిత్రానికి పనిచేసిన ఆర్టిస్టులు, సాంకేతిక నిపుణులకు అరుదైన గౌరవం లభించింది. అకాడమీ ఆప్ మోషన్ పిక్చర్స్ ఆర్ట్స్ అండ్ సైన్సెస్-2023లో సంస్థలో చేరటానికి 398మంది ప్రముఖ కళాకారులు, ఎగ్జిక్యూటివ్‌లకు ఆహ్వానాలను పంపగా, ఆర్టిస్టుల నుంచి రామ్‌చరణ్, ఎన్టీఆర్ సహా సాంకేతిక నిపుణుల్లో సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి, లిరిసిస్ట్ చంద్రబోస్, సినిమాటోగ్రాఫర్ సెంథిల్‌కుమార్‌లకు ఈ జాబితాలో స్థానం లభించింది. అకాడమీ సంస్థలో సభ్యత్వం ఎంపిక వృత్తిపరమైన అర్హతలపై ఆధారపడి ఉంటుంది. అకాడెమీ ప్రతినిధులుగా ఎంపిక కావటం అనేది 'ఆస్కార్' ను గెలుచుకోవటం కంటే ఎంతోగొప్పదిగా భావిస్తారు. ఈ జాబితాలో మన తెలుగు వారికి సముచితస్థానం లభించింది.

ఇదిలా ఉంటే కొత్తగా సభ్యత్వం పొందిన దర్శకుల జాబితాలో ఆర్‌ఆర్‌ఆర్ దర్శకుడు రాజమౌళి పేరు లేకపోవటం ఒకింత నిరాశకు గురిచేసింది. అయితే ఈజాబితాలో సూపర్ మోస్ట్ సీనియర్ దర్శకుడ మణిరత్నం పేరు సుస్థిరంగా కన్పించింది. ఈ కళాకారులు, సాంకేతిక నిపుణులను మా సభ్యత్వంలోకి స్వాగతిస్తున్నందుకు అకాడెమీ గర్విస్తోందని, వారు సినిమా విభాగాల్లో అసాధారణమైన ప్రతిభకు ప్రాతినిధ్యం వహిస్తున్నారని అకాడెమీ ≫2

టైటాన్ శకలాల్లో మానవ అవశేషాలు 5లో

30-06Pg2exHMNWJQE:Layout 1 6/30/23 12:09 AM Page 1

మహారాష్ట్రలో ప్రజలు ఆషాఢ ఉత్సవాలను జరుపుకుంటున్న దృశ్యం

మార్పులు, చేర్పులు!

అలాగే పార్టీపరంగా కూడా ఉన్నత శ్రేణిలో కీలక మార్పులురావచ్చని అంచనా. 2024లో లోక్‌సభ ఎన్నికలు, ఈ ఏడాది చివరిలో కొన్ని రాష్ట్రాలకు ఎన్నికలు జరగనున్న నేపథ్యంలోకేబినెట్ విస్తరణ అంశం తెరపైకి వచ్చింది. రాజస్థాన్, ఛత్తీస్‌ఘర్, మధ్యప్రదేశ్, తెలంగాణ, మీజోరమ్‌లలో ఈ ఏడాదిచివరిలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. గడచిన కొన్ని రోజులుగా హోంమంత్రి అమిత్‌షా, జెపినడ్డా, బిజెపి జాతీయ కార్యదర్శి అంతర్గత వ్యవహారాలుచూస్తున్న బిఎల్‌సంతోష్‌లు అనేక విడతలుగా చర్చలుజరిపారు. సంస్థాగతంగాను, రాజకీయంగాను పలు అంశాలు వీరి చర్చల్లో భాగం అయ్యాయి. మరోవైపు పార్లమెంటు వర్షాకాల సమావేశాలు జూలై మూడో వారంలో జరుగుతున్నందున ఈలోపు పూర్తిస్థాయి కేబినెట్ సమావేశం నిర్వహణకు నిర్ణయంచడంపై కచ్చితంగా మంత్రివర్గంలో మార్పులు,చేర్పులు ఉంటాయన్న సమాచారంతో ప్రస్తుత కేబినెట్ సభ్యులు మల్లగుల్లాలుపడుతున్నారు. గడచిన రెండేళ్లుగా మోడీ మంత్రివర్గంలో ఎలాంటి మార్పులు, చేర్పులు జరగలేదు. అయితే ఈ ఏడాదిమేనెలలోనే ప్రధానిమోడీ ప్రభుత్వం కిరెన్‌రిజిజును న్యాయశాఖమంత్రిగా తొలగించి ఆయన స్థానంలో అర్జున్‌రామ్ మేఘవాల్‌ను నియమించింది. 2021 జూలైలో భారీ విస్తరణ కొనసాగించారు. 12 మంత్రులను తొలగించిన మోడీ 17 మంది కొత్త మంత్రులను ఎంపికచేసారు. గత ప్రక్షాళనలో మంత్రులు రవిశంకర్‌ప్రసాద్, హర్షవర్ధన్, ప్రకాష్ జవ్‌డేకర్, రమేష్‌పోఖ్రియాల్ నిశాంక్, సంతోష్ గ్యాంగ్‌వార్ వంటివారిని కేబినెట్‌నుంచి తొలగించారు. ఇక కొత్తవారయిన జోయతిరాద్య సింధియా, నారాయణ రాణే, శరబానందసోనోవాల్, అశ్వినివైష్ణవ్‌లు కేబినెట్‌లోకి వచ్చారు. ఈనేపథ్యంలో రెండేళ్లుగా మళ్లీ విస్తరణ జోలికి వెళ్లని మోడీ రానున్న ఎన్నికల కోసం అయినా మంత్రివర్గ ప్రక్షాళనకు పూనుకుంటారని ఆశావహుల్లో కొంతమేర ఆశలు చిగురించాయి.

కార్మిక భద్రతకు ప్రత్యేక చర్యలు

లని సిఎం జగన్మోహనరెడ్డి ఆదేశించారు.ఫ్యాక్టరీలపై బలమైన పర్యవేక్షణ యంత్రాంగం,థర్డ్ పార్టీ తనిఖీలు జరగాలన్నారు. పరిశ్రమల భద్రత,పర్యావరణ పరిరక్షణకు అమలు చేస్తున్న నిబంధనల పరిశీలనకు జిల్లా స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలిపారు.అందుకు సంబంధించి ఉత్తర్వులను జారీ చేసినట్లు అధికారులు సీఎం జగన్‌కు వివరించారు. జిల్లా స్థాయి కమిటీలు ఆయా పరిశ్రమలన్నింటిని మూడు నెలలలోపు తనిఖీ చేసి,నివేదికలను సమర్పించాల్సి ఉంటుంది. ప్రమాదకర పరిశ్రమలు,ఖనిజాలు,రసాయనాల నిల్వచేసి,తయారు చేసేవి,రక్షణరంగానికి అవసరమైన పేలుడు పదార్థాల నిల్వ,తయారీ కర్మాగారాలు, ప్రమాదాలు జరగడానికి ఆస్కారమున్న రెడ్ కేటగిరిలో ఉండే పరిశ్రమలపై ఖచ్చితంగా జిల్లా స్థాయి కమిటీలు పర్యవేక్షణ నిర్వహించాల్సి ఉంటుంది.అందుకు అనుగుణంగా నివేదికను రూపొందించి అందజేయాల్సి వుంటుంది.ఈ కమిటీల్లో చైర్మన్‌గా జిల్లాజాయింట్ కలెక్టరు, ఇన్‌స్పెక్టరు ఆఫ్ ఫ్యాక్టరీస్,ఇన్‌స్పెక్టరు ఆఫ్ బాయిలర్స్,కాలుష్య నియంత్రణ మండలి ప్రాంతీయ అధికారి, డిప్యూటి ఎలక్ట్రికల్ ఇన్‌స్పెక్టరు, జిల్లా అగ్నిమాపకశాఖ అధికారి, జిల్లా పరిశ్రమలశాఖ అధికారులుంటారు. కమిటీల విధివిధానాలపై ఇప్పటికే అధికారులు రూపొందించిన నివేదికలపై. ముఖ్యమంత్రి జగన్ తాజా అంశాలపై అధికారులను ఆరా తీసారు. ఈ కమిటీలు గుర్తించిన లోపాలను సరిచేసి, అందుకు సంబంధించిన నివేదికను నిర్దేశిత నమూనాలో 30రోజులలోపు పరిశ్రమల నిర్వాహకులకు అందించాలన్నారు.ఈ కమిటీల నివేదికలను ఖచ్చితంగా ఆయా కంపెనీలు,ఫ్యాక్టరీలు అమలు చేసి తీరాల్సి వుంటుందని ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశించారు.అభివృద్ధి చెందిన పాశ్చాత్యదేశాల్లో కాంప్లియన్స్ నివేదికలు ఇవ్వకపోతే భారీ జరిమానాలు విధిస్తారన్నారు.ఇటు వంటి విధానం మనం తీసుకునే భద్రతా చర్యల్లో ఇది అంతర్భాగం కావాలన్నారు.పారిశ్రామిక ప్రమాదాలు బాధ్యులైన వారి పట్ల అత్యంత కఠినంగా వ్యవహరించాలన్నారు. ఎవరైనా ప్రమాదాల్లో మరణిస్తే రూ.50లక్షలు ఇచ్చే విధంగా పారిశ్రామిక భద్రతా చట్టంలో అంతర్భాగంగా రావాలన్నారు.ప్రమాదకర పరిశ్రమల పరిశీలనకు కమిటీలుఏర్పాటు చేయాలనే ముఖ్యమంత్రి జగన్ అధికారులకు మార్గదర్శకాలను జారీ చేసారు. పరిశ్రమలో చోటు చేసుకుంటున్న ప్రమాదాల విషయంలో అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్రమాదాలకు కారణాలను అన్వేషించాలన్నారు.ఇదే సందర్భంలో విశాఖపట్నంలోని బ్రాండిక్స్‌కు పునాది వేసి సుమారు 30వేల కుటుంబాలకు శాశ్వత ఉపాధి కల్పించడం గర్వించదగ్గ విషయమన్నారు.అక్కడ మహిళాసాధికారితకు పెద్దపీట వేసేలా ఎక్కువశాతం మహిళామణులే కుటుంబాలను ముందుండి నడిపిస్తుండడం మరో చెప్పుకోదగ్గ విషయని పేర్కొన్నారు.వస్త్ర తయారీ పరిశ్రమలకు నెలవైన ఎపిలో 'టోరె' సహా ఎనో పరిశ్రమలు సాక్ష్యాలుగా నిలిచాయని తెలిపారు. వస్త్ర పరిశ్రమ ప్రగతిలో మరింతగా రాణించేందుకు అన్వేషించాల్సిన మార్గాలపై, వనరులను ఉపయోగించుకుని కొరతలు, వలసలను తగ్గించి ఉపాధి అవకాశాలను కల్పించడం, ఎపిని చేనేత రంగంలో మరింతగా రాణించడం కోసం అధ్యయనం చేసి ప్రక్షాళన చేయనున్నామన్నారు.రాష్ట్రంలోని ఉత్పత్తులైన నూలును ఫ్యాబ్రిక్‌గా మార్చడం, గార్మెంట్స్, గ్లోబల్ టెక్స్‌టైల్ రంగంలో గమ్యస్థానం మార్చడంపై ప్రత్యేక చర్యలు తీసుకోనున్నారు. వస్త్రాల తయారీలో సాంకేతికపరిజ్ఞానం, పరిశోధనాసంస్థలను, శిక్షణతోపాటు పరిశ్రమలతో సమన్వయం చేసుకోవడానికి తగిన ఆర్థిక, మౌలిక సదుపాయాలు, ఇతర ప్రోత్సాహక విధానాలతో కేంద్రప్రభుత్వ పథకాల ద్వారా అభివృద్ధి చేయనున్నారు. వస్త్ర తయారీరంగంలో ఆంధ్రప్రదేశ్‌ను ప్రత్యేకంగా నిలిపేలా మౌలిక సదుపాయాలు అందజేయడంతోపాటు టెక్స్‌టైల్ పార్కుల ఏర్పాటుకు ముందుకు వచ్చేవారికి 50% రాయితీ అందించనున్నారు. దిగుమతి, ఎగుమతులతో సహా పోర్టులకు సమీపంలో కారిడార్‌ల ద్వారా రవాణా సంబంధిత అంశాలను అనుసంధానం చేసి సహకరించనున్నారు. సహజ వనరులను వినియోగించుకుంటూ ఎటువంటి సవాళ్లనైనా స్వీకరించడానికి ప్రభుత్వం సన్నద్ధమై ఉంది.

హర్యానాలోని గురుగ్రామ్‌లో కుండపోత వర్షాలకు రోడ్లపై భారీగా వరదనీరు ప్రవహిస్తున్న దృశ్యం

గంటల్లోనే పరిష్కారం

తన సిబ్బందితో కలిసి నాలుగు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి చుట్టుపక్కల జిల్లాల్లోని పోలీసులకు సమాచారం అందించారని,సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించిన అనుమానితుల కదలికలపై పూర్తి నిఘాను ఏర్పాటు చేశారని తెలిపారు. దర్యాప్తులో భాగంగా కృష్ణాజిల్లా,గూడూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని తుమ్మలపాలెం వద్ద అనుమానితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని వారినుండి బాలుడిని క్షేమంగా రక్షించినట్లు తెలిపారు. తెలంగాణా రాష్ట్రం, హైదరాబాద్, దుర్గానగర్‌కు చెందిన లింగం దేవేందర్,పామర్రు మండలం గూడూరుకు చెందిన ఊస సుభాషిణి, తూలిమెల్ల మంగారాణిలను అదుపులోకి తీసుకున్నామని వెల్లడించారు. దర్యాప్తులో లింగం దేవేందర్ అలియాస్ దేవేంద్ర హైదరాబాద్‌లో 2012 బ్యాచ్‌లో హోంగార్డుగా నియామకమయ్యాడు. 2022లో ఇతనిపై గోల్కొండ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒక రియల్ ఎస్టేట్ వ్యాపారి కిడ్నాప్ కేసులో అరెస్ట్ కాబడి జైలుకు వెళ్లాడు. ఈ క్రమంలో ఇతనిని హోంగార్డు విధుల నుండి తప్పించారు. గోపీకృష్ణ,లింగం దేవేందర్‌ల మధ్య ఉన్న ఆర్థిక లావాదేవీల నేపథ్యంలో గోపీకృష్ణను ఎలాగైనా పట్టుకుని డబ్బులు వసూలు చేయాలని లింగం దేవేందర్, వనంబత్తిన బుజ్జిపాబు,ఊస సుభాషిణి, తూలిమెల్ల మంగారాణిలు కలుసుకొని తొలుత ఒక ప్రణాళిక వేసుకొని విజయవాడలోని గోపీకృష్ణ ఇంటికి వచ్చారు. గోపీకృష్ణ ఇంటిలో లేకపోవడంతో అతని భార్యను వివరాలడిగి తెలుసుకొని,ముందుగా వేసుకున్న ప్రణాళిక ప్రకారం ఇంటి బయట ఆడుకుంటున్న గోపీకృష్ణ కుమారుడిని కిడ్నాప్ చేసి తుమ్మలపాలెంకు తీసుకొని వెళ్లిపోయారు. రూ.50 లక్షల డబ్బులివ్వకపోతే గోపీకృష్ణను చంపేస్తామని ఫోన్‌చేసి బెదిరించారు. పోలీసులకు,ప్రత్యేక బృందాలకు వచ్చిన సమాచారం మేరకు కేవలం గంటల వ్యవధి లోనే 28 రాత్రి సమయంలో గూడూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని తుమ్మలపాలెం వద్ద అనుమానితులను గుర్తించి వారిని అదుపులోకి తీసుకొని బాలుడిని క్షేమంగా తల్లిదండ్రులకు అప్పగించినట్లు వెల్లడించారు. గంటల వ్యవధిలో నిందితులను పట్టుకొని బాలుడిని రక్షించడంలో కీలక పాత్ర పోషించిన ప్రత్యేక బృందాలను ఈ సందర్భంగా సిపి క్రాంతి రాణా టాటా అభినందించారు. బాధిత కుటుంబం సిపి క్రాంతి రాణా టాటాను కలిసి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు.

కాన్వాయ్ అడ్డగింత

దని అభిప్రాయపడింది. అలాగే ప్రధాని మోడీ మౌనాన్ని ప్రశ్నిస్తోందని ఆ పార్టీ పేర్కొంది. రాహుల్ యాత్రపై పోలీసులు స్పందించారు. భద్రతా కారణాలతో ఇంఫాల్‌కు 20 కిలోమీటర్ల దూరంలో బిష్ణుపుర్ వద్ద కాంగ్రెస్ నేత కాన్వాయ్‌ను నిలిపివేశామని చెప్పారు. చురాచాంద్‌పుర్‌కు రోడ్డు మార్గంలో కాకుండా హెలికాప్టర్‌లో వెళ్లాలని సూచించామన్నారు. హింసాత్మక ఘటనలు పునరావృతమవుతాయని మేం ఆందోళన చెందాం. ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా, ఆయన కాన్వాయ్‌ను భిష్ణుపుర్‌లో ఆపివేయాలని కోరాం' అని వెల్లడించారు.

బెంగళూరులో..

మతపరమైన హింసను సమిష్టిగా కట్టడిచేయాలని, అలాంటి కుట్రలను భగ్నంచేయాలని నిర్ణయించినట్లు సమావేశం తర్వాత పవార్ పేర్కొన్నారు. రాష్ట్రాలవారీ వ్యూహంతోపాటు జాతీయ ఎన్నికలకు ఉమ్మడి వ్యూహంపైనా చర్చించినట్లు తెలిపారు. అయితే ఇపుడు హటాత్తుగా సిమ్లాలో కాకుండా బెంగళూరులో ఏర్పాటుచేయాలని ఎన్‌సిపి అధినేత పవార్ సూచించడంతో ఇపుడు విపక్ష కూటమి రెండోభేటీ హిమాచల్‌ప్రదేశ్‌నుంచి కర్ణాటకకు మారింది.

తెలంగాణలో 4,01,405 ఎకరాల పోడుకు పట్టాలు సిద్ధం

నేడు అసిఫాబాద్‌లో ముఖ్యమంత్రి కెసిఆర్‌చే పారంభం

హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త: తెలంగాణ వ్యాప్తంగా గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాల పంపిణీకి సిద్ధమయ్యాయి. ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు చేతుల మీదుగా శుక్రవారం ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని 2,845 గ్రామాలు, తండాలు, గూడేల పరిధిలో ఆదివాసీ, గిరిజనుల ఆధ్వర్యంలో ఉన్న 4,01,405 ఎకరాల పోడు భూములకు అధికారులు పట్టాలను సిద్ధం చేశారు. వీటి ద్వారా 1,50.224 మంది గిరిజనులకు మేలు చేకూరనుంది. రాష్ట్రంలోనే అత్యధికంగా కొత్తగూడెం జిల్లాలో 1.50 లక్షల ఎకరాలకు పోడు పట్టాలు అందనున్నాయి. కాగా ఈ నెల 24వ తేదీ నుండి 30వ తేదీ వరకూ రాష్ట్రంలో గిరిజనులకు పోడు పట్టాల పంపిణీ చేయాలని మంత్రివర్గ సమావేశంలో నిర్ణయించారు. అయితే సాధారణ ఎన్నికల సన్నాహకాలను సమీక్షించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం హైదరాబాద్ రావడం, అన్ని జిల్లాల కలెక్టర్ల, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లతో సమావేశాలు నిర్వహించడంతో ఈ నెల 30వ తేదీకి వాయిదా పడింది.

ఆసిఫాబాద్‌లో పోడు భూములకు పట్టాల పంపిణీ ప్రారంభించడానికి ముందు సమీకృత జిల్లా కలెక్టర్ కార్యాలయం, జిల్లా పోలీస్ కార్యాలయం, బిఆర్‌ఎస్ జిల్లా పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం చేయనున్నారు. కోమురం భీమ్ ,కొట్నాక భీంరావ్ విగ్రహాల ఆవిష్కరణ చేయనున్నారు. తర్వాత జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పాల్గొంటారు.

తమిళనాడు కేబినెట్‌నుంచి బాలాజీ డిస్మిస్

గవర్నర్ విచక్షణాధికారాలతో తొలగింపు

చెన్నై,జూన్ 29: మనీలాండరింగ్ ఆరోపణలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు అరెస్టుచేసిన తమిళనాడు అబ్కారీ, విద్యుత్‌శాఖలమంత్రి సెంథిల్ బాలాజీని తమిళనాడు గవర్నర్ ఆర్‌ఎస్ రవి డిస్మిస్‌చేసారు. ఈమేరకు గురువారం గవర్నర్ కార్యాలయం ప్రకటన విడుదలచేసింది. మంత్రివర్గం నుంచి గవర్నర్ తనకున్న విశేషాధికారాలను ఉపయోగించి సెంథిల్ బాలాజీని తొలగించారు. బాలాజీని మండలిలో కొనసాగిస్తే చట్ట విరుద్ధం అవుతుందని, సహేతుకమైన విచారణకు ఆటంకం కూడా కలుగుతుందని గవర్నర్ అభిప్రాయపడ్డారు. అలాగే రాజ్యాంగం ఉల్లంఘించినట్లవుతుందని కూడా ఆయన చెప్పారు. ఇదిలా ఉంటే ఒక రాష్ట్ర కేబినెట్‌మంత్రిని డిస్మిస్‌చేసే అధికారాలు గవర్నర్‌కు లేవని తమిళనాడు సిఎం ఎంకెస్టాలిన్ పేర్కొన్నారు. బాలాజీని డిస్మిస్‌చేయడంపై న్యాయపరంగాపోరాటంచేస్తామని తమిళనాడు సిఎం వెల్లడించారు. తమిళనాడు కేబినెట్‌లోమంత్రిగా బాలాజీ కొనసాగుతున్నా ఆయనకు ఎలాంటి శాఖలు కేటాయించలేదు. ఆయన శాఖలను ఇద్దరు సీనియర్‌మంత్రులకు కేటాయించారు.

బహిరంగ చర్చకు రాగలరా?

సాయాన్ని రూ.7,500లకే పరిమితం చేశాన్నారు. జగన్ మాటలు నమ్మిమోసపోయి రైతులకు చివరకు చావులే దిక్కయ్యాయని అన్నారు. రైతు ఆత్మహత్యల్లో రాష్ట్రం దేశంలోనే 2వస్థానంలో నిలిచిందంటే అందుకు కారణం జగన్ నిర్వాహకమే అన్నారు. పంటల బీమా కింద రైతులకు చెల్లించాల్సిన వాటాను కూడ తమ ప్రభుత్వమే చెల్లిస్తుందనిచెప్పి, వారిని నమ్మించి, చివరకు వారి వాటా, ప్రభుత్వ వాటా ఏదీ కట్టకుండా రైతులను నట్టేటముంచారన్నారు.

పేదల వైద్యంలోనూ మోసమేనా?

అన్ని జబ్బులకు ఆరోగ్యశ్రీ వర్తింపజేస్తామని చెప్పిన జగన్, ఆ ప్రకారం రూ.1000 దాటిన అన్ని వైద్యసేవలు ఆరోగ్యశ్రీ పరిధిలోకి వస్తాయి, కార్పొరేట్ ఆసుపత్రుల్లో పేదలకు నాణ్యమైన ఉచిత వైద్యసేవలు అందుతాయని ఊదరగొట్టారని, 4 ఏళ్లుగా రాష్ట్రంలో ఎక్కడైనా పేదలకు సరైన వైద్యం అందుతోందా? జగన్ చెప్పిన ఆరోగ్యశ్రీ పేదలు అనారోగ్యశ్రీగా మారి పూర్తిగా అటకెక్కిందన్నారు. వైఎస్సార్సీ ప్రభుత్వం ఆరోగ్యశ్రీకింద ఆసుపత్రులకు చెల్లించాల్సిన నిధులు చెల్లించకపోవటంతో పేదలకు అందాల్సిన వైద్యసేవలు రాష్ట్రవ్యాప్తంగా పూర్తిగా నిలిచిపోయింది నిజంకాదా అని ప్రశ్నించారు. పేదలకు వైద్యం దూరం చేయటమేనా 99శాతం హామీలు నెరవేర్చడమంటే? అని అన్నారు. పేదలకు25 లక్షల ఇళ్లు నిర్మిస్తానని చెప్పిన జగన్ నాలుగేళ్లలో 865 ఇళ్లు మాత్రమే కట్టారన్నారు. రాష్ట్రంలో 16 లక్షల మంది విద్యార్థులుంటే కేవలం 10 లక్షల మందికి ఫీజురీయింబర్స్‌మెంట్ చెల్లిస్తూ, మిగిలినవారి నోట్లో మట్టికొట్టారన్నారు. టిడిపి ప్రభుత్వంలో 16 లక్షలమంది విద్యార్థులు ఫీజు రీయింబర్స్‌మెంట్ అందుకున్నారని అన్నారు.

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక ప్రతిరైతుకీ ఏటా రూ.20వేల పెట్టుబడిసాయం

తెలుగుదేశం ప్రభుత్వం వచ్చాక రైతులకు న్యాయంచేసి తీరుతామని అన్నారు. రైతు ఆత్మహత్యలు లేకుండా చూస్తామని, రాష్ట్రంలోని ప్రతి రైతుకి ఏటా రూ.20వేల పెట్టుబడిసాయం అందిస్తామని తెలిపారు. సమావేశంలో పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య, నక్కా ఆనంద్ బాబు, బొండా ఉమామహేశ్వరరావు, మాజీ మంత్రులు దేవినేని ఉమామహేశ్వరారావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ పరుచూరి అశోక్ బాబు, జాతీయ అధికార ప్రతినిధి నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

రామ్‌చరణ్, ఎన్టీఆర్, కీరవాణి

ప్రకటించింది. ఈసందర్భంగా అకాడెమీ ప్రెసిడెంట్ జానెట్ యాంగ్, సిఇఒ బిల్ క్రామెర్ మాట్లాడుతూ, చలన చిత్ర కళలు శాస్త్రాలపై ప్రపంచవ్యాప్తంగా ఉన్న సినీ అభిమానులపై కీలక ప్రభావం చూపారని వ్యాఖ్యానించారు.

అకాడెమీ -2023 కొత్త సభ్యత్వంలో ఆహ్వానితులు:

నటీనటులు: జర్ అమీర్-ఇబ్రహీమి, సాకురా ఆండో, సెల్మా బ్లెయిర్, మార్షా స్టెఫానీబ్లేక్, ఆస్టిన్ బట్లర్, రౌల్ కాస్టిల్లో, చాంగ్ చెన్, రామ్‌చరణ్, కెర్రీ కాండన్, రాబర్ట్ జాన్‌డేవి, డాలీ డి లియోన్, మార్టినా గెడెక్, బిల్ హాడర్, నికోలస్ హౌల్ట్, స్టెఫానీ హ్సు, టిన్‌లోక్ కూ, విక్కీ క్రిప్స్, జోవన్నా కులిగ్, లాషన లించ్, ఒక మార్టినెజ్, నోయెమీ మెర్లాంట్, పాల్ మెస్కల్, రిచర్డ్ మోఫ్-డామిజో, కేకే పామర్, పార్క్ హే-ఇల్, కే హుయ్ క్వాన్, ఎన్టీరామారావు జూనియర్ (ఎన్టీఆర్), పాల్ రైజర్, రోసా సలాజర్ ఉన్నారు.

సంగీతం-సాహిత్యం విభాగం:

జీవ్ మిచెల్ బెర్నార్డ్, రఫీక్ భాటియా, అలైన్ బౌబ్లిల్, డేవిడ్ బక్లీ, డేవిడ్ బైర్న్, డొమినిక్ జార్జ్ సెర్టో, చంద్రబోస్, ఇయాన్ చాంగ్, అన్నే-కాత్రిన్ ఎలిసబెత్ డెర్న్, అన్నా డ్రుబిచ్, ఎంఎం కీరవాణి, పెంక కౌనెవా, ర్యాన్‌లాట్, జెల్టియా మోంటెస్, స్టార్ పేరోడి, టేలర్ స్విఫ్ట్, దారా టేలర్, అబెల్ మక్కోనెనన్ టెస్ఫే, 'ది వీకెండ్' ఉన్నారు. కాగా, దర్శకుల విభాగంలో మణిరత్నం, సినిమాటోగ్రాఫర్స్ విభాగంలో కెకె సెంథిల్ కుమార్ పేర్లు కన్పించాయి.

వారం - వర్జ్యం

30-6-2023 శుక్రవారం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,

ఆషాఢ మాసం, శుక్ల పక్షం, కార్తి ఆరుద్ర

ద్వాదశి రా.09-55; విశాఖ మ.01-22

వర్జ్యం సా.05-19 ల 06-54

రా.కా.ఉ.10-30-12.00

యమగండం మ.3-00 ల 4-30 వ

దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ

మ.12-24 ల 1-12 వ

వార్తాఫలం

మేషం: ఖర్చులు అధికం. వ్యాపారుల సమస్యలు పరిష్కారమవుతాయి.

వృషభం: ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యం.

మిథునం: భోజన సౌఖ్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

కర్కాటకం: స్త్రీలకు సమస్యలుంటాయి. ఆరోగ్య సమస్యలను నిర్లక్ష్యం చేయకండి.

సింహం: దేశాంతర ప్రయాణ సూచనలున్నాయి. ఆర్థిక సమస్యలుంటాయి.

కన్య: ఊహించని వార్తలు వింటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

తుల: వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ప్రయత్నాలు ఫలిస్తాయి.

వృశ్చికం: విశేష వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

ధనుస్సు: బంధు, మిత్రులతో ఉత్సాహంగా గడుపుతారు. శుభ కార్యాల్లో పాల్గొంటారు.

మకరం: ఉద్యోగులకు బాగుంటుంది. అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు.

కుంభం: స్వల్ప ధన లాభం. ఉత్సాహంగా గడుస్తుంది.

మీనం: ఆరోగ్య సమస్యలుంటాయి. స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:29/06/23

DAY - SINGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 783614
2nd Prize Rs.7000/- 23060
3rd Prize Rs.3500/-
03886 16125 26960 50116 51311
63285 67552 86962 89964 95384
4th Prize Rs.200/-
1937 2042 3409 4137 5293 6053 6120
8564 8755 9401
5th Prize Rs.100/-
2815 3064 3510 5687 5758 6535 6759
7123 8617 8829
6th Prize Rs.50/-
0132 1903 3419 4703 6541 7858 9270
0259 2165 3649 4723 6675 7885 9511
0656 2274 3701 4785 6851 7913 9576
0668 2631 3708 5007 7009 7943 9659
0680 2677 3866 5046 7041 8031 9701
1009 2684 3948 5078 7175 8331 9837
1067 2753 3974 5095 7233 8346 9847
1147 2786 4015 5451 7302 8487 9863
1170 2931 4056 5678 7414 8549 9869
1178 3042 4384 5879 7428 8703 9889
1427 3166 4393 6068 7560 8950
1757 3303 4399 6288 7581 9019
1797 3318 4632 6447 7615 9128
1844 3326 4682 6485 7681 9166
1870 3346 4683 6504 7747 9229

DAY - KUIL SERIES Dr No:193
1st Prize Rs.100000/- 348482
2nd Prize Rs.7000/- 14308
3rd Prize Rs.3500/-
24693 31806 44316 44696 48439
53311 71169 81114 84346 93015
4th Prize Rs.200/-
1295 2601 2807 2827 5482 6115 6251
8747 9313 9555
5th Prize Rs.100/-
0891 1798 4110 4283 5113 5373 6022
6471 8157 8571
6th Prize Rs.50/-
0037 1489 3072 4426 6299 7442 8940
0064 1609 3075 4801 6302 7557 9208
0239 1612 3141 4843 6352 7638 9234
0253 1800 3144 4887 6422 7646 9290
0254 1831 3358 4889 6460 7865 9395
0394 2035 3373 4950 6494 7931 9561
0446 2044 3375 5236 6593 7950 9622
0608 2156 3605 5337 6745 7994 9709
0645 2448 3709 5597 6746 8007 9728
0672 2631 3829 5601 6758 8459 9754
0920 2736 4003 5636 6879 8574
0992 2806 4218 5688 7085 8733
1081 2959 4300 5727 7164 8762
1152 2961 4342 5941 7247 8824
1357 3022 4405 6199 7430 8934

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:29/06/23

DAY - ROSA SERIES Dr No:193
1st Prize Rs.100000/- 564529
2nd Prize Rs.7000/- 05771
3rd Prize Rs.3500/-
11443 14527 28988 34167 35481
60878 65261 82685 87564 87647
4th Prize Rs.200/-
1540 2949 4764 5605 5931 6820 7218
7616 9029 9207
5th Prize Rs.100/-
1915 2301 4671 5220 5314 7639 7951
8282 9416 9562
6th Prize Rs.50/-
0136 2225 3316 4707 6107 7500 9180
0279 2410 3319 4777 6209 7521 9374
0392 2416 3463 4788 6433 7629 9460
0675 2448 3471 4824 6453 7704 9465
0699 2512 3567 4908 6587 7734 9601
0845 2614 3586 4970 6858 7795 9703
1023 2689 3601 5255 7050 8146 9780
1320 2696 3712 5444 7069 8191 9824
1809 2964 4096 5558 7089 8555 9856
1836 2976 4116 5564 7210 8667 9935
1876 3027 4406 5897 7219 8757
1905 3076 4450 5927 7256 8828
1960 3125 4464 5972 7315 8844
1974 3248 4510 6070 7455 8979
1995 3275 4683 6095 7470 9094

DAY - DEAR SERIES Dr No:193
1st Prize Rs.100000/- 667287
2nd Prize Rs.7000/- 81577
3rd Prize Rs.3500/-
01749 40372 44938 49305 59987
62885 81525 83482 89425 98707
4th Prize Rs.200/-
0145 0361 3432 4924 5487 6158 6219
6720 9480 9709
5th Prize Rs.100/-
0680 0737 1400 4334 5425 5516 5919
8347 9449 9856
6th Prize Rs.50/-
0024 1492 2092 4102 5195 7511 8889
0114 1503 2556 4212 5228 7532 8938
0140 1593 2587 4259 5380 7567 8991
0220 1626 2925 4270 5656 7651 9076
0242 1639 3110 4352 6204 7688 9148
0384 1642 3134 4460 6459 7930 9174
0397 1698 3200 4503 6621 7994 9292
0470 1774 3221 4610 6645 8045 9492
0663 1817 3306 4632 6697 8109 9666
0793 1888 3363 4759 6842 8150 9729
0797 1890 3415 4911 6860 8274
0946 1919 3419 5026 6917 8324
1228 1921 3634 5058 6947 8428
1247 1994 3865 5113 6950 8459
1421 2034 4028 5169 6953 8816

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:29/06/23

DAY - THANGAM SERIES Dr No:193
1st Prize Rs.100000/- 928253
2nd Prize Rs.7000/- 80712
3rd Prize Rs.3500/-
14919 16317 16326 41820 42533
54176 74126 77666 86085 91895
4th Prize Rs.200/-
1009 1389 1716 3242 3990 5139 5883
6209 7687 9690
5th Prize Rs.100/-
1211 3037 5588 5706 6115 6122 6331
9269 9613 9903
6th Prize Rs.50/-
0012 1517 3042 4659 6204 7418 8818
0030 1648 3051 4902 6222 7546 8886
0089 1732 3109 5097 6314 7585 8913
0091 1813 3293 5437 6376 7652 9393
0465 1837 3400 5565 6377 7703 9628
0640 1966 3467 5648 6390 8060 9634
0675 2115 3483 5725 6480 8121 9713
0766 2138 3572 5765 6601 8208 9715
0876 2187 3657 5822 6730 8300 9819
0947 2370 3891 5885 6942 8307 9986
1183 2485 4058 6097 6945 8310
1209 2720 4102 6107 6952 8326
1260 2754 4365 6150 7024 8417
1404 2794 4415 6159 7080 8501
1459 2938 4638 6202 7373 8513

DAY - VAIRAM SERIES Dr No:52
1st Prize Rs.50000/- 118631
2nd Prize Rs.7000/- 61938
3rd Prize Rs.3500/-
02516 05304 05980 26681 33428
39767 48252 48664 66843 99351
4th Prize Rs.200/-
0003 0377 2374 2671 3029 3848 4695
5210 6486 7131
5th Prize Rs.100/-
0112 0221 1133 1339 2378 3536 4616
5961 6980 8169
6th Prize Rs.50/-
0009 1330 3304 4484 5721 6777 8890
0030 1475 3346 4529 5734 6817 9035
0051 1570 3400 4595 5750 6891 9067
0099 1637 3408 4787 5778 7107 9082
0160 1662 3453 4924 5787 7232 9379
0251 2243 3475 5032 5828 7436 9383
0480 2307 3494 5121 5901 7454 9480
0603 2467 3644 5185 5998 7548 9584
0604 2514 3820 5221 6146 7858 9872
0689 2626 3915 5231 6208 7941 9948
0693 2832 4004 5243 6356 8007
0794 2926 4072 5328 6411 8165
0852 3026 4140 5427 6436 8457
0928 3242 4148 5449 6466 8779
1146 3251 4454 5472 6702 8816

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:29/06/23

DAY - NALLANERAM SERIES Dr No

నేటి నుండి గోవిందరాజస్వామి ఆలయంలో జ్యేష్టాభిషేకాలు

తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి: తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలోని తిరుపతిలో ఉన్న గోవిందరాజస్వామి ఆలయంలో శుక్రవారం (నేటి)నుండి మూడురోజులపాటు జ్యేష్టాభిషేకాలు (అభిధేయక అభిషేకాలు)జరగనుంది. శ్రీదేవిభూదేవి సమేత గోవిందరాజస్వామి ఉత్సవమూర్తులకు ఏడాదికోసారి స్వర్ణకవచాలను తొలగించి శుద్ధిచేసి తిరిగి అమర్చుతారు. ఇందులో భాగంగా శుక్రవారం తొలిరోజు కవచాధివాసం, జులై 1న రెండవరోజు కవచప్రతిష్ట, చివరగా 2వతేదీ కవచసమర్పణ చేస్తారు. ఈ ఉత్సవం సందర్భంగా మూడురోజులు ఆలయంలో మహాశాంతిహోమం, పుణ్యాహవచనం చేపడతారు. ఉదయం 10గంటలకు స్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులకు స్నపనతిరుమంజనం, మధ్యాహ్నం శతకలశస్నపనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. ప్రతి ఏడాది ఆషాఢ మాసం జ్యేష్టానక్షత్రం రోజున ఆలయంలో జ్యేష్టాభిషేకం నిర్వహిస్తారు.

స్పై విజయవంతం

తిరుమలలో నటుడు నిఖిల్

తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి: ఇటీవల విడుదలైన స్పైచిత్రం విజయవంతంగా ప్రదర్శిస్తోందని, ప్రేక్షకులు అభిమానంతో చిత్రం డిస్ట్రిబ్యూటర్లు లాభాలు అందుకుంటున్నారని నటుడు నిఖిల్ అన్నారు. వేంకటేశ్వరస్వామి దయతో చిత్రం అందరి అభిమానం చూరగొందన్నారు. చిత్రం విజయవంతంతో గురువారం ఉదయం దేవుని ఆశీస్సులందుకున్నానని నిఖిల్ తెలిపారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

శ్రీవారిసేవలో ఉత్తంకుమార్‌రెడ్డి

తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని గురువారం ఉదయం ఎంపి ఉత్తమకుమార్‌రెడ్డి దర్శించుకున్నారు. తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

కపిలేశ్వరుని పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి: తిరుపతిలోని ప్రసిద్ధ శైవాలయం కపిలతీర్థంలోని కపిలేశ్వర స్వామి ఆలయంలో మూడురోజులు జరిగే పవిత్రోత్సవాలకు గురువారం రాత్రి శాస్త్రోక్తంగా అంకురార్పణ నిర్వహించారు. సాయంత్రం 6గంటల నుండి విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, అంకురార్పణ చేపట్టారు. నేడు ఉత్సవమూర్తులకు పవిత్రప్రతిష్ట, రేపు పవిత్రసమర్పణ, 2వతేదీ మహాపూర్ణహుతి జరుగుతుంది. చివరగా 2వతేదీ సాయంత్రం 6గంటలకు పంచమూర్తులకు తిరువీధి ఉత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్రబాబు, ఎఇఒ సుబ్బరాజు, సూపరింటెండెంట్ భూపతి,అర్చకులు పాల్గొన్నారు.

కొమ్మినేనికి నాటా అవార్డు

విజయవాడ,జూన్29,ప్రభాతవార్తప్రతినిధి: ఉత్తర అమెరికా తెలుగు సమితి(నాటా) అవార్డు ఇన్ జర్నలిజం-2023కు ఆంధ్రప్రదేశ్ సి.రాఘవాచారి మీడియా అకాడమీ చైర్మన్ కొమ్మినేని శ్రీనివాసరావు ఎంపికయ్యారు.ఈ నెల30 నుంచి జూలై3వ తేది వరకు అమెరికాలోని డల్లాస్ నగరంలోని డల్లాస్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగే కార్యక్రమంలో ఈ అవార్డును కొమ్మినేని శ్రీనివాసరావు అందుకుంటారు. మీడియా అకాడామి కార్యాలయ వర్గాలు ఈ విషయాన్ని ఒక ప్రకటనలో తెలిపాయి. తెలుగు ప్రజల పంస్కృతి,సంప్రదాయాలను ప్రోత్సహిస్తూ వివిధ రంగాల్లోని ప్రముఖులు,ఆయా రంగాల్లో చేసిన విశేషకృషికి నాటా ఉత్సవా సందర్భంగా అవార్డును ప్రధానం చేసి సత్కరిస్తారు.
కొమ్మినేని శ్రీనివాసరావు నాలుగు దశాబ్దాలుగా తెలుగు పాత్రి కేయ రంగంలో వివిధ హోదాల్లో పనిచేస్తున్నారు. కొన్ని ప్రసార మాధ్యమాల్లోను ఆయన పలు కార్యక్రమాలు నిర్వహించారు.నాటా ఆయన ప్రతిభను గుర్తించి ఈఏడాదికి ఈ పురస్కారాన్ని అందజేస్తోంది.

అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేసారు.. చిరస్థాయిగా నిలిచారు

ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో బక్రీద్ సందర్భంగా ప్రసంగిస్తున్న ముప్తీనయిం

కల సందేశాన్ని అమలుకు పూనుకున్న ప్రవక్త

బక్రీద్ ప్రార్థనల్లో మత గురువుల బోధన

శ్రీకాళహస్తి, జూన్ 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో గురువారం మూడు ఈద్‌గాహ్‌లు ముస్లిం సోదరుల ప్రార్థనలతో పునీతమయ్యాయి.బక్రీద్ సందర్భంగా రాజీవ్‌నగర్,ఈదుల గుంట, అయ్యలనాడు చెరువుల్లోని ఈద్‌గాహ్‌లలో భక్తి ప్రవర్తులతో అల్లాహ్‌కు మొకరిల్లి తాము తెలిసి తెలియక చేసిన పాపాలను క్షిమించాలంటూ కన్నీరు మున్నీరు అయ్యారు. ముఖ్యంగా ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముప్తీనయిం సాహెబ్ ప్రసంగం ఇట్టే ఆకట్టుకుంది.పేస్ ఇమాంలు హాఫీజే ఖుర్ ఆన్‌లు రేహాన్, మహమ్మద్ అలిలు పాల్గొన్నారు.

ప్రవక్తల త్యాగనిరతి మార్గదర్శకం కావాలి:
మహనీయులు,ప్రవక్తల త్యాగనిరతి భావి తరాలకు మార్గ దర్శకం కావాలన్నదే అల్లాహ్ సందేశం అని గురువారం మసీదుల్లో జరిగిన ఈదుల్ ఆజ్‌హా ప్రార్థనల్లో మత గురువు ముప్తీ నయిం సాహెబ్ వివరించారు.ఈదుల గుంట ఈద్‌గాహ్‌లో ముప్తీ నయిం సాహెబ్ ప్రవక్తలలో ఇబ్రహీం ఖలీలుల్లా సత్యసంధతను వివరిస్తూ అల్లాహ్ ఆదేశాల్ని అమలు చేయటం ఒకటైతే కలలో వచ్చిన సందేశాన్ని తూచ తప్పక భావితరాల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచారు. ఇబ్రహీం ఖలీలుల్లా సొల్లె అలా సొల్లం. ముఖ్యంగా బక్రీద్ అంటే 'ఖుర్బాని' అని అర్థంగా వివరించారు. స్తోమత ఉండి కూడా ఖుర్బానీ ఇవ్వని వారి జీవితం నిరర్థకమన్నారు. 'దైవాజ్ఞతో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి కూడా వెనుకాడని మహనీయుని జ్ఞాపకార్థం జరుపుకునే పండగే బక్రీద్ అని అలాంటి మహనీయుల సంతతి నేడు ఎలా ఉందో మనం ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు.

ప్రవక్తల దైవభక్తి అనిర్వచనీయం:
ఇస్లాం పుట్టినప్పటి నుంచి ఎందరో ప్రవక్తలు జన్మించారని వారిలో చివరి ప్రవక్త మహమ్మద్ సొల్లె అలా సొల్లం అని వివరించారు. ఆయన కుటుంబీకులు ఇబ్రహీం ఖలీలుల్లా, ఇస్మాయిల్ జబీఉల్లాలు తండ్రి కొడుకులని వివరించారు. ఇబ్రహీం ఖలీలుల్లాకు వృద్ధాప్యంలో ఇస్మాయిల్ జబీఉల్లా జన్మించారన్నారు. ఇబ్రహీం ఖలీలుల్లా జీవితాంతం అల్లాహ్ ఎన్నో దైవభక్తి పరీక్షలు నిర్వహించి భావి తరాలకు మార్గదర్శకం చేశారన్నారు. ఆయన ఇస్లాం మత వ్యాప్తికి విగ్రహారాధనను వ్యతిరేకించినందుకు అగ్గిపరీక్షను ఎదుర్కొన్నారని తరువాత దైవాజ్ఞను ఆచరించటానికి తన భార్యా బిడ్డల్ని మంచినీరు సైతం లేని కారడవుల్లో వదలిపెట్టిన ఆయన మరో పరీక్షలో కన్నబిడ్డను బలిదానం ఇవ్వటానికి సిద్ధపడ్డారని వివరించారు. అంటే ఏదైనా దైవాజ్ఞతోనే జరుగుతుందన్నది వాస్తవమన్నారు.అలాంటి బలిదానాల సంతతి నేడు ఏం చేస్తుందో ఒక్కసారి ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఆర్థిక స్థోమత కల్గిన వారు 'హజ్' చేయాలని అలాగే ఖుర్బానీ ఇవ్వాలని దివ్యఖుర్ ఆన్ సూచిస్తుందని అయితే ఎందరు ఆచరిస్తున్నారో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ధర్మాన్ని మనం కాపాడితే దైవం మనల్ని కాపాడుతాడని గ్రహించాలన్నారు. ఏర్పాట్లను కమిటి అధ్యక్షులు హాజీ బియస్ అక్రమ్ సాహెబ్, ఖలీలుల్లా హుసేని, ఉమర్ వారి సహాచరులు పర్యవేక్షించారు.అలాగే హాఫీజే ఖుర్ ఆన్‌లు నసీం అఖ్తర్, మహమ్మద్ ఆలీ పాల్గొన్నారు. నూర్ఏ మస్‌జిద్ తరఫున మీర్జాం సాహెబ్, ఎస్ ఆర్ రఫీ అహమ్మద్‌లు సహకరించారు.

భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు:
శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పండగల్ని హిందూ ముస్లింలు కలసి జరుపుకోవటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో గురువారం ముస్లింల బక్రీద్ పండగ సందర్భంగా పలువురు స్నేహితులు ఈద్‌గాహ్‌ల వద్ద హాజరై శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పట్టణంలోని రాజీవ్ నగర్‌లో ఉదయం 7గంటలకు అయ్యలనాడు చెరువు ఈద్‌గాహ్‌లో ఉదయం 8గంటలకు ప్రార్థనలు జరిపారు.9 గంటలకు అయ్యలనాడుచెరువు వద్ద ప్రార్థనలు జరిపారు. పండగ సందర్భంగా శ్రీకాళహస్తీశ్వరాలయ ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు హాజరై తమ శుభాకాంక్షలు తెలిపారు.

లోకకల్యాణార్థం చతుర్వేద హవనం

నాలుగువేదాల్లోని మంత్రాలు పఠనం

తిరుమల, జూన్ 29ప్రభాతవార్త ప్రతినిధి: లోక కల్యాణార్థం తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతిలోని టిటిడి పరిపాలన భవనం ప్రాంగణంలో తొలిసారిగా శ్రీనివాస చతుర్వేద హవనం ప్రారంభించినట్లు టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి తెలిపారు. వారంరోజులపాటు ఈ చతుర్వేద హవనం 32మంది రుత్వికులు,వేదపండితులు శాస్త్రోక్తంగా చేపడుతారన్నారు.గురువారం ఉదయం 8గంటలకు నాలుగువేదాల్లోని మంత్రాలనుపఠిస్తూ, ఆయా దేవతలకు ఆహుతులను ఇవ్వడం ద్వారా సత్ఫలితం సిద్ధిస్తుందని తెలిపారు.కంచి పరమాచార్యులు చెప్పిన నియమాలను పాటిస్తూ రుగ్వేదం, యజుర్వేదం, సామవేదం, అధర్వణవేదంలోని మంత్రాలను పఠిస్తూ హవనం నిర్వహిస్తారు. జులై 5వతేదీ వరకు ఏడురోజులు 32మంది రుత్వికులు ఈ హోమ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. సృష్టిలోని సకల జీవరాశులు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించారు. రుత్వికులు తొలుత కలశస్థాపన,కలశ ఆవాహన తదితర వైదిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యజమాని సంకల్పం, భక్తసంకల్పం, గణపతి పూజ,అగ్నిప్రతిష్ట కార్యక్రమాలు చేపట్టారు. సాయంత్రం ఆధ్యాత్మిక ప్రవచనాలు, భక్తిసంగీత కార్యక్రమాలు జరిగాయి. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.తొలిరోజు హవనంలో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి దంపతులు, జెఇఒ సదా భార్గవి, కార్యక్రమ మార్గదర్శకుడు చిర్రావూరి శ్రీరామశర్మ, ధర్మప్రచారపరిషత్ కార్యదర్శి డాక్టర్ శ్రీనివాసులు, ఎస్వీఉన్నత వేదాధ్యయన సంస్థ ప్రత్యేకాధికారి డాక్టర్ విభీషణశర్మ, టిటిడి ఉద్యోగ సంఘాల నాయకులు చీర్లకిరణ్, ఆంజనేయులు, హేమలత, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

జూలై 13న చంద్రయాన్ ప్రయోగం

హీట్‌షీల్డ్ మధ్య చంద్రయాన్-3

శ్రీహరికోట (తడ), జూన్ 29 ప్రభాతవార్త: భారత అంతరిక్ష పరిశోధన చరిత్రలో కీలకమైన చంద్రయాన్-3 ప్రయోగం జూలై 13న జరగనుంది. ఇంతకుముందు ఈ ప్రయోగాన్ని జూలై 12న జరపడానికి తలపెట్టారు. అయితే జూలై 12 నుంచి 19వ తేదీ వరకు ఇస్రో ఏ క్షణాన అయినా చంద్రయాన్-3ని ప్రయోగించడానికి అనుమతి తీసుకొని ఉన్నందున ఖచ్చితమైన సమయాన్ని ఇంకా నిర్ధారించలేదు. గురువారం చంద్రయాన్-3 ప్రయోగాన్ని ఒక్కరోజు ఆలస్యంగా జరుపుతున్నట్లు షార్ వర్గాల ద్వారా తెలిసింది. ఇప్పటికే చంద్రయాన్-3 ఉపగ్రహాన్ని మోసుకెళ్లే ఎల్‌విఎం3 రాకెట్ ప్రయోగానికి సిద్ధంగా ఉంది. చంద్రయాన్-3లోని ల్యాండర్, రోవర్‌ల తుది పరీక్షలు జరిపి రాకెట్ చివరి భాగంలోని హీట్ షీల్డ్ మధ్య ఉపగ్రహాన్ని భద్రంగా అమర్చిపెట్టారు. ఈ నెల శాటిలైట్‌తో కూడిన రాకెట్ ప్రయోగ కేంద్రానికి తరలివచ్చే అవకాశం ఉంది. శ్రీహరికోటతో పాటు దేశంలోని ఇతర ఇస్రో కేంద్రాల డైరెక్టర్లు, సీనియర్ శాస్త్రవేత్తలు ఈ ప్రయోగ ఘట్టాలను వీక్షించడానికి ఒక్కొక్కరుగా షార్‌కు తరలివస్తున్నారు.

ప్రజలు దేశం,తెలంగాణలో మార్పుకోరుకుంటున్నారు

వరుణదేవుడు కరుణించి రైతులను ఆదుకోవాలి: మాజీ ఎంపి పొన్నం

తిరుమల,జూన్ 29ప్రభాతవార్తప్రతినిధి: దేశంలో రైతులు ఆనందంగా ఉంటే వ్యవసాయం అభివృద్ధిచెందుతుందని, రైతాంగం సంతోషంగా ఉండటానికి వరుణదేవుడు సకాలంలో వర్షాలు కురిపించాలని కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు కాంగ్రెస్ పార్టీ మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రతిపక్షాలు, రాష్ట్రదేశంలోని ప్రజలు రానున్న రోజుల్లో రాజకీయంగా మార్పులు కోరుకుంటున్నారని, ముఖ్యంగాతెలంగాణాలో గత పదేళ్ళపాలనలో అభివృద్ధిశూన్యమన్నారు. ఎక్కడి సమస్యలు అక్కడే ఉన్నాయని, రైతులకు న్యాయం జరగలేదని, సాయం అందలేదని,పేదలకు ఇళ్ళపట్టాలు లేవని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ తెలంగాణాలో పుంజుకుని ఎన్నికల్లో గెలిచి సోనియా నాయకత్వంలో తెలంగాణా అన్ని విధాలా అభివృద్ధిచెందుతుందని ఆకాంక్షించారు. గురువారం ఉదయం ఆయన తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో వెంకన్నను దర్శించుకున్నారు.

పవన్ నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారు

మంత్రి అంబటి రాంబాబు

విజయవాడ,జూన్29,ప్రభాతవార్త ప్రతినిధి:పవన్ కల్యాణ్ మతిస్థిమితం లేకుండా నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారని జలవనరుల శాఖా మంత్రి అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు.శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఉత్తర కుమార ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. ఆయన రాజకీయ సామాజిక పరిస్థితులపై అవగాహన, ప్రభుత్వం నిర్వహిస్తు సంక్షేమాభివృద్ధి పట్ల కనీస పరిజ్ఞానం లేదన్నారు, ప్రజల మనోభావాలు కుడా తెలియవన్నారు.తెలిసిందల్లా చంద్రబాబు, ఆయన అనుకూల సామాజిక మాధ్యమాల ప్రతినిధులు అందించిన స్క్రిప్ట్‌ను చదవడమే నన్నారు. వారాహి యాత్ర పేరుతో పవన్ కల్యాణ్ ఇష్టానుసారంగా మాట్లాడటం వెనుక చంద్రబాబు ఉన్నారన్నారు.అమ్మవారి పేరు పెట్టుకున్న వారాహి వాహనంపై నిలబడి పవన్ బూతులు, అబద్దాలు మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేసారు. అతను చేసే ప్రతి పని వెనుక ఓ కథ ఉంటుందన్నారు. కథలు చెప్పే కంత్రీ నాయకుడిగా పవన్ మారిపోయాడని ఏద్దేవా చేసారన్నారు. స్థిరత్వం లేని వ్యక్తి పవన్ కల్యాణ్ అన్నాడు, రాజకీయాలకు అయన పనికిరాడని దుయ్యబట్టారు.లోకేష్ యువగళానికి అసలు గళమే లేదన్నారు. సిఎం జగన్మోహనరెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రగతి పథంలో పయనిస్తోందన్నారు.ప్రజలు ఆయనప విశ్వాసంతో ఉన్నారని తెలిపారు. అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయన్నారు.మళ్లీమళ్లీ సిఎంగా వైఎస్ జగన్మోహనరెడ్డినే అవుతారని చెప్పారు. సిఎం జగన్‌పై ఉన్న ప్రజాదరణ ఎట్టి పరిస్థితుల్లో చెక్కుచెదరదన్నారు.పవన్ కల్యాణ్, చంద్రబాబు, లోకేష్ వంటి వారు ఎంతటి దుష్ప్రచారం చేసినా ప్రజలు నమ్మరన్నారు.

కాస్త విశ్రాంతి తీసుకోనివ్వండి!

కొండపై క్షురకులకు విశ్రాంతి గదుల్లేవంటూ ఆవేదన

ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల: రోజురోజుకూ తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య రెట్టింపవుతుండటం....ఏడుకొండల వెంకన్నను దర్శించుకుంటున్న 90వేలమంది భక్తుల్లో సరాసరి 40వేలమంది భక్తులు తమ మొక్కుబడుల్లో తలనీలాలు సమర్పిస్తున్నారు. భక్తుల సంఖ్యకు తగ్గట్లు తిరుమలలో టిటిడి తలనీలాలు తీయించేందుకు వీలుగా ప్రధాన కల్యాణకట్టతో బాటు మరో 10వరకు మినీ కల్యాణకట్టలు నిర్వహిస్తోంది. ఏటా తలనీలాల విక్రయాల ద్వారా తిరుమల తిరుపతి దేవస్థానానికి దాదాపు 400కోట్లరూపాయలకుపైగానే ఆదాయం వస్తోంది. భక్తుల సంఖ్యకు తగ్గట్లు కల్యాణకట్టలో తలనీలాలు తీసేందుకు క్షురకులనునియమించారు. తిరుమలలో ప్రస్తుతం మొత్తం 1189 మందివరకు క్షురకులు విధులు నిర్వహిస్తుండగా వీరిలో 214మంది మహిళా క్షురకులు ఉన్నారు. వీరంతా 337మంది రెగ్యులర్ క్షురకులు, 639 మంది పీస్‌రేట్‌క్రింద సేవలందిస్తున్నారు. వీరికి సహాయకులుగా 20మంది మేస్త్రీలు,

46మంది సహాయకులు రోజువారీగా
3షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తున్నారు. తిరుమలలోని ప్రధాన కల్యాణకట్ట ప్రతి రోజూ 24గంటలూ భక్తులతో రద్దీగా ఉంటుంది. ఇక వారాంతం,సెలవురోజుల్లో ప్రత్యేక పర్వదినాల్లో మరీ భక్తుల సంఖ్య రెట్టింపయితే తలనీలాలు సమర్పించేవారి సంఖ్య కూడా పెరుగుతుంది. వీరంతా విధులు నిర్వహించే సమయంలో మధ్యాహ్నం వేళ,రాత్రిపూట విధులు ముగించుకుని కొంతసమయం విశ్రాంతి తీసుకునే సదుపాయం లేదనే వాదన క్షురకులు వ్యక్తం చేస్తున్నారు. మారుతున్న కాలానికనుగుణంగా కల్యాణకట్టలో కూడా సేవలు విస్తృతం కావడంతో భక్తులకు సేవాభావంతో క్షురకులు తలనీలాలను భక్తితో తీస్తున్నారు.గతంలో క్షురకులకు విశ్రాంతి గదులు అవసరమని పలు దఫాలుగా టిటిడి ధర్మకర్తలమండలికి, టిటిడి అధికారులకు విన్నవించారు. అయినా ఇంతవరకు ఆ దిశగా కార్యాచరణ రూపొందించలేదనేది క్షురకుల వాదన. విశ్రాంతి గదులు ఉంటే కొంతసమయం క్షురకులు విశ్రాంతి తీసుకోవడమో లేక తిరుపతి పరిసరాలనుంచి విధులకు హాజరయ్యే క్షురకులు కొంతముందుగా వచ్చి తిరుమలకొండపై విశ్రాంతి తీసుకునేందుకు వీలుంటుందని అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం టిటిడిలో ఉద్యోగుల సమస్యలపై, సంక్షేమంపై సానుకూలదృక్పథంతో ఆలోచన చేస్తున్న టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి కల్యాణకట్టల్లో విధులు నిర్వహించే క్షురకులకు విశ్రాంతి గదులు ఏర్పాటుచేయాలని కోరుతున్నారు. ఆదిశగా ఇప్పటికే టిటిడి జనరల్ ఉద్యోగుల సంక్షేమ అసోసియేషన్ అధ్యక్షుడు మునివెంకటరెడ్డి, కార్యదర్శి రామకృష్ణ, ఎల్ఎన్‌వి రవికుమార్ సమస్యను ఇఒ ధర్మారెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

నేడు అర్జున తపస్సు! కదలి రానున్న భక్త జనం

అర్జున తపస్సు దృశ్యం(ఫైల్)

శ్రీకాళహస్తి,జూన్ 29 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలలో ప్రధాన ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు చుట్టుపక్కల గ్రామాల నుంచి వేలాది మంది తరలివచ్చి తరించే ఉత్సవాల సందర్భంగా అధికారులు భారీ ఎత్తున ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు, ధర్మకర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రతిష్టాత్మకంగా ఏర్పాట్లు చేపట్టారు. కాబట్టి అంగరంగ వైభవంగా భక్తులు, పట్టణప్రజలు మెచ్చే విధంగా నిర్వహించటకు సన్నాహాలు చేపట్టారు. ప్రతి ఏడాది అధికారులు ప్రణాళికా బద్ధంగా నిర్వహించటం ఆనవాయితి. దాంతో మున్సిపల్, దేవాదాయశాఖ, పోలీసు శాఖలు సమన్వయంతో పని చేస్తున్నారు. ఓ వైపు ఆలయం మరో వైపు పోలీసు అధికారి, ఇంకొక వైపు మున్సిపాలిటి భక్తులకు సౌకర్యాల కల్పనలో తలమునకలై ఉన్నారు.
శుక్రవారం మధ్యాహ్నం ఆలయం ఎదురుగా 'అర్జున తపస్సు కార్యక్రమాల్ని' నిర్వహించనున్నారు. ఈ ఉత్సవానికి చుట్టుపక్కల గ్రామాలకు చెందిన వారు పట్టణ నలుమూలల్లోని భక్తులు వేలాది మంది తరలి వస్తారు. వచ్చిన భక్తులకు ఆహ్లాదం కల్పించటకు ఇప్పటికే ఎన్నో వినోద కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఆలయంచట్టు ఏర్పాట్లు చేశారు. ఇక శ్రీకాళహస్తీశ్వరాలయం అధికారులు ఇప్పటికే బారికాడ్లు నిర్మాణంలో తలమునకలై ఉన్నారు.అంతేకాక భక్తుల తోసులాట తొక్కిసలాట చోటు చేసుకోకుండా ఏర్పాట్లు చేపట్టాలని ఇఒ తన సిబ్బందికి సూచించారు. ఇక్కడ ఉత్సవాల్లో ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డెప్యూటీ ఇఒ వెంకట సుబ్బయ్యకు సూచించారు. ఈ నేపథ్యంలో ఇంజనీరింగ్ విభాగం ఇక్కడతిష్టవేసి ఏర్పాట్లు చేపట్టారు. పురాతన కాలం నుంచి ఇక్కడి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో చివరి మూడు రోజులు భారీ ఎత్తున కార్యక్రమాలు నిర్వహించటం ఆనవాయితి. ఆ రోజు నుంచే ఆగ్నిగుండ ప్రవేశం చేసే భక్తులు కంకణ ధారణ గావించటం ఆనవాయితి.ఈ నేపథ్యంలో ఏర్పాట్లు సమీక్షిస్తున్నారు.

భారీ బందోబస్తుకు ప్రణాళిక:
సాధారణంగా మహాశివరాత్రి, ధర్మరాజుల తిరునాళ్ళకు బయటి ప్రాంతాల నుంచి కూడా పోలీసుల్ని బందోబస్తుకు సన్నాహాలు చేస్తున్నారు. ప్రస్తుత డివైయస్‌పి, సిఐలు బయటి పోలీసుల్ని రప్పించకుండానే ప్రణాళిక బద్ధంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్ని నిర్వహించిన తీరులోనే నిర్వహించటకు చర్యలు తీసుకున్నారు. డివిజన్‌లో ఉన్న వారితోనే ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతి భద్రతల్ని కాపాడటానికి ప్రయత్నిస్తున్నారు. ప్రతి రోజూ ఆలయం వద్ద ఆయనే సమీక్షించుకుంటున్నారు.
ఇక మున్సిపాలిటి మంచినీటి సరఫరా, శానిటేషన్స్‌కు సంబంధించి పరిశీలిస్తున్నారు.మున్సిపల్ కమిషనర్ బి.బాలాజినాయక్ శానిటరీ విభాగానికి చెందిన ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మేనేజర్ ఉమామహేశ్వరరావులు పారిశుద్ధ్య పనుల్ని సమీక్షిస్తున్నారు.
ఉత్సవాలకు సర్వ సిద్ధం చేశారు. శుక్రవారం నుంచి అగ్నిగుండ ప్రవేశం చేసేవారు. కంకణాలు ధరించటకు సన్నాహాలు జరుగుతున్నాయి.ఉత్సవాల పర్యవేక్షకునిగా వెంకటస్వామి,దుర్గా ప్రసాద్‌ను నియమించారు. ఆయన గతానుభవాలతో ఉత్సవాలకు ఏర్పాట్లు చేస్తున్నారు.

తెలుగు రాష్ట్రాల్లో పలురైళ్లకు ప్రయోగాత్మక స్టాపింగులు

గుంతకల్లు రైల్వే, జూన్ 29 ప్రభాతవార్త: తెలుగు రాష్ట్రాల ప్రజల సౌకర్యార్థం, దక్షిణ మధ్య రైల్వే జోన్ పరిధిలో తిరిగే పలు రైళ్లకు వివిధ స్టేషన్లలో ప్రయో గాత్మక హాల్టింగ్/స్టాపింగ్ సదుపాయాన్ని కల్పించింది. ఆరు నెలలపాటు ప్రయా ణికుల రాకపోకలు, తద్వారా రైల్వేకు లభి ంచిన ఆర్థికాదాయాలను బట్టి ఈ హాల్టింగ్ భవిష్యత్తులో కొనసాగించే అంశాన్ని రైల్వే శాఖ పరిశీలిస్తోందని రైల్వే వర్గాలు తెలిపారు. తిరుపతి నుంచి లింగంపల్లి వెళ్లే నెంబర్ 12733 నారాయణాద్రి నారాయణ్ ఎక్స్‌ప్రెస్‌కు పిడుగురాళ్ల నడికూడి స్టేషన్లలో స్టాండింగ్ సదుపాయాన్ని కల్పించారు.

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

Finkurve Financial Services LTD., through his facilitated partner Augment Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 04.07.2023 వ సమయం 10 గంటలకు Door No. 12-60-6, First Floor, Upstair Manikanta Jewellers, B.C Road, Gajuwaka, Visakhapatnam, Andhra Pradesh - 530026. వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణముగా వేలం జరుగుచున్నది. వేలం పాట నోటీసులు ఈ రుణగ్రహీతలకు కూడా జారీ చేయబడ్డాయి. గడువు తీరిన మరియు మార్జిన్ తక్కువ ఖాతల వివరాలు బ్రాంచ్ వారిగా క్రింద ఇవ్వబడినది.

SRIKAKULAM VIZAG : SSRIK-95023, SRIK-14706.
VIZAG : VIZA-25417, VIZA-23544, VIZA-75462.

For More Details, Please Contact:
VEERA BHADRARAO, Mobile : 8106610946

(Reserves the right to alter the number of accounts to be auctioned & / postpone / cancel the auction without any prior notice)

FINKURVE FINANCIAL SERVICES LIMITED
Corporate Office : Trade World, D-Wing, 2nd Floor, 202, Kamala Mill Compound Lower Parel (W), Mumbai, Maharashtra - 400013

PUBLIC NOTICE

Finkurve Financial Services LTD., through his facilitated partner Augment Gold Tech Pvt. Ltd., వారి వద్ద తనఖా పెట్టిన బంగారు ఆభరణాల వేలం తేదీ : 04.07.2023 వ సమయం 10 గంటలకు Augment Gold For All, #22-10-18/3 , 1st floor Tatvarthi vari street , Opp IDBI Bank, Bhimavaram- 534201 West Godavari (A.P) వద్ద జరుగుతుంది అని ఇందుమూలంగా ప్రజలకు తెలియజేయచున్నము. వివిధ ఖాతాదారులు తమ బకాయిలు చెల్లించడంలో. విఫలమైన కారణము

30-6Pg4 :Layout 1 6/30/23 12:08 AM Page 1

వార్త

అధికారం సంపాదించడం, నిలబెట్టుకోవడం, దానిని చెలాయించడం అనే కళే రాజకీయం.

-జార్జి ఆర్వెల్

యువజన సంక్షోభం?

ధర్మాధర్మాలు తెలియవని కాదు. ఒకటి ఒంటబట్టడం లేదు. మరొకటి వదిలి పెట్టడం లేదు అన్నట్లుగా ఉంది యువత విషయంలో పాలకులు వ్యవహరిస్తున్న తీరు. దేశంలో కోట్లాది మంది యువతీయువకులు నిరాశానిస్పృహల్లో నీరసించిపోతున్నారనే విషయం పెద్దలకు తెలియంది కాదు. వారిలో నూతనోత్సాహాన్ని నింపి జీవితం పట్ల ఆశలు రేకెత్తించి కార్యోన్ముఖులను చేసేందుకు తీసుకోవాల్సిన చర్యల గూర్చి కూడా పెద్దలకు తెలియందికాదు. కానీ ఆ వైపు అడుగులు పడడంలేదు. అధునాతన ప్రపంచంలో కాలాన్ని మించిన వేగంతో శాస్త్రసాంకేతిక రంగాలు పురోగమిస్తున్నాయి. ఆధునిక మానవుడు అపూర్వమైన మేధాశక్తిని సంతరించుకొని శక్తియుక్తులు ప్రతిభాసామర్థ్యాలతో విశ్వాంతరాలపై సాధిస్తున్న విజయాల వెనుక యువశక్తి పాత్ర ఎంతోకీలకమైందని నేతలు ఒకపక్క వక్కాణిస్తూనే ఉంటారు. నవభారత నిర్మాణానికి ఉద్యమించి దేశకీర్తి ప్రతిష్టలను ఇనుమడింపచేయాల్సిన పవిత్ర బాధ్యత యువజనుల భుజస్కంధాలపైనే ఉందని, సమాజాన్ని ముందుకు నడిపేది, గొప్ప మార్పులకు, జాతి వికాసానికి చేతులు కలిపి దోహదం చేసేది యువజనులేనన్న విషయాన్ని పెద్దలు పదేపదే సెలవిస్తూనే ఉంటారు. కాగితాలపై కళాల విన్యాసంతో సిద్ధించేవి కావని,పల్లెపల్లెల్లో ప్రతి బస్తీలోనూ స్థితిగతులను చక్కదిద్ది ఆర్థికంగా, సామాజికంగా, సాంస్కృతికంగా యువజనులెందరో కృషిచేస్తేనే ఉజ్వల భవిష్యత్ సుసాధ్యమవుతుందని వెల్లడిస్తూనే ఉంటారు. ఇందుకోసం జాతీయస్థాయిలో కానీ, ఆయా రాష్ట్రాలు కానీ అనేక పథకాలు ప్రవేశపెట్టాయి. కానీ మారిన కాలానుగుణ పరిస్థితుల దృష్ట్యా ముఖ్యంగా విద్యావిధానంలో మార్పు చేయాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలిసినా ఆ కోణంలో చర్యలు చేపట్టలేకపోతున్నారు. కానీ కాన్ఫరెన్స్‌లకే పరిమితమవుతున్న ఆలోచనలు, ప్రతిపాదనలు కార్యరూపం దాల్చడం లేదు. చాలా మంది విషయంలో చదివే చదువుకు జీవనోపాధికి సంబంధం లేకుండాపోతున్నది. ఈ పరిస్థితి రానురాను పెరిగిపోతుండడం ఆందోళన కలిగిస్తున్నది. ఇంజినీరింగ్ లాంటి ప్రొఫెషనల్ కోర్సులు చేసిన విద్యార్థులెందరో హోంగార్డు, పోలీసు కానిస్టేబుల్ లాంటిఉద్యోగాలకు క్యూ కడుతున్నారు. ఆ ఉద్యోగాల కోసం లక్షలాది రూపాయలు ఖర్చుకు సిద్ధమవుతున్నారంటే పరిస్థితి అర్థంచేసుకోవచ్చు. దళారుల చేతుల్లో మోసపోయిన వారు కోకొల్లలుగా ఉన్నారు. ప్రభుత్వ ఉద్యోగం అనేది ఒక బంగారు కొలువుగా మారిపోయింది. ఆ ఉద్యోగంలో చేరితే తమ కుటుంబానికి ఆరోగ్య, ఆర్థిక సెక్యూరిటీ లభిస్తుందనే ఆశలు పెరిగిపోయాయి. దేశంలో ఎక్కడ ప్రభుత్వ ఉద్యోగాలకు నోటిఫికేషన్లు పడినా లక్షల సంఖ్యలో పోటీపడుతున్నారు. గ్రామాల్లో ఉన్న యువత పట్టణాలకు చేరుకొని కోచింగ్ సెంటర్ల బాటపడుతున్నారు. గతంలో వేలల్లో ఉండే ఈ ఫీజులు ఇప్పుడు లక్షల్లోకి చేరుకున్నాయి. నిరుద్యోగుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని సొమ్ము చేసుకునేందుకు కొన్ని కోచింగ్ సెంటర్లు తమ శక్తికొలది ప్రయత్నాలు చేస్తున్నాయి. పరీక్షలు ఆలస్యమైనా లేక రద్దయి మళ్లీ పెడుతున్నా కొన్ని కోచింగ్ సెంటర్లకు లక్ష్మీప్రసన్నంగా మారిపోయింది. ఇటీవల తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు సంబంధించి పేపర్లు లీక్‌కావడం దేశవ్యాప్తంగా చర్చకు తెరలేపింది. ఆ సంస్థలో పనిచేసే కొందరు ఉద్యోగులే ప్రశ్నపత్రాలు తస్కరించి అమ్ముకున్న విషయం వెలుగు చూసింది. కోట్లాది రూపాయలు చేతులు మారాయి. ఇంకా దర్యాప్తు జరుగుతున్నది. పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినా శతకోటిదరిద్రాలకు అనంతకోటి ఉపాయాలన్నట్లు దళారులు ఏదోఒక రూపంలో ఎక్కడో ఒక చోట చొచ్చుకుపోయేందుకు ప్రయత్నం చేస్తున్నారు. అయితే నిరుద్యోగం అనేది ప్రభుత్వ ఉద్యోగాలతో మాసిపోయే అవకాశం లేదు. పరిష్కారం కూడా కాదు. తెలుగు రాష్ట్రాలతోసహా దేశవ్యాప్తంగా కోట్లాది మంది యువతీ యువకులు జీవనోపాధి కోసం ఎదురుచూస్తున్నారు. వీరందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పించడమనేది సాధ్యమయ్యే పనికూడా కాదు. అలా కోరుకోవడం సమంజసం కూడా కాదు. యువతే జాతి పురోగతికి మూలాధారం. నేటి బాలలు,యువకులే రేపటి దేశభవిత నిర్జేతలు, యువజన శక్తియుక్తులే దేశానికి బాటలంటూ ఉపన్యాసాలిస్తూ దేశవ్యాప్తంగా కోట్లాది రూపాయలు వెచ్చిస్తున్నా ఆశించిన ఫలితాలు కన్పించడం లేదు. యువజనుల్లో రోజురోజుకు నిరుత్సాహం పెరిగిపోతున్నది. నిరక్షరాస్యులైన యువతీ యువకులే కాదు ఉన్నత చదువులు అభ్యసించిన వారు కూడా నిరాశానిస్పృహలకు లోనవుతున్నారు. చివరకు దేశప్రగతికి పట్టుగొమ్మలైన గ్రామీణ ప్రాంతంలో ఉన్న యువత పరిస్థితి మరింత దారుణంగా తయారవుతున్నది. చదవిన చదువులకు తగ్గట్టుగా ఉపాధి దొరకకపోయినా, జీవించేందుకు అవసరమైన కనీస సంపాదనకుసైతం నోచుకోని దుర్భర పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారు. పనిచేసే శక్తి ఉంది. ఉన్నంతలో గొద్దోగొప్పో మేధశక్తి ఉంది. కష్టపడి పనిచేయాలనే ఉత్సాహం ఉంది. సంఘంలో తమకు ఒకస్థానం కల్పించుకోవాలనే తపన ఉంది. కానీ ఏ ఆధారం లేక, నిరుత్సాహంగా అర్థాకలితో అసంతృప్తితో అల్లాడిపోతున్నారు. ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర పాలకులు కళ్లుతెరవాలి. యువతీయువకుల్లో ఆత్మ విశ్వాసం పెంచాలి. ఇందుకు ముఖ్యంగా ప్రభుత్వ వైఖరిలో మార్పురావాలి. దేశవ్యాప్తంగా యువతీయువకుల కోసం సంక్షేమ కార్యక్రమాలు, స్వయం ఉపాధి పథకాల్లో త్రికరణశుద్ధిగా అవినీతికి, అవకతవకలకు అవకాశం లేకుండా వ్యవహరించగలిగితే కొంతమేరకైనా లక్ష్యానికి చేరవయ్యే అవకాశాలున్నాయి.

కవిత్వాన్ని సృష్టించేటప్పుడు ఉద్భవించే బాధలో ఆనందం ఉంటుంది. ఆ ఆనందం కవికి మాత్రమే తెలుసు.

విలియం కూపర్

యువతను మోసగించడం తేలిక. ఎందుకంటే వారు తొందరగా ఆశలు పెంచుకొని భ్రమల్లో పడిపోతారు.

అరిస్టాటిల్

ప్రజావాక్కు

మాటే మంత్రం

కొందరు మాటల మాంత్రికులు తమ మాటలతో ఎదుటివారిపై మంత్రం వేయగలరు. వారి మోసపూరిత మాటలు, కల్లబొల్లి కబుర్లతో ఎదుటివారిని కట్టిపడేస్తారు. పొగడ్తలతో ముంచెత్తుతారు. తాను చెప్పేదే వేదమని నమ్మిస్తారు. వారి చెప్పుడు మాటలు వింటే మనమే మోసపోతాం. అత్యంత శక్తివంతమైన ఆయుధం మోసపూరిత మాట. ఇది అన్ని రంగాలలో కనిపించే విషబీజం. ఈ మోసపూరిత మాటల వలన ఎంతో మంది అమాయకులు బలైపోతున్నారు.నిజాన్నిమాట్లాడే వారిపై నిందలు మోపడం,నిజాన్ని నిర్భయంగామాట్లాడే వారిని కించపరుస్తూ అవమానపరచడం వీరి నైజం. లోకులు కాకులు, వ్యక్తిత్వాన్ని చూడరు. చెప్పుడు మాటల్ని మాత్రం గుడ్డిగా నమ్మేస్తుంటారు. మన ముందు ఒక మాట, మన వెనుక ఒక మాట మాట్లాడే వీరితో భౌతికంగా దూరం పాటించాలి. మాటలు చాలా పదునైనవి కాబట్టి జాగ్రత్తగా ఉండాలి. మోసపూరిత మాటలు చెప్పేవారిపట్ల అప్రమత్తంగా ఉండాలి.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

పిల్లలను బడిబాట పట్టించాలి

పిల్లలను పనికి పంపితే తప్ప కుటుంబం గడవని స్థితిలో దేశంలోలక్షలాదిమంది బాలకార్మికులుగా బతుకులు వెళ్లతీస్తున్నారు. ప్రాథమిక పాఠశాల ఒక కిలోమీటర్ పరిధిలోనే ఉండాలని విద్యాహక్కు చట్టం పేర్కొన్నా గిరిజన, మారుమూల వెనుకబడిన ప్రాంతాల్లో అటువంటి పరిస్థితి లేదు. అలాఉన్నవాటిని కూడాపాఠశాలలు విలీనంపేరుతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పిల్లలకు దూరం చేయడం దారుణం. ప్రస్తుతవిద్యాసంవత్సరంలో సుమారుగా ఎనిమిది వందల పాఠశాలలను విలీనం చేయబోతున్నట్లు విద్యాశాఖ ప్రకటించడంబాధాకరం.ఇది పేదవిద్యార్థినీ విద్యార్థుల పాలిట శాపంగా మారనున్నది. మొత్తంగా చూస్తే దళిత, గిరిజన, ఒబిసి, మైనార్టీల్లో డ్రాపౌట్స్ అధికంగా ఉన్నాయి.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

ఎవరు గెలిచినా ప్రజాపాలన చేయాలి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలు దగ్గరపడుతున్నాయి. మనదేశంలో ముఖ్యంగా మన తెలుగు రాష్ట్రాల్లో ఏ పార్టీ గెలుస్తుందో చెప్పలేం. ఏ రాజకీయపార్టీ గెలిచినా అభ్యంతరం లేదు. కాని గెలిచిన తరువాత రాజకీయాలు మాని ప్రజాసేవ చేయడం నేర్చుకోవాలి. ప్రతిపక్షాలు పాలక పక్షాలకు సహకరించాలి. ప్రజాబలం ఎవరివైపు ఉంటే ఆ పార్టీ గెలువవచ్చు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు,సూర్యాపేట జిల్లా

అణు యుద్ధం వద్దు

ఐక్యరాజ్యసమితిలో సూపర్ పవర్ దేశాలైన ఐదు దేశాలు అణు ఆయుధాలు కలిగిఉండొచ్చు అనిఎన్‌పిటి, సిటిబిటి, ఒప్పందాల ద్వారా తెలుస్తోంది. ఈనిర్ణయం ఎంత ప్రమాదకరమో ఇప్పుడే తెలుస్తోంది.రష్యా-ఉక్రెయిన్ యుద్ధం మొదలైన ఒక సంవత్సరం దాటిపోయినా యుద్ధం ఓ కొలిక్కి రాకపోవడంతో రష్యా అధ్యక్షుడు పుతిన్ తమవద్ద అనేక అణ్వాయుధాలు ఉన్నాయని అణు యుద్ధానికి సైతం వెనుకాడబోమని పేర్కొనడం ప్రపంచానికి కంటిమీద కునుకులేకుండా చేస్తోంది.ఇప్పటికే కొన్ని అణ్వాయుధాలను బెలారస్‌కి తరలించారు. తాజాగా వాగ్నర్ గ్రూప్ రష్యాలో తిరుగుబాటులాంటి సాహసాన్నే చేసింది. ఇలాంటి క్లిష్టపరిస్థితుల్లో పుతిన్ విచక్షణ కోల్పోయి ఉక్రెయిన్ యుద్ధానికి త్వరగా ముగింపు పలకాలని అణ్వాయుధాలని ప్రయోగిస్తే ప్రపంచ మొత్తం తీవ్రమైన నష్టాన్ని చవిచూడాల్సి వస్తుంది. ఇప్పటికే రెండు ప్రపంచ యుద్ధాల అనుభవాలను చవిచూసిన ఈప్రపంచం మూడో ప్రపంచయుద్ధాన్ని భరించే స్థితిలో లేదు.

-సాకే మాధవ, సిద్దన్నగారిపల్లి, సత్యసాయిజిల్లా

రైలుభద్రతపై దృష్టిసారించాలి

రైలుభద్రతపై ప్రభుత్వం తగినశ్రద్ధ చూపడం లేదని రైల్వేఉద్యోగులసంఘాలు నిరసనలకు దిగుతున్నాయి. ఇటీవల కోరమండల్ ఎక్స్‌ప్రెస్‌కు జరిగిన ఘోర ప్రమాదం తర్వాత ప్రమాదానికి కారణాలను విశ్లేషించకుండా తూతూ మంత్రం చందాన దర్యాప్తు జరపడం వలన ఎటువంటి ప్రయోజనం ఉండబోదు. రైల్వేశాఖ భద్రతకోసం ప్రయాణీకులనుండి ప్రత్యేక సెస్ వసూలుచేస్తున్నా భద్రత మెరుగుపరచడం లేదని ఉద్యోగ సంఘాలు ఆరోపిస్తున్నాయి. రైల్వేభద్రతను మెరుగుపరచడానికి రానున్న కొన్నేళ్లలో ఒక లక్షల కోట్లు ఖర్చు చేయాలి. రెండు రైళ్లఢీ కొనడాన్ని నివారించడానికి రైళ్లలో 'కవాచ్' అనే యాంటీ కొలిషన్ పద్ధతినిఏర్పాటుచేసినట్లు రైల్వేమంత్రిత్వశాఖప్రచారం చేస్తోంది. దేశంలోని 97శాతం రైళ్లలో ఇది ఇంకా అమలు చేయలేదు.

-సి.సాయిరుత్విక్, నల్గొండ

స్పీడు బ్రేకర్ల ఎత్తు తగ్గించాలి

రాష్ట్రంలో ప్రజలు రద్దీగా ఉండే ప్రదేశాలలో విద్యాలయాలు, దేవాలయాలు, మార్కెటింగ్, రవాణా సౌకర్యాలు వివిధ ప్రదేశాలలో నిర్మించే స్పీడ్‌బ్రేకర్లు చాలాఎత్తుగా ఒక కట్టలాగా నిర్మించడం వలన వాహనాలకు తగలడం ద్వారా వాహనాలు మరమ్మతులకు డబ్బులు ఖర్చు చేయవలసి వస్తుంది. కనుక రవాణా శాఖ స్థానిక సంస్థలుస్పీడ్‌బ్రేకర్ల ఎత్తును తగ్గించాలి. వాహనాల యజమానులకు ప్రమాదాలు జరగకుండా చూడాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

తృణధాన్యాల సాగుపై దృష్టి సారించాలి

భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసి ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు.

డా.ఎం. సురేష్‌బాబు

ఆకలేస్తే అన్నం తినడం లేదా ఫాస్ట్‌ఫుడ్ తినడం, దాహమేస్తే కూల్‌డ్రింక్ తాగడం అలవాటు చేసుకున్న ప్రజలకు ఏమి తింటున్నాం, ఏమి తాగుతున్నామన్న సోయి లేకుండాపోయింది. అన్నం ఆరోగ్యానికి మేలు చేస్తుందా అంటే అదీ లేదు. లేనిపోని సమస్యలు తప్ప.ఆరోగ్యసమస్యలు వస్తున్నా అన్నాన్నే తింటున్నాం.చిన్నప్పటి నుంచి అలవాటు అయింది కదా. మన తల్లిదండ్రులు మనకు అన్నం తినడమే నేర్పించారు. తృణధాన్యాలు తినడం నేర్పించలేదు. అందుకే అన్నం తప్పించి ఇంకో తిండి తెలియని బతుకులు మనవి. ఇప్పుడిప్పుడే ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే ఏం తినాలి? ఏం తినకూడదు? ఎప్పుడు తినాలి? ఎప్పుడు తినకూడదు అన్న విషయాన్ని తెలుసుకుంటున్నారు. డాక్టర్లు కూడా ఆరోగ్యంగా ఉండలాంటే తృణధాన్యాలను తినాలంటూ సూచిస్తున్నారు. మన పూర్వీకులు చిరుధాన్యాలను తిని బతికినవాళ్లే. మనమే అన్నం తిని బతుకుతున్నాం. అనారోగ్యానికి గురువుతున్నాం. మన తాతలు, ముత్తాతలు చిరుధాన్యాలను తిన్నారు కాబట్టే వందేళ్లు సంతోషంగా బతికారు. ఇప్పుడు అవి తినడం లేదు కాబట్టి ముప్పైఏళ్లకు బిపి, షుగర్, మధుమేహం, కేన్సర్ కొన్ని తెచ్చుకుంటున్నారు. జొన్నలు, సజ్జలు, కొర్రలు, రాగులు, సామలు, అరికెలు, ఊదలు, అవిసెలు వీటిని తృణధాన్యాలు అంటారు. వీటన్నింటిలో ఉండే పోషకాలు కాల్షియం, ప్రోటీన్లు, పీచు పదార్థాలు, యాంటీ ఆక్సిడెంట్లు, మనిషికి వచ్చే రకరకాల లైఫ్‌స్టైల్ రోగాలను రానివ్వవు. ప్రతిరోజు చిరుధాన్యాలు తినడం అలవాటు చేసుకుంటే రోగాలను దూరం చేసినవారవుతారు. ముఖ్యంగా గుండెజబ్బులు, డయాబెటిస్, ఊబకాయం, నరాల బలహీనత, కీళ్ల నొప్పులు, రక్తస్రావం వంటి సమస్యలతో బాధపడుతున్న వాళ్లు తృణధాన్యాలు తింటే వాళ్లకు ఆ సమస్యలు తీరుతాయి. అందుకే ఇప్పుడు చిరుధాన్యాలకు మార్కెట్ మంచి గిరాకీ ఉంది. మిల్లెట్‌లు మానవులు పండించే తొలి పంటలలో ఒకటి. వాతావరణ మార్పు ఆహార లభ్యత ఎలా ప్రభావితం చేస్తుందో ప్రజలు తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. తృణధాన్యాలు ప్రపంచ ఉద్యమం. ఆహార భద్రత దిశలో ఒక ముఖ్యమైన ముందడుగు. చిరుధాన్యాలు సులభంగా పెరగగలవు, వాతావరణాన్ని, కరవును తట్టుకోగలవు. మిల్లెట్లు సమతుల్య పోషకాహారం. సహజ వ్యవసాయ విధానాలకు అనుగుణంగా తక్కువ నీరు అవసరం. మిల్లెట్స్ పండించడం రైతులకు, సమాజానికి అలాగే వాతావరణానికి ఎంతో మేలు చేకూరుస్తుంది. వాస్తవానికి తృణధాన్యాల వినియోగం గత పది సంవత్సరాలుగా దారుణంగా పడిపోయింది. ఒకప్పుడు దక్షిణాది రాష్ట్రాలు, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌ల్లో రాగులు, కొర్రలు, సజ్జలు, జొన్నలు ఆహారంగా ఉండేది. పది సంవత్సరాల కిందట 8.6 లక్షల హెక్టార్లలో తృణధాన్యాలు పండించేవారు. ఇప్పుడు కేవలం 1.86 లక్షల హెక్టార్లకు పరిమితమయింది. ఫార్మర్స్ ఇంటరెస్ట్ గ్రూప్ అలాగే రాష్ట్రాల మిల్లెట్ బోర్డులు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయ్యారు. దేశంలో రెండు విదతలుగా 25 కోట్ల సాయిల్ హెల్త్‌కార్డ్స్ ఇచ్చామని కేంద్ర ప్రభుత్వం చెబుతున్నా రైతులకు ఎంత మేరకు ఉపయోగపడుతుందో తెలుస్తూనే ఉంది. గత నాలుగు సంవత్సరాలుగా ఒక్కటంటే ఒక్క భూసార పరీక్షా చేపట్టని రాష్ట్రాలు ఉన్నాయి. చాలా రాష్ట్రాల్లో సేంద్రియ కర్బనం పూర్తిగా తగ్గింది. జాతీయ మట్టి సర్వే భూ వినియోగ ప్రణాళిక సంస్థ వారు స్థానిక సాగు భూములు తీరు తెన్నులు, వాతావరణ పరిస్థితులను బట్టి ఏయే పంటలు సాగు చేసుకుంటే ఫలితం బాగుంటుందని సూచనలు ఇస్తున్నారు. ఈ మధ్య వారు ప్రచురించిన నివేదికల్లో తెలుగు రాష్ట్రాల్లోని భూముల్లో సేంద్రియ కర్బనం అడుగంటిందని, ఇప్పటికైనా ప్రభుత్వం రైతులు జాగ్రత్తపడి సేంద్రియ కర్బనాన్ని కనీసం 0.7 కైనా పెంచుకోకపోతే భూములు సాగుయోగ్యం కాకుండాపోతాయని హెచ్చరించారు. భూమిని నమ్ముకోవడం అంటే పంట భూములు ప్రకృతి, సేంద్రియ వ్యవసాయం చేస్తూ సేంద్రియ కర్బనాన్ని పెంపొందించుకోవడం. భూమి ఆరోగ్యానికి సేంద్రియ కర్బనం ఒక ముఖ్యసూచిక. మన భూముల్లో 0.5 శాతం కన్నా సేంద్రియ కర్బనాన్ని పెంపొందించడం కష్టసాధ్యమని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. అయితే రసాయనిక ఎరువులకు పూర్తిగా స్వస్తి పలికి ప్రకృతి, సేంద్రియ వ్యవసాయ పద్ధతులు ఆచరిస్తున్న కొందరు రైతులు మాత్రం 2.0 శాతం వరకు పెంచుకోవడం సాధ్యమేనని నిరూపిస్తున్నారు. తక్కువ ఖర్చుతో స్వల్పకాలంలో సేంద్రియ కర్బనాన్ని పెంచుకునే అనేక మార్గాలున్నాయని సూచిస్తున్నారు. శ్రమ తక్కువ ఫలితం ఎక్కువగా ఉండాలని రైతులు భయంకరమైన గడ్డి మందుల వినియోగం చేపడుతున్నారు. కలుపు మొక్కల నివారణకు కూలీలు దొరకడం కష్టసాధ్యం. అలాగే దొరికినా ఎక్కువ కూలీ అడగడంతో గిట్టుబాటుకాక సంవత్సరం వరకు కలుపు రాకుండా ఉండడానికి గడ్డి,తుంగ, పార్థీనియం, పూలగడ్డి, గారభ తదితర నివారణ ప్రత్యామ్నయం లేక భూమి నిస్సారమైనా పర్వాలేదు బాగుపడతామనే మూర్ఖపు పట్టుదలలో రైతులు ఉన్నారు. భూమిపై ఆహార వైవిధ్యం అవశ్యకతను, పౌష్టికాహారలోపం గురించి నిరంతరం చెబుతున్న ఆహార శాస్త్రవేత్తల హెచ్చరికలను సలహాలను ప్రభుత్వం తుంగలో తొక్కింది. వ్యవసాయం ఏకపంటగా మారితే మన ఆరోగ్యం దెబ్బతింటుంది. ఆహార వైవిధ్యాన్ని పెంచడానికి తృణధాన్యాలు మంచి మార్గమని సూచించినా ప్రయోజనం లేదు. రైతులకు ప్రోత్సాహకాలు అలాగే మంచి విత్తనం, కనీస మద్దతు ధర కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమయింది. తృణధాన్యాల సాగు వల్ల సాగుదారులకు భూమి సారవంతమవుతుంది. అలాగే పర్యావరణానికి ప్రయోజనం చేకూరుస్తుంది.ఎందుకంటే వాటికి తక్కువ నీరు అవసరం. సహజ వ్యవసాయ విధానాలకు అనుకూలంగా ఉంటుంది.వ్యవసాయం ఏకపంటగా మారితే అది మన ఆరోగ్యం, మన భూముల ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. భారతదేశం 170 లక్షల టన్నుల కంటే ఎక్కువ తృణధాన్యాలు ఉత్పత్తిచేసి ప్రపంచ కేంద్రంగా మార్చడానికి ప్రణాళికలు రూపొందించాలి. ఆసియాలో ఉత్పత్తి చేయబడిన మిల్లెట్లు అగ్రగామిగా నిలువడానికి కృషి చేయాలి. ఇవి దాదాపు 131 దేశాలలో సాగవుతున్నాయి. ఆసియా, ఆఫ్రికాలో సుమారు 60 కోట్ల మందికి సాంప్రదాయ ఆహారం తృణధాన్యాలే. ఇంత గొప్ప మేలు కలిగించే చిరుధాన్యాల సాగు కేవలం ప్రచార ఆర్భాటాలకే పరిమితమయింది. రెండు తెలుగు రాష్ట్రాల్లో రైతులకు సరైన విత్తనం ఇవ్వడంలేదు. విత్తనం అందుబాటులో లేక రైతులు సుదూర ప్రాంతాల నుండి తెచ్చుకుంటున్నారు. రైతు భరోసా కేంద్రాలు, రైతు వేదికల్లో తృణధాన్యాలు దొరకడం లేదు. మిల్లెట్స్ సంవత్సరం సురక్షితమైన, స్థిరమైన, ఆరోగ్యకరమైన భవిష్యత్తు దిశగా సామూహిక ఉద్యమాన్ని ప్రారంభించాలని పౌర సమాజం, ప్రభుత్వం ఆకాంక్షించాలి. ●

ఉపాధ్యాయుల ప్రమోషన్లు ఎండమావేనా?

జి. తిరుపతి రెడ్డి

అందరికీ ఒకే రకమైన విద్య, నాణ్యమైన విద్య ప్రభుత్వరంగంలోనే కేజి నుండి పీజీ వరకు ఉచితంగా అందిస్తామంటే ఉద్యమకాలంలో ఎగిరి గంతేశారు. మన రాష్ట్రం మనకు వస్తే విద్య అందరికీ ఒకేరకంగా అందుతుందని ఆశపడ్డారు. కానీ వచ్చాక చూస్తే ఆ మాటలన్నీ నీటి ముటలని నిరూపితమవుతున్నది. ప్రతి సంవత్సరం విద్యారంగానికి బడ్జెట్‌ను తగ్గిస్తూ వస్తున్నారు. అన్ని వర్గాల పిల్లలకు ఒకే రకమైన విద్య అందించే బదులు కులాల వారీగా, మతాల వారీగా, గురుకులాలను ఏర్పాటు చేసి ఇదే మేము అందించే విద్య అని చెప్తున్నారు. అప్పటికే నడుస్తున్న ప్రభుత్వ పంచాయతీరాజ్ ఆధ్వర్యంలో నడిచే వేలాది పాఠశాలలను గాలికి వదిలేశారు. ఆయా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించకపోగా, ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయకపోవడం వలన పేదల పాఠశాలలు నిర్లక్ష్యానికి గురయ్యాయి. వేలాది టీచర్‌పోస్టులు ఖాళీలుగా ఉన్నాయి. సబ్జెక్టు టీచర్లు లేక పాఠశాలలు ఇబ్బందులకు గురవుతున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అర్హత కలిగిన చాలా మంది ఉపాధ్యాయులు పదోన్నతి రాక నిరాశకుగురువుతున్నారు. రాష్ట్రంలో 33 డిపార్ట్‌మెంట్లకు శాఖల వారీగా రెగ్యులర్‌గా ప్రమోషన్స్ ఇస్తున్నారు. ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్లు పొందని శాఖ ఏదైనా ఉందంటే అది విద్యాశాఖ మాత్రమే. ప్రస్తుతం హైకోర్టులో కేవలం బదలీలపై స్టే కొనసాగుతున్నది. ప్రభుత్వం అనుకుంటే ప్రమోషన్ల ప్రక్రియ చేపట్టవచ్చు. విద్యాశాఖ ఉన్నతాధికారుల నిర్లక్ష్యం, పాలకులు పట్టించుకోకపోవడం వలన ఉపాధ్యాయులు ప్రమోషన్లు అందని ద్రాక్ష అయ్యాయి. చాలా మంది ఉపాధ్యాయులు నియామకమైన పోస్టుల్లోనే 20 నుండి 30 సంవత్సరాలుగా సర్వీస్ చేసి అదే పోస్టులో రిటైర్డ్ కావడం బాధాకరం. ఇప్పటికే అర్హతలు ఉండి, ఖాళీ పోస్టులు ఉండి ప్రమోషన్ పొందకుండా వందలాది మంది టీచర్లు రిటైర్ అయ్యారు. వారు ఎంతో మనోవేదనకు గురవుతున్నారు. కొత్త రాష్ట్రంలో పరిపాలన సౌలభ్యం కోసం, ప్రజలకు పాలన అందుబాటు కోసం 2016లో జిల్లాలు ఏర్పాటు చేశారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. కానీ వారి ఆశలు అడియాశలే అవుతున్నాయి. అన్ని డిపార్ట్‌మెంట్లకు ఉన్నతాధికారుల పోస్టులను మంజూరు చేసిన ప్రభుత్వం విద్యాశాఖను మాత్రం విస్మరించింది. నూతనంగా 23 కొత్త జిల్లాలు ఏర్పాటు చేసి వాటికి జిల్లా విద్యాశాఖ అధికారి పోస్టులను మంజూరు చేయలేదు. అంతా ఇంచార్జీలతోని నడిపిస్తున్నారు. ఎస్‌సిఆర్‌టి ప్రొఫెసర్లను, డైట్ లెక్చరర్స్, అసిస్టెంట్ డైరెక్టర్‌లకు అదనపు బాధ్యతలు అప్పగించింది. దీనితో పర్యవేక్షణ లోపం వలన విద్యాశాఖ సరైన పద్ధతిలో నడవడం లేదు. రాష్ట్రంలో సుమారు 528 మండల విద్యాధికారుల పోస్టులు ఉంటే 21 మంది మాత్రమే పనిచేస్తున్నారు. నాలుగువేలకుపైగా ఉన్న ప్రధానోపాధ్యాయ పోస్టుల్లో 1900 ఖాళీలుగా ఉన్నాయి.మూడు దశాబ్దాలుగా ఉమ్మడి సర్వీస్ రూల్స్‌ను ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం వలన 90శాతం ఎంఈఓ పోస్టులు,92శాతం లెక్చరర్ పోస్టులు,వందలాదిగా డిప్యూటీ డివో పోస్టులు ఖాళీగా ఉండటం మూలంగా పర్యవేక్షణ అధికారులు లేని కారణంగా విద్యారంగం తీవ్రంగా నష్టపోతున్నది. 'ఉమ్మడి రాష్ట్రంలో కొన్ని రోజులు నెలవారీగా ప్రమోషన్లు, కొన్ని సంవత్సరాలు, సంవత్సరం కౌన్సెలింగ్ నిర్వహించి ప్రమోషన్స్ చేపట్టి ఉపాధ్యాయులకు మేలు చేసేవారు. నేడు రాష్ట్రంలో ప్రతిసంవత్సరం ప్రమోషన్స్ ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నది. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టి పెట్టకపోవడం శోచనీయం. 2015న ఒకసారి మాత్రమే ఉపాధ్యాయులు ప్రమోషన్ పొందారు.ఎనిమిది సంవత్సరాలుగా ప్రమోషన్ల ప్రక్రియ జరగకపోవడంతో ఉపాధ్యాయవర్గం తీవ్ర నిరాశకు లోనవుతున్నది. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే కోర్టులో ఉన్న కేసుల్ని ఎత్తివేయించి వెంటనే ప్రమోషన్లు, బదలీలు చేపట్టాల్సిన అవశ్యకత ఉన్నది. ప్రభుత్వం వెంటనే చొరవ చూపి హైకోర్టులో ఉన్న కేసుపై సరైన నిర్ణయం తీసుకొని ప్రమోషన్లు కల్పిస్తే విద్యారంగానికి మేలు జరుగుతుంది. అధికారులు ప్రమోషన్లను ఆర్థిక అంశంగా చూడకుండా విద్యాభివృద్ధిగా చూడాల్సిన బాధ్యత ఉంది. ప్రతి పాఠశాలలో ఖాళీ పోస్టులన్నీ భర్తీ చేస్తే విద్యావ్యవస్థ పటిష్

30-06Pg5:Layout 1 6/30/23 12:07 AM Page 1

కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో రెండుదేశాల రాయబారులు భేటీ

న్యూఢిల్లీ,జూన్ 29: భారత్‌తో తమ రెండుదేశాల సంబంధాలను పటిష్టంచేసుకునే అంశాలపై

రెండు అగ్రరాజ్యాలకు చెందిన రాయబారులు ఎఐసిసి అధ్యక్షుడు మల్లిఖార్జున్‌ఖర్గేను ఆయన నివాసంలో కలిసి చర్చించారు. జర్మనీ హైకమిషనర్ ఫిలిప్ ఆకర్‌మ్యాన్, ఆస్ట్రేలియా హైకమిషనర్ బ్యారీ ఓ ఫ్యారెల్‌లు ఇరువురు మల్లిఖార్జున్‌ను ఆయన నివాసంలోనే కలిసి చర్చలు జరి పారు. జర్మనీ దేశంలో దౌత్య పరమైన బంధం పటిష్టం చేసుకున్న దేశా ల్లో భారత్ మొట్టమొదటి దేశం అని ఖర్గే పేర్కొన్నారు. ప్రపంచ దేశాల తీరుతో చూసినా, ద్వైపాక్షిక హోదాతో చూసినా జర్మనీ భారత్‌కు అత్యంత కీలకమైన స్నేహ పూర్వకదేశమని పేర్కొ న్నారు. అత్యం త నమ్మకమైన, పర స్పరం గౌరవించుకునే దిశగా రెండుదేశాలు కృషిచేస్తున్నాయని తెలిపారు. అలాగే భారత్ ఆస్ట్రేలియాలకు అనేక అంశాల్లో భావసారూప్యత ఉందని, విభిన్నరంగాల్లో రెండుదేశాలమధ్య పరస్పరసహకారం ఎంతో ఉందని అన్నారు. మా వ్యూహాత్మక భాగస్వామ్యం రెండుదేశాలను మరింత ఉన్నతస్థాయికి చేర్చిందని అన్నారు. రెండుదేశాలమధ్య బంధం మరింత బలపడేందుకు ఉన్న మార్గాలపై ఆస్ట్రేలియా హైకమిషనర్‌తో చర్చించినట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు వెల్లడించారు.

టైటాన్ శకలాల్లో మానవ అవశేషాలు!

న్యూయార్క్, జూన్ 29: అట్లాంటిక్ మహాసముద్రంలో మునిగిపోయిన టైటానిక్ నౌక శకలాల వద్దకు బయల్దేరిన టైటాన్ అనే మినీ జలాంతర్గామి సాహసయాత్ర విషాదాంతమైన విషయం విదితమే. ఇప్పుడు ఆ మినీ జలాంతర్గామి శకలాలు తీరానికి చేరాయి. ఈ క్రమంలో మాన అవశేషాలుగా అను మానిస్తున్న భాగాలను నిపుణులు సేకరించారు. ఈ అవశేషాలను అమెరికాకు చెందిన వైద్య నిపుణులు విశ్లేషించనున్నారని యుఎస్ కోస్ట్ గార్డ్ వెల్లడించింది. ఇటీవల టైటానిక్ శకలాలను వీక్షించేందుకు వెళ్లి టైటాన్ జలాంతర్గామిలో ఈ యాత్ర నిర్వహకుడైన ఓషన్ గేట్ సిఇఒ స్టాక్టన్ రష్, పాకిస్థానీ బిలియనీర్ షాజాదా దావూద్‌తో పాటు ఆయన కుమారుడు సులేమాన్, యుఎఇలో ఉంటున్న బ్రిటిష్ వ్యాపారవేత్త హమీష్ హార్డింగ్, ఫ్రెంచ్ మాజీ నౌకాదళ అధికారి పాల్ హెన్రీ ఉన్నారు. ఇక ఈ మినీ జలాంతర్గామి అదృశ్యమైన కొద్ది గంటలకే విచ్ఛిన్నమైందనే అంచనాలు వెలువడ్డాయి. ఈ ప్రమాదానికి గల స్పష్టమైన కారణాలను గుర్తించడానికి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూసేందుకు గణనీయమైన కృషి అవసరమని ఈ విషాదంపై దర్యాప్తు జరుపుతోన్న కెప్టెన్ జేసన్ వెల్లడించారు. ఇదిలా ఉండగా, కెనడాలోని న్యూ ఫౌండ్‌లాండ్ అండ్ లాబ్రడార్ ప్రావిన్స్‌లో సెయింట్ జాన్స్ ఓడరేవుకు బుధవారం టైటాన్ శకలలు చేరుకున్న విషయం విదితమే. ఈ ప్రమాదానికి కారణాలేంటో తెలుసుకునేందుకు జరుగుతున్న దర్యాప్తులో ఇది కీలక పరిణామమని నిపుణులు అభిప్రాయం వ్యక్తంచేశారు. ఈ సాహసయాత్రలో సులేమాన్ స్థానంలో అతడి తల్లి క్రిస్టిన్ దావూద్ వెళ్లాల్సి ఉంది. అయితే కుమారుడి ఆసక్తిని గమనించిన ఆమె వెనక్కి తగ్గారు. ఈ విషయాన్ని ఆమె వెల్లడించారు. ఆ యాత్రలో భాగం కావాలని నా కుమారుడు ఎంతో ఆసక్తి ప్రదర్శించాడు.

దేశప్రజలకు మోడీ తొలి ఏకాదశి, బక్రీద్ శుభాకాంక్షలు

న్యూఢిల్లీ,జూన్ 29: తొలి ఏకాదశి, ఈద్ ఉల్ అథా సందర్భంగాను ప్రధానిమోడీ భారత ప్రజలకు శుభాకాంక్షలు అందచేసారు. ఈదుల్ అధా సందర్భంగా అందరి కుటుంబాల్లో మతసామరస్యం మరింత పెంపొందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తంచేసారు. అలాగే సమాజంలో సర్వమానవ సమానత్వం నెలకొంటుందని ఆయన ఆకాంక్షించారు. భగవాన్ విఠల్ ఆశీస్సులతో దేశ ప్రజలందరూ శాంతి సామరస్య వాతావరణంలో పరస్పరం గౌరవించుకోగలరని మోడీ ఆకాంక్షించారు. గురువారం సంభవించిన ఆషాది ఏకాదశితో విష్ణుమూర్తి నాలుగునెలలపాటు విశ్రాంతిలోకి వెళతారని ప్రజలు విశ్వసిస్తారని, ఈ విశ్రాంతినే చాతుర్మాస్ అని చెపుతుంటారని ప్రజలకు ఈకాలం ఎంతో ప్రాధాన్యతమైనదని అన్నారు. తొలి ఏకాదశిరోజున ప్రజలు మరింత భక్తిప్రపత్తులతో కొనసాగాలని, వర్కారి సాంప్రదాయం ప్రకారం ప్రజలు పూజలు చేసి భగవాన్ విఠల్ ఆశీస్సులు అందుకోగలరని తెలిపారు.

వంశపారంపర్య, ఓటు బ్యాంకు రాజకీయాలకు చెక్ పెట్టిన బిజెపి

బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

జైపూర్, జూన్ 29: ప్రధానమంత్రి నరేంద్రమోడీ అమెరికాలో ఇటీవల జరిపిన తన పర్యటనలో భాగంగా అంతరిక్షం, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు, సాంకేతిక మద్దతు ఒప్పందాలపై సంతకాలు జరిగాయని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా గురువారం అన్నారు. అయితే గతంలో ప్రధానమంత్రులు జరిపై విదేశీ పర్యటనలు ఉగ్రవాదంపై చర్చలు జరపడానికి మాత్రమే పరిమితమయ్యేవని ఆయన అన్నారు. రాజస్థానలోని భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీ సందర్భంగా బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా ప్రసంగిస్తూ పైవిధంగా అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలో వచ్చాక వంశపారంపర్య, ఓటుబ్యాంకు రాజకీయాలను రూపుమాపిందంటూ ప్రత్యర్థి పార్టీలను దుయ్యబట్టారు. అలాగే, దేశంలోని పార్టీలన్నీ కుటుంబ పార్టీలుగా తయారయ్యారని, కానీ బిజెపి పార్టీయే ఓ కుటుంబంగా ఉంటుందని, అలాగే వ్యవహరిస్తుందని జెపి నడ్డా అన్నారు. ఇంతకుముందు ప్రధానమంత్రులు అమెరికా పర్యటనలకు వెళ్లినప్పుడు ఆ పర్యటలను కేవలం ఉగ్రవాదాన్ని ఎలా ఎదుర్కోవాలా అనే అంశంపైనే చర్చలు జరిపేందుకు ఉపయోగించుకునే వారని, కానీ ప్రధాని మోడీ ఇటీవల అమెరికా పర్యటలనకు వెళ్లినప్పుడు అంతరిక్షం, ఎఫ్‌డిఐ, సాంకేతిక మద్దతు వంటి ఒప్పందాలపై సంతకాలు చేశారని ఆయన అన్నారు. ప్రస్తుతం భారత్ గురించి మాట్లాడేటప్పుడు ఎవరూ కూడా పాకిస్థాన్ గురించి ప్రస్తావించరని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. ప్రధాని మోడీ నాయకత్వంలో దేశాన్ని సురక్షితంగా ఉంచుకునే సామర్థ్యాన్ని మనం అందిపుచ్చుకున్నామని ఆయన అన్నారు. భరత్‌పూర్‌లో నిర్వహించిన ర్యాలీలో ప్రసంగించడానికి ముందు జెపి నడ్డా ఇక్కడ కొత్తగా నిర్మించిన బిజెపి కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. కాగా, కార్యక్రమానికి రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి వసుంధరారాజే తదితర నేతలు హాజరయ్యారు. అలాగే రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష నేత రాజేంద్ర రాథోడ్ భరత్‌పూర్‌లో మీడియాతో మాట్లాడుతూ యూనిఫామ్ సివిల్ కోడ్ అవసరమెంతమైనా ఉందన్నారు. అందరికీ ఒకే చట్టం ఉండాలని అంటూ దీనిపై పార్టీ కేంద్ర నాయకత్వం నిర్ణయం తీసుకోవాలి స్సి ఉందని ఆయన అన్నారు. ద్వంద్వ చట్టాలతో దేశం ఎలా పనిచేస్తుందని, ఎలా ముందుకెళుతుందని అంటూ ఏకరూప సివిల్ కోడ్ అవసరాన్ని మంగళవారం ప్రధానమంత్రి నరేంద్రమోడీ నొక్కి చెప్పారు.

యుసిసి అంశాన్ని ప్రతిపక్షా పార్టీలు సాకుగా తీసుకుని ముస్లిం సమాజాన్ని తప్పుదోవ పట్టించడమే కాకుండా ముస్లింలను రెచ్చగొడుతున్నాయని ఆయన ఆరోపించారు.

రూ.4 కోట్ల బీమా కోసం స్నేహితుడినే చంపి తానే చనిపోయినట్లు నమ్మించిన యువకుడు

ఛండీగఢ్, జూన్ 29: మానవ జీవితాల్లో ప్రధానంగా మారిన డబ్బు మనుషులను కిరాతకంగా మార్చుతోందని చెప్పడానికి ఇది మరో ఉదాహరణ. వ్యాపారంలో నష్టపోయిన ఓ వ్యక్తి తన పేరున ఉన్న రూ.4 కోట్ల బీమా సొమ్మును కొట్టేసేందుకు ప్లాన్ చేశాడు. స్నేహితుడిని దారుణంగా చంపేసి ఆపై తానే చనిపోయినట్లు నమ్మించే ప్రయత్నం చేశాడు. పంజాబ్‌లో జరిగిందీ ఘటన. హతుడు సుఖ్‌జీత్ సింగ్ భార్య జీవన్‌దీప్ కౌర్ కనిపించడం లేదన్న ఫిర్యాదుతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనకు సంబంధించి రాందాస్ నగర్ ప్రాంతానికి చెందిన గురుప్రీత్ సింగ్, ఆయన భార్య ఖుష్‌దీప్ సింగ్, మరో నలుగురిని పోలీసులు అరెస్ట్ చేశారు. వ్యాపారంలో నష్టపోయిన గురుప్రీత్ తన భార్య మరో నలుగురు, స్వ్యందర్ సింగ్ సంగ్ర, జస్పాల్ సింగ్, దినేశ్ కుమార్, రాజేశ్‌కుమార్‌తో కలిసి సుఖ్‌జీత్ హత్యకు కుట్ర పన్నాడు. అతడిని చంపి తానే చనిపోయినట్లు నమ్మించడం ద్వారా తన పేరున ఉన్న రూ.4 కోట్ల బీమా సొమ్మును సొంతం చేసుకుని అప్పుల నుంచి బయటపడాలని పథకం వేశాడు. సుఖ్‌జీత్‌ను చంపే ఉద్దేశంతో గురుప్రీత్ అతడితో స్నేహం చేశాడు. ఈ క్రమంలో ఈ నెల 19న సుఖ్‌జీత్ హఠాత్తుగా అదృశ్యమయ్యాడు. తన భర్త కనిపించడం లేదంటూ అతడి భార్య పోలీసులకు ఫిర్యాదు చేసింది. దర్యాప్తు ప్రారంభించిన పోలీసులు పాటియాలా రోడ్డులోని ఓ కాలువ వద్ద సుఖ్‌జీత్ మోటార్ సైకిల్, చెప్పులను గుర్తించారు. దీంతో అతడు ఆత్మహత్య చేసుకుని ఉంటాడని భావించారు. మరోవైపు గుర్‌ప్రీత్ కొన్ని రోజులుగా తన భర్త కోసం మద్యం కొంటున్నట్లు సుఖ్‌జీత్ భార్య పోలీసులకు తెలిపింది. దీంతో ఆ దిశగా విచారణ జరిపిన పోలీసులకు గురుప్రీత్ రోడ్డు ప్రమాదంలో చనిపోయినట్లు అతడి కుటుంబసభ్యులు తెలిపారు. వాని సమాధానంతో అనుమానించిన పోలీసులు గురుప్రీత్ కుటుంబసభ్యులను మరోమారు ప్రశ్నించడంతో అసలు విషయం వెలుగులోకి వచ్చింది. రూ.4 కోట్ల ఇన్సూరెన్స్ డబ్బు కోసమే ఈ నాటకం ఆడారని, గురుప్రీత్ బతికే ఉన్నాడని నిర్ధారించుకున్నారు. మరోవైపు గురుప్రీత్ రోడ్డు ప్రమాదంలో మరణించినట్లు ఆయన కుటుంబసభ్యులు రాజ్‌పురా పోలీస్ స్టేషన్‌లో ఈ నెల 20న ఫిర్యాదు చేసినట్లు తేలింది. అంతకుముందు రోజులు సుఖ్‌జీత్‌ను మద్యం మత్తులో ముంచి అపస్మారక స్థితిలోకి తీసుకెళ్లాడు. ఆ తర్వాత అతడి దుస్తులు విప్పి తాను వేసుకుని, తన దుస్తులను అతడికి తొడిగాడు. ఆపై ట్రక్కు కిందకి తోసి ఎవరూ గుర్తుపట్టకుండా నుజ్జునుజ్జు చేశాడు. చివరికి విషయం వెలుగులోకి రావడంతో అందరూ జైలుపాలయ్యారు.

రథయాత్ర ప్రమాదంపై మేజిస్టీరియల్ విచారణ

మృతులు, గాయపడిన వారికి ఆర్థికసాయం: త్రిపుర సిఎం మాణిక్‌సాహా

అగర్తలా,జూన్ 29: త్రిపురలో నిర్వహించిన ఉల్టారథయాత్ర ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం మరో 15 మందికి తీవ్రగాయాలు జరిగిన సంఘటనపై ముఖ్యమంత్రి మాణిక్‌సాహా దర్యాప్తునకు ఆదేశించారు. త్రిపురలోని ఉనాకోటి జిల్లాలో ముందురోజు రథానికి 133కెవి విద్యుత్‌వైర్లు తగిలి షాక్ ఇవ్వడంతో ఏడుగురు అక్కడికక్కడేచనిపోగా మరో 15 మందికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ సంఘటనపై మెజిస్టీరియల్ విచారణకు ఆదేశించామని, నివేదిక అందిన వెంటనే చర్యలు తీసుకుంటామని సాహా చెప్పారు. ముఖ్యమంత్రి స్వయంగా హోంశాఖను పర్యవేక్షిస్తున్నారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే కుమార్‌ఘాట్‌కు రైలులో వెళ్లి ప్రమాదంపై ఆరాతీసారు. రథయాత్ర ఏడురోజుల అనంతరం ఈ రథం తిరిగి జగన్నాథ్ బారి దేవాలయానికి వెళుతున్న సమయంలో ఈప్రమాదం చోటుచేసుకుంది. సీఎం సాహా చికిత్సపొందుతున్నవారిని ఆసుపత్రికివెళ్లి పరామర్శించారు. నాలుగులక్షలు మృతుల కుటుంబాలకు, 2.5 లక్షల రూపాయలు తీవ్ర గాయాలపాలయినవారికి, 75వేల రూపాయలు స్వల్పగాయాలయినవారికి అందిస్తున్నట్లు ప్రకటించారు. ఇప్పటికే ప్రధానమంత్రి రెండులక్షల రూపాయలు చొప్పున మృతుల కుటుంబాలకు

ప్రకటించారు. 50వేల రూపాయలు గాయపడినవారికి పిఎం రిలీఫ్‌ఫండ్‌నుంచి అందిస్తారు. చికిత్సపొందుతున్న వారి పూర్తి ఖర్చులనుప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. అవసరమైతే గాయపడినవారికి బయట ఆసుపత్రుల్లో చికిత్సకు కూడా పంపిస్తుందని, ఆఖర్చుకూడా ప్రభుత్వమే భరిస్తుందని సాహా తెలిపారు. రాష్ట్ర విద్యుత్‌మంత్రి రతన్‌లాల్‌నాథ్ విద్యుత్ శాఖ డిజిఎం కుమార్‌ఘాట్ సర్కిల్ అధికారులను ఈసంఘటనపై పూర్తి విచారణజరిపి నివేదిక ఇవ్వాలనికోరినట్లు సోషల్‌మీడియా పోస్టుపెట్టారు. తాను త్రిపురలో లేనని, సంఘటన వివరాలను స్థానిక ఎమ్మెల్యే భగబాన్‌దాస్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నట్లు తెలిపారు.

సుశాంత్ మృతికేసులో కీలక సాక్ష్యాలు లభ్యం

మహారాష్ట్ర డిప్యూటీ సిఎం ఫడ్నవీస్

ముంబై, జూన్ 29: బాలీవుడ్ నటుడు సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మరణంపై మిస్టరీ ఇంకా వీడట్లేదు. తాజాగా ఈ కేసుపై మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కేసుకు సంబంధించిన కీలకమైన సాక్ష్యాలను సేకరించినట్లు తెలిపారు. మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆయన ఈ విషయాలను వెల్లడించారు. సుశాంత్ సింగ్ రాజ్‌పుత్ మృతిపై జరుగుతున్న సిబిఐ దర్యాప్తు గురించి దేవేంద్ర ఫడ్నవీస్ స్పందిస్తూ,ీ ఈ కేసులో తొలుత ఉన్న సమాచారం వాళ్లూవీళ్లు చెప్పిన మాటల ఆధారంగానే ఉంది. కానీ ఆ తర్వాత కొంతమంది ఈ కేసుకు సంబంధించి తమ వద్ద బలమైన సాక్ష్యాలు ఉన్నాయని చెప్పారు. దానిపై మేం చర్యలు చేపట్టాం. వారి వద్ద ఉన్న ఆధారాలను పోలీసులకు సమ ర్పించాలని కోరాం. ప్రాథమిక సాక్ష్యాలను సేక రించాం. ప్రస్తుతం వాటి విశ్వస నీయతను అధికారులు పరిశీలిస్తున్నారు. దర్యాప్తు కొన సాగుతోంది. ఈ దశలో నేను కేసు గురించి ఏం చెప్పలేను' అని వెల్లడించారు. 2020 జూన్ సుశాంత్

సింగ్ రాజ్‌పుత్ ముంబైలోని తన అపార్ట్‌మెంట్‌లో విగత జీవిగా కనిపించిన విషయం విదితమే. ఆయన మృతి బాలీవుడ్‌తో పాటు దేశ వ్యాప్తంగా సినీ అభిమానులను షాక్‌కు గురిచేసింది. తొలుత ఆయనది ఆత్మహత్య అని వార్తలు వచ్చాయి. అయితే సుశాంత్ మృతితో కుట్ర కోణం ఉందని ఆయన కుటుంబసభ్యులు ఆరోపించారు.

దీంతో ఈ కేసులో సిబిఐ దర్యాప్తు చేపట్టింది. అయితే మూడేళ్లు గడచినా, ఇప్పటి వరకు ఈ కేసులో ఎలాంటి పురోగతి లభించకపోవడం విశేషం. మరోవైపు సుశాంత్ మరణానికి వారం రోజుల ముందే ఆయన మాజీ మేనేజర్ దిశా సాలియన్ అనుమానాస్పద పరిస్థితుల్లో మృతి చెందారు.

రష్యాపై తిరుగుబాటులో అసలు ప్రిగోజిన్ ప్లాన్ ఏమిటి?

మాస్కో, జూన్29: రష్యాలో తిరుగబాటు చేసిన వాగ్నర్ బాస్ ప్రిగోజిన్ రక్షణశాఖలో ఇద్దరు వ్యక్తులను లక్ష్యంగా చేసుకొన్నాడని అమెరికా పత్రిక వాల్‌స్ట్రీట్ పేర్కొంది. వీరిని బంధించాలనే లక్ష్యంతో అతడు రొస్తోవ్ ఆన్ డాన్‌లోని సైనిక స్థావరాన్ని ఆధీనంలోకి తీసుకొన్నాడని వెల్లడించింది. రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, ఆర్మీ జనరల్ గెరసిమోవ్ ఉక్రెయిన్ సైనిక స్థావరాన్ని ఆధీనంలోకి తీసుకొన్నాడని వెల్లడించింది. రక్షణ మంత్రి సెర్గీ షోయిగు, ఆర్మీ జనరల్ గెరసిమోవ్ ఉక్రెయిన్ సరిహద్దుల సందర్శనకు వచ్చిన సమయంలో తన కుట్రను అమలు చేయాలని ప్రిగోజిన్ భావించాడు. ఈ కుట్రను రెండు రోజులు ముందే రష్యా ఫెడరల్ సెక్యూరిటీ సర్వీస్ పసిగట్టింది. దీంతో ప్రిగోజిన్ కూడా చివరి నిమిషంలో తన పథకాన్ని పూర్తి చేసుకుని మాస్కో దిశగా కిరాయి సైన్యంతో కవాతు మొదలుపెట్టాడు. ఈ క్రమంలో మార్గం మధ్యలో ఉన్నరొస్తోవ్ ఆన్ డాన్‌లోని సైనిక స్థావరాలను వాగ్నర్ గ్రూప్ ఆక్రమించుకొంది. ప్రిగోజిన్ తిరుగుబాటును నిలిపివేసే సమయానికి ఈ కిరాయి సైన్యం మాస్కో వైపు పయనం మొదలుపెట్టింది. ఈ మొత్తాన్ని చూస్తే కీలక సైనిక నాయకత్వాన్ని బంధించాలనే ఉద్దేశంలో ప్రిగోజిన్ ఉన్నాడని ఐరోపాకు చెందిన భద్రతా నిపుణులు వెల్లడించారు. కాకపోతే అతడి వద్దఖచ్చితమైన ప్రణాళిక ఉండనడానికి ఆధారాలు లేవన్నారు. మరోవైపు రష్యా సైన్యంలోని ఓ కీలక కమాండర్‌కు కూడా ప్రిగోజిన్ తిరుగుబాటు చేస్తాడనే విషయం తెలుసని అమెరికా పత్రికలు పేర్కొన్నాయి. ఈ తిరుగుబాటు మొదలయ్యాక అతడే ప్రిగోజిన్‌ను వెనక్కి తగ్గాలని కోరాడని పేర్కొన్నాయి. ఈ రకంగా తాను పుతిన్ పక్షం వహిస్తున్నట్లు సంకేతాలు పంపినట్లు వెల్లడించాయి. ఐరోపాలోని ఇంటెలిజెన్స్ వర్గాలు ప్రిగోజిన్ పథకాల గురించి రష్యా భద్రతా దళాల్లోని కొన్ని వర్గాలకు తెలి సిన ఉన్నత స్థాయిలోని వారికి తెలియ జేయలేదని చెబుతున్నాయి. అతడి పథకాలు విజయవంతం కావాలని ఆశించినట్లు పేర్కొన్నాయి.

కొలీజియంలోకి జస్టిస్ బి.ఆర్ గవాయ్ జస్టిస్ సూర్యకాంత్

న్యూఢిల్లీ, జూన్ 29: సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై.చంద్రచూడ్ నేతృత్వంలోని కొలీజియంలో మార్పులు చేర్పులు జరిగాయి. కొలీజియం సభ్యులు జస్టిస్ కె.ఎం.జోసెఫ్, జస్టిస్ అజయ్ రస్తోగీ పదవీ విరమణ చేయడంతో వారి స్థానంలో జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లను సిజెఐ తీసుకున్నారు. కొత్త కొలీజియంలో సిజెఐతో పాటు, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లు సభ్యులు. వీరిలో జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ బి.ఆర్.గవాయ్, జస్టిస్ సూర్యకాంత్‌లకు భవిష్యత్తులో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి అయ్యే అవకాశాలు ఉన్నాయి. ప్రస్తుతం వేసవి సెలవుల్లో ఉన్న సర్వోన్నత న్యాయస్థానం వచ్చే నెల 3న తెరుచుకోనుంది. ఇటీవల ముగ్గురు న్యాయమూర్తులు పదవీ విరమణ చేయడంతో సుప్రీంకోర్టు జడ్జీల సంఖ్య పూర్తి సామర్థ్యమైన 34 సభ్యుల నుంచి 31కి తగ్గిపోయింది. జులై 8న జస్టిస్ కృష్ణమురారి కూడా పదవీ విరమణ చేయనున్నారు. దీంతో ఈ సంఖ్య 30కి పరిమితం కానుంది. ఈ ఖాళీలను కొత్త కొలీజియం భర్తీ చేయాల్సి ఉంటుంది. హైకోర్టు న్యాయమూర్తుల పేర్లను సిఫార్సు చేసే ముగ్గురు సభ్యుల కొలీజియంలోనూ ఒక మార్పు జరిగింది. జస్టిస్ కె.ఎం.జోసెఫ్ స్థానంలో జస్టిస్ సంజీవ్ ఖన్నా వచ్చారు. సిజెఐ జస్టిస్ డి.వై.చంద్రచూడ్, జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్ ఇందులోని ఇతర సభ్యులు.

ఆఫ్రికా టీనేజర్‌ను కాల్చి చంపిన పోలీసులు ఫ్రాన్స్‌లో విధ్వంసం

ఫ్రాన్స్, జూన్29: ఉత్తర ఆఫ్రికా జాతీయుడైన 17 ఏళ్ల టీనేజర్‌ను పోలీసులు కాల్చిం చంపడంపై ఫ్రాన్స్ అట్టుడుకుతోంది. పారిస్ శివారులోని నాంటెర్రిలో ట్రాఫిక్ స్టాప్ ప్రాంతంలో కుర్రాడిని పోలీసులు కాల్చి చంపడంపై నిరసనలు వెల్లువెత్తాయి. పోలీస్ స్టేషన్‌పై టపాసులు విసిరిన నిరసకారులు కార్లకు మంటపెట్టారు. వరుసగా రెండో రాత్రి కూడా అల్లర్లు కొనసాగాయి. ఆందోళనకారులను అడ్డుకునేందుకు లీల్లీ, టౌలౌస్ నగరాల్లో పోలీసులు పెద్ద ఎత్తున మోహరించారు. అమీన్స్, డిజోన్, ఎస్సోలోను అశాంతి నెలకొంది. పారిస్‌లోని మరికొన్ని ప్రాంతాల్లోనూ ఘర్షణలు జరుగుతున్నట్లు స్థానిక మీడియా పేర్కొంది. పారిస్ తూర్పు దిక్కున ఉన్న మాంట్రూయిల్ టౌన్ హాల్‌పైకి నిరసకారులు డజన్ల కొద్దీ టపాసులను విసురుతున్న వీడియోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి. టీనేజర్‌పై పోలీసుల కాల్పులను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మా న్యుయేల్ మక్రాన్, వివరించలేని, క్షమించ రానివిగా పేర్కొన్నారు. నాంటెర్రిలో ట్రాఫిక్ తనిఖీల సందర్భంగా 17 ఏళ్ల నయెల్ అనే డెలివరీ వాహన డ్రైవర్‌పై అనుమానంతో పోలీసులు కాల్పులు జరిపారు.

ప్రభుత్వ ఉద్యోగ పరీక్షకు ఒకరికి బదులు వేరొకరు

నకిలీల భరతం పట్టిన కృత్రిమ మేధ

లక్నో, జూన్29: ఉద్యోగ నియామకం కోసం నిర్వహించిన పరీక్షకు అసలు అభ్యర్థి స్థానంలో హాజరైన నకిలీలను కృత్రిమ మేధ పట్టించింది. ఉత్తరప్రదేశ్‌లో విలేజ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ ఉద్యోగాలకు రాత పరీక్ష నిర్వహించారు. అసలైన అభ్యర్థులకు బదులుగా పరీక్షకు హాజరైన వారిని పోలీసులు అరెస్టు చేశారు. కృత్రిమ మేధ ఆధారిత ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్ సాయంతో వీరి మోసం బయటపడినట్లు అధికారులు తెలిపారు. అత్యధికంగా లక్నోలో 11 మంది నకిలీ అభ్యర్థులు పట్టుబడ్డారు. గౌతమ్ బుద్ధ నగర్, ఘాజియాబాద్ జిల్లాల్లో 12 మందిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నకిలీ అభ్యర్థుల్లో ఓ మహిళ కూడా ఉన్నారని తెలిపారు. యూపి సబార్డినేట్ సర్వీసెస్ కమిషన్ నిర్వహించిన పరీక్షల్లో మొత్తం 87 మంది నకిలీ అభ్యర్థులను అరెస్ట్ చేశామని పోలీసులు తెలిపారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ మార్గదర్శకత్వంలో పరీక్షలను ఎటువంటి అవకతవకలు జరగకుండా నిర్వహించడానికి యుపిఎస్ఎస్ఎస్సీ అన్ని ప్రయత్నాలు చేసింది. పరీక్షా కేంద్రంలో కార్యకలాపాలను ప్రత్యక్ష ప్రసారం చేయడంతో నిశితంగా పరిశీలించి, పర్యవేక్షించడం జరిగింది అని సీనియర్ పోలీస్ అధికారి తెలిపారు. అధునాతన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫేస్ రికగ్నిషన్ సాఫ్ట్‌వేర్, టెక్నాలజీని ఉపయోగించడం, స్పెషల్ టాస్క్ ఫోర్స్, స్థానిక పోలీసు యంత్రాంగం క్రియాశీల మద్దతుతో మంగళవారం 87 మంది నకిలీ అభ్యర్థులు పట్టుబడ్డారు అని చెప్పారు. లక్నోలో అత్యధికంగా 11 మంది, బాందాలో 10, అలీగఢ్ 8,

కాన్పూర్ 8, వారణాసి 8, ఘాజియాబాద్ 7, గోరఖ్‌పుర్ 6, అజంగఢ్ 5, గౌతమ్ బుద్ధనగర్ 5, మీర్జాపూర్ 5, ఆగ్రా 4, ఝాన్సీ 4, బస్తీ 2, బరేలీ, మీరట్, ప్రయాగ్‌రాజ్, మొరాదాబాద్‌లో ఒక్కొక్కరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి ఎఫ్ఐఆర్ దాఖలు చేసినట్లు పేర్కొన్నారు.

షహబాద్ డెయిరీ హత్యకేసులో 640 పేజీల ఛార్జిషీట్

నిందితుడికి మరణశిక్ష విధించాలని పోలీసుల వాదనలు

న్యూఢిల్లీ,జూన్ 29: ఢిల్లీలోని షాబాద్ డైయిరీవద్ద జరిగిన బాలిక హత్యకేసులో మాజీ బాయ్‌ఫ్రెండే నిందితుడని తేలింది. నిందితుడు కాపుకాచి ఆయువతిని అనేక సార్లు పొడవడంతో తీవ్ర రక్తస్రావంతో ఆ బాలిక చని పోయింది. ఈకేసును నెలరోజుల్లోపే ఛేదించి ఢిల్లీ పోలీసులు 640 పేజీల ఛార్జిషీటును దాఖలుచేసారు. రోహిణి కోర్టులో గురువారం అభియోగపత్రం దాఖలయింది. లైంగిక వేధింపులు, హత్య సెక్షన్లకింద నిందితుడు సాహిల్‌పై కేసునమోదుచేసారు. ఐపిసి 302, 354ఎ, 509 కింద కేసులునమోదుచేసినట్లు స్పెషల్ కమిషనర్ దీపేందర్‌పాథక్ తెలిపారు. అంతేకాకుండా సాహిల్‌పై పోక్సో చట్టం సెక్షన్ 3(2)(బ) ఎస్సీఎస్టీ చట్టం, ఆయుధచట్టం సెక్షన్ 25,27 కింద కూడా కేసులునమోదుచేసారు. బాధితురాలి తండ్రి నిందితుడికి ఖచ్చితంగా ఉరిశిక్ష పడాల్సిందేనని

పేర్కొన్నారు. పోలీసులు సమర్థవంతంగా శరవేగంగా దర్యాప్తుచేసారని చెప్పాడు. ఉత్తరప్రదేశ్‌నుంచి వచ్చిన ఈ కుటుంబం చిన్న సింగిల్‌బెడ్‌రూమ్ ఇంటిలో నివసిస్తున్నారు. తల్లితండ్రులతోపాటు ఆ బాలిక మరో పదేళ్ల సోదరుడు ఉన్నారు. తన అక్కకు ఏమయిందోకూడా తెలుసుకోలేని వయసు ఆతడిది. పదోతరగతి పరీక్షలురాసిన ఈ బాలిక ఇటీవలే ఉత్తీర్ణురాలయినట్లు తెలిపింది. న్యాయవాది అవుతానని ఆమె చెప్పేదని, ఆలోపు ముందు ఇంటర్మీడియే

30-06Pg6exHMNWJQE:Layout 1 6/30/23 12:05 AM Page 1

పర్యావరణ పరిరక్షణ పౌరులందరి బాధ్యత

ఉద్బోధించిన పలువురు వక్తలు

జగ్గయ్యపేట, జూన్ 29, ప్రభాతవార్త : సకల జీవరాశి ఉనికికి ప్రమాద ఘంటికలు మోగించే కాలుష్య సమస్యల నుండి బయట పడేందుకు పర్యావరణ పరిరక్షణ పౌరులందరు ప్రాథమిక బాధ్యతగా స్వీకరించాలని, మొక్కలను నాటి వాటిని సంరక్షించుకోవటం అత్యావశ్యమని పలువురు వక్తలు ఉద్బోధించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని సెయింట్ ఆన్స్ అమెరికన్ హాస్పటల్ అనుబంధ సంస్థ సర్వజన స్నేహ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో పర్యావరణ పరిరక్షణ ఆకాంక్షిస్తూ అవగాహన సభ, భారీ ర్యాలీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ఈకార్యక్రమంలో టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య), ఏపి ప్రభుత్వవిప్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ చైర్‌పర్సన్ సామినేని విమలాభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. విద్యాసంస్థలు, కర్మాగారాల వారు పర్యావరణను రక్షించుకునేందుకు బాధ్యత వహించాలని, ప్రభుత్వం కూడా ఎంతో సహాయ సహకారాలను కూడా అందిస్తుందని, ఆరోగ్యకరమైన జీవన విధానాల కోసం మార్పు అవసరమని తమ ప్రసంగాల్లో నాయకులు ఉద్ఘాటించారు.

స్ఫూర్తిదాయకమైన సందేశాన్ని ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్స్ తుమ్మల ప్రభాకర్, హఫీజున్నీసా ఫిరోజ్‌ఖాన్, కౌన్సిలర్ వట్టెం మనోహర్, కెసిపి సిమెంట్స్ ఉపాధ్యక్షులు మధుసూదనరావు,
పట్టణ ఎస్ఐ బి వెంకటరామారావు, అటవీ అధికారి సాగర్, సెయింట్ ఆన్స్ సంస్థ ప్రతినిధులు, విద్యార్థులు, పలు సామాజిక సంస్థల సభ్యులు పాల్గొన్నారు. సభానంతరం పట్టణ వీధుల్లో భారీ ఎత్తున పర్యావరణ అవగాహన ర్యాలీ నిర్వహించారు.

భక్తి ప్రపత్తులతో తొలి ఏకాదశి వేడుకలు

వెండి ఆలయం వద్ద తొలి ఏకాదశి వేడుకల్లో భక్తులు

జగ్గయ్యపేట, జూన్ 29, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణ, మండల ప్రాంతంలో తొలి ఏకాదశి పర్వదిన వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. పట్టణంలోని సంపూర్ణ వెండి శ్రీమహాలక్ష్మి అమ్మవారి ఆలయం, ఆనందసాయి మందిరం, రుక్మిణీ-సత్యభామా సహిత సంతాన శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, బలుసుపాడు రోడ్‌లోని స్వయంభూ శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం, శ్రీరంగనాయకస్వామి ఆలయం, శ్రీవరదరాజస్వామి ఆలయం, వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం, తిరుమలగిరి శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో జరిగిన తొలి ఏకాదశి వేడుకల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు, హోమాలు, అర్చనలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాల్లో ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి, విమలాభాను ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు విమలాభాను పేదలకు అన్నదానం చేశారు. కెడిసిసి చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, మున్సిపల్ చైర్మన్-వైస్‌చైర్మన్లు రంగాపురం రాఘవేంద్ర, తుమ్మల ప్రభాకర్, కౌన్సిలర్ వట్టెం మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

పొలాల్లో విద్యుత్ లైన్ తగిలి ఇద్దరు మృతి

కలిగిరి(నెల్లూరు),జూన్29, ప్రభాతవార్త: శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని కలిగిరి మండలం కుమ్మరకొండూరు వ్యవసాయ పొలాల్లో విద్యుత్ లైన్ తగిలి గ్రామానికి చెందిన రైతు కంచంరెడ్డి మల్లికార్జునరెడ్డి (47), వేల్పుల నారాయణ (40) మృతి చెందారు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మల్లికార్జునరెడ్డి పొలంలో విద్యుత్‌తీగలు వేలాడుతుండగా గ్రామంలో ప్రైవేటు హెల్పర్‌గా పనిచేస్తున్న నారాయణతో వెళ్లి తీగలు సరిచేసేక్రమంలో పైనున్న యల్‌టిలైన్‌కు తీగలు తగిలి కరెంట్ రావడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంభందిత అధికారులు సంఘటనా స్థలానికి చేరుకొని జరిగిన విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై విద్యుత్‌శాఖ ఎఇ మాట్లాడుతూ రైతు తన పొలంలో ఉన్న కేబుల్ వైర్ బలంగా లాగే క్రమంలో కేబుల్‌వైర్ యల్‌టిలైన్‌కు తగిలి ఇద్దరు మృతిచెందినట్లు తెలిపారు. గ్రామానికి చెందిన ఇద్దరు వ్యక్తులు కరెంట్ షాక్‌తో మృతిచెందడంతో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

ఇంద్రకీలాద్రిపై భక్తుల సందడి

ఇంద్రకీలాద్రి, జూన్ 29, ప్రభాతవార్త : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో అమ్మవారికి ఆషాడమాస పవిత్ర సారె సమర్పించుటకు వచ్చే భక్తులతో పాటు సెలవు రోజు సందర్భంగా భక్తులు గోదావరి వరదలా పోటెత్తారు. ఆలయంలోని ప్రతి అధికారి ఆలయ ప్రాంతంలో ఆటంకాలు ఎదరువ్వకుండా భక్తుల రాకపోకలను నియంత్రించారు. ఆలయ ఈవో దర్భముళ్ల భ్రమరాంబ అమ్మవారి గర్భాలయ ప్రాంతంలో భక్తుల రాకపోకలను నియంత్రించారు. ఆషాడమాస పవిత్ర సారె సమర్పణకు శాసన మండలి సభ్యులు టి కల్పలత రెడ్డి మరియు పి.సునీతలు కుటుంబ సభ్యులతో రాగా ఆలయ ఈవో వీరిని ఆలయ మర్యాదలతో స్వాగతించి వీరికి దర్శనానంతరం వేదపండితులు వేదాశీర్వచనం చేసి ప్రసాదము అందచేశారు. వీరితో పాటు గురువారం జై దుర్గాభవానీ భజన మండలి 350 మంది, విజయవాడ అల్లరి పిల్లలు బృందం 200 మంది, పద్మ బృందం 150 మంది, డి.సారధి బృందం 100 మంది, నంది బృందం 100 మంది, సింగ్‌నగర్ సాయి బృందం 85 మంది మరియు ఇత ప్రాంతాల బృందాలు మొత్తం 1600 మందిపైగా అమ్మవారికి సారె సమర్పించుకున్నారు. అదే క్రమంలో ఆలయ పాలక మండలి, ఆలయ ఈవో, ఆలయ చైర్మన్‌లు పలు అంశాలపై చర్చించి ఆలయంలో పలు ప్రయోజనాలు తదితరాల నిమిత్తం ఆలయ భూముల కౌలు, మరణించిన చెవిపోగు కుట్టే రవిశంకర్ స్థానంలో వారికుటుంబ సభ్యునికి ఉద్యోగ భృతి, కనకదుర్గ ప్రభ పత్రిక ధర రూ.20/- కు పెంపు తదితర పలు కాంట్రాక్ట్‌లకు టెండర్లకు శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో నిత్యము నిర్వహించే నిరతాన్నదాన పథకమునకు విజయవాడ శివాలయం వీధి గాయత్రీ మెటల్‌స్టోర్స్‌కు చెందిన కె.రవితేజ కుటుంబ సభ్యులతో కలసి రూ.1,01,116/-లు విరాళమును ఆలయ ఆలయ చైర్మన్ కర్నాటి రాంబాబుకు అందచేశారు. దాతలకు స్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనం చేసి అమ్మవారి ప్రసాదము, శేషవస్త్రము అందచేశారు.

ఆత్మ బలిదానాలు విద్యార్థులవి.. రాజభోగాలు కెసిఆర్ కుటుంబానివి

రైతులను మోసగించిన కెసిఆర్‌కు ఈ ఎన్నికల్లో గుణపాఠం చెప్పాలి

మహాజన సంపర్క్ అభియాన్ బహిరంగ సభలో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

వనపర్తి, జూన్ 29, ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం కోసం 1400 మంది విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటే ఏర్పడిన తెలంగాణలో కేసీఆర్ కుటుంబం రాజభోగాన్ని అనుభవిస్తుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహజన సంపర్క్ అభియాన్ సభను గురువారం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ బహిరంగ సభకు హాజరైన బండి సంజయ్ ప్రజలనుద్దేశించి మాట్లా డుతూ...రాష్ట్ర ప్రజలను తన మాటల గారడితో మభ్యపెట్టి రెండుసార్లు అధి కారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజలను అన్ని విధాలుగా మోసం చేశారని, రైతులకు ఇచ్చిన రుణమాఫీ, ఉచిత ఎరువులు, గిరిజనుల, వాల్మీకుల రిజర్వేషన్లు ఏమయ్యాయని ఆయన ప్రశ్నించారు. బంగారు తెలంగాణ పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కేసీఆర్ కుటుంబం బంగారు కుటుంబంగా మారిపోయిందని ఆయన విమర్శించారు. తెలంగాణలో నిరుద్యోగులకు ఉద్యోగాలు లేకపోయినా కేసీఆర్ కుటుంబంలో ఆయన కూతురు, కొడుకు, అల్లు డు ఉద్యోగాలు వచ్చాయని తెలంగాణ కోసం సర్వీస్ రివాల్వర్‌తో కాల్చుకుని ఆత్మహత్య చేసుకుని తెలంగాణ వాదాన్ని ప్రపంచానికి చాటిన కానిస్టేబుల్ కిష్టయ్య కుటుంబానికి అమరవీరుల కుటుంబాలకు న్యాయం జరగలేదని ఆయన అన్నారు. మక్తల్ నియోజకవర్గంలోని ఆత్మకూరులో నిర్వహించిన బహిరంగ సభను చూస్తుంటే బీఆర్ఎస్ ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీకి వెన్నులో వణుకు పుడుతుందని, కేసీఆర్ సర్వేలో బీజేపీ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి ఖా యం గా తేలిపోయిందని ఆయన స్పష్టం చేశారు. సభకు వచ్చిన ప్రజలను చూస్తుంటే మక్తల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ గెలవడం ఖాయ మని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు ఎద్దుల రాజవర్ధన్‌రెడ్డి, మాజీ పార్లమెంట్ సభ్యులు ఏపీ జితేందర్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, రాష్ట్ర కోశాధికారి బందారి శాంత్‌కుమా ర్, రాష్ట్ర కార్య వర్గ సభ్యులు మాదిరెడ్డి జలేందర్‌రెడ్డి, రతంగ్ పాండురెడ్డి, బి. కృష్ణ, నాగురావ్ నామాజీ, సుదర్శన్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ బాల మణెమ్మ, నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

సభలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్

సిద్దిపేటలో మహాజన్ సంపర్క్ అభియాన్

- ఇంటింటా ప్రచారంలో భాగంగా అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల కరపత్రాల పంపిణీ
- ప్రముఖులను కలిసిన కేంద్రమంత్రి పురుషోత్తం రూపాల

ఇంటింటా బిజెపి కరపత్ర ప్రచారం నిర్వహిస్తున్న కేంద్రమంత్రి రూపాల

సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధాని నరేంద్రమోడీ నేతృత్వంలో 9 యేండ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా దేశ వ్యా ప్తంగా పార్టీ అధ్వర్యంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కేంద్ర పశు సంవర్ధశాఖ మంత్రి పురుషోత్తం రూపాల అన్నారు. మోడీ 9 యేండ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా బిజెపి నాయకులు సిద్దిపేట పట్టణంలో మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్రం మంత్రి సిద్దిపేట జిల్లా కేంద్రంలో పర్యటించి పట్టణంలోని ప్రముఖ డాక్టర్ చాకుంట రామచంద్రరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జనా ర్దన్‌రెడ్డి, వ్యాపారి కూర పాండరి ఇండ్లకు అయన వెళ్లి కలిశారు. అనంతరం శివాజీ నగర్‌లో అయన పర్యటించి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం చేపట్టిన సంక్షేమ పథకాలు, దేశం కోసం చేస్తున్న అభివృద్ధిని ప్రజలకు వివరించారు. అలాగే సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో ముద్రించిన కరపత్రా లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తొలి ఏకదశి, బక్రీద్ పర్వదినం సందర్భంగా సిద్దిపేటలో పర్యటించి ప్రముఖులను కలవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని నరేంద్రమోడీ దేశాభివృద్ధి కోసం పేదల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో ప్రతి ఒక్కరూ బిజెపికి అండగా నిలువాలని విజ్ఞప్తి చేశారు. కాగా శివాజీనగర్‌లో పలు సమస్యలను కాలనీవాసులు కేంద్ర మంత్రి దృష్టికి తీసుకవచ్చారు. అయన వెంట బిజెపి జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, నాయకులు వంగ రామచంద్రారెడ్డి, బైరి శంకర్ ముదిరాజ్, కొత్తపల్లి వేణు, రాంచందర్‌గరవు, ఉపేందర్‌రావు, తోడుపునూరి వెంకటేశం, ఉడత మల్లేశం యాదవ్, అంబటిపల్లి శ్రీనివాస్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డుపక్కన అపస్మారకస్థితిలో శేజల్

'చంపేస్తారేమోనని భయంగా ఉందంటూ' లేఖలో వెల్లడి

హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త: అరిజిన్ డెయిరీ సీఈవో బోడపాటి శేజల్ మరో సారి ఆత్మహత్య ప్రయత్నం చేశారు. జూబ్లీహిల్స్‌లోని పెద్దమ్మగుడి సమీపంలో రోడ్డు పక్కన అపస్మారకస్థితిలో పడి ఉన్న ఆమెను స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచార మందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పోలీసులు ఆమెను ఆటోలో ఆస్పత్రికి తరలించారు. శేజల్ బ్యాగ్‌లో నిద్రమాత్రలు, లేఖను గుర్తించారు.గురువారం మధ్యా హ్నం ఒకటిన్నర సమయంలో ఆమెను పెద్దమ్మగుడి వద్ద ఎవరో డ్రాప్ చేశారని స్థానికులు చెబుతున్నారు. శేజల్ గత కొంతకాలంగా మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్యపై ఆరోపణలు చేస్తున్న విషయం తెలిసిందే. తనను లైంగికంగా వేధించిన ఎమ్మెల్యేపై చర్యలు తీసుకోవాలని ఇటీవల ఢిల్లీలో జాతీయ మహిళా కమిషన్, హెచ్‌ఆర్‌సికి ఫిర్యాదు చేశారు. ఆతర్వాత తెలంగాణ భవన్ వద్ద ఆమె ఆత్మహత్యకు యత్నించారు. ప్రస్తుతం శేజల్ నిద్రమూత్రలు మింగి ఆత్మహత్యకు యత్నించినట్లు పోలీసులు భావిస్తున్నారు. 'ఢిల్లీలో నిరసన తెలుపుతున్నప్పుడు మంత్రి కెటిఆర్ కలిశారు. దుర్గం చిన్నయ్యపై చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. కెటిఆర్‌తోపాటు పార్టీ పెద్దలు కూడా ఉన్నారు. దుర్గం చిన్నయ్యపై కచ్చి తంగా యాక్షన్ తీసుకుంటామని హామీ ఇచ్చారు. నన్ను హైదరాబాద్ వెళ్లిపోమని చెప్పారు. వారం రోజులకి సమస్య పరిష్కారం అవు తుందని చెప్పారు. కానీ మొన్న కెటిఆర్ చేసిన వ్యాఖ్యలు నన్ను నమ్మకద్రోహం చేసినట్లు అనిపించింది. నామీద లైంగికదాడి జరగలేదు అని చెప్పాడు. నన్ను చంపడానికి దుర్గం చిన్నయ్య ప్రయత్ని స్తున్నాడు. నన్ను ఎప్పుడు చంపుతారో తెలియదు. పెద్దమ్మతల్లి నన్ను కాపాడు' అని శేజల్ లేఖలో పేర్కొంది.

కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ 40 యేళ్ల డిమాండ్

ప్రధాని మోడీ స్పందించాలి

రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు వినోద్‌కుమార్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29: కాజీపేటకు రైల్వే కోచ్ ఫ్యాక్టరీ కావాలనేది 40 ఏళ్ల డిమాండ్ అని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మినిస్టర్ క్వార్టర్స్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇస్తామని గత ప్రభుత్వాలు చెప్పాయని, ఏర్పాటు ప్రక్రియ ఆలస్యం కావడంపై గతంలో ఎన్నో ఉద్యమాలు చేశామని గుర్తు చేశారు. గతంలో కాజీపేటకు రావాల్సిన కోచ్ ఫ్యాక్టరీలు వేరే రాష్ట్రాలకు తరలి వెళ్లాయన్నారు. జూలై 8న ప్రధాని మోడీ కాజీపేట పర్యటనలో కోచ్ ఫ్యాక్టరీపై స్పందించాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వాల హయాంలో రైల్వే శాఖ మంత్రి ఏ ప్రాంత వాసి అయితే... ఆ రాష్ట్రానికి కోచ్ ఫ్యాక్టరీలు కేటాయించారని ఆరోపించారు. రైల్వే శాఖ మంత్రిగా ఉన్న జాఫర్ షరీఫ్ బెంగుళూరుకు,మమత బెనర్జీ రైల్వే శాఖ మంత్రిగా ఉన్నప్పుడు పశ్చిమబెంగాల్,లాలూ ప్రసాద్ యాదవ్,నితీష్‌కుమార్ రైల్వే మంత్రిగా ఉండగా బీహార్‌కు,యుపిఏ చైర్‌పర్సన్‌గా సోనయాగాంధీ ఉండగా రాయ్‌బరేలికి,పీయుష్ గోయల్ రైల్వే మంత్రిగా ఉండగా మహారాష్ట్ర లాతూర్‌కు, ప్రధాని నరేంద్రమోడీ గుజరాత్‌లోని దాహోల్‌కు రైల్వే కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసుకున్నారని వినోద్‌కుమార్ తెలిపారు. కాజీపేటకు కోచ్ ఫ్యాక్టరీ ఇవ్వాలని విభజన చట్టంలోనూ ఉంది. దాన్ని కాదని గతంలో వేరే రాష్ట్రంలో కోచ్ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేశారు. గతేడాది గుజరాత్‌లో ఎన్నికల సందర్భంగా కోచ్ ఫ్యాక్టరీకి శంకుస్థాపన చేశారు. మహారాష్ట్రలో బిజెపి అధికారంలో ఉన్న సమయంలో ఆక్కడ కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేశారు. ఇప్పుడు కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ కాకుండా... పీరియాడికల్ ఓవర్ హాలింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తున్నారు. వ్యాగన్లు శుభ్రం,మరమ్మత్తు చేసే ఓవర్ హాలింగ్ సెంటర్ ఏర్పాటుకు ప్రధాని రావడం ఆశ్చర్యంగా ఉంది' అని వినోద్ అన్నారు.

ఎన్నికల బదలీలు సిద్ధం

ఐఎఎస్‌లపైనే ప్రధాన దృష్టి తుదిదశకు చేరిన కసరత్తు వారంలోగా ఉత్తర్వులు విడుదల

హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త: తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు గడువు దగ్గర పడుతున్న నేపథ్యంలో అధికార యంత్రాంగంలో బదిలీల కసరత్తు చివరి దశకు చేరింది. ప్రభుత్వ యంత్రాంగంలో పెద్ద ఎత్తున మార్పులు, చేర్పులు జరగనున్నాయి. అధికారులు, ఉద్యోగుల బదిలీల విషయమై రాష్ట్ర సర్కారు కసరత్తును ప్రారంభించింది. కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా అధికారుల బదిలీలపై చర్యలు చేపట్టింది. కొన్ని జిల్లాల ఎస్పీలు కూడా ఈ ఎన్నికల బదిలీల జాబితాలో ఉన్నట్లు తెలియవచ్చింది. వీరితో పాటు రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారుల బాధ్యతలను నిర్వర్తించే పలువురిని మార్చనుంది. వీరితో పాటు కొన్ని చోట్ల ఇన్ చార్జీలు ఉన్న పరిస్థితుల్లో అటువంటి ప్రాంతాల్లో పూర్తి స్థాయి అధికారులను కూడా నియమించాల్సి ఉంటుంది. ఈ లెక్కన పలువురు ఐఏఎస్, ఐపీఎస్‌లతో సహా, రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల విధులు నిర్వర్తించే వారిలో పెద్ద ఎత్తున బదిలీ కావచ్చని అంచనా వేస్తోంది. ఇప్పటికే జిల్లా స్థాయిలో అధికారుల బదిలల జాబితా సిద్ధం కాగా, ప్రస్తుతం ప్రధానంగా ఐఎఎస్, ఐపీఎస్ అధికారుల బదిలీలపై రాష్ట్ర సర్కార్ దృష్టిసారించింది. వచ్చే వారం లోగా ఈ బదిలీ ఉత్తర్వులు వెలువడనున్నట్లు సమాచారం. తాజాగా గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ లోకేశ్‌కుమార్‌ను రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారిగాను, ఎక్సైజ్ శాఖ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్‌ను రాష్ట్ర సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారిగాను కేంద్ర ఎన్నికల సంఘం నియమించింది. వీరితో పాటు మున్సిపల్ శాఖ డైరక్టరుగా పనిచేస్తున్న సత్యన్నారాయణ ఈ నెల 30న పదవీ విరమణ చేస్తున్నారు. వీరిని ఇప్పటికే రియల్ ఎస్టేట్ రెగ్యులేటరీ అథారిటీకి (రేరా) చైర్మన్‌గా నియమించింది. పదవీ విరమణ వెంటనే సత్యన్నారాయణ రేరా బాధ్యతలను చేపట్టనున్నారు. ఈ ముగ్గురు అధికారులను రిలీవ్ చేయడమే కాకుండా వారి స్థానాల్లో కొత్త వారిని నియమించడం ప్రభుత్వానికి అత్యవసరం. మరోపక్క ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం ఎన్నికల బాధ్యతలు నిర్వర్తించే అధికారులు మూడేళ్లు ఒకే చోట పని చేయడం, స్థానిక ప్రాంతంలో పనిచేయడం, వివాదాస్పద అధికారులుగా ఉండకూడదు. జిల్లా కలెక్టర్లు ఆయా జిల్లాల రిటర్నింగ్ అధికారులుగా బాధ్యతలు నిర్వహించాల్సి ఉండటంతో అటువంటి వారిని బదిలీ చేయడం తప్పనిసరి కానుంది. వీరితో పాటు, పలువురు ఐఏఎస్ అధికారులు వెయింటింగ్‌లో ఉన్నారు. శైలజరామయ్యర్, నిచల, ముషారఫ్ అలీ ఫరూఖీ, హరిచందన, హైమావతి, ఎస్ శారద పోస్టింగ్‌లుఇవ్వాల్సి ఉంటుంది. వీటన్నింటినీ పరిగణలోకి తీసుకుని ప్రభుత్వం బదిలీలు చేపట్టేందుకు చేస్తున్న కసరత్తు దాదాపు పూర్తి కావచ్చి వచ్చింది.

ముగింపు దశకు పత్తి కొనుగోళ్లు

హైదరాబాద్, జూన్ 29, ప్రభాతవార్త : తెలంగాణలో పత్తి కొనుగోళ్లు ముగింపు దశకు చేరింది. దీంతో వాటి ధరలు ఒక్కసారిగా ధర పెరిగింది. క్వింటాలుకు 7,800 రూపాయల వరకూ కొనుగోలు చేస్తుండగా, పక్క రాష్ట్రాల్లో 8,300 రూపాయల ధర పలుకుతోంది. అయితే ఇప్పటికే చిన్న, స్నకారు రైతులు తమ పంటను విక్రయించారు. కానీ పెద్ద ఎత్తున నిల్వ చేసిన పెద్ద రైతులు మాత్రం పత్తిని ఇతర రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రాష్ట్రంలోని నల్లగొండ, భువనగిరి, సూర్యాపేట్ తదితర జిల్లాల నుండి పత్తిని ఇతర రాష్ట్రాలకు తలిస్తున్నారు. క్వింటాలుకు 500 నుండి 800 రూపాయల వరకూ లాభం వస్తుండటంతో ఇతర రాష్ట్రాల వ్యాపారులు వీటిపై దృష్టిసారించారు. ప్రధానంగా గుజరాత్, రాజస్థాన్‌లో జిన్నింగ్, స్పిన్నింగ్ మిల్లులు ఎక్కువగా ఉన్నాయి. అక్కడి నుండి ఎగుమతి అయ్యే ముడి సరుకుకు దేశీయ మార్కెట్‌లో మంచి గిరాకీ ఉంది. దీంతో ఇతర రాష్ట్రాల నుండి వ్యాపారులు తెలంగాణకు వచ్చి పత్తిని కొనుగోలు చేస్తున్నారు. రాష్ట్రంలోని పత్తి నాణ్యతగా ఉండటం మరో కారణం. క్వింటాలు పత్తి జిన్నింగ్ చేస్తే తరుగు పోను 33 కిలోల దూది, 66 కిలోల గింజలు వస్తున్నాయి.

ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించిన మేడ్చల్ జోన్ డిసిపి

భద్రత విషయంపై చర్చించిన సందీప్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, జూన్ 29, ప్రభాతవార్త: మాజీ మంత్రి, హుజూరా బాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ నివాసాన్ని గురువారం రెండవ రోజున మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ సందర్శిం చారు. మేడ్చల్ జిల్లా పరిధిలోని ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించి సెక్యూరిటీ భద్రత విషయంపై ఆయన ఆరా తీసినట్లు సమాచారం. అయితే ఇటీవలనే ఈటల రాజేందర్ సతీమణి జమున ఈటల రాజేందర్‌కు, తమ కుటుంబానికి ప్రాణహాని ఉందని ఆరోపణలు చేసిన సంగతి తెలిసిందే. అయితే దీనికి రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఈటల రాజేందర్‌కు భద్రత పెంచె విషయంపై మంత్రి కెటిఆర్ డిజిపి అంజన్‌కుమార్‌కు ఫోన్ చేసి మాట్లాడటం, డిజిపి ఆదేశాల మేరకు మేడ్చల్ జోన్ డిసిపి సందీప్ ఈటల రాజేందర్ నివాసాన్ని సందర్శించి సెక్యూరిటీ విషయం, భద్రత పెంపు విషయంపై చర్చించినట్లు తెలిసింది. ఈటల నివాసం వద్ద సెక్యూరిటీ గదిని ల్యాబ్‌లను పరిశీలించినట్లు తెలిసింది. అయితే బుధవారం ఈటల రాజేందర్ సతీమణి జమునతో భద్రత విషయంపై చర్చిం చటం జరిగింది. ఈటల రాజేందర్ మాత్రం అందుబాటులో లేక పోవటంతో గురువారం రెండవ రోజున డిసిపి సందీప్ సందర్శించి భద్రత విషయంపై ఎమ్మెల్యే ఈటెల రాజేందర్‌తో చర్చించినట్లు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వం కూడ ఈటల రాజేందర్‌కు భద్రత పెంచటానికి చర్యలు తీసుకుంటున్నట్లు సమాచారం. డిసిపి సందీప్ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్‌కు ఈటల రాజేందర్ భద్రత పెంపు విషయంపై ఓ నివేధిక ఇచ్చిన తరువాత భద్రత పెంపు విషయం ఓ కొలిక్కి రానున్నట్లు స్పష్టం అవుతుంది. అయితే ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మాత్రం తన భద్రత సరే కాని హుజూరాబాద్ నియోజకవర్గంలో బిజెపి నాయకుల,కార్యకర్తలపై వేధింపులు కొనసాగుతున్నట్లు వాటిని ప్రభుత్వం అరికట్టాలని, మా ప్రాంత నాయకులకు, కార్య కర్తలకు కూడ భద్రత అవసరం అని ఆయనకు తెలిపి నట్లు పార్టీ నాయకుల నుంచి విశ్వసనీయ సమాచారం.

దేశంలో కరోనా తాజా కేసులు - 47

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జూన్ 29: భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది.గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 47 కేసులు నమోదయ్యాయి. మృతి ఇద్దరు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,94,144కు చేరిందని కేంద్ర ఆరోగ్య సంక్షేమ శాఖ వెల్లడించింది.



విజయసాయిరెడ్డికి ముందస్తు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసిన పద్మావతి

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ కళింగ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా జోనల్ ఇన్‌చార్జి బెందాళం పద్మావతి బాలకృష్ణ

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే సీఎం జగన్ లక్ష్యం

ఎంపీ విజయసాయిరెడ్డి

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో విద్యార్థులందరినీ ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్ది వారికి ఉజ్వల భవిష్యత్ అందించడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అహర్నిశలూ శ్రమిస్తున్నారని రాజ్యసభ సభ్యులు వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. ఈమేరకు సోషల్ మీడియా వేదికగా గురువారం పలు అంశాలు వెల్లడించారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయికి ఎదగాలని అందుకు విదేశాల్లో చదువులకూ అండగా నిలుస్తామని సీఎం జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు భరోసా కల్పిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో ప్రతి ఇంటి నుంచి ఒక సత్య నాదేళ్ళ తయారవ్వాలని ముఖ్యమంత్రి పిలుపునిచ్చారని విజయసాయిరెడ్డి అన్నారు.

ఆత్రేయపురం-పూతరేకులకు ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఆదరణ

ఆంధ్రప్రదేశ్‌లోని ఆత్రేయపురం -పూతరేకులు దేశవ్యాప్తంగా అలాగే మిగతా 11లో

గోవాడ సుగర్స్ పూర్వ వైభవానికి కృషి

- స్వయంసమృద్ధి సాధించే దిశగా చర్యలు - ఫ్యాక్టరీలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు - ప్రభుత్వ అప్పు రూ. 85 కోట్లు షేర్ క్యాపిటల్‌గా బదలాయింపునకు చర్యలు - మరో 25 కోట్ల అప్పుకు ప్రభుత్వానికి ప్రతిపాదన - గోవాడ సుగర్స్ సమీక్షలో మంత్రి అమర్నాథ్ వెల్లడి

వంటర్లపాలెంలో పాల సంఘం భవనాన్ని ప్రారంభించిన డిప్యూటీ సీఎం

బూడి ముత్యాలనాయుడు

నగరంలో మరిన్ని బస్సు స్టాప్‌లు ఆధునీకరణ

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్‌వర్మ

జగన్ పరిపాలనపై విసిగిపోయిన రాష్ట్ర ప్రజలు

మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనపై రాష్ట్ర ప్రజలు విసిగిపోయారంటూ మాజీ మంత్రి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంపీ కుటుంబ సభ్యులు కిడ్నాపే పెద్ద ఉదాహరణగా చెప్పుకోవచ్చు అన్నారు అమ్మ ఒడిపై సీఎం జగన్మోహన్‌రెడ్డి మాట తప్పారని మడమ తిప్పారని అన్నారు. ఎంతమంది చదువుకున్న విద్యార్థులు ఉన్నా వారికి డబ్బులు ఇస్తామని హామీ ఇచ్చారు. ఒక తల్లికి ఎంతమంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం బ్రహ్మాండమైన స్పందన వస్తోందని తెలిపారు. ఎప్పుడెప్పుడు ఎన్నికలు వస్తాయా? అని చంద్రబాబుని మళ్లీ సీఎం చేయాలని ప్రజలు ఎదురుచూస్తున్నారని వ్యతిరేకం కాదని గంటా శ్రీనివాసరావు స్పష్టం చేశారు.

విశాఖలో మరో కిడ్నాప్

-దంపతులను కిడ్నాప్ చేసి కారులో తరలింపు -దుండగుల చెర నుండి తప్పించుకొని పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు -నలుగురు అరెస్ట్... పరారీలో ఉన్న నిందితులకై గాలింపు చర్యలు -బాధితులపై పలు పోలీస్ స్టేషన్లలో చీటింగ్ కేసులున్న వైనం -మోసపోయిన వారే కిడ్నాపర్లు

కార్యకర్తల నుంచి జిల్లా అధ్యక్షుడు ఆటపాటలతో ఎదిగిన బొడ్డేడ

- నాడు వైఎస్ అంటే ప్రాణం నేడు జగనన్న అంటే అభిమానం
- కార్యకర్తల అంటే ఎప్పుడు గుండెల్లో పెట్టుకుని వ్యక్తిత్వం

అనకాపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

రాజకీయాల్లో ఎప్పుడు చిరునవ్వుతో ఉంటూ ఎవరి కష్టం వచ్చినా నేనున్నానంటా అందిరలో ఒక్కడిగా కార్యకర్త స్థాయి నుంచి జిల్లా అధ్యక్షుడు వరకు ఎదిగిన బొడ్డేడ ప్రసాద్ రాజశేఖర్‌రెడ్డి పరిపాలనలో అనకాపల్లి ఆర ఇసిఎస్ చైర్మన్ పదవి చేపట్టారు ఆర్ఇసిఎస్ అభివృద్ధి పథంలో నడిపించి ఎనలేని కృషి చేశారు. వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణం అనంతరం జగన్ అభిమానంగా పార్టీ కార్యక్రమాలు చురుగ్గా పాల్గొన్నవారు యలమంచిలి సమన్వయకర్తగా వ్యవహరిస్తున్నప్పుడు యలమంచిలి వైఎస్సార్ పార్టీకి జనసత్వాలు తీసుకొచ్చిన వ్యక్తిగా గుర్తింపు లభించింది 2019 ఎలక్షన్‌లో ఎమ్మెల్యే సీటు ఇవ్వకపోయినా ఎక్కడ కుంగిపోలేదు ప్రత్యర్థులు ప్రసాద్ రాజకీయ జీవితం అయిపోయింది. అనుకున్నా తరుణంలో తన సొంత మండలం మునగపాకలో తన ఆధిపత్యాన్ని ఎప్పటికప్పుడు చూపిస్తూ ఉంటాడు ఇటీవల పంచాయితీ ఎన్నికల్లో గాని ఎంపీటీసీ ఎన్నికల్లో గాని ప్రసాద్ అనుచరులను గెలిపించుకున్న సత్తా ఆయనకే వెన్నతో పెట్టిన విద్య అటు ఎలమంచిలి నియోజకవర్గంలో గాని అనకాపల్లి నియోజకవర్గంలోని గాని తనకంటూ ఒక క్యాడర్ మిగతా 11లో

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

మసీదుల్లో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు

'ఈట్ రైట్ స్టేషన్'లుగా విజయనగరం, శ్రీకాకుళం రైల్వే స్టేషన్లు

మొదటి సర్టిఫికేట్ పొందిన విశాఖ రైల్వేస్టేషన్

జగదాంబ, జూన్ 29,ప్రభాతవార్త

ఈనెల 28న విజయనగరం, శ్రీకాకుళం రోడ్ రైల్వే స్టేషన్లు ప్రయాణికులకు నాణ్యమైన పౌష్టికాహారంను అందించడంకోసం ఫుడ్‌సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) చేత 'ఈట్ రైట్ స్టేషన్'గా ధృవీకరించబడ్డాయి. ఈ స్టేషన్లు ఈ సర్టిఫికేషన్ పొందడానికి వాల్తేరు డివిజన్‌లో 2వ, 3వ స్టేషన్లుగా ఉన్నాయి. తెలుగు మాట్లాడే రా ష్ట్రాల్లో ఈ సర్టిఫికేట్ పొందిన మొదటి స్టేషన్ విశాఖపట్నం.ఈ సర్టిఫికేషన్ 'ఈట్ రైట్' ఇండియా ఉద్యమంలో భాగం-భారతీయులందరికి సురక్షితమైన, ఆరోగ్యకరమైన, స్థిరమైన ఆహారాన్ని నిర్ధారించడానికి దేశం యొక్క ఆహార వ్యవస్థను మార్చడానికి ఎఫ్ఎస్ఎస్ఎఐ చేసిన పెద్దస్థాయి ప్రయత్నం. ఈట్‌రైట్ ఇండియా మన ఆహారం ప్రజలకు, మరియు ప్రజలకు అనుకూలంగా ఉండేలా చూసుకోవడానికి నియంత్రణ, సామర్థ్య పెంపు, సహకార, సాధికారత విధానాల యొక్క న్యాయబద్ధమైన మిశ్రమాన్ని అవలంబిస్తుంది. ఇండియన్ రైల్వే క్యాటరింగ్ సర్వీస్ గ్రహం.స్టేషన్‌లు, నిబంధనలకు అనుగుణంగా ఆహారం అందుబాటులో ఉండేలా ఈ స్టేషన్‌లో చేసిన డివిజనల్ ఆదర్శప్రాయమైన కృషి.అతను ప్రమాణాలు, అతను భవిష్యత్‌లో మా విలువైన ప్రయాణికుల కోసం సరైన పరిశుభ్రత, ఆహార నాణ్యతతో కూడిన ఈట్ రైట్ స్టేషన్‌లను రూపొందించడంలో ప్రధాన పాత్ర పోషించే బృందాన్ని మరింత భాధ్యతగా అభినందిస్తున్నామని అన్నారు డివిజనల్ రైల్వే మేనేజర్ అతను చేసిన ప్రయత్నాలు అనూప్ సత్పతి, నేను దిగుమతి చేయబడతాను అని చెప్పా రు. ఈ సర్టిఫికేట్ డివిజన్‌లోని టాంట్ స్టేషన్‌లను రైల్వే అధికారులు 'ఈట్ రైట్ స్టేషన్' కేటగిరిలో చేర్చడానికి సూచిస్తుంది. ఆ సురక్షితమైన మరియు పరిశుభ్రమైన మూడవ పక్షం ఆడిట్. ఇది ప్రయాణికుల ద్వారా ఎంప్యానెల్ చేయబడింది. ఈ స్టాండర్డ్స్ అథారిటీ, రైల్వే స్టేషన్‌లలోని మిగతా 11లో

శ్రీజగన్నాథ స్వామి శేషపాన్పు అవతారంలో భక్తులకు దర్శనం

రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు నాయుడు ధ్యేయం

శాసనసభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి గండి బాబ్జీ

వైభవంగా ఏకాదశి స్వాతి నక్షత్ర పూజలు

జూలై 2వ తేదీన అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం నూతనకార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం

10వ తరగతి, ఇంటర్ మెరిట్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు- జిల్లా అధ్యక్షులు భరణికాన సాయినాథరావు యాదవ్

పాయకరావుపేట రూరల్, జూన్ 29 ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా యాదవ సంక్షేమ సంఘం నూతనకార్యవర్గ విస్తృతస్థాయి సమావేశం వచ్చేనెల జూలై2వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు తుమ్మపాల ఏలూరు కాలువప్రాంతం శ్రీవేంకటేశ్వరకళ్యాణ మండపంనందు నిర్వహిస్తున్నట్లు జిల్లా యాదవసంఘం అధ్యక్షులు భరణికాన సాయినాథరావుయాదవ్ తెలియజేశారు. గురువారం పాయకరావుపేట జాతీయరహదారి ప్రాంగణంనకు కరపత్రాల పంపిణీ కార్యక్రమంలో భాగంగా విచ్చేసిన అనకాపల్లి జిల్లాయాదవ సంక్షేమసంఘం అధ్యక్షులు భరణికాన సాయినాథరావును పాయకరావుపేట యాదవసంఘం శ్రేణులు కలిసారు. జూలై 2వ తేదీన జరగనున్న నూతనకార్యవర్గవిస్తృతస్థాయి సమావేశం అలాగే 10వ తరగతి, 500 మార్కులు పైబడినవారికి అలాగే ఇంటర్ 900 మార్కులు సాధించిన మెరిట్ యాదవవిద్యార్థినీ విద్యార్థులకు ఎపిశాసనమండలిసభ్యులు చెన్నుబోయినవంశీకృష్ణ యాదవ్ అలాగే మాజీ ఎమ్మెల్యే గాజువాక విశాఖ పార్లమెంటు అధ్యక్షులు పల్లాశ్రీనువాసరావు యాదవ్ తదితరుల చేతులమీదుగా ప్రతిభాపురస్కారాలను ప్రధానం చేయడం జరగనుందన్నారు. పాయకరావుపేటకు చెందిన 10వ తరగతి ఇంటర్‌లలో మెరిట్‌మార్కులు సాధించిన యాదవ విద్యార్థినీ విద్యార్థులు కూడా ప్రతిభాపురస్కారాలు పొందేందుకు అర్హులు ఉన్నట్లు దువ్విశ్రీనివాస్‌యాదవ్ వీరికి తెలియజేశారు. అనంతరం ఇందుకు సంభందించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిదిగా అఖిలభారతయాదవ మహాసభ రాష్ట్రఅధ్యక్షులు లాకావెంగళరావు యాదవ్, సభాధ్యక్షులుగా అనకాపల్లి జిల్లాయాదవ సంక్షేమసంఘం అధ్యక్షులు భరణికాన సాయినాథరావుయాదవ్, ప్రత్యేకఅతిదులుగా గ్రేటర్ విశాఖనగరమేయర్ గొలగాని హరివెంకటకుమారి యాదవ్, బిఎంఆర్‌డిఎ చైర్‌పర్సన్ అక్కరమాని విజయనిర్మల యాదవ్, మాజీ ఎమ్మెల్యే గాజువాక విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లాశ్రీనువాసరావు యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జాతీయ ఉపాధ్యక్షులు భరణికానరామారావు యాదవ్, విశాఖ జిల్లా యాదవ సంక్షేమసంఘం అధ్యక్షులు ఒమ్మి సన్యాసిరావు యాదవ్, అనకాపల్లి డిసిఎంఎస్ చైర్ పర్సన్ పల్లాచినతల్లి యాదవ్ వంటి యాదవకులశ్రేష్టులు పాల్గొననున్న ఈకార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈసంధర్భంగా వీరు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లాఅధ్యక్షులు భరణికానబాబూరావు, భరణికాన నర్సింహమూర్తి, పెన్నింటిసూరిబాబు, కోరాడశ్రీను, ధూళిరంగనాయకులు, వియ్యపుసింహాచలం, కోనఅప్పలరాజు, హరీష్‌రాజు, సాయి తదితరులు ఉన్నారు.

శ్రీపాండురంగస్వామి ఆలయంలో తొలిఏకాదశి ప్రత్యేకపూజలు

పాయకరావుపేట, జూన్ 29 ప్రభాతవార్త

తొలిఏకాదశి సంధర్భంగా గురువారం పాయకరావుపేట శ్రీరాధారుక్మిణీసమేత శ్రీపాండురంగస్వామి ఆలయంలో వికాశతరంగిణి సభ్యుల ఆధ్వర్యంలో 11సార్లు శ్రీవిష్ణుసహస్రనామస్తోత్ర పారాయణం చేశారు. ఆలయఅర్చకులు యియ్యిణ్ణికృష్ణస్వామి అభిషేకం అనంతరం శ్రీపాండురంగపెరుమాళ్ అమ్మవార్లకు అలంకరణ గావించి నిత్యకైంకర్యాలు చేశారు. ఆలయ ఇవో వెంకటాద్రి పర్యవేక్షణలో ఆలయాన్ని సర్వాంగసుందరంగా తీర్చిదిద్దారు. తొలిఏకాదశిరోజు పురస్కరించుకుని పాయకరావుపేట, తుని జంట పట్టణాలకు చెందిన అనేకమంది భక్తులు అధికసంఖ్యలో విచ్చేసి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు తీర్థప్రసాదాలు అందచేసారు.

నిత్యావసరాలు గిరిజనులచెంత..వారపుసంత

బాలరేవులలో నూతనంగా వారపుసంతను ప్రారంభించిన ఎంపిపిరమేష్

కొయ్యూరు, జూన్29, ప్రభాతవార్త

మారుమూల గిరిజనులకుసైతం అవసరమైన నిత్యావసరసరుకులు వారపుసంతల్లోనే లభిస్తాయని, కావున వారపుసంతను ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఎంపిపి బడుగురమేష్‌బాబు అభిప్రాయపడ్డారు. సుమారు 22 అతిమారుమూల గిరిజన గ్రామాలకు వ్యాపారకేంద్రంగా ఉన్న మండలంలోని మారుమూల బూదరాళ్లపంచాయితీ, బాలరేవుల గ్రామంలో గురువారం నూతనంగా వారపుసంతను ఆయన కొయ్యూరు పిఎసిఎస్‌చైర్మన్ సుమర్లసూరిబాబు, వార్డుమెంబర్ సాగినసంజీవ్, వైసిపినేతలు నర్సిక్రిష్ణ, బల్లాప్రసాద్, కాకరబాలరాజు, వంకలకుమార్, దిబ్బారాజుబాబు తదితరులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఎంపిపి రమేష్ మాట్లాడుతూ- గిరిజనులు పండించిన, సేకరించిన వ్యవసాయ, అటవీఫలసాయాలను విక్రయించాలన్నా, అటుపై తమకు కావాల్సిన నిత్యావసరసరుకులు కొనుగోలు చేసుకోవాలన్నా వారపుసంతలే కీలకమన్నారు. గిరిజనులంతా ఒకేచోటకు వచ్చే ఇటువంటి వారపుసంతల్లో సామాజిక కార్యక్రమాలు నిర్వహించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. మెడికల్‌క్యాంపులు నిర్వహించడంవలన సంతకు వచ్చిన గిరిజనులకు వైద్యసదుపాయం అందుబాటులోనికి వచ్చినట్టవుతుందన్నారు. అలాగే ఇంతవరకు కొయ్యూరులో నిర్వహించబడే బాలరేవుల డిఆర్‌డిపో కూడా ఇకపై బాలరేవులగ్రామంలోనే నిర్వహించనున్నట్టు వివరించారు. వ్యాపారులతో కొనుగోలుదారులు సత్సంభంధాలు కలిగియుండాల్సిన అవసరంఉందని, ఒకరికొకరు పరస్పరం సహకరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక గిరిజనులు, పలువురు వ్యాపారులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షను ప్రజలు సద్వినియోగపర్చుకోవాలి

మండలంలో షెడ్యూలు ఇదే-ఎంపిడిఓ లాలం సీతయ్య

కొయ్యూరు, జూన్29, ప్రభాతవార్త

ప్రజలకు ప్రభుత్వపథకాలుతోపాటు వివిధ అవసరమైన ధృవపత్రాలు నూరుశాతం అందాలన్న సదుద్దేశ్యంతో ప్రభుత్వం ఎంతోప్రతిష్టాత్మకంగా నిర్వహించతలపెట్టిన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని ప్రజలంతా సద్వినియోగపర్చుకోవాలని ఎంపిడిఓ లాలంసీతయ్య ఒకప్రకటనలో కోరారు. అమేరకు మండలంలోని వివిధ గ్రామసచివాలయాల వారీగా సమీక్షలు నిర్వహించనున్నట్టు, ఈ సమీక్షలకు ముందుగా వారంరోజులుముందుగా స్థానిక సచివాలయసిబ్బంది, వాలంటీర్లు గ్రామాల్లో ఇంటింటికివెళ్లి ప్రజల అవసరతలను గుర్తించి వారికి టోకెన్ అందచేస్తారన్నారు. ఆయా గ్రామసచివాలయంలో మండలాధికారుల టీమ్‌లు సమీక్ష నిర్వహించినప్పుడు టోకెన్ పొందిన ప్రజలు అక్కడకువచ్చి సేవలు పొందాలని వివరించారు. ఇందుకై మండలంలో డిప్యూటితహశీల్దార్ కె.సీతారం, ఎంపిడిఓ లాలంసీతయ్య, ఆర్ఐ టి.రాజన్నదొర లతో టీం1, అలాగే తహశీల్దార్ సిహెచ్.తిరుమలరావు, ఇఐపిఆర్డీ ఆర్‌పినాయుడు, ఎఒ ఉమాదేవి లతో టీం2ను ఏర్పాటుచేసినట్టు ఎంపిడిఓ వివరించారు. ఈ టీంలువేర్వేరుగా తమ షెడ్యూలుప్రకారం గ్రామసచివాలయాలవారీగా సమీక్షలు నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈమేరకు టీం1 అధికారులు జూలై7న ఆడాకుల, 10న బకులూరు, 12న బంగారంపేట1, 14న బంగారంపేట2, 26న బూదరాళ్ల, 24న చీడిపాలెం, 3న చిట్టింపాడు, 1న డౌనూరు, 17న కంఠారం, 19న కొమ్మిక, 21న కొండగోకిరి,, 5న కొయ్యూరు గ్రామసచివాలయాల్లోనూ, అలాగే టీం2 అధికారులు 24న ఎం.భీమవరం, 12న ఎం.మాకవరం, 10న మంప, 7న మర్రివాడ, 14న నడింపాలెం, 1న రావణాపల్లి, 3న రాజేంద్రపాలెం, 5న రేవళ్లు, 17న శరభన్నపాలెం1, 19న శరభన్నపాలెం2, 21న యు.చీడిపాలెం గ్రామసచివాలయాల్లో పర్యటించి, సమీక్షలు నిర్వహించనున్నట్టు ఎంపిడిఓ లాలంసీతయ్య వివరించారు. ఈ షెడ్యూలుప్రకారం ప్రజలు సిద్ధంగా ఉండి, జగనన్నసురక్షను సద్వినియోగపర్చుకోవాలని కోరారు.

'పలకాబలపం'తోనే ప్రారంభం మనిషి 'భవితవ్యం'

అటవిబిడ్డలకు విద్యాదానంలో పంపిణీచేసిన దుమంతి సత్యనారాయణ

కొయ్యూరు, జూన్29, ప్రభాతవార్త

ప్రతిమనిషి జీవితంలో పలకాబలపం ఎంతోముఖ్యమని, వాటితోనే ఆ మనిషి భవిత్యం ఆధారపడిఉంటుందని సంఘసేవకుడు, రెవెన్యూఉద్యోగి దుమంతి సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. వివిధ సంధర్భాలలో ఆ సంధర్భానికి అనుగుణంగా వివిధ రూపాలలో సేవాకార్యక్రమాలు నిర్వహించే దుమంతి సత్యనారాయణ ఇందులోభాగంగా గురువారం అటవిబిడ్డలకు విద్యాదానం పేరుతో కొయ్యూరు వాల్మీకివీధిలోని 35మంది గిరిజన విద్యార్థులకు పలకలు, బలపాలు, పెన్నులు, పెన్సిళ్లు, నోట్సులు పంపిణీచేసారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ-కనీసం పలకలు, బలపాలు, పుస్తకాలు కూడా కొనుగోలుచేసుకోలేని స్తితితో కొన్ని కుటుంబాలు ఉన్నాయని, దీనివలన వారిపిల్లలు విద్యకు దూరమయ్యే ప్రమాదముందని, దీనిని గుర్తించి కొంతమందికైనా సాయంచేసి, విద్యాభ్యాసంలో ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కొయ్యూరు సర్పంచ్ మాకాడబాలరాజు, స్థానికులు దుమంతికిరణ్, అరవింద్, లోవ, రమణ, భాస్కర్, సతీష్, పండు, నాగరాజు, వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

స్నేహశీలి.. మితభాషి.. మృధుస్వభావి

బదిలీ ఐసిడిఎస్‌సూపర్‌వైజర్ లలితకు ఘనసన్మానం

కొయ్యూరు, జూన్29, ప్రభాతవార్త

కొయ్యూరు ఐసిడిఎస్‌ప్రాజెక్టు పరిధిలోని రాజేంద్రపాలెం సెక్టార్ సూపర్‌వైజర్‌గా ఇంతవరకు విధులు నిర్వహించిన కె.లలిత నక్కపల్లి ప్రాజెక్టుకు బదిలీకాబడటంతో ఆమెను సెక్టారుపరిధిలోని అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు దుశ్శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. రాజేంద్రపాలెం అంగనవాడికేంద్రం వేదికగా నిర్వహించిన ఈ సన్మానకార్యక్రమంలో పాల్గొన్న పలువురు అంగనవాడికార్యకర్తలు, హెల్పర్లు మాట్లాడుతూ-స్నేహశీలి, మితభాషి, మృధుస్వభావి సూపర్‌వైజర్ లలిత బదిలీకావడం తమకు తీరనిలోటని విచారం వ్యక్తంచేసారు. విధినిర్వహణలో తమకు సూపర్‌వైజర్ లలిత ఎంతోస్నేహపూర్వకంగా మెలిగేవారని గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలో అంగనవాడివర్కర్సు యూనియన్‌నేతలు ఎల్.ముత్యాలమ్మ, ఆగూరుఅచ్చియమ్మ , అలాగే అంగనవాడికార్యకర్తలు పి.వెంకటరవణమ్మ, ఎల్.రత్నకుమారి, మహిళాపోలీసు భవాని తదితరులు, అలాగే చింతలపూడిసెక్టార్‌పరిధి కార్యకర్తలు, హెల్పర్లు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ

కశింకోట,జూన్ 29, ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో గల నూరీ మసీదులో గురువారం ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండగ నిర్వహించారు. ఉదయం మసీదులు ముస్లింలు ప్రార్థనలు నిర్వహించారు. ఒకరికొకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కె బాబరు. రహముతుల్లా, ఎస్ఎంఆలీ, షరీఫ్, ఎంఎ రబ్బానీ.హనీఫ్ హుస్సేన్, ఇమ్మియాఅహ్మద్, సలీమ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

కశింకోట,జూన్ 29 ప్రభాతవార్త

మండల కేంద్రమైన కశింకోటలో గల శ్రీవేణుగోపాలస్వామి వారి ఆలయంలో శ్రీమాన్ రేజేటి రామాచార్యులు,మారుతి ఆద్వర్యంలో జగన్నాధస్వామి వారికి తొటి ఏకాదశి పూజలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఆలయంలో ఈ సంధర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు.సాయంత్రం రధయాత్ర నిర్వహించారు.అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారుజ

రైలు ఢీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి

కశింకోట,జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని బయ్యవరం,నర్సింగపల్లి రైల్వే స్టేషన్ల మద్య గురువార ం ఉదయం సమారు 6 గంటల సమయంలో గుర్తు తెలియని రైలు డీకొని గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందినట్లు తుని రైల్వే స్టేషన్ ఇన్‌చార్జ్ ఎస్సై లోవరాజు తెలిపారు.మృతుడు వయస్సు 50 ఉంటుందని తెలిపారు.ఇతను రైల్వే బ్రిడ్జి ఉంటూ సమారు మూడు సంవత్సరాల నుండి వాటర్‌బాటిల్‌ను ఏరుకొని జీవన ం సాగిస్తున్నట్టు తెలిపారు.ఇతని మృత దేహం తుని ప్రభుత్వ ఆసుపత్రిలో మార్చరీలో భద్రపరిచినట్లు తెలిపారు.ఆచూకి తెలిసినవారు తుని రైల్వే పోలీసులను సంప్రదించాలని తెలిపారు.

జాతీయ కుష్ఠి నిర్మూలనా సర్వే కార్యక్రమం

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పిహెచ్‌సి పరిధిలో గల గ్రామాల్లో పిహెచ్‌సి వైద్యాధికారులు డా.సుజి, యామిని ప్రియ పర్యవేక్షణలో జాతీయ కుష్ఠి నిర్మూలనా సర్వే కార్యక్రమం జరుగుతుంది. ఆసుపత్రిలో పరిధిలోగల 37 గ్రామాల్లో 4,452 గృహాల్లో నివశిస్తున్న 15, 898 జనాబాలో కుష్ఠి వ్యాధి లక్షణాల గుర్తింపులో భాగంగా సర్వే సాగుతోంది. ఈనెల26 తేదీ నుండి వచ్చే నెల 16 తేదీ వరకూ సర్వే సాగుతుందని డా.సుజి అన్నారు. రాగి రంగు స్పర్శలేని మచ్చలు, మచ్చలు ప్రాంతంలో చెమట పట్టకపోవడం, ఒకటి కంటే ఎక్కువ మచ్చలు ఉండటం వంటి అనుమానిత లక్షణాలు ఉంటే ఎఎన్ఎమ్ ఆవివరాలను యాప్‌లో అప్‌లోడ్ చేసి వైద్యాధికారికి పంపుతామని ఎఎన్ఎమ్ నూకాలమ్మ, ఆశవర్కరు వసంతకుమారిలు తెలిపారు. ఈసర్వే వలంటీర్లు సహకారంతో 37 మంది ఆశవర్కర్లు, 12 మంది ఎఎన్ఎమ్‌లు చేస్తున్నారని డా.సుజి, డా.యామినిప్రియ తెలిపారు.

లాగరాయి వైద్యాధికారిణి బదిలీ..

రాజవొమ్మంగి మండలం లాగరాయి పిహెచ్‌సి రెండో వైద్యాధికారిగా పనిచేస్తున్న డా.శ్రీదుర్గ అంబేద్కర్ కోనసీమ జిల్లా అచ్యుతాపురం బదిలీపై వెళ్ళినట్లు పోన్‌లో ప్రభాతవార్త వివరణ కోరగా డా.రవీంద్ర తెలిపారు.

రాజవొమ్మంగిలో రంజాన్ ప్రార్థనలు

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి రెహమాన్యా మసీదులో గురువారం గురువు హుస్సేన్ ఆద్వర్యంలో రంజాన్ ప్రత్యేక ప్రార్థనలు చేసారు. మానవాళి సుఖసంతోషాలతో ఉండాలని అల్లాను కోరుతూ నమాజ్ ద్వారా ప్రార్థించారు. ఈకార్యక్రమంలో మసీద్‌కమిటీ అద్యక్షులు యూసప్ బాజీ, ముతవల్లి మహ్మద్‌ఆలీ, ఉపాద్యక్షులు దావూద్, సుల్తాన్, సెక్రటరీలు సినిపకీర్, లతీఫ్, సత్తార్,రెహమాన్ పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో పూజలు : అన్నదానం

గురువారం తొలి ఏకాదశి పండుగ సందర్భంగా రాజవొమ్మంగి సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు, అన్నదానంన కార్యక్రమం ఆలయ కమిటీ పర్యవేక్షణలో జరిగాయి. మండలంలో నలుమూలలు భక్తులు సాయిబాబాను దర్శించుకుని పూజలను చేసారు.

జగన్నన సురక్షకు అన్నీ సిద్ధం చేయండి : యంపిడిఓ యల్.యాదగిరేశ్వరరావు

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త

ఒకటో తేదీ నుండి ప్రారంభమయ్యే జగన్నన సురక్ష కార్యక్రమానికి ప్రతీ సచివాలయం వద్ద టెంట్లు, త్రాగునీరు, మైక్, కంప్యూటర్లు, స్కానర్లు, ప్రింటర్లను సిద్ధం చేయాలని రాజవొమ్మంగి యంపిడిఓ ఎల్ యాదగిరేశ్వరరావు పంచాయతీ కార్యదర్శులను ఆదేశిస్తూ ప్రకటనలో పేర్కొన్నారు. డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, వలంటీర్లు అందరూ అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమానికి ముందుగా వచ్చిన అర్జీలను ప్రింట్లను తీసి సిద్ధం చేయాలన్నారు. ప్రజాప్రతినిధులకు కార్యక్రమంపై ముందుగా తెలియజేయాలని యంపిడిఓ వెల్లడించారు. విఆర్వోలకు కూడా సమాచారం ఇచ్చి అందుబాటులో ఉండేలా చూడాలన్నారు.

అగ్నిప్రమాద కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందజేత

రాజవొమ్మంగి, జూన్ 29, ప్రభాతవార్త

అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలం జెడ్డంగి పంచాయతీ జమ్మిచావిడి గ్రామానికి చెందిన వేమా పార్వతి అనే గిరిజన మహిళకు చెందిన తాటాకు యిల్లు 28 తేదీన ఆకస్మిక అగ్నిప్రమాదంలో సర్వం కాలిపోయిన విషయం తెలిసిందే. గురువారం విఆర్వో సీతారపు నానాజీ అద్యక్షతన ప్రభుత్వ సహాయంలో భాగంగా 20 కిలోలు బియ్యం, పప్పు, పంచదారను సర్పంచ్ కొంగర మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు అందించారు. తమ వంతుగా సర్పంచ్, కోఆప్షన్ సభ్యులు కొంత నగదు సహాయాన్ని ఇచ్చారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ మురళీకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు అడపా కామేశ్వరరావు, విఆర్వో సీతారపు నానాజీ, లవుడు బాబూరావు, ఆరపురెడ్డి రాంబాబు, పొట్టబోయిన వెంకటరమణ పాల్గొన్నారు. 28.4 మి.మీ వర్షపాతం నమోదు అల్లూరి జిల్లా రాజవొమ్మంగి మండలంలో బుధవారం నుండి గురువారం ఉదయం వరకూ కురిసిన వర్షం 28.4 మి.మీ వర్షపాతం నమోదైందని మండల తహాశీల్దారు వై.వి.సుబ్రమణ్యాచారి తెలిపారు

ఆకట్టుకుంటున్న ఎన్టీఆర్ ఘంటసాల సినీ గీతాలు

జగదాంబ,జూన్29,ప్రభాతవార్త

సాయిప్రియ రాగ ప్రభ సంగీత సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ద్వారకా నగర్ విశాఖ పౌరగ్రంధాలయంలో ఎన్టీరామారావు, ఘంటసాల చిత్రగీతాలతో నిర్వహించిన సినీ సంగీత విభావరి ఆద్యంతం అలరించింది. చింతపల్లి సత్యనారాయణ, సూర్యప్రభ పాడిన లవకుశలోనిపద్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. డా.కెల్‌రావు, మాధురిపాడిన తోటలో నారాజు, భయ్యాశ్రీనివాస్, లావణ్య పాడిన తెల్లచీర కల్కాటుక, మహమ్మద్‌ఖాన్, రమణి పాడిన మబ్బులు తొలగెనులే, బొమ్మిడి సత్యనారాయణ, మధుపాడ రమణమ్మ పాడిన ముద్దు మీద ముద్దుపెట్టు, అభినయ్‌పాడిన ఒరబ్బీ వేసుకున్న కిల్లీ, అప్పలనాయుడు, రేణుక పాడిన కిగా ఉంది తడితర గీతాలు ఆలపించి ప్రేక్షకులను మెప్పించారు. ముందుగా కళాకారుల సంఘం గౌరవాధ్యక్షుడు కొణతాలరాజు, భయ్యాశ్రీనివాస్ జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో చెన్నాతిరుమలరావు, సన్‌మూర్తి, వెంకటేష్‌మాష్టారు, చింతాప్రభాకర్,నిర్వాహకులు గిరిజా శంకర్‌పాత్రో, పిఆర్ఓ జెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి తరలిస్తున్న ముగ్గురు నిందితుల అరెస్ట్

కొయ్యూరు, జూన్ 29, ప్రభాతవార్త

గూడెంకొత్తవీధి నుంచి పెదవలస, బూదరాళ్ల, కాకరపాడు, రావొమ్మంగి, ఏలేశ్వరం, ఎర్రవరం మీదుగా విజయవాడకు గంజాయి తరలించే ప్రయత్నంలో ముగ్గురు వ్యక్తులు పోలీసుల చేతికిచిక్కి అరెస్టుకాబడ్డారు. కొయ్యూరు ఎస్ఐ రాజారావు తెలియజేసిన సమాచాం మేరకు గురువారం కాకరపాడు జంక్షన్‌లో వాహనతనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు రెండు ద్విచక్రవాహనాలో తరలిస్తున్న నాలుగు కిలోల గంజాయి పట్టుబడింది. దీనితో నిందితులు విజయవాడకు చెందిన లంకె ఆదిత్య, మట్టి మనోజ్, గూడెంకొత్తవీధికి చెందిన వెంకట్రావును వారివద్దనుంచి నాలుగు కిలోల గంజాయి, రెండు ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకున్న పోలీసులు, వారిని అరెస్టుచేసి రిమాండ్‌కు తరలించారు.

శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో తొలి ఏకాదశి పూజలు

గాజువాక, జూన్ 29, ప్రభాతవార్త

తొలి ఏకాదశి సందర్భంగా నెల్లిముక్కు శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో ఉదయం 5గంటల నుండి ప్రత్యేక పూజలు నిర వ్హించారు. ఈ పూజా కార్యక్రమమంలో పెద్దలు, ఆలయ డైరక్టర్లు పులి వెంకటరమణారెడ్డి, గొందేశి మహేశ్వరరెడ్డి, అలాగే ఆలయ కమిటీ సభ్యులు దూడ సింహాచలంరెడ్డి, ధర్మాల పైడిరెడ్డి, స్థానిక పెద్దలు, యువకులు, మహిళలు, జీరుస్వామి, గొందేశి సుమన్‌రెడ్డి, గొందేశి రమణారెడ్డి, బస అప్పలరెడ్డి, యంపాడ అప్పలరెడ్డి, అప్పారావు, ఎన్ఎంకె యూత్ సభ్యులు పాల్గొన్నారు.

చందన అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన కళ్యాణ వెంకటేశ్వరస్వామి

గాజువాక, జూన్ 29, ప్రభాతవార్త

జీవీఎంసీ 86వ వార్డు లక్ష్మీపురంలో గల శ్రీశ్రీశ్రీ కళ్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయంలో తొలి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి సమేత వెంకటేశ్వర స్వామి చందన అంలకరణ చేశారు. ఆలయంలో తెల్లవారు జామున స్వామి చందనంతో విశేషంగా అలంకరిచి పూజలు నిర్వహించారు. అర్చకులు ఉదయ్‌కుమార్ నేతృత్వంలో విశేష పూజలు నిర్వహించారు. భారీ ఎత్తున భక్తులు తరలిరావడంతో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ప్రత్యేక ఏర్పాటు చేసింది. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు యువీ రాజు, కెవీఎస్ఎన్.రాజు, కళ్లేపల్లి శ్రీనివాసరాజు, ఎ.సుబ్బరాజు, వాడపల్లి రామచంద్రవర్మ, ఎ.మధువర్మ, సతీష్, జి.రాజ వెంకటసోమరాజు, బి.వరహాలబాబు, శ్రీరామ్మూర్తి, కె.కనకఅప్పారావు, ఎస్.చంద్రశేఖర్‌రావు, పి.నారాయణరాజు, గంగవరం గోపి, పాల్గొన్నారు. తరంగణి మహిళా భక్తబృందం ఆధ్వర్యంలో పలు గీతాలు అలపించారు.

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహ ప్రతిష్ఠకు భూమి పూజ

గాజువాక, జూన్29, ప్రభాతవార్త.

మింది హైస్కూల్ దగ్గర వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహ ప్రతిష్టకు గుడివాడ అప్పల రామ్మూర్తి ఆధ్వర్యంలో భూమి పూజల కార్యక్రమం గురువారం జరిగింది. కార్యక్రమంలో వార్డు వైసీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రాంతంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు

గాజువాక, జూన్29, ప్రభాతవార్త

పారిశ్రామిక ప్రాంతంలో గురువారం తొలి ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాలను విద్యుత్ దీపాలతో, ప్రత్యేక పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భెల్ ప్రసన్నగిరి ఆలయంలో తొలి ఏకాదశిని పురస్కరించుకొని అన్నకూటోత్సవం నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. షీలానగర్ ఎస్టీబీఎల్ బాలాజీ మందిరంలో వెంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పరిసర ప్రాంత భక్తులు పెద్ద ఎత్తున హాజరయి స్వామి వారి తీర్థ ప్రసాదాలను స్వీకరించారు.

ప్రతి ఇంట సంక్షేమం

గాజువాక, జూన్ 29, ప్రభాతవార్త

అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలన సాగుతుందని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు. గురువారం జీవీఎంసీ 74వ వార్డు దయాల్‌నగర్ పోలీస్ క్వార్టర్స్ ఎదురుగా గౌరీ సేవా సంఘం దగ్గర వార్డు కార్పొరేటర్ తిప్పల వంశీరెడ్డి ఆధ్వర్యంలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించడమే కాకుండా వారి నుండి సమస్యలు అడిగి తెలుసుకొని అక్కడ ఉన్న సచివాలయం సిబ్బందికి తెలియజేసి వాటిని తక్షణమే పరిష్కరిచే విధంగా కృషి చేయాలని ఆదేశాలు ఇచ్చారు. కార్యక్రమంలో గాజువాక వైసీపీ ఇంచార్జి తిప్పల దేవన్‌రెడ్డి, నాయకులు ఎన్

రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు నాయుడు ధ్యేయం

దక్షిణ నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గండి బాబ్జీ

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

రాష్ట్ర ప్రజల క్షేమమే చంద్రబాబు నాయుడు ధ్యేయం అని శాసన సభ మాజీ సభ్యులు దక్షిణ నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి గండి బాబ్జీ అన్నారు. చంద్రబాబు నాయుడు ప్రారంభించిన భవష్యత్తుకి గ్యారెంటీ బస్సు యాత్రలో భాగంగా గురువారం దక్షిణ నియోజకవర్గం ఇంచార్జి గండి బాబ్జి నేతృత్వంలో జ్ఞానాపురం ఎర్నిమాంబ ఆలయంలో అమ్మవారికి పూజలు చేసి యాత్ర ప్రారంభించారు. ఆలయం వద్ద నుంచి వైసీపీ ప్రభుత్వం మూసివేసిన సెంట్ పీటర్ ఎయిడెడ్ పాఠశాల వద్దకు వెళ్ళి స్వీయ చిత్రం తీసుకున్నారు. అక్కడి నుంచి చెత్త పేరుకుపోయిన ఎర్రి గెడ్డ వద్దకి వెళ్ళి స్వీయ చిత్రం తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా బాబ్జి మాట్లాడుతూ గత నాలుగేళ్ళగా ఈ రాష్ట్ర ప్రజలు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారని సంక్షేమం కుటుపడిందని రాష్ట్ర ప్రజల భవిష్యత్తులో దృష్టిలో పెట్టుకుని వారి సంక్షేమాన్ని కాంక్షిస్తూ రాష్ట్రా వ్యాప్తంగా భవిష్యత్తు గ్యారెంటీ బస్సు అతన్ని చంద్రబాబునాయుడు ప్రారంభించారని చెప్పారు. బస్సు యాత్రలో మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, బండారు సత్యనారాయణమూర్తి, జిల్లా కొండ్రు మురళీమోహన్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు వేపాడ చిరంజీవి రావు శాషన సభ మాజీ సభ్యురాలు కోళ్ళ లలితకుమారి ఇన్‌చార్జిలు పివిజి కుమార్, కోరాడ రాజబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్లప్రసాద్ రాష్ట్ర నాయకులు ఎంవీ వి ప్రసాదు విఎస్ఎన్ మూర్తి యాదవ్ కార్పొరేటర్ గొలగాని వీరారావు బుజ్జి గోడి నరసింహచారి కేదారి లక్ష్మి, రాజమండ్రి నారాయణ, అప్పలనాయుడు, చిక్కాల విజయబాబు తదితరులు పాల్గొన్నారు.

కొత్తవలసలో పంజాబ్ నేషనల్ బ్యాంకు గొప్ప ప్రారంభం

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

పంజాబ్ నేషనల్ బ్యాంక్ విశాఖ సర్కిల్ పరిధిలో తమ 66వ శాఖను కొత్తవలస నందు గురువారం ఘనంగా ప్రారంభించారు. హైదరాబాద్ బ్యాంకు జోనల్ మేనేజర్ దీపక్‌కుమార్ శ్రవత్స వ చేతుల మీదుగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం, బ్యాంక్ సర్కిల్ హెడ్ డిజిఎమ్ వి.నీలిమ, బ్రాంచ్ మేనేజర్ ఎస్.చైతన్య పాల్గొన్నారు. ఈ బ్రాంచ్ నందు అన్నీ రకాల లోన్లు బంగారు రుణాలు ఇంటి రుణాలు, కారు రుణాలు, ఎంఎస్ఎంఈ తదితర సౌకర్యాలు అందిస్తామని తెలిపారు.

విజయసాయిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన జగ్గుపల్లి

ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త

వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డిని విశాఖ ఎయిర్‌పోర్టులో గురువారం పదో వార్డు ఇంచార్జు, మాజీ కార్పొరేటర్ జగ్గుపల్లి అప్పలరాజు మర్యాదపూర్వకంగా కలిసి సాలువాతో సత్కరించారు. అనంతరం స్థానిక సమస్యలను తెలియజేసి, విశాఖ రాజకీయాలపై చర్చించారు.

జగన్నాథ స్వామి ఆలయ వద్ద అన్నసమారాధన

అగనంపూడి, జూన్ 29, ప్రభాతవార్త

అగనంపూడిలో కొలువై వున్న శ్రీ జగన్నాధస్వామి వారు గురువారం గుండిజా మందిరం వద్ద స్వర్ణ అవతారం, కలికి అవతారంలో దర్శనం ఇస్తున్నారు. తొలి ఏకాదశి సందర్భంగా మహిళా భక్తులు ఎక్కువ సంఖ్యలో స్వామి వారి దర్శించుకున్నారు. ఇంద్రజామహాలు వద్ద వున్న సమారాధన వైయస్సార్సీపీ గాజువాక ఇన్‌చార్జి దేవన్‌రెడ్డి ఎల్లప్రసాదు బొండ జగన్ ప్రారంభించారు సాయంత్రం ఐదు గంటలకు గాజువాక శాసనసభ్యులు టి నాగిరెడ్డి తిరుగు రథయాత్ర ప్రారంభించారు. రథయాత్ర మార్గమధ్యంలో శ్రీ మహాలక్ష్మీ అమ్మవారు తమ గురుడవాహనములో విచ్చేసి శ్రీస్వామివారు రథం ఎదురుగా వస్తారు ఈ కార్యక్రమాన్ని లక్ష్మీనారాయణ భేటి అని అంటారు అనంతరం శ్రీలక్ష్మిదేవి అమ్మవారు ప్రధాన ఆలయానికి చేరుకుంటారు శ్రీస్వామి రథం యధా స్థానానికి చేరుకున్న తరా వ్రత బలభద్ర జగన్నాధ సుభద్రాదేవి ప్రధాన ఆలయానికి చేరుకుంటురు. ఇంతటితో రథయాత్ర కార్యక్రమం ముగిస్తున్నది ఈకార్యక్రమంలో ట్రస్ట్ బోర్డు చైర్మన్ జెసోమునాయడు గెద్దాడ సత్యవతి, విదేవిరాజ్యం సన్యాసమ్మ, ఉచ్చా పైడితల్లి గురువంశపారపర్య ధర్మకర్తలు గురు త్రినాధ్ మోహన్ మాజీ కమిటీ చైర్మన్ గొల్లవిల వెంకటరావు వడ్డాది శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఏడిబి బృందంతో మంత్రి అమర్నాథ్ భేటీ

అనకాపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

ఏషియన్ డెవలపెమెంట్ బ్యాంక్ ప్రతినిధులతో రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ గురువారం భేటీ ఆయ్యారు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ రవి పట్టాన్‌శెట్టితో కలిసి ఎడిబి ప్రతినిధులతో వివిధ అంశాలపై చర్చించారు. ముఖ్యంగా అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డు విస్తరణ పనులపై మంత్రి మాట్లాడుతూ ఈరోడ్డు రెండు నియోజకవర్గాలను ఇండస్ట్రీయల్ పార్కును కలుపుతుందని ఈరోడ్డుపై నిత్యం వేలాది వాహనాలు ప్రయాణం చేస్తుంటాయని అత్యంత కీలకమైన ప్రతిష్టాత్మకమైన ఈరోడ్డు విస్తరణ పనులు త్వరితగతిన పూజ చేయాలని ఏడిబి ప్రతినిధులు కోరారు. రోడ్డు విస్తరణకు సంబంధించి న భూసేకరణపనులు పూర్తయ్యియని అమర్నాథ్ చెప్పారు. నష్టపరిహారం చెల్లించే విషయంలో కూడా ఒక ఖచ్చితమైన నిర్ణయానికి వచ్చామని మంత్రి చెప్పారు. నష్టపరిహారం కింద సుమారు 106కోట్ల రూపాయాలను చెల్లించవలసి ఉందని ఈ మొత్తాన్ని నాలుగు విడతల్లో ప్రభుత్వం నుంచి తీసుకురానున్నామని మంత్రి ఏడిబి ప్రజలకు వివరించారు. ప్రభుత్వం నుంచి వచ్చే మొత్తంలో కొంత భాగాన్ని రోడ్డు నిర్మాణానికి వినియోగించాలని ఆయన సూచించారు. ఇందుకు ఏడిబి ప్రతినిధులు అంగీకరించారు కాగా ఈ రోడ్డు విస్తరణ పనులు పూర్తయితే బ్రాండిక్స్ కంపెనీలో మరింత మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయని మంత్రి చెప్పారు.

జర్నలిస్టు మోహన్‌కు ఆర్థిక సహాయం

జగదాంబ, జూన్ 29, ప్రభాతవార్త

గత నెలరోజులుగా అనారోగ్యంతో భాధపడుతున్న సీనియర్ జర్నలిస్టు ఎంకెఎం మోహనరావుకు విశాఖస్మార్ట్ సిటీ వీడియో జర్నలిస్టు వెల్ఫేర్ అసోసియేషన్ అండగా నిలిచింది. డాబాగార్డెన్స్‌లో జరిగిన ప్రెస్‌క్లబ్‌లో మోహన్‌కు వైద్యఖర్చుల నిమిత్తం అసోసియేసన్ నేతలు ఆర్థిక సహాయాన్ని అందచేసారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు దుర్గాప్రసాద్, సత్యప్రసాద్‌లు మాట్లాడుతూ వీడియో జర్నలిస్టులకు కష్టకాలంలో సహాయ సహకారాలు అందిస్తున్నామని చెప్పారు. గతకొని ్న సంవత్సరాలుగా అసోసియేషన్లో సభ్యులైన వారందరి సంక్షేమానికి కృషిచేస్తున్నామన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా వీడియో జర్నలిస్టులకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. 2017 నుంచి సభ్యులకు నిరాటంకంగా సేవాకార్యక్రమాలను కొనసాగిస్తు వారి కష్టకాలాల్లో అండగా నిలబడుతున్నామని దుర్గాప్రసాద్,సత్యప్రసాద్‌లు తెలిపారు. ఈ కార్ యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు రవి, కోశాధికారి చంద్రశేఖర్, మదన్, టివిఎన్ ప్రసాద్, సన్నీ పలువురు సభ్యులు పాల్గొన్నారు.

రోగికి డాక్టర్‌కు వారధి నర్సులు

ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

వుడా చిల్డ్రన్ ఏరినీలో సెంటు జోసెఫ్ స్కూల్ ఆఫ్ నర్సింగ్ వారి ఆధ్వర్యంలో 34వ క్యాపింగ్ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ వంశీకృష్ణ యాదవ్ మాట్లాడుతూ నర్సింగ్ కోర్సులో అత్యంత ముఖ్యమైన కార్యక్రమం అని అన్నారు. ఆసుపత్రిలో చేరిన రోగులకు వారి శారీరక అవసరాలను నిర్వహించడానికి ఆరోగ్య పరిస్థితులకు అననుగుణంగా చిక్సిత్య చేయడానికి నర్సులు ముఖ్య పాత్ర పోస్తున్నారనీ అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో నర్సులు చేసిన సేవలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, వైసీపీ సీనియర్ నాయకులు వాసు, పల్లా దుర్గారావు, డాక్టర్ సుధాకర్, డా. సునీత డాక్టర్ మురళి తదితరులు పాల్గొన్నారు.

పిలక రామ్మోహన్‌రెడ్డికి సతీవియోగం

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

జీవీఎంసీ పరిధి 63వ వార్డు వైఎస్సార్సీపీ ఇంచార్జి పిలక రామ్మోహన్‌రెడ్డికి సతీవియోగం కలిగింది. ఈమేరకు బుధవారం సాయంత్రం ఆకాల మరణం చెందారు. రామ్మోహన్ రెడ్డి సతీమణి పిలక దేవేశ్వరి భౌతిక కాయాన్ని మల్కాపురంలో వైఎస్సార్సీపీ పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త గురువారం సందర్శించారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఈ సందర్భంగా దేవుని ప్రార్థించారు. దేవుడు పిలక రామ్మోహన్ రెడ్డికి మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ దేవుని కోరుకున్నట్టు ఆయన తెలిపారు.

స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్కు కరూర్ బ్యాంక్ 50 లక్షలు విరాళం

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

వృద్ధులకు సంరక్షణ ఆరోగ్యసేవలు అందిస్తున్న స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్కు కూర్ వైశ్య బ్యాంక్ భారీ విరాళాన్ని అందించింది. కరూర్ వైశ్యా బ్యాంక్ ఎండి సీఈవో బోడ్డు రమేష్‌బాబు గురువారం గంభీరంలో స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ నూతనంగా నిర్మిస్తున్న 100 బెడ్ల హాస్పిటల్ భవనాన్ని సందర్శించారు. కరూర్ వైశ్యా బ్యాంక్ సామాజిక బాద్యతగా సీఎస్ఆర్ నిధులనుంచి 50 లక్షల రూపాయలు నిధులను ఆయన అందించారు. కరూర్ వైశ్యా బ్యాంక్ గతంలో 23,91 లక్షల రూపాయాలను అందజేసింది భవిషత్తులో సైతం ఇదే విధమైన సమాయాన్ని సహకారాన్ని తమ సంస్థ తరపున అందిస్తామని ఈ సందర్భంగా కరూర్ వైశ్యబ్యాంక్ ఎండి రమేష్‌బాబు తెలియజేశారు. వృద్ధుల సంరక్షణ ఆరోగ్య పరిరక్షణ కోసం చేస్తున్న ఇటువంటి బృహత్ కార్యక్రమంలో తమను భాగం చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు సమాజంలో వృద్ధులకు అవసరమైన సమయంలో అత్యవసర వైద్యం ఆశ్రయం కల్పించడం ఎంతో అవసరమని వారి బాధ్యతను అందరూ స్వీకరించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో కరూర్ వైశ్య బ్యాంక్ డిప్యూటీ జనరల్ మేనేజర్ రమేష్ నేరెళ్ల ఫౌండేషన్ సభ్యులు డాక్టర్ కె కుమార్‌రాజు, డాక్టర్ ఎస్ఎస్ రాజు ప్రొఫెసర్ వి బాలమోహన్దాస్ సీహెచ్ కిషోర్ కుమార్ పివిజికె మూర్తి ఉమాదేవి అశోకాకుమారి సత్య శారద తదితరులు పాల్గొన్నారు. గంభీరం వద్ద వృద్ధులకు ఆధ్యాత్మిక వైద్యసేవలో అందించే విధంగా 100 బెడ్లతో కూడిన ఆధునాతన హాస్పిటల్స్ సముదాయాన్ని స్నేహ సంధ్య ఏజ్ కేర్ ఫౌండేషన్ చేపట్టింది. దీనికి సంబంధించిన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కేంద్రం అందుబాటులోకి వస్తే ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్కు దీటుగా మెరుగైన వైద్య సేవలను వృద్ధులకు అందించడానికి వారి సంరోణ బాధ్యతను మరింత ఎక్కువగా చేయడానికి అవకాశం ఏర్పడుతుంది.

ఘనంగా తిరుగు రథోత్సవం

అనకాపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ సుభద్ర బలబద్ర సమేత జగన్నాధస్వామి వారి దేవస్థానం నవరాత్రి ఉత్సవంలో భాగంగా స్థానిక గూడ్స్ రోడ్డు వద్ద ఇంద్రజ్యమ్యహాల్లో కొలువైన జగన్నాధ్ స్వామి గురువారం ఆలయ ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ పర్యవేక్షణలో ఉదయం సుప్రభాత సేవ నిర్వహించారు అనంతరం స్వామి వారు కల్కిపతారం లో భక్తులకు దర్శనమిచ్చారు. తిరిగి రథయాత్ర ఇంద్రజ్యమ్య హాల్లో నుంచిప్రారంభమైంది. పార్లమెంట్ సభ్యురాలు భీసెట్టి వెంకటసత్యవతి విష్ణుమూర్తి దంపతులు వైసీపీ పార్లమెంట్ పరిశీలకులు దాడి రత్నాకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి రథయాత్రను ప్రారంభించారు. ముందుగా ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. భక్తులు స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదములు స్వీకరించారు. ఆలయ మండపంలో భారీ అన్న సమారాధన నిర్వహించారు. ఈకార్యక్రమంలో కార్పొరేటర్ జాజుల ప్రసన్నలక్ష్మీ, రమేష్, 81వ వార్డు ఇన్చార్జి పీలా రాంబాబు ఆలయ మాజీ చైర్మన్ దాడి ఈశ్వరరావు, ఆలయ ఈవో కీర్తి ఆదినారాయణ, దేవదాస్ ఇన్స్పెక్టర్ శ్రీధర్,

పాండురంగ స్వామికి పంచామృతాభిషేకం

జగదాంబ, జూన్ 29, ప్రభాతవార్త

దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీరుక్మిణి సమేత పాండురంగ స్వామి దేవాలయంలో ఆషాడశుద్ధ తొలిఏకాదశి సందర్భంగా శ్రీపాండురంగ స్వామి వారికి అమ్మవారికి సాంప్రదాయ రీతిలో పంచామృత అభిషేకమును మంగళధ్వని వేద మంత్రముంలతో ఆలయ అర్చకులు ఘనంగా నిర్వహించారు. అనంతరం సన్నిధిలో సామూహికంగా దంపతులచే శ్రీసత్యనారాయణస్వామి వారి వ్రతాలను నిర్వహించారు. పాల్గొన్న దంపతులకు శేషవస్త్రాలు తీర్థప్రసాదాలు అందచేసారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మట్టపల్లి హనుమంతరావు, ట్రస్టుబోర్డ్ సభ్యులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త, ఎంవి రాజశేఖర్, ఆలయ ఇఒ ఏ దేవుళ్ళు, అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు పరిసర ప్రాంతవాసులు పాల్గొన్నారు.

త్వరలోనే అందుబాటులోకి రానున్న ఆటోనగర్

కోడూరు ప్రాంత ప్రజలకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు -రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ వెల్లడి

అనకాపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి నియోజకవర్గాన్ని పారిశ్రమికంగా అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే అనేక చర్యలు తీసుకున్నామని కోడూరు చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉపాధి కల్పించేందుకు ఇక్కడే ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నామని కోడూరు చుట్టుపక్కల ప్రాంతాల యువతకు ఉపాధి ఏర్పాటు చేస్తున్నామని త్వరలోనే ఇది అందుబాటులోకి రానున్నది రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ తెలియజేశారు. అనకాపల్లి మండలం కొత్తకోడూరు పాతకోడూరు మర్రిపాలెం గ్రామాలలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ పాల్గొన్నారు. ఈ గ్రామాలలో గడపగడపకు మంత్రి అమర్నాథ్ వెళ్లి లబ్ధిదారులకు పథకాలను అందజేశార. గ్రామంలో సుమారు 40 లక్షల రూపాయల వ్యయంతో నాడు నేడు పథకం కింద అభివృద్ధి చేసిన మండల పరిషత్ పాఠశాలలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన స్కూల్లో చిన్నారులతో కొద్దిసేపు ముచ్చటించారు. ఇదే గ్రామంలో 12లోల రూపాయలతో నిర్మించిన అంగన్వాడీ భవనాన్ని మంత్రి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ గత ప్రభుత్వం అనకాపల్లి నియోజకవర్గం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం వచ్చిన తర్వాత విద్యా వైద్య రంగాలతో పాటు ఈ ప్రాంతానికి పెద్ద ఎత్తున పరిశ్రమలను తీసుకువచ్చిందని చెప్పారు. ఇందులో భాగంగానే కోడూరు సమీపంలో అతిపెద్ద ఆటోనగర్ ఏర్పాటు చేస్తున్నామని ఇది పూర్తి అయితే వేలాదిమంది యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు లభిస్తాయి అని చెప్పారు.

వైభవంగా ఏకాదశి స్వాతి నక్షత్ర పూజలు

సింహాచలం జూన్ 29 ప్రభాతవార్త

సింహాద్రి శ్రీవరాహ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గురువారం స్వామివారి జన్మ నక్షత్రమైన స్వాతి నక్షత్రాన్ని పురస్కరించుకుని విశేష పూజలు సంప్రదాయరీతిలో కొనసాగాయి. వేకువ జామునే స్వయంభువులను కొలిచిన అర్చకులు బాలాలయంలోని కవచమూర్తులకు అష్టోత్తర శతఘటాభిషేక పూజలు నిర్వహించారు. ముందుగా ఆలయ కల్యాణ మండపంలో కలశాలకు పూజలు జరిపారు. పంచసూక్త పఠనంతో హోమం నిర్వహించి ఉత్సవమూర్తులను, ప్రతిష్ఠ అలంకారమూర్తులను అభిషేకించారు. తులసీ దళాలతో సహస్ర నామార్చనలు జరిపారు. సీతారామచార్యులు అర్చకస్వామి అమ్మవార్లను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది నిత్యకల్యాణ మండపంలో విశేష హోమాలు, పూజలు నిర్వహించారు. స్వామివారి జన్మ నక్షత్రం సందర్భంగా భక్తులు స్వామివారి స్వర్ణపుష్పార్చన చేయించుకుని, స్వర్ణకవచధారణలో ఉన్న స్వామివారిని దర్శించుకుని తరించారు. అనంతరం నృసింహ హోమం, పూర్ణాహుతి నిర్వహించారు. భక్తులకు యజ్ఞ ప్రసాదం అందజేశారు. భక్తులకు యజ్ఞప్రసాదం అందజేసి వేదమంత్రాలతో ఆశీర్వదించారు.సూపరిండెంట్ పాలూరి .నరసింగరావు పర్యవేక్షణలో ఆస్థానాచార్యులు ఇరగవరపు రామణాచార్యులు నేతృత్వంలో అర్చకులు పూజలు జరిపించారు. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తలు కుటుంబం నుండి దివంగత అనందగజపతి సతీమణి సుధాగజపతి ,ధర్మకర్తల మండలి ప్రతినిధులు, భక్తులు హాజరయ్యారు.

తెదేపాతోనే రాష్ట్ర భవిష్యత్తు; ఏడువాక సన్యాసిరావు

ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త

రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంకాయమని, రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు నాయుడు నాయకత్వంలోనే భవిష్యత్తు గ్యారంటీ అని తెదేపా జిల్లా పార్లమెంట్ కమిటీ కార్యదర్శి ఏడువాక సన్యాసిరావు అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక 12వ వార్డు పరిధిలోగల లీలా సుందరయ్యనగర్‌లో వార్డు ఇంచార్జు ఒమ్మి అప్పలరాజు ఆధ్వర్యంలో ఇంటింటికి తెదేపా మేనిఫెస్టో కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్ళి పార్టీ ప్రకటించిన మేనిఫెస్టోతో ప్రజలకు కరపత్రాలు అందజేసి పార్టీ అమల చేయబోవు పథకాల గురి ంచి వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు గాడి సత్యం, ఒమ్మి పోలరావు, మీసాల సత్యనారాయణ, బండారు శంకర్‌రావు, వేమలి ఈశ్వరరావు పాల్గొన్నారు.

నిరుపేదకు కుట్టుమిషన్ అందజేత

జగదాంబ, జూన్ 29, ప్రభాతవార్త

చారిటీ బాక్సు స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో కిడ్నీ పేషెంట్ గోవిందరావుకు గురువారం కుట్టుమిషన్‌ను అందచేసారు. ఎంవిపి కాలనీలోని గ్రూప్ హౌస్‌లో వాచ్‌మెన్‌గా జీవనం సాగిస్తున్నాడు. ఇటీవల కిడ్నీలో రాళ్ళు పడటంతో నెలరోజుల నుంచి ఆసుపత్రి చుట్టూ తిరుగుతున్నాడు. కాళ్ళతో తొక్కేమిషన్ పాతదికావడం, అది సరిగా పనిచేయకపోవడం, కాళ్ళతో తొక్కేందుకు ఇబ్బందిపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన చారిటీ సేవా సంస్థ మోటార్ ఉన్న ఫోల్డింగ్ మిషన్ ఉంటే కుటుంబానికికాస్త ఆసరాగా ఉంటుందని ఆయన చారిటీ బాక్సును ఆశ్రయించారు. చారిటీ బాక్సు సభ్యులు సహృదయంతో రూ.11 వేల ఐదు వందల రూపాయల విలువగల కుట్టుమిషన్‌ను అందచేసాయి. ఈ సందర్భంగా చారిటీ బాక్సు ప్రతినిధి చెక్కారమాదేవి మాట్లాడుతూ చారిటీ బాక్స ఎప్పుడూ నిరుపేదలు, నిరాశ్రయుల పట్ల దయతో వ్యవహరిస్తుందన్నారు. గత రెండేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా అనేక జిల్లాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. నిత్యావసరాల పంపిణీ, అన్నదానాలుచేస్తూ వస్తన్నామన్నారు. ఇటీవల చారిటీ బాక్సు అభాగ్యుల శాశ్త ఉపాధే లక్ష్యంగా అడుగులు వేస్తుందన్నారు. అందులో భాగంగానే కుట్టుమిషన్‌ను అందచేసామన్నారు. ఇటీవల ఓ దివ్యాంగుడికి నలభౌవేలు ఖర్చుపెట్టి వెహికల్స్‌కు గాలికొట్టే ఎయిర్‌ఫిలింగ్ మిషన్ ఇచ్చామన్నారు. మరోవారంలో శ్రీకాకుళంలో ఒక కుటుంబానికి కుట్టుమిషన్ అందచేసేందుకు ఏర్పాట్లు చేస్తన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చారిటీ బాక్సు ప్రతినిధులు దౌలూరు శంకరరావు, తాటికొండ కరుణాకర్, మదీనా (మున్నీ), కొంతం శివాజీ ప్రసాద్, నూకరాజు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్కు గురైన రాంకో సిమ్మెంట్ ఫ్యాక్టరీ ఉద్యోగి మృతి

కశింకోట, జూన్ 29 ప్రభాతవార్త

మండలం లోని ఏ ఎస్ పేట వద్ద ఉన్న రాంకో సిమ్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్న మాకవరపాలెం మండలం తామరం గ్రామానికి చెందిన ఓట్ల కుమార్ సుబ్రహ్మణ్యం 24 విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందినట్లు మృతుడు బావ గజ్జల గోవిందా కశింకోట పోలిసులకు ఫిర్యాదు చేశాడు.ఓట్ల కుమార్ సుబ్రహ్మణ్యం రాంకో సిమ్మెంట్ ఫ్యక్టరీలో విద్యుత్ వైర్లు పనిచేస్తుండగా విద్యుత్ ఘాతానీకి గురి కావడంతో రాంకో సిమ్మెంట్ ఫ్యాక్టరీ అంబులెన్స్‌లో అనకాపల్లి లో గల ఉషా ప్రైమ్ ఆసుపత్రిలో చేర్పించగా అక్కడ డ్యూటి డాక్టర్ అనకాపల్లి ఎన్టీఆర్ హాస్పిటల్ కి వైద్య నిమిత్తం పంపమని సలహా ఇవ్వడంతో ఓట్ల కుమార్ సుబ్రహ్మణ్యాని అనకాపల్లి ఏరియా హాస్పిటల్ కి తరలించాలని తెలిపారు.అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారని తెలిపారు.గజ్జల గోవిందా ఫిర్యాదు మేరకు కశింకోట ఏఎస్ఐ టి.శ్రీనివాసరరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీజగన్నాథ స్వామి శేషపాన్పు అవతారంలో భక్తులకు దర్శనం

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

స్థానిక టౌన్ కొత్తరోడ్డు విశాఖలో వేంచేసిన శ్రీ జగన్నాధస్వామి రథయాత్రలో భాగంగా బలబద్ర, సుభద్రాదేవి సమేత శ్రీ జగన్నాధస్వామి గురువారం తొలి ఏకాదశి సందర్భంగా శ్రీ జగన్నాథ స్వామి వారి రథోత్సవంలో ఆఖరి అవతారం (శేషపాన్పు అవతారం)లో ఉన్న శ్రీ స్వామివారు భక్తులకు దర్శనం ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామికి నాదస్వరం నిత్య పూజ, లలిత సహస్ర నామార్చన మేలుకొలుపు వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి ప్రత్యేక అలంకరణ గావించారు. మధ్నాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం జరిగిన కూచిపూడి నృత్యప్రదర్శన అందర్ని ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఒ రాజగోపాల్‌రెడ్డి కాబోయే ఆలయ చైర్మన్ మారోజు శ్రీనివాస్, ట్రస్ట్ బోర్డు మెంబర్స్ కంటుముచ్చు సాగర్ కిషోర్, వడ్డాది దిలీప్, అరుగుల రాజు నాయుడు, రామరాజు, చేపల రాజు, వేల సంఖ్యలో భక్తులు శ్రీస్వామివారిని దర్శించుకున్నారు.

విశాఖలో మరో కిడ్నాప్

విశాఖ క్రైమ్- ప్రభాతవార్త

విశాఖ నగరంలో ఎంపీ కుటుంబం కిడ్నాప్ ఘటన మరువక ముందే... తాజాగా మరో కిడ్నాప్ వ్యవహారం కలకలం రేపింది. ఏడుగురు వ్యక్తులు ఇద్దరు దంపతులను కిడ్నాప్ చేసి కారులో తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. వీరిలో ముగ్గురు కిడ్నాపర్లను పోలీసులు అరెస్ట్ చేయగా మరో నలుగురి కోసం గాలిస్తున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను గురువారం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీపీ త్రివిక్రమవర్మ తెలియజేశారు. అక్కయ్యపాలెం చరణ్ గ్రూప్ రాయల్ ఎస్టేట్ సంస్థలో పనిచేస్తున్న పట్నాల శ్రీనివాసరావు, అతని భార్య లోవలక్ష్మిలను ఈనెల 28వ తేదీ సాయంత్రం 4 గంటల సమయంలో ఐదుగురు దుండగులు బలవంతంగా రెండు కార్లలో ఎక్కించుకొని కిడ్నాప్ చేశారు. అనంతరం యలమంచ

ఏషియన్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్‌కు ఎంపికైన సత్యా కళాశాల విద్యార్థినికి నగదు అందజేత

మాధవధార, జూన్ 29, ప్రభాతవార్త

స్థానిక తోటపాలెంలో గల సత్య డిగ్రీ, పీజీ కళాశాలలో డిగ్రీ ప్రథమ సంవత్సరం చదువుతున్న కుమారి సేనపతి పల్లవి తేదీ జూలై 28 నుంచి ఆగస్టు 5వ తేదీ వరకు గౌతమ్ బుద్ధ యూనివర్శిటీ, గ్రేటర్ నోయిడా, ఢిల్లీ ఏన్‌సీఆర్, ఉత్తరప్రదేశ్‌లో జరగనున్న ఏషియన్ వెయిట్ లిఫ్టింగ్ ఛాంపియన్‌షిప్ 64 కేజీల జూనియర్ విభాగంనకు ఎంపిక అయినట్లు కోచ్ చల్లా రాము తెలియజేశారు. పల్లవిని ఇండియన్ వెయిట్ లిఫ్టింగ్ ఫెడరేషన్ వారు ఎంపిక చేశారని ప్రస్తుతం పల్లవి సీనియర్ నేషనల్ వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ క్యాంప్‌లో పటియాలాలో స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్పోర్ట్స్‌లో శిక్షణ పొందుతుందని ఈ శిక్షణా కాలంలో జరిగిన ఎంపికలలో పల్లవి ఏషియన్ జూనియర్ వెయిట్ లిఫ్టింగ్ చాంపియన్‌షిప్ లోను పాల్గొనేందుకు ఎంపిక అయిందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ బొత్స ఝాన్సీలక్ష్మి, కళాశాల సంచాలకులు డా.ఎం.శశిభూషణరావు విద్యార్థిని అభినందిస్తూ ధీర, సత్య విద్యాసంస్థల తరపున పల్లవికి పౌష్టికాహారం నిమిత్తం గత ఆరు నెలలుగా నెలకు రూ.30వేల నగదు సహాయం చేస్తున్నట్టు ఈనెల కూడా రూ.30వేల నగదును పల్లవి బ్యాంక్ అకౌంట్‌కు జమ చేశారని తెలియజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ లక్ష్మీ మాట్లాడుతూ పల్లవికి మంచి భవిష్యత్తు ఉందని అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్‌లో బాగా రాణించి దేశానికి రాష్ట్రానికి, విజయనగరం జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు. శశిభూషణ్ రావు మాట్లాడుతూ పల్లవి జిల్లా స్థాయి నుంచి యూనివర్సిటీ స్థాయి, జాతీయస్థాయి, అంతర్జాతీయ స్థాయిలో బాగా రాణిస్తున్నందుకు ఆ అమ్మాయిని ప్రోత్సహిస్తూ ఈ నగదు బహుమతిని ఇవ్వడం జరిగిందని భవిష్యత్తులో జరగబోయే పోటీలలో ఎన్నో పతకాలు సాధించాలని ఆశించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎంవి సాయి దేవమణి పల్లవిని అభినందిస్తూ అంతర్జాతీయ స్థాయిలో వెయిట్ లిఫ్టింగ్‌లో అనేక పతకాలు సాధించి మన భారతదేశ కీర్తి ప్రతిష్టలను ఇనుమడింప చేయాలని కోరారు.

సరిపల్లె గ్రామాన్ని సందర్శించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

పీఎం పాలెం, జూన్ 29, ప్రభాతవార్త

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.పి.జగదీశ్వర్ రావు పెందుర్తి మండల పరిధిలో సరిపల్లె గ్రామంలో విలేజ్ హెల్త్ క్లినిక్ కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీ వైద్యులను ఆరోగ్య సిబ్బందిని సమీక్ష చేశారు. ఈ సమీక్షలో ఎంఎల్ హెచ్‌పి, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు తమ పరిధిలో గల హైరిస్క్ గర్భిణును గుర్తించి వారిని డాక్టర్ సలహా నిమిత్తం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పంపించాలని, తగు చికిత్స చేయించాలని, వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని సమర్థవంతంగా ప్రణాళిక వేసుకొని ఆశా కార్యకర్తల సహాయంతో ఏఎన్ఎంలు వారి పరిధిలో, ఈ టీకాల కార్యక్రమం నిర్వహించాలని, ఆశ కార్యకర్తలు యాప్ అప్లోడ్ చేయాలని ఆదేశించారు. ఏఎన్ఎంలు ఎన్సీడీసీడీ సర్వే నిరంతరం సెంట్ పెర్సెంట్ అప్లోడ్ చేయాలని తెలిపారు. ఏబిహెచ్ఎఐడిసిను అప్లోడ్ చేయాలని తగు సూచనలు చేశారు. తదుపరి కుటుంబ డాక్టర్ విధానంలో భాగంగా సరిపల్లె విహెచ్‌సిని సందర్శించి అక్కడ గ్రామ ప్రజలతో సంభాషించారు. ఆశా కార్యకర్తలు తమతో మొబైల్స్‌ను దగ్గర ఉంచుకొని యాప్ అప్లోడ్ నిరంతరం చేయాలని తెలిపారు. ఈ సందర్శనలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ

భీమునిపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

91-92 చిట్టివలస హైస్కూల్ టెన్త్ క్లాస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఒక పేద కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ కార్యక్రమం జరిగింది. కొత్తపేట అలంక వీధిలో గల ఒక నిరుపేద కుటుంబానికి భవాని ప్రసాద్ వారి ఆర్థిక సహాయంతో నిత్యావసర సరుకులు పంపిణీ చేయడం జరిగింది. ప్రెసిడెంట్ వర్మ, వైస్ ప్రెసిడెంట్ హేమ, గౌరవ సలహాదారులు గోవాడ సురేష్, సెక్రటరీ సుబ్బారావు, జాయింట్ సెక్రెటరీ పిట్ట రఘు శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి కంబపు శీను, సభ్యులు వై.ప్రతాప్ సింగ్, సునీల్ కుమార్ సమంత, రెడ్డి నానాజీ, ఆసపు భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

భవిష్యత్తు గ్యారంటీ.. బస్సుయాత్రను విజయవంతం చేయండి

టిడిపి రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు

భీమునిపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన పేదల మేనిఫెస్టో ప్రజలను ఉన్నతమైన స్థాయిలో పెట్టేవిధంగా ఉందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పెందుర్తి నియోజకవర్గం పరిశీలకులు గంటా నూకరాజు అన్నారు. గురువారం ఉదయం భీమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గంటా నూకరాజు, జనరల్ సెక్రటరీ గొలగాని నరేంద్రకుమార్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు మహానాడు వేదికగా ప్రవేశపెట్టిన మేనిఫెస్టో ప్రతీ సామాన్యుడుకి ఉపయోగపడేదిగా ఉందని అన్నారు. ఈ మేనిఫెస్టో ప్రతీ ఒక్కరికీ చేరాలనే ఉద్దేశ్యంతో భవిష్యత్ గ్యారంటీ.. చైతన్య రథయాత్ర (బస్సుయాత్ర) రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు సూచనలు ప్రకారం చేపడుతున్నామని అన్నారు. ఈ బస్సుయాత్ర భీమిలి జోన్ 3వ వార్డులో శనివారం బోయవీధిలో ఏర్పాటు చేయబడునని ఆయన చెప్పారు. బస్సుయాత్ర బీచ్ రోడ్డులో ఎగువపేట, బోయ వీధి, లైట్ హౌస్, పాత బస్టాండ్, గంటస్తంభం, నూకాలమ్మ గుడి, డైట్ మీదుగా చిన్న బజార్ వరకు ఈ యాత్ర సాగుతుందని అన్నారు. చంద్రబాబు నాయుడు ఎంతో ముందుచూపుతో ఆలోచించి మేధావుల సలహాలు సూచనలు తీసుకొని ఈ మేనిఫెస్టో ప్రవేశపెట్టారని అన్నారు. ఎన్టీఆర్ శతజయంతి సందర్భంగా పేదల అభివృద్ధే లక్ష్యంగా ప్రకటించిన పథకాలతో ప్రజల్లో నూతన ఉత్సాహం మొదలైందని అన్నారు. ఎప్పుడు ఎన్నికలు జరిగినా తెలుగుదేశం పార్టీ విజయం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని అన్నారు. అందువలన బాబుగారు పెట్టిన పథకాలను ప్రజల ముందు ఉంచుటకు తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో శనివారం జరుగు బస్సుయాత్రను విజయవంతం చేయాలని గంటా నూకరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి గొలగాని నరేంద్రకుమార్, నాయకులు మారోజు సంజీవకుమార్, పెంటపల్లి యోగేశ్వరరావు కనకల అప్పలనాయుడు, సంకురుభుక్త జోగారావు, వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, గండిబోయిన పోలిరాజు, రాజగిరి రమణ, అప్పికొండ నూకరాజు, నొల్లి రమణ, కంచెర్ల కామేష్, నెక్కెళ్ళ వెంకటరావు, కుప్పిల గురుమూర్తి, వియ్యపు పోతురాజు, వాడమొదలు రాంబాబు, కందుల సుందర్ రావు, శ్రీనివాసరావు, అప్పికొండ నర్సింగరావు, సురేంద్ర, జరజాపు పాపారావు, లక్ష్మణరావు, వాసుపల్లి వంశీ, పీతల వెంకటరావు పాల్గొన్నారు.

శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా తొలి ఏకాదశి

భీమునిపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

స్థానిక కృష్ణా కాలనీ కొండపై నున్న శ్రీ కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయం నందు తొలి ఏకాదశి సందర్భంగా లక్ష తులసి పూజ కార్యక్రమం జరిగింది. ఈ పూజకి తులసి దాతలు కే.రామకృష్ణ, విజయలక్ష్మి దంపతులు (సిటికేబుల్) ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గాడు అప్పలనాయుడు, ఆర్.పెద్దబాబు, ఎం.సత్యానందం, చందు, కే.ముత్యాల రావు, కే.సన్నిబాబు, జి.సన్యాసిరావు, జి.ఆనంద్, ఎం.కుమార్, ఎ.శ్రీను, బి.బాలాజీ, మణికంఠ నాగరాజు, జి.సన్యాసి నాయుడు, ఎస్.కొండబాబు, కే.అరవింద్ పాల్గొన్నారు. అర్చకులు జి.అప్పలచారి ఆధ్వర్యంలో జరిగింది.

శేషపాన్పు అవతారంలో శ్రీ జగన్నాథుడు

భీమునిపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

స్థానిక శ్రీ సుభద్ర జగన్నాథ స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కళ్యాణ మహోత్సవాల సందర్భంగా గురువారం శ్రీ జగన్నాథ స్వామివారు శేష పాన్పు అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. శ్రీ వైఖానస ఆగమ సంప్రదాయంలో ఆలయ అర్చకులు ఆర్.సింగరాచార్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం శ్రీ సుభద్ర జగన్నాథ స్వామి రథయాత్ర పురవీధుల్లో ఘనంగా నిర్వహించారు.

ప్రతిభావంతులకు పురస్కారాలు

ఎస్.రాయవరం, జూన్29, ప్రభాతవార్త

ప్రతిభావంతులైన విద్యార్థులకు పురస్కారాలను అందచేయనున్నట్లు ఉమ్మడి విశాఖజిల్లా యాదవ సంఘం అధ్యక్షులు భరణికాన బాబూరావు తెలిపారు. గురువారం మధ్యాహ్నం ఎస్.రాయవరం మండలం కోనవానిపాలెం వచ్చిన ఆయన యాదవ సంఘ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవ కులంలో పుట్టి పదవ తరగతి, ఇంటర్మీడియెట్‌లలో విశేష ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులకు జిల్లా సంఘం ద్వారా పురస్కారాలతో పాటు ప్రోత్సాహకాలను అందించనున్నట్లు ఆయన తెలిపారు. దీనివలన ఈ విద్యార్థుల్లో మరింత ఆత్మస్థైర్యం పెరుగుతుందన్నారు. వీరిని స్ఫూర్తిగా తీసుకుని మరికొంత మంది విద్యలో రాణిస్తారన్నారు. వచ్చే నెల రెండవతేదీన జిల్లాకేంద్రమైన అనకాపల్లిలో జిల్లావ్యాప్తంగా వున్న ప్రతిభావంతులకు పురస్కారాలు అందచేస్తామన్నారు. దీనిలో భాగంగా జిల్లాలో ప్రతిభావంతులను గుర్తించేందుకు పర్యటిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాలో జిల్లా సంఘ సభ్యులు భరణికాన నర్సింహమూర్తి, ధూళి రంగనాయకులు, వియ్యపు సింహాచలం, కోరాడ శ్రీను, పాయకరావుపేట నియోజకవర్గ అధ్యక్షుడు కోన అప్పలరాజు, నక్కపల్లి మాజీ జెడ్పీటిసి కురందాసు నూకరాజు, బిసి సెల్ జిల్లా అధ్యక్షులు గింజాల లక్ష్మణరావు, వివిధ గ్రామాల సభ్యులు ధూళి శ్రీను, వియ్యపు వరహాలు, దారబోయిన సత్యన్నారాయణ, బొట్టా వరహాలు, బొట్టా రాంబాబు పాల్గొన్నారు.

క్రమబద్ధమైన ప్రణాళిక ద్వారా గిరిజన గ్రామాలు అభివృద్ధి : డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు

మాడుగుల, జూన్ 29, ప్రభాతవార్త

క్రమబద్ధమైన ప్రణాళిక ద్వారా గిరిజన గ్రామాలు అభివృద్ధి చేయడం జరుగుతుందని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. ఇప్పటికే పలు గిరిజన గ్రామాల్లో మౌళిక వసతులు కల్పనతో పాటు రహదారి రవాణా సౌకర్యాలు మెరుగుపరుస్తున్నామని గడప గడపకి మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఆయన గురువారం మాడుగుల మండలంలోని శంఖరం సచివాలయం పరిధిలోని శివారు గ్రామలైన సూర్యనారాయణపురం, శంకరం, బొడ్డరేవు, రామచంద్రపురం, రాజంపేట, మునిపల్లి, కృష్ణంపాలెం, చుట్టుగెడ్డ, వెలగల పాడు, రవిపాలెం, మామిడిపాలెం, కొత్తవలస, గొప్పూరు, తాడివలసలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు గడప గడపలో ప్రజలతో మాట్లాడారు. గిరిజన గ్రామాల్లో మౌళిక సదుపాయాల కోసం పాటుపడుతున్నామని, గతంలో ఈ ప్రాంతాలకు రావాలంటే నడక దారి మాత్రమే ఉండేదని, కానీ ఇప్పుడు పోల్చుకుంటే కారులో రాకపోకలు సాగిస్తున్నామని మంత్రి అన్నారు. ఈ ప్రాంతాలకు జల్ జీవన్ మిషన్ ద్వారా సుమారు రూ.3కోట్లతో ప్రతి ఇంటికి త్రాగు నీరు అందిస్తు అదనపు నీటి అవసరాలకు అవసరమైన చోటల్లా అధిక నీటి సామర్థ్యం కలిగిన వాటర్ ట్యాంకులు నిర్మిస్తున్నామని వివరించారు. జగనన్న ఇళ్లకు సుమారు 2,64,60,000 కోట్లా రూపాయలతో 147 ఇళ్లుమంజూరు కాగా, 67 నిర్మాణ దశలో ఉండగా, 80 ఇళ్లు నిర్మాణానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు వెల్లడించారు. రూ.40 లక్షలతో సిసి రోడ్లు, డ్రైనేజీలు నిర్మాణా పనులు ఇప్పటికే మొదలయ్యాయని, రాజంపేట గ్రామంలో బరియల్ గ్రౌండ్‌కు రోడ్డు నిర్మాణం చేపట్టాలని, భూ సమస్యలను వెంటనే పరిష్కరిస్తామని మంత్రి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. అనంతరం అంగన్వాడీ కేంద్రాలు పరిశీలించి సామూహ సామూహిక శ్రీమంతాలు నిర్వహించారు. పూరి గుడిసెలో నిర్వహిస్తున్న అంగన్వాడీ కేంద్రం పరిశీలించి నూతన అంగన్వాడీ కేంద్ర నిర్మాణానికి ప్రతిపాదనను సిద్ధం చేయాలని అధికారులకు సూచన చేశారు. అనంతరం నాడు నేడు పాఠశాలను పరిశీలించారు. అలాగే ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు వివరించిన మంత్రి రానున్న రోజుల్లో కూడా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ సందర్భంగా రామాలయం సందర్శించి స్వామివారిని దర్శించుకున్నారు. వైస్ ఎంపిపి రాజారాం, శ్రీనివాసు, శంకరం, తాటిపర్తి, ఎంకోడూరు సర్పంచులు రమేష్, అల్లంగి సంజీవ్, గొల్లవెల్లి సంజీవ రావు, ఎంపిడిఓ మీనా కుమారి మండల గ్రామ స్థాయి అధికారులు, నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మాడుగుల పాల కేంద్రంలో పశు విజ్ఞాన బడి కార్యక్రమం

మాడుగుల, జూన్ 29, ప్రభాతవార్త

మాడుగుల ఏరియా పశు వైద్య శాల సహాయ సంచాలకులు డాక్టర్ వి.చిట్టి నాయుడు ఆధ్వర్యంలో గురువారం మాడుగుల విశాఖ డైరీ పాల కేంద్రం వద్ద పశు విజ్ఞాన బడి నిర్వహించి పశు సంవర్ధక శాఖ ద్వారా అమలవుతున్న పశు భీమా పథకం, లింగ నిర్ధారిత వీర్యం, ఉచిత గర్భధారణ ఇంజక్షన్లు, సంపూర్ణ మిశ్రమ దాణా, 1962 అంబులెన్స్ (డా.వైఎస్.ఆర్.సంచార పశు వైద్య సేవలు), 75% సబ్సిడీపై పశు గ్రాస విత్తనాలు గురించి రైతులకు వివరించారు. కాకి జొన్న 5కేజీల ధర రూ.460 కాగా సబ్సిడీ రూ.345 పోను రైతు వాటా రూ.115 చెల్లించాలన్నారు. అలాగే అలసందలు 3 కేజీలు రూ.296 కాగా 222 సబ్సిడీ పోను రైతువాటా రూ.75 చెల్లించాలన్నారు. మొక్కజొన్న 5 కేజీలు రూ.340 కాగా సబ్సిడీ 255 పోను రైతు వాటా రూ.85 చెల్లించవలసి ఉంటుందని రైతులందరి కీ తెలియజేశారు. అలాగే బీమా పథకంలోపాడి ఆవులు (2సం. నుంచి 10సం.), గేదెలు (3సం. నుంచి 12 సం.) లోపు ఎద్దులు అర్హులని తెలియజేశారు. దేశవాళి, సంకర జాతి ఆడ మగ పశువుకు 3సం.కు గాను రూ.30వేల ఇన్సూరెన్స్ కోసం తెల్ల రేషన్ కార్డు లేని రైతులు రూ.960 చెల్లించాలని, తెల్లరేషన్ కార్డు ఉన్న రైతులు, ఎస్సీ, ఎస్టీ రైతులు రూ.384 చెల్లించాలని సూచించారు.

ఘనంగా తొలి ఏకాదశి ఉత్సవాలు

మాడుగుల, జూన్ 29, ప్రభాతవార్త

మాడుగులలో తొలి ఏకాదశి ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కల్కి అవతారంలో దర్శనమిచ్చిన జగన్నాథ స్వామివారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. గురువారం స్వామివారు కల్కి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈనెల 20న ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలి ఏకాదశి పురస్కరించుకొని ఆలయం వద్ద పెద్ద ఎత్తున ప్రజల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మాడుగుల గల శ్రీ వెంకటేశ్వర స్వామి పార్థసారథ స్వామి సీతారామస్వామి వేణుగోపాల స్వామి తదితర ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

25కె ఆర్టీసీ బస్సును రెండు పూట్ల నడపాలి

భీమునిపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

విశాఖపట్నం-కుసులవాడ ఆర్టీసీ బస్సు 25కెను రెండు పూటలా నడిపేటట్లు చర్యలు చేపట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు. విశాఖపట్నం నుండి కుసులవాడ గ్రామం వరకు ఆర్టీసీ బస్సు ఉదయం ఎనిమిది గంటల ప్రాంతంలో కుసులవాడ వస్తుంది. దీంతో గ్రామస్తులు విద్యార్థులు వ్యాపారస్తులు విశాఖపట్నం ఆనందపురం పరిసర ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు బస్సులు ఆశ్రయిస్తూ ప్రయాణం సాగిస్తున్నారు. సాయంత్రం పూట తిరిగి ప్రయాణానికి బస్సు లేకపోవడంతో విద్యార్థులు, వ్యాపారస్తులు, గ్రామస్తులు ప్రయాణాలు ఇబ్బంది పడుతున్నారు. రెండుపూట్లా సరైన సమయానికి బస్సులు వచ్చినట్లయితే సుదూర ప్రాంతంలో ఉన్న గొట్టిపల్లి కుసులవాడ, చందక, పొడుగుపాలెం, అనందపురం తదితర గ్రామాల్లో ఉన్న విద్యార్థులు వ్యాపారస్తులు గ్రామస్తులకు ఎంతో సౌకర్యంగా ఉంటుంది. విశాఖపట్నం సుదీర్ ప్రాంతాలకు వెళ్లే విద్యార్థులు బస్సు పాసులు తీసుకోవడం వలన ఒకపక్కకి పరిమితం అవుతున్నారు. దీంతో ఖర్చులు అధికమవుతున్నాయి. రెండు పూట్ల బస్సులు నడిపే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను కోరుతున్నారు.

ఉపమాక ఆలయంలో వైభవంగా ఏకాదశి పూజలు

నక్కపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతంపై స్వయం వ్యక్తంగా వేయించేసియున్న శ్రీ కల్కి వెంకటేశ్వర స్వామి వారి ఆలయంలో తొలి ఏకాదశి ప్రత్యేక పూజలు ఘనంగా జరిగాయి. దీనిలో భాగంగా గురువారం తెల్లవారుజామున 4:30గం.కు అర్చకులు సంకర్షణ పల్లి కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో మూల విరాట్‌కు ప్రత్యేకంగా పంచామృత అభిషేకాలు విశేష అర్చనలు నిర్వహించారు. అనంతరం విశేష ప్రసాద నివేదనలు నీరాజన మంత్రపుష్పాలు చేరత గోష్టి నిర్వహించారు. అనంతరం భక్తులందరకు రాత్రి 7గం.ల వరకు సర్వదర్శనం ఏర్పాట్లు చేశారు. కొండ దిగువున గల ఆలయ క్షేత్రపాలకుడు వేణుగోపాలస్వామి వారికి ఉపాలయాలలోనూ దేవస్థానం ప్రధాన అర్చకులు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు అర్చకులు పీసపాటి వెంకట శేషాచార్యులు నల్లాన్ చక్రవర్తుల శ్రీనివాసులు, భాగవతం గోపాలచార్యులు ఆధ్వర్యంలో వెంకటేశ్వర స్వామి వారి ఉత్సవమూర్తులకు ఆల్వార్లకు గోదాదేవి అమ్మవారికి ప్రత్యేక అభిషేకములు నూతన వస్త్ర అలంకరణలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో నిత్య కార్యక్రమాలు విశేష ప్రసాద్ నివేదనలు నీరాజనా మంత్రపుష్పాలు తీర్థ గోష్టి ప్రసాద వినియోగం నిర్వహించారు. అనంతరం రాత్రి ఎనిమిది గంటల వరకు భక్తులందరికీ తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో సర్వదర్శనములు భక్తుల సహకారంతో ఉచిత ప్రసాదములు అందజేశారు. సాయంత్రం ఐదున్నర గంటలకు స్వామివారి గరుడాద్రి పర్వతం చుట్టూ ఉపమాక గ్రామానికి చెందిన శ్రీనివాస భక్తు సమాజం వారి ఆధ్వర్యంలో హరినామ సంకీర్తనలతో గిరి ప్రదక్షిణ ఉత్సవము వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులతో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆలయంలో సాయంకాల ఆరాధనలు నిత్య కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన రేజేటి సింగరాచార్యులు యువీ రంగనాథస్వామి పలువురు భక్తులు పాల్గొన్నారు.

కంబాల బైలు వ్యవసాయ క్షేత్రంలో వ్యవసాయ పనులు

పాడేరు, జూన్ 29, ప్రభాతవార్త

సీతారామరాజు జిల్లా పెదబయలు మండలం కిముడుపల్లి గ్రామం లో గల కంబాల బైలు వ్యవసాయ క్షేత్రంలో 50 ఎకరాలకు గాను ఆరు ఎకరాల మాగానీ భూమిని వరి పండించుటకు గాను తను వేసిన వందకుంచలనారు మడిని వైఎస్ఆర్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కోడా సింహాద్రి పరిశీలించారు. తాత ముత్తాతల నుంచి వచ్చినట్టు వారసత్వ భూమిని ప్రధానంగా వ్యవసాయాన్ని పంటలు పండించుటలో భాగంగా వారసత్వంగా కొనసాగిం చడానికి మక్కువ చూపుతూ ఒకవైపు ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ మరోవైపు ఆదివాసి హక్కుల పరి రక్షణ కోసం పోరాటాలు చేస్తూ, సమయం దొరికినప్పుడల్లా సెలవుల రోజుల్లో తన వ్యవసాయ క్షేత్రానికి వెళ్లి స్వయంగా పనిచేస్తూ పంటలు పండించడానికి ఎక్కువ మక్కువ చూపిస్తున్నానని పాత్రికేయులకు కోడా సింహాద్రి తెలియజేశారు. గత సంవత్సరం రాజ్మాచిక్కుళ్లను 1000కేజీల వరకు పండించామని తెలిపారు.

సీతారామస్వామి ఆలయంలో ఏకాహం

ఎస్.రాయవరం,జూన్ 29, ప్రభాతవార్త

తొలిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని కొరుప్రోలు సీతారామస్వామివారి ఆలయంలో ఏకాహం ప్రారంభమైనట్లు ఆలయ ట్రస్టీ యరమాటి సూరిబాబు తెలిపారు. గురువారం ఉదయం ఆరుగంటలకు స్వామి వారి చిత్రపటాన్ని తిరువీధి సేవ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్వామి వారికి ఆలయ పూజారి సుదర్శనం నారాయణాచార్యులు పంచామృతాభిషేకం, సహస్రనామార్చన, విశేష పూజలు నిర్వహించారు. ఏడుగంటల పన్నెండు నిమిషాలకు ఏకాహం ప్రారంభించినట్లు ఆయన తెలిపారు. ఏకాహ భజన కార్యక్రమానికి హార్మోనియం చోడిశెట్టి అప్పారావు, డోలక్ ఏ కృష్ణ సహకారం అందించగా, కొరుప్రోలు శ్రీసీతారామ భజన మండలి సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు

ఎస్.రాయవరం, జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని కొరుప్రోలు గ్రామంలో గల మసీదులో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఇమామ్ మహమ్మద్ హలీమ్ ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగలకు సార్థకత చేకూరుతుందనే సందేశాన్ని విశ్వ మానవాళికి అందించడమే బక్రీద్ పండుగ ముఖ్యోద్దేశమని ఆయన అన్నారు. ప్రార్థనలు జరిపిన అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మౌజిన్ షేక్ మౌలానా, షేక్ ఖాదర్ వల్లీ, అబ్దుల్ నజీర్ ఖాన్, బషీర్, రబ్బానీ, తదితరులు పాల్గొన్నారు.

30న అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ సబ్‌స్టేషన్ ముట్టడి

చోడవరం, జూన్ 29, ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ ఛార్జి సర్ చార్జీలు సర్దుబాటు చార్జీలు వ్యవసాయానికి స్మార్ట్ మీటర్ బిగింపుకు వ్యతిరేకంగా రేపు చోడవరం సబ్‌స్టేషన్ వద్ద అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ముట్టడు చేయబోతున్నామని ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వంలో మార్పు వచ్చి వెంటనే తీసుకుని నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో చోడవరం సబ్‌స్టేషన్ ముట్టడి కార్యక్రమం చేపడతామని ఈ సందర్భంగా ఇప్పటికే ప్రజలపై విపరీతమైన భారాల పెరిగి నిత్యావసర వస్తువులు రేట్లు పూర్తిగా ఆకాశాన్ని నేపథ్యంలో ప్రభుత్వాలు చిత్తశుద్ధితో వివరించాలని సిపిఐ పార్టీ డిమాండ్ చేస్తూ రేపు జరగబోయే ముట్టడి కార్యక్రమం విజయవంతం చేయాలని ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొని అనకాపల్లి జిల్లా కార్యవర్గ సభ్యుడు రెడ్డిపల్లి అప్పలరాజు ఈ సందర్భంగా అన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

చింతపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా చెప్పుకునే బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు గురువారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈదుల్ అజహగా పిలువబడే బక్రీద్ పర్వదినాన్ని ముస్లింలు బుధవారం నుంచి ఉపవాస దీక్ష వహించి గురువారం ఉదయాన్నే స్థానిక మసీదు ప్రాంగణంలో రెండు రకాత

విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తే సీఎం జగన్ లక్ష్యం

7వ పేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ప్రజాదరణను చూసి సంతోషంగా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఎటువంటి ప్రిరర్వేటివ్‌స ఉపయోగించకుండా పూర్తి సహజ సిద్ధమైన పదార్థాలతో తయారు చేసే ఈ పూతరేకుల అన్ని వయసుల వారికి ఇష్టమైనదిగా మారిందని ఆయన అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ స్వీట్‌ని ఒకసారి రుచి చూడాలని వారు ఆరుచిని ఎప్పటికీ మరిచపోరని అన్నారు.

కూరగాయలు ధరలు నియంత్రించాలి

దేశంలోని పలు ప్రాంతాల్లో టమోటాలు ఇతర కూరగాయల ధరలు ఒక్కసారిగా భారీగా పెరిగాయని పలు చోట్ల టమాట కిలో రూ. 100కు పైగా విక్రయిస్తున్నారని విజయసాయిరెడ్డి తెలిపారు. కూరగాయల ఉత్పత్తి చేసే సమయం నుంచి సరఫరా చేసేవారకు మధ్య గల సమయంలో కూరగాయాల నిల్వ ప్రాసెసింగ్ తదితర నిర్వమణ అంశాలపై కేంద్ర ప్రభుత్వం మరింత శ్రద్ధ వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. ఇలా చేస్తేనే ఒక్కసారిగా పెరిగిన కూరగాయల ధరలను అరికట్టవచ్చని అన్నారు. అలాగే డిమాండ్‌కు అనుగుణంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శీతల గిడ్డంగులను ఏర్పాటు చేయాలని అన్నారు కూరగాయల బ్లాక్ మార్కెట్‌ను అరికట్టాలని ఆయన కోరారు.

నగరంలో మరిన్ని బస్సు స్టాప్‌లు ఆధునీకరణ

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

నగరంలో మరిన్ని బస్సు స్టాప్‌లకు ఆధునీకరణ చేపడుతున్నట్లు జివిఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ తెలిపారు. గురువారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 3, 4వ జోన్ పరిధిలోని దత్తయిలాండ్ ద్రోణంరాజు సర్కిల్ జగదాంబ జంక్షన్, బీచ్ రోడ్డులోని స్విమ్మింగ్ పూల్, వాల్తేరులోని లాస్యన్స్ బే పార్కు తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సుమారు రూ. 4,62 కోట్లతో జివిఎంసీ పరిధిలో 20 బస్‌స్టాప్‌లను ఆధునీకరించడం జరుగుతుందన్నారు. జగదాంబ జంక్షన్ ఆధునీకరణతో పాటు బస్‌స్టాప్ ను కూడా ఆధునికరించడానికి చర్యలు చేపట్టామన్నారు. ఆర్కే వీచ్ ఆక్వా స్పార్క్స్ స్విమింగ్ పూల్ పనులు పరిశీలించి అధికారులకు కొన్ని సూచనలు చేస్తూ పనులు త్వరితగన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలన్నారు. అనంతరం లాస్యన్స్ బే పార్కును పరిశీలించి ఒకో-వైజాగ్‌లో భాగంగా పాడైన వస్తువులు వ్యర్థాలతో రీసైక్లింగ్ పద్ధతిలో పిల్లలు ఆడుకునేందుకు ఆట వస్తువులను ఏర్పాటు చేసేందుకు స్థల పరిశీలన చేశారు. ఈ పర్యటనలో డిడిపెచ్ దామోదర్‌రావు, పర్యవేక్షక ఇంజనీర్లు వినయ్ కుమార్, వేణుగోపాల్ రాజు కార్యనిర్వాహక ఇంజనీర్లు దిలీప్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

దేశ వ్యాప్తంగా ఈద్-అల్-ఆదా వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సుదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలను నిర్వహిస్తున్నారు పండుగ సందర్భంగా వివిధ నగరాల్లోని ప్రధాన ఈద్గాలు, మసీదుల్లో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. జిల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారు పేరుగా తాము బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటున్నామని ముస్లీం సోదరులు తెలిపారు. విశాఖలోని పలు దర్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లీం సోదరుల సామూహిక ప్రార్థనలతో అన్ని ఈద్గాలు మసీదులు కిటకిటలాడాయి.

కార్యకర్తల నుంచి జిల్లా అధ్యక్షుడు ఆటపాటలతో ఎదిగిన బొడ్డేడ

7వ పేజీ తరువాయి

ఏర్పాటు చేసుకోవడంలో ఆయనకు ఆయనే సాటి వైఎస్సార్ పార్టీని ప్రజల్లోకి తీసుకెళ్ళ ఎందుకు అనేక కార్యక్రమాలు చేయడంలో సఫలీకృతుడే నేడు పార్టీ పెద్దలు దగ్గర మంచి పేరు తెచ్చుకుని పార్టీలో గుర్తింపు పొందారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్‌రెడ్డి గవర కార్పొరేషన్ చైర్మన్ బాధితులను ప్రసాద్కు అప్పగించారు. జిల్లాలో అందర్నీ కలుపుకుంటూ అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. జగనన్న ప్రియ శిష్యుడైన మంత్రి అమర్నాథ్ అత్యంత సన్నిహుడైన ప్రసాద్‌కి జిల్లా అధ్యక్ష బాధ్యతలు ఇవ్వడం పట్ల కార్యకర్తల్లో ఆనందానికి ఆవధులు లేవు అనకాపల్లి జిల్లాలో ఉన్న మంత్రి ముత్యాలనాయుడు కన్నబాబురాజు, పెట్ల గణేష్, ధర్మశ్రీ, గోల్ల బాబురావు ఎప్పుడూ స్నేహంగా ఉంటూ పార్టీ విధేయిడిగా క్రమశిక్షణ ఉండవల్లి అధ్యక్ష పదవివరించింది రానున్న ఎన్నికల్లో విజయం సాధిస్తుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం పడుతున్నారు.

ప్రసాద్ నియామకం పట్ల అభిమానుల సంబరాలు....

అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డెడ ప్రసాద్ నియమించిన పట్ల యలమంచిలి అనకాపల్లిలో ఉన్న తన అభిమానులకు పండుగ వాతావరణం కనబడుతుంది కార్యకర్తల్లో ఎనలేని సంతోషం పిలిస్తే పలికే వ్యక్తికి అధ్యక్ష పదవి ఇవ్వడం పట్ల సంబరాలు నిర్వహిస్తున్నారు.

'ఈట్ రైట్ స్టేషన్'లుగా విజయనగరం, శ్రీకాకుళం రైల్వే స్టేషన్లు

7వ పేజీ తరువాయి

అన్ని ఫుడ్‌సేఫ్టీ క్యాటరింగ్‌స్టాల్స్‌లో 'ఈట్ రైట్' సర్టిఫికేట్‌ల కోసం ఫుడ్ లైసెన్స్ స్టేషన్‌లతో వీడెడ్‌లను ఇండియా (ఎఫ్ఎస్ఎస్ఎఐ) తనిఖీ చేస్తుంది. విక్రేతల స్టేషన్ సర్టిఫికేషన్‌లో వాణిజ్య, సర్టిఫికేట్‌లతో పాటు మెడికల్ ఫిట్‌నెస్ కూడా ఉంటుంది. సియల్ డిపార్ట్‌మెంట్, మెడికల్ మరియు ఇతర విభాగాలకు కట్టుబడి ఉంటుంది.

అమెజాన్ ఇండియా తన వార్షిక రెండు రోజుల వేడుకతో డిస్కవర్ జాయ్

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

ఆమెజాన్ ఇండియా తన వార్షిక రెండు రోజుల వేడుకతో డిస్కవర్ జాయ్ 2023 ప్రైమ్ డేతో తిరిగి వచ్చింది. ప్రైమ్ డే యొక్క ఏడవ ఎడిషన్ రెండు రోజుల పాటు గొప్ప డీల్‌లు పొదుపులు బ్లాక్‌బస్టర్ ఎంటర్టైన్‌మెంట్ కొత్త లాంచ్‌లు మరెన్నో మునపటి కంటే పెద్దవి మెరుగ్గా ఉంటాయి. ఈ నేపథ్యంలో డెలివరీ ఎక్స్‌పీనియన్స్ డైరెక్టర్ అక్షయ్ సాహి మాట్లాడుతూ కస్టమర్‌లు భారతదేశంలో మా వేగవంతమైన వేగాన్ని ఆస్వాదిస్తారు. భారతదేశంలోని 25 నగరాల నుంచి ఆర్డర్ చేసే ప్రైమ్ మెంబర్ లు తమ ఆర్డర్‌ల అదే రోజు లేదా మరుసటి రోజు డెలివరీని ఆస్వాదించగలరు 2022ప్రైమ్ డే స్థానిక పొరుగు దుకాణాలలో దాదాపు 38శాతం ఎక్కువ అమ్మకాలు సాధించారు అమోజన్ లాంచ్‌పాడ్ ప్రోగ్రామ్ కింద స్టార్ట్‌అప్‌లు బ్రాండ్‌లు వృద్ధిని సాధించాయి. కళాకారుల చేనేత కార్మికులు హస్తకళా బ్రాండ్లు దాదాపు 4.5 ఇంటు అమ్మకాలు పుంజుకున్నవందున వినియోగదారులు నిజమైన భారతీయ చేనేత కొనుగోలు చేయడానికి ఉత్సాహంగా ఎంకుకున్నారు. భారతదేశంలో 25 దేవాల్లో 200 మిలియన్లకు పైగా ప్రైమ్ సభ్యులు ఆస్వాదిస్తున్నారు. ఇంకా సభ్యుడు కాలేదా జనాదరణ పొందిన మొబైల్ గేమ్‌లలో ఉచిత వేగవంతమైన డెలివరీ అపరిమిత వీడియో యాడ్-రహిత సంగీతం ప్రత్యేక డీల్‌లు ఉచిత గ్రేహ కంటెంటె వంటి ప్రైమ్ ప్రయోజనాలను ఆస్వాదించడానికి అమోజన్.ఇన్/ప్రైమ్‌లో ఒక నెల పాటు ఐఎన్ఆర్ 1,499/సంవత్సరం లేదా ఐఎన్ఆర్ 299తో ప్రైమ్‌లో చేరండి ఇంకా చాలా.

భద్రతకై ప్రాధాన్యత

ఆరిలోవ, జూన్ 29, ప్రభాతవార్త

భారతదేశంలోని కార్లను క్రాష్ టెస్ట్ చేసి సేఫ్టీ రేటింగ్ ఇవ్వాలని వినియోగదారులు ఈ సర్వే స్కోడా ఆటో ఇండియా ఎస్ఐక్యూ ప్రామాణికం నిర్వహించబడిందని మీడియా ప్రతినిధి తెలిపారు. వినియోగదారులు కారులోని ఇతర ఫీచర్లకంటే భద్రతకు ప్రాధాన్యత ఇస్తారని కారు కొనుగోలు నిర్ణయానికి సంబంధించిన ప్రాధాన్యత జాబితాలో క్రాష్ రేటింగ్ అగ్రస్థానంలో ఉందన్నారు. కారు కొనుగోలు నిర్ణయం కోసం ఇంధన సామర్థ్యం మూడవ స్థానంలో ఉంటుందన్నారు. స్కోడా ఆటో ఇండియా బ్రాండ్ డైరెక్టర్ పీటర్ సాల్క్ మాట్లాడుతూ డియర్ఎలో భాగం, సురక్షతమైన కార్లను నిర్మంచబడం మా ఫిలాసఫీ అని క్రాస్‌టెస్ట్, భద్రతతో 50 సంవత్సరాలుగా పైగా వారసత్వాన్ని కలిగి ఉన్నామని ప్రతీ స్కాడాకారు 5 స్టార్ రేటింగ్లో క్రాష్ చేయబడిందని అధిక స్టేఫ్టీ రేటింగ్స్ మోడల్స్‌ను కలిగి ఉన్న టాప్ 3 బ్రాండ్లలో స్కోడా ఒకటిగా గుర్తించబడుతుందని సర్వే వెల్లడించిందన్నారు.

అమెజాన్ నుంచి షాపింగ్ చేయడానికి భారతదేశం ప్రాధాన్యత -సీఎంఆర్ సర్వే

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

సైబర్ మీడియా రీసెర్చ్ (సీఎంఆర్) భారతదేశపు ప్రముఖ టెక్నాలజీ మార్కెట్ రీసెర్చ్ సలహా సంస్థ చేసిన ఒక కోత్త వినియోగదారు అధ్యయనం ప్రకారం టైర్ 2 పట్టణాలకు చెందిన భారతీయుల ఆన్‌లైన్ షాపింగ్ చేయడానికి సగటునన 2గంటల 25 నిమిషాలు సమయం వెచ్చింది. తమ ఆదాయంలో సుమారు 16శాతం ఖర్చు చేశారు. ఈ కామర్స్ వేదికగా తదుపరి ఫ్లిప్ కార్డు 70శాతం మీషా 30శాతం జియో మార్ట్ 20 శాతం ఇతర వేదికలు ఉన్నాయని అధ్యయనం మరింతగా వెల్లడించింది. అత్యధిక సంతృప్తి పొందినట్లుగా 63ఆమోజాన్ యూజర్స్ నివేదిచంగా తదుపరి 52శాతం మంది ఫ్లిప్‌కార్డ్ కు రిలయెన్స్ డిజిటల్ 46శాతం మందితెలిపారు. ప్రభు రామ్ హెడ్ ఇండస్ట్రీ ఇంటిలిజెన్స్ గ్రూప్ సైబర్ మీడియా రీసెర్చ్ ఇలా అన్నారు.ఆన్‌లైన్ లో మరింతగా షాపింగ్ చేయడానికి తమ అభిలాషణీయమైన ఆమోజన్ తన విస్తృతమైన దీర్ఘకాల ఉనికితో వినియోగదారుల నమ్మకం పొంది వారు ప్రాధాన్యతనిచ్చిన ఎంపికగా నిలిచిందని పరిశోధన తెలియజేస్తుంది. ముగ్గురిలో ఇద్దరు వినియోగదారుల గత ఆరునెలల్లో ఆన్‌లైన్ షాపింగ్ లో రూ. 20వేలు ఖర్చు చేశారు. టైర్ బయ్యర్స్ గత 6 నెలల్లో ఆన్ లైన్ కొనుగోలు సమయంలో సగటున ఖర్చు చేశారు. ఆన్‌లైన్‌లో చేసిన ఖర్చుకు దాదాపుగా సమానంగా ఉంది.

భారతదేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న ఈవీ సెక్సన్

విశాఖపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

ఈవీ 50వేల విక్రయ మార్కును సాధించినట్టు భారతదేశపు ప్రముఖ ఆటోఎఉబైల్ తయారీదారు. భారతదేశంలో ఈవీ పరినామానికి మార్గదర్శి అయిన టాటా మోటర్స్ నేడిక్కడ ప్రకటించింది. 2020లో ప్రారంభించనప్పటి నుంచి నెక్సన్ ఈవీ భారతదేశంలో ఈవీ మార్కెట్ లో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందని టాటా ప్యాసింజర్ ఎలక్ట్రాక్ మెబిలిటీ లిమిటెడ్ మార్కెటింగ్ సేల్స్ సర్వీస్ స్ట్రాటజీ హెడ్ వివేక్ శ్రవత్స చెప్పారు. ఇది చాలా దూరాలను కవర్ చేయగల సామర్థ్యం కలిగి ఇంటి కోసం ఎంపిక చేసుకునే వాహనంగా ఇది ప్రజలకు ఫస్ట్ హ్యాండ్ ఈవీ అనుభవాన్ని అందించిందన్నారు. భారతదేశ ప్రయాణాన్ని ప్రారంభించిన ఉత్పత్తిగా మారిందన్నారు. నెక్సన్ ఈవీ ప్రస్తుతం భారతదేశంలోని 500కి పైగా నగరాల్లో విక్రయించబడుతోందని తెలిపారు.

రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు గృహ నిర్బంధం

నక్కపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతాంగ సమస్యలు పరిష్కారం చేయాలని ఈనెల 30న (రేపు) విజయవాడలో ధర్నా చౌక్‌లో ధర్నా జరుగుతుంది. ఈ ధర్నాకి వెళ్ళనీయకుండా అడ్డుకోవడం కోసం ఆంధ్ర ప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పల రాజును ఎస్.రాయవరం మండలం, ధర్మవరం అగ్రహారంలో ఎస్.రాయ వరం పోలీసులు గృహ నిర్బంధం చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు మాట్లాడుతూ తీవ్రమైన సంక్షోభంలో ఉన్న వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడానికి, కష్టాలలో ఉన్న రైతులను కాపాడుకోవడానికి జరుగుతున్న ఈధర్నాకి వెళ్ళనీయ కుండా ప్రభుత్వం ఈ విధంగా నిర్బందించడం ఎంత వరకు సమంజసం అన్నారు. మాది రైతు ప్రభుత్వం అని చెప్పి కుంటున్న రాష్ట్ర వైఎస్ ఆర్‌సీపీ ప్రభుత్వం ఎందుకు ధర్నాకి వెళ్ళనీయకుండా రైతు సంఘం నాయకులను నిర్బంధించడం అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రచార ఆర్భాటం, ప్రకటనలు తప్ప రైతులను ఆదుకునేదిలేదని తెలిపారు. వైఎస్సార్ సిపి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన అనంతరం అనకాపల్లి జిల్లాలో తాండవ, ఏటికొప్పాక షుగర్ ఫ్యాక్టరీ లను మూసి వేసారని, తుమ్మపాల షుగర్ ఫ్యాక్టరీ ఆస్తులు వేలం వేయడానికి చూస్తున్నారని, గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి గత క్రషింగ్ సీజన్‌కు చెరుకు సరఫరా చేసిన రైతులకు నేటికీ పేమెంటులు చెల్లించకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే నా రైతు ప్రభుత్వం అని ప్రశ్నించారు. ఉత్తరాంధ్ర జీవ నాడి అయిన సుజల స్రవంతి ప్రాజెక్టుకి నిధులు కేటాయించకుండా, పనులు ప్రారంభించకుండా రైతులను దగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కష్టాల్లో ఉన్న రైతాంగాన్ని ఆదుకోకుండా రైతులు వ్యవసాయ మోటార్లుకు మీటర్లు బిగించి, విద్యుత్ బిల్లులు రైతులే చెల్లించే విధంగా 2022 విద్యుత్ చవరణ చట్టం అమలు చేయడానికి పూనుకున్నారని తెలిపారు. పాడి రైతులకు లీటరుకు 4రూపాయలు పెంచి ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఆ హామీని అమలు చేయకపోగా గుజరాత్‌కు చెందిన అమూల్ సంస్థకు మన పాడి పరిశ్రమ ను అప్పచెప్పి మన పాడి సంస్థలకు నష్టం కలిగిస్తుందని తెలిపారు. వ్యవసాయం కలిసి రాక అప్పులు బాధలు తట్టుకోలేక ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు వందలమందికి నేటికీ నష్టపరిహారం చెల్లించ కుండా కార్యాలయాలు చుట్టూ కుటుంబ యజమానిని కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న రైతు కుటుం బం సభ్యులను కార్యాలయాలు చుట్టూ తిప్పుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా రైతు ప్రభుత్వం అని, నిర్బందాలతో ఉద్యమాలు ఆపలేరని రేపు ఎలా అయినా విజయవాడలో ధర్నా చేసి తీరుతామని తెలిపారు. ఎంతమందిని అడ్డుకుంటారో, ఎలా అడ్డుకుంటారో తేల్చుకుంటామని హెచ్చరించారు.

పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలి

కోటవురట్ల, జూన్ 29, ప్రభాతవార్త

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ పాయకరావు పేట ఎమ్మెల్యే గొల్ల బాబురావును రాజగోపాలపురం గిరిజనులు డిమాండ్ చేశారు. అలాగే తమకు ఇల్లు కూడా మంజూరు చేయాలంటూ కోరారు. గడపగడప కు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గురు వారం కైలాసపట్నం పంచాయితీ శివారు రాజగోపాల పురంలో జిజి ఎంపి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్టి కాలనీ వాసులు తాము ఎన్నో ఏళ్ల నుండి కొండలపై పోడు నరుకుని వ్యవసాయం చేస్తున్నామని గత కొన్ని ఏళ్లుగా రెవెన్యూ కార్యాల యం చుట్టూ పోడు భూములకు పట్టాలు ఇవ్వాలంటూ ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించు కోలేద న్నారు. దీనిపై ఎమ్మెల్యే తహశీల్దార్ జానకమ్మను వివరణ కోరారు. అర్హులైన వారికి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని ఆమెకు సూచించారు. అనంతరం ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వ పథకాలు అం దుతున్నాయా అంటూ లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. తర్వాత ఎమ్మెల్యే బాబురావు ఎస్సీకాలనీలో గల బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి, డా.బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉమాదేవి సర్పంచ్ నూకరత్నం ఉప సర్పంచ్ నాగేశ్వర రావు మాజీ ఎమ్మెల్సీ డివిఎస్ఎన్ రాజు, వైసిపి నాయకులు సిద్దాబత్తుల సత్యనారాయణ, చిటికెల రమణ, కోటవురట్ల సర్పంచ్ అనిల్ కుమార్, తహశీల్దార్ జానకమ్మ, వివిధ శాఖల అధికారులు, అధిక సంఖ్యలో వైసిపి కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

జూలై 4న విజయవాడలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలి

జిల్లా సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు

-విజయవంతంగా కొనసాగుతున్న పోలవరం పోరుకేక మహా పాదయాత్ర

కూనవరం, జూన్ 29, ప్రభాతవార్త

పోలవరం నిర్వాసితుల సమస్యలను పట్టనట్లు వ్యవ హరిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఖరికి నిరసనగా జూలై 4న విజయవాడలో జరిగే మహా ధర్నాను విజయవంతం చేయాలని జిల్లా సిపిఎం నాయకులు మేకల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. కూనవరం మండలంలో రేపాక గ్రామంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పోలవరం పోరుకేక మహా పాదయాత్ర నెల్లిపాకలో ప్రారంభమై పది రోజులు పూర్తి అయిందని, ఈ మహా పాదయాత్రకు ముంపు మండలాల్లోని నిర్వాసితులు అపూర్వమైన స్వాగతం పలుకుతూ తమ సమస్యలను, తాము పడుతున్న ఇబ్బందులను వివరిస్తున్నారని అన్నారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు నేతృత్వంలో కొనసాగుతున్న పాదయాత్రలో రెడ్ షర్ట్ వాలంటీర్లు, ప్రజానాట్యమండలి కళాకారులతో కొనసాగుతున్న పాదయాత్రకు వివిధ ప్రజా సంఘాలతో పాటు వివిధ రాజకీయ పార్టీల మద్దతు కూడ గట్టుకొని విజయవాడ దిశగా సాగుతుందని అన్నారు. విజయవాడలో జరిగే మహాధర్నాకు ప్రతి నిర్వాసితుడు తరలి వెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నిర్వాసితులు, సిపిఎం నాయకులు జోగయ్య, బాబ్జి, తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్షపథకం కింద జూలై ఒకటవ తేదీ నుంచి ఉచితంగా సేవలు

పాడేరు, జూన్ 29, ప్రభాతవార్త

జగనన్న సురక్షపథకం కింద జూలై ఒకటవ తేదీ నుండి ఉచితంగా సేవలు అందిస్తారని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకం కింద అందించే 11 రకాల ధృవపత్రాల పంపిణీ కి చర్యలు తీసుకున్నామన్నారు. అందులో భాగంగా ఇప్పటికే వాలంటీర్లు ఇంటింటి సర్వే నిర్వహించి ఆయా కుటుంబాలకు అవసరమైన సేవలను సేకరించారని, వాటి ఆధారంగా సచివాలయాలలో దరఖాస్తులు సమర్పించి సచివాలయ పరిధిలో షెడ్యూల్ ప్రకారం ఏర్పాటు చేసే ప్రత్యేక శిబిరాలలో అందజేస్తారని కలెక్టర్ వివరించారు. ప్రతి మండలంలో తహశీల్దార్ ఒక బృందంగా, ఎంపిడిఓ ఒక బృందంగా ఏర్పడి సేవలు అందిస్తారని, వారిపై పర్యవేక్షణకు జిల్లా అధికారులను మండల ప్రత్యేక అధికారిగా నియమించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. జూలై ఒకటవ తేదీ నుండి ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ధృవపత్రాలు పంపిణీ చేస్తామని చెప్పారు.

బక్రీద్ వేడుకల్లో పాల్గొన్న ముస్లిం సోదరులు..

నక్కపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని పలు ముస్లిం గ్రామంలో గల మసీదులో బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రార్థనలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రత్యేక ప్రార్థనలు ప్రార్థనలు నిర్వహించిన అనంతరం ముస్లిం పెద్దలు దర్గా వద్ద జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ త్యాగాల ద్వారా ప్రాప్తించిన ప్రయోజనాలు సమస్త జనులకు సమానంగా అందినప్పుడే ఆ త్యాగాలకు సార్థకత చేకూరు తుందనే సందేశాన్ని విశ్వ మానవాళికి అందించడమే బక్రీద్ పండుగ ముఖ్యోద్దేశమని వారు అన్నారు. ఈ సందర్భంగా ప్రార్థనలు జరిపిన అనంతరం ముస్లిం సోదరులు ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని పెద్దొడ్డిగల్లు బోదిగల్లం అప్పల పాయకరావుపేట తదితర గ్రామాల్లో బక్రీద్ పండుగ సందడిగా కనిపించింది.

ఏపీఐఐసీ భూములు పరిశీలన

నక్కపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని తీర ప్రాంతాల్లో ఉన్న పలు గ్రామాల్లో ఏపీ ఐఐసీ భూములను రెవెన్యూ అధికారులు కిషోర్ పద్మజా దేవి, నర్సీపట్నం డివిజన్ ఆర్డీవో జయరాంలు క్షుణ్ణంగా పరి శీలించారు. ఈ భూములకు సంబంధించి తహశీల్దార్ అంబే ద్కర్ ఆధ్వర్యంలో ఆర్ఐ శివ, సర్వేరులు కలిసి పూర్తి స్థాయి లో వివరించారు. ఈ మేరకు ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ప్రతినిధులు తీర గ్రామాల్లో పర్య టించా రు. ఎంత భూమిని సేకరించారు అనేది అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆర్డీవో జయరాం రైతులతో మాట్లాడి పరిహారం కోసం అడిగి తెలుసుకున్నారు. ప్యాకేజీ ఇంకా రాలేదని రైతులు చెప్పగా వాటిని కొద్ది రోజుల్లో ఎవరెవరికి ఎంత పరిహారం అందాలో అందేటట్లు చేస్తామని, ఏపీఐఐసీ అధికారులు రైతులకు వెల్లడించారు. వారితోపాటు ఆ ప్రాంతపు వీఆర్వోలు ఉప తహశీల్దార్ నీరజ అశోక్ ఉన్నారు.

ఆ సచివాలయం భేష్.... సిబ్బందిని అభినందించిన ఎండిఓ దెందుకూరి..

నక్కపల్లి, జూన్ 29, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సచివాలయాన్ని గురువారం ఎండిఓ దెందుకూరు సీతారామ రాజు ఆకస్మిక తనిఖీ చేశారు. ముందుగా ప్రతిష్టాత్మంగా జూలై 1 నుంచి ప్రారం భమయ్యే జగనన్న సురక్షిత కార్యక్రమానికి సంబంధించి యాక్షన్ ప్లాన్ గ్రామానికి సంబంధించిన జరుగుతున్న సర్వే వివరాలను కార్యదర్శి మజ్జి శ్రీను వివరించగా మీ సచివాలయంలో జరుగుతున్న సేవలు విషయం భేష్ అని, అందరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. సచివాలయ సిబ్బందిని అభినందించారు. జగనన్న సురక్ష సర్వే, టోకెన్స్, సర్వీసెస్, సర్టిఫికెట్స్ ప్రింట్ తీయుట జరుగు సభ ఏర్పాట్లు ముందుగా సమీక్ష జరిపారు. కార్యదర్శి, రెవిన్యూ రమేష్ సచివాలయం సిబ్బంది ఉన్నారు.

వంటర్లపాలెంలో పాలసంఘం భవనాన్ని ప్రారంభించిన డిప్యూటి సీఎం

మాడుగుల, జూన్ 29, ప్రభాతవార్త

మాడుగుల మండలంలోని వంటర్ల పాలెం గ్రామంలో విశాఖ డైరీ సహకారంతో రూ.4.5 లక్షలతో నిర్మించిన నూతన పాల ఉత్పత్తిదారుల భవనాన్ని గురువారం మంత్రి బూడి ముత్యాల నాయుడు, విశాఖ డైరీ చైర్మన్ అదారి ఆనంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ చిన్న సంస్థగా మొదలైన విశాఖ డైరీ ప్రస్థానం నేడు ఈ స్థాయికి చేరుకుందంటే దానికి కారణం స్వర్గీయ అదారి తులసి రావు కృషి, పాడి రైతుల పట్ల వారికున్న ప్రేమ నిబద్ధత, ఉత్తరాంధ్ర పాడి రైతులకు అతని సేవలు చిరస్మరణీయమాని, విశాఖ డైరీ ద్వారా ఎన్నో మౌళిక సదుపాయాలు ప్రజలకు అందిస్తూ వస్తున్నారని మంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. మాడుగుల నియోజకవర్గంలో విశాఖ డెయిరీ సంస్థ తలపెట్టిన ఏ సేవ కార్యక్రమానికైనా తండ్రి తులసి రావుల పూర్తి అండతో సహాయసహకారాలు అందిస్తారని విశాఖ డైరీ చైర్మన్ అదారి ఆనంద్ అన్నారు. ఈ కార్యక్రమంలో డైరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, పాల సంఘం అధ్యక్షులు, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

గోవాడ సుగర్స్ పూర్వ వైభవానికి కృషి

స్వయం సమృద్ధి సాధించే దిశగా చర్యలు -ఫ్యాక్టరీలో ఇథనాల్ ప్లాంట్ ఏర్పాటుకు ప్రతిపాదనలు -ప్రభుత్వ అప్పు రూ.85 కోట్లు షేర్ క్యాపిటల్‌గా బదలాయింపుకు చర్యలు -మరో 25 కోట్ల అప్పుకు ప్రభుత్వానికి ప్రతిపాదన : గోవాడ సుగర్స్ సమీక్షలో మంత్రి అమర్నాథ్ వెల్లడి

చోడవరం, జూన్ 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో కో-ఆపరేటివ్ రంగంలో నడుస్తున్న ఏకైక చక్కెర కర్మాగారం గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి పూర్వ వైభవం వచ్చేందుకు, తద్వారా ఫ్యాక్టరీ స్వయం సమృద్ధి సాధించి దిశగా పయనించేందుకు చర్యలు తీసుకోనున్నట్టు రాష్ట్ర ఐటీ పరిశ్రమ శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ చెప్పారు. ఎన్నో ఒడిదుడుకులు తట్టుకుంటూ ఈ సీజన్లో కూడా చెరుకు క్రషింగ్ చేసిన ఈ ఫ్యాక్టరీకి తిరిగి జవసత్వాలు నింపాల

ముఖ్యమంత్రి చెప్పేవన్నీ అబద్ధాలే : సంధ్యారాణి

సాలూరు, జూన్ 29 ప్రభాతవార్త : కురుపాంలో జరిగిన నాలుగో విడత అమ్మఒడి కార్య క్రమంలో రాష్ట్రంలో చదువుతున్న విద్యార్థులు సుమా రు 82 లక్షల మందికి అమ్మఒడి ఇవ్వవలసి ఉండగా 41 లక్షల మంది పిల్లలకు అమ్మబడి ఇచ్చారని, మిగిలిన వారికి ఇవ్వకపోవడం దారుణమని సీఎం చెప్పేవన్నీ అబద్ధాలేనని టీడీపీ పోలీస్ బ్యూరో సభ్యులు గుమ్మిడి సంధ్యారాణి విమర్శించారు. గురువారం ఉదయం ఆమె నివాసం వద్ద ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇంతకుముందు ఎన్నడూ ఏ ముఖ్యమంత్రి చేయని దారుణమైన పరిపాలన సీఎం జగన్ ఈ నాలుగేళ్లలో ప్రజలు చూశారని రాష్ట్రాన్ని అ ప్పుల పాలు చేసి అధోగతపాలు చేశారన్నారు. తెలుగు దేశం పార్టీ హ యాంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు ఇలాంటి పథకాలు ఎన్నో పెట్టి ప్రజలకు ఏ విధమైన లో టు లేకుండా పరిపాలన సాగించాలని, వైసిపి ప్రభుత్వం లో మేమే ప్రజలకు ఇలాంటి పథకాలు పెట్టామని గొప్ప లు చెప్పుకొని అబద్ధపు మాటలు ఆడి ప్రజలను ఏమా రుస్తున్నా రన్నారు. రాబోయె ఎన్నికలలో వైయస్సార్ పార్టీకి ప్రజలు బాగా బుద్ధి చెప్తారని జోస్యం చెప్పారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు నిమ్మాది.చిట్టి,కూనిశెట్టి.భీమా, బం దాపు.సతీష్, టిడిపి మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి యువజనోత్స వాల-2023

పోస్టర్‌ను ఆవిష్కరించిన జడ్పీ చైర్మన్

విజయనగరం, జూన్ 29 (ప్రభాత వార్త) : జిల్లా పరిషత్ చైర్మన్ వారి కార్యా లయంలో జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) గురువారం యువజనోత్స వాల పోస్టర్‌ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ యువతలో ప్రతిభను ప్రోత్స హించేందుకు భారత ప్రభుత్వం కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర, ఎం.ఆర్.కళాశాల కళాశాల (కోట) సంయుక్త ఆధ్వర్యంలో ఎం.ఆర్.ఎడ్యుకేషన్ కళాశాల సెమినార్ హాల్లో జూన్ 30న ఉదయం 9.30 గంటలకు నిర్వహిస్తున్నారని తెలిపారు. భారత దేశం 2047 అనే థీమ్‌తో సృజనాత్మక రచన, కవిత్వం, చిత్రలేఖనం, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాసం, సాంస్కృతిక/జానపద కళలు వంటి అంశాలపై యువ ఉత్సవ్ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తవలస జడ్పీటీసీ సభ్యురాలు వరలక్ష్మి, వేపాడ ఎంపీపీ సతీష్, ఎన్‌వైకె జిల్లా యువ అధికారి ఉజ్వల్, పరిపాలన అధికారి వి.పృథ్వి పాల్గొన్నారు. వివరాలకు నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో 7036485273లో సంప్రదించాలన్నారు.

ప్రకృతిని పరిరక్షించుకోవాలి

జిల్లా ప్రకృతి వ్యవసాయ ప్రబంధకులు పి.షణ్ముఖ రాజు

గరుగుబిల్లి, జూన్ 29 ప్రభాత వార్త : మండలంలోని తోటపల్లి ప్రకృతి ఆదిదేవోభవ ప్రాంగణంలో గరుగుబిల్లి మండలానికి చెందిన ఏపీసీఎన్ఎఫ్ ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు 55 మందికి ఒకరోజు శిక్షణ కార్యక్రమం జట్టు వ్యవస్థాపకులు డాక్టర్ డి. పారి నాయుడు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రకృతిని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ,అందులో ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలు ప్రథమ స్థానంలో నిలవాలని వారి యొక్క సొంత క్షేత్రంలో పంటలు నమూనాలు వేసి ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ ఆ గ్రామంలోని రైతులకు ఆదర్శవంతంగా నిలవాలన్నారు. శ్రీవరి, చిరుధాన్యాలు సాగు విస్తీర్ణం పెంచాలని, వాణిజ్య పంటలైన పెసలు, మినుములు, ఉలవలు, మొదలగు పంటలు వేసుకోవడం వల్ల రైతులు అదనపు ఆదాయం లభిస్తుందని, పండ్ల తోటలలో అంతర పంటలు, పలు పంటలు వేసుకోవడం వల్ల జీవవైవిధ్యం సాధించడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని, పల్లపు భూములలో తప్పనిసరిగా అందరూ రైతులు చేత నవధాన్యాలు వేసుకునేలా చూడాలని, మెట్టు భూములలో ఎదజల్లడం, కనీసం ఒక ఐదు సెంట్లు విస్తీర్ణంలో విత్తనబంతు తలు తయారుచేసి వేయాలని ఎద జల్లడంలోని దిగుబడి, విత్తనవంతులు వేసిన క్షేత్రంలో దిగుబడి, ప్రయోగం చేయాలన్నారు. వరి గట్టులపై చిక్కుడు, బెండ, బీర, ఆనప, బంతి మొదలగు పంటలు వేసుకోవడం వల్ల అదనపు ఆదాయంతో పాటు పురుగులు తెగులును నివారించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు జట్టు కోడైరెక్టర్ ఎం.నూకంనాయుడు, జి.అన్నపూర్ణ, మండల్ ఇన్‌ఛార్జి వి.పోలినాయుడు, ధనుంజయరావు, ప్రసాదు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫిష్ ఆంధ్ర స్కీంలో

లబ్ధిదారులకు రెండు వ్యాన్లు అందజేత

కొత్తవలస, జూన్ 29 ప్రభాతవార్త : ఫిష్ ఆంధ్ర స్కీంలో భాగంగా 20 లక్షల యూనిట్ ధర కలిగిన రెండు వ్యానులను ఇద్దరు లబ్ధి దారులకు అందజేసిన ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు గురువారం ఉదయం కొత్తవలస ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో రెండు వ్యానులను అందజేశారు, కొత్తవలస మండలం గులివిందాడ గ్రామానికి చెందిన చింతల అప్పారావు, ఎల్.కోట మండలం, నిడిగట్టు గ్రామానికి చెందిన దుక్కు అప్పలరాజుకు ఎమ్మెల్యే కడుబండి శ్రీనివాసరావు చేతుల మీదుగా తాళాలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ నెక్కల నాయుడు బాబు, పిఎసియస్ చైర్మన్ గొరపల్లి శివ, ఎల్.కోట ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, వేపాడ మండల పార్టీ అధ్యక్షులు మూమ్ములూరి జగన్నాథం, కొత్తవలస జేసిఎస్ ఇన్‌చార్జ్ బొంతల వెంకటరావు, కొట్టం సేనాపతి చంద్రరావు, తూర్పాటి శివాజీ, గులివిందాడ గణేష్, చింతలపాలెం పల్లా భీష్మ, సంతపాలెం ఎంపిటిసి వెలగల రమణ, దేవాడ రమణ, అప్పన్న దిరపాలెం సర్పంచ్ రాములమ్మ, మల్లి వీడు పి.వెంకటేష్, జగ్గన్న దొర, సోంబాబు, పెదబాబు, ఎస్.కోట తలారి అనంత, ఆతవ రమేష్,గొల్లలపాలెం రామనాయుడు, చీపుర వలస కృష్ణ, నారాయణమూర్తి మాస్టర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారూ మా గ్రామాల్లో గడపగడపకు రండీ

శృంగవరపుకోట, జూన్ 29 ప్రభాతవార్త : ఎస్.కోట నియోజకవర్గంలో ఎమ్మెల్యే కడుబండి శ్రీనువాసరావు గడపగడపకు కార్యక్రమాన్ని ప్రారం భించి నేటికి సుమారు 215 రోజులు కావస్తుంది. నియోజకవర్గంలో ఎస్.కోట మండలంలో కొన్ని గ్రామా లతో పాటు జామి, వేపాడ, కొత్త వలస, లకవరపుకోట మండలాల్లో చాలా గ్రామాల్లో ఎమ్మెల్యే కడుబండి గడపగడపకు కార్యక్ర మాలను నిర్వహించారు. అయితే ఎస్.కోట మండలంలో మూలబొడ్డవర, కిల్తంపాలెం,ముషిడిపల్లి, పెద ఖండేపల్లి, దారపర్తి పంచాయతీలో ఇప్పటి వరకు ఎమ్మెల్యే కడుబండి గడపగడపకు కార్యక్ర మాన్ని నిర్వహించకపోవడం పట్ల ఆయా గ్రామాల్లో నున్న ప్రజల నుంచి పలు సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఎమ్మెల్యే కడుబండి నియోజకవర్గంలో అన్ని మండలాల్లోనూ అలాగే ఎస్.కోట మండలంలో కొన్ని గ్రామాల్లోనూ గడపగడపకు పర్యటిస్తూ ప్రజల సమస్యలను పరిష్కారిస్తున్నారే తప్పా ఆయా అయిదు పంచాయతీలో ఒక్కసారి కూడా గడపగడపకు కార్యక్రమాన్ని నిర్వహించక పోవడం ప్రజల సమస్యలను పరిష్కరించకపోవడం వెనుక ఆంతర్యమేమిటో ఆయా అయిదు పంచాయతీల ప్రజలకు తెలియని పరిస్థితి నెలకొంది.ఆయా అయిదు పంచాయతీలలో మూల బొడ్డవర, దారపర్తి, ముషిడిపల్లి పంచాయతీలలో చాలా గిరిజన గ్రామాలు ఉన్నాయి. ముఖ్యంగా ఈగిరిజన ప్రాంతాల్లో నున్న గిరిజనులు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నట్లు సమాచారం.ఏదీ ఏమైనా గడపగడపకు కార్యక్రమాన్ని ఆయా గ్రామాల్ల నిర్వహించాలని సమస్యలు తెలుసుకోవాలని ఎమ్మెల్యే కడుబండిని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

భగవద్గీత సమస్త మానవాళికి శ్రేయోదాయకం

విజయనగరం టౌన్, జూన్ 29 ప్రభాతవార్త : శ్రీకృష్ణ పరమాత్మ ప్రవచించిన భగవద్గీత సమస్త మానవాళికి శ్రేయో దాయకమని కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. తిలక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురు వారం పట్టణంలోని మయూరి హోటల్‌లో నిర్వహించిన భగవద్గీత కథా సంపుటి పుస్తకం ఆవిష్కరణ కార్యక్రమానికి అశోక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. పుస్తకాన్ని ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ లోక కళ్యాణం కోసం భగవంతుడైన శ్రీకృష్ణుడు ఈ భగవద్గీతను ప్రవచించి అందించారని పేర్కొన్నారు. భగవద్గీతను పండితులు, పామరులు, పిల్లలు, పెద్దలు అందరూ చదివి మంచిగా నడుచుకుంటూ సమాజంలోని మంచిని పెంచాలని విజ్ఞప్తి చేశారు. ఇలాంటి మహోన్నతమైన గ్రంథావిస్కరణలు సమాజంలో ప్రగతికి శుభసూచకమని పేర్కొన్నారు. ఇలాంటి రచనలు చేసిన గ్రంథకర్తలకు సమాజం ఎల్లవేళలా రుణపడి ఉంటుందన్నారు. ఆధ్యాత్మికవేత్త జ్ఞాన కీర్తన ఈ పుస్తకాన్ని సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో గురుస్వామి కందాళ సాయిబాబా, గ్రంథ రచయిత పీసపాటి రామమూర్తి శాస్త్రి, మయూరి హోటల్ అధినేత యార్లగడ్డ బాబురావు, వాకర్స్ క్లబ్ గవర్నర్ కర్రోతు సత్యం, ఎస్.ఎస్.ఎస్.ఎస్. ఎం.విఆర్.రాజు, పట్టణంలోని సాహితీవేత్తలు, సాహిత్య అభిమానులు, వివిధ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా పూజలు

దత్తిరాజేరు, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలోని దత్తి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తులు పూజలు ఘనంగా నిర్వహించారని ఆలయ ధర్మకర్త పెంకు తిరుపతి లక్ష్మీ దంపతులన్నారు. ఆషాడ శుద్ధ తొలి ఏకా దశి సందర్భంగా భక్తులు తెల్లవారి ఆరు గంటల నుండి. ఆలయ పూజారి కందాడ హరికృష్ణ మాచార్యులు భక్తులకు గోత్రనామాలతో అభిషేకాలు చేయించారు. తొలి ఏకాదశి సంద ర్భంగా శయన పాన్పు అవతారంలో కళ్యాణ వెంకటేశ్వర స్వామి కళ్యాణమూర్తుల దర్శనం ఇవ్వను న్నారు. కాబట్టి భక్తులందరూ స్వామివారి దర్శనం చేసుకున్నారు. మానవునికి భూమి మీద ఒక సంవత్సరం గడిచేటప్పటికీ దేవతలకు ఒకరోజు గడుస్తుంది. 24 పక్షాలకు 24 గంటలుగా పరిగణిస్తారు. దేవతలు అయితే ఈ మహావిష్ణువు యోగ నిద్రలోకి వెళ్లే సమయాన్ని ఆషాడ.శుద్ధ ఏకాదశి, సయన ఏకాదశి అంటారు. ఈ ఏకాదశి. నుండే హిందూ పండుగలు మొదలవుతాయని కనుకనే దీనిని తొలి ఏకాదశి చెప్పడం జరిగిందని శాస్త్రం చెబుతోందన్నారు.

ప్రధాన సమస్యలపై ప్రస్తావించని సీఎం

మాజీ మంత్రి శత్రుచర్ల

కురుపాం/ జియ్యమ్మవలస, జూన్ 29 ప్రభాతవార్త : కురుపాం నియోజకవర్గంలో ప్రధాన సమస్యలపై ప్రస్తావించని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని మాజీ రాష్ట్ర మంత్రి శత్రుచర్ల విజయరామరాజు అన్నారు. గురు వారం చినమేరంగిలో తన నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీపురం మన్యం జిల్లా కురుపాం నియోజకవర్గంలో అమ్మఒడి పథకం ప్రారంభించడానికి విచ్చేసిన ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నియోజకవర్గ పరిధిలో పట్టిపీడిస్తున్న ప్రధాన సమస్యలపై ప్రస్తావించకపోవడం శోచనీయమని విజయరామరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన మూడు నెలల్లో కురుపాం నియోజకవర్గ ప్రధాన సమస్యలు పరిష్కరించకపోతే తాను రాజకీయాలు నుండి తప్పుకుంటానని ఆయన ప్రక్కటించారన్నారు. కురుపాం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి టి.జగదీశ్వరి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ మంత్రి కనీసం మాట్లాడకపోవడం విచారకర మన్నారు. గిరిజన ప్రాంతానికి విచ్చేసి ముఖ్యమంత్రి గిరిజనుల సమస్యలపై కనీసం ప్రస్తావించక పోవడం అన్యాయమన్నారు. నియోజకవర్గంలో పట్టిపీడి స్తున్న అడవి ఏనుగుల సమస్య కురుపాం ఎమ్మెల్యే పుష్పశ్రీవాణి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లక పోవడం విచారకరమన్నారు. ఇలా పలు సమస్యలు నియోజకవర్గలో పట్టి పీడిస్తున్న సీఎం దృష్టికి తీసుకుని వెళ్లలేదన్నారు. ఈ సమా వేశంలో నియోజకవర్గం టీడీపీ ముఖ్యనేతలు పాల్గొన్నారు.

మద్యం బాటిళ్లతో ఒకరు అరెస్టు

గజపతినగరం, జూన్ 29 (ప్రభాత వార్త) : మండలంలోని కొనిశి గ్రామంలో స్థానిక పోలీసులు గురువారం ఓ బెల్ట్ షాప్ నిర్వాహకుని పట్టుకుని అతని వద్ద నుంచి ఎనిమిది మద్యం బాటిళ్లను స్వాధీనం చేసికొని, అరెస్ట్ చేశారు. ముందస్తు సమాచారంతో బెల్ట్‌షాప్‌పై దాడి చేసి నిర్వాహకుడు తుపాకుల అప్పన్నను అదుపులోకి తీసుకొని అరెస్ట్ చేశారు. అప్పన్నను రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సి.హెచ్.గంగరాజు తెలిపారు.

శ్రీ సత్యసాయి జలామృతం ఆర్ఓ ప్లాంట్ నిర్మాణానికి

భూమి పూజ చేసిన ఎంపీపీ

లక్కవరపుకోట, జూన్ 29 (ప్రభాత వార్త) : మండలంలోని మల్లివీడు గ్రామం లో గురువారం శ్రీ సత్య సాయి ట్రస్ట్ ఫర్ యూనివర్సల్ వెల్ఫేర్ సంస్థ అందించిన 2.5 లక్షలు ఎంపీపీ నిధుల నుంచి 3 లక్షలు వెరసి 5.5 లక్షల నిధులతో నిర్మించ తలపెట్టిన శ్రీ సత్య సాయి జలామృతం ఆర్ఓ ప్లాంట్‌కి భూమి పూజ ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సత్యసాయి బతికి వున్నప్పుడు ఎన్నో సేవా కార్యక్రమాలు చేసారని ఆయన మరణానంతరం కూడా సాయి భక్తులు ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుండడం చాలా గొప్ప విషయమని మానవ సేవయే మాధవ సేవగా భావించి సేవ చేస్తున్న సత్యసాయి భక్తులను అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, ఆదిరెడ్డి అర్జున, గ్రామ పెద్దలు లెంక పెంటయ్య పాత్రుడు, సచివాలయం కన్వీనర్, పెద్దిరెడ్డి వెంకటేష్, జామి ఈశ్వరరావు, కసిరెడ్డి కృష్ణ, కసిరెడ్డి సత్తిరాజు, పెదిరెడ్ల వెంకటరమణ, కర్రి కనకరాజు, గేదెల ఆదిత్య విజయ్ కుమార్, అమనాపు శరన్ కుమార్, మండల సోషల్ మీడియా కన్వీనర్, బుడమ శ్రీను, కన్నూరు ఎర్రి నాయుడు, గ్రామ ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

కాలువల్లో పూడికలు తొలగించిన కార్మికులు

పాచిపెంట, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలో కర్రివలస గ్రామం లో గల వీధి కాలువల్లో పూడికలు తీసి కాలువలు పారిశుద్ధ్య కార్మికులు శుభ్రం చేశారు. గ్రామంలో గల కంది వీధి నాయుడు వీధి కొంపంగి వీధి సదా నిధుల్లో ప్రధాన వీధుల్లో కార్మికులు కొలువుల్లో గల పేరుకు పోయినచెత్తను తొలగించి శుభ్రం చేశారు. ఎవరి ఇంటి ముందు వారు చెత్తను కాల్వలో వేయకుండా పరిసర ప్రాంతాలు శుభ్రంగా ఉంచుకోవాలని సంబంధిత సిబ్బంది తదితరులు తెలిపారు.

పార్వతీపురం మన్యం విజయనగరం వార్త
25 Glorious years
శుక్రవారం, 30 జూన్ 2023

పిడుగుపాటుకి వ్యవసాయ కూలీ మృతి

గరివిడి, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలోని కోనూరు గ్రామా నికి చెందిన పతివాడ సీతమ్మ (50) అనే వ్యవసాయ కూలీ పిడుగుపాటుకి మృత్యువాత పడ్డారు.ఈమె వ్యవ సాయ పనులు చేస్తున్న సందర్భంలో గురువారం సాయంత్రం పిడుగు పడటంతో అక్కడికక్కడే ఆమె మృతి చెందారు. ఆమె మృతి చెందడంతో ఆ కుటుంబం కన్నీరుమున్నీరైంది. కోనూరులో విషాదఛాయలు అలుముకున్నాయి. పిడుగుపాటుకి ఆకస్మికంగా ఆమె మృతి చెందడంతో తోటి కూలీలు దు:ఖసాగరంలో మునిగిపోయారు. మృతురాలికి భర్త, ఇద్దరు కుమారులు ఉన్నారు. కాగా పిడుగుపాటుకి గురై మృతి చెందిన సీతమ్మకు బీమా వర్తించక పోవడం పట్ల కోనూరు మాజీ సర్పంచ్ వెంపడాపు రమణమూర్తి ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చంద్రన్న బీమా ఇంట్లో ఎవరు ప్రమాదవశాత్తూ మరణించినా వర్తించేదన్నారు. జగనన్న బీమా ఇంటి యజమానివర్తింపజేయడం పట్ల ఆయన తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేశారు. పిడుగుపాటుకి చనిపోయిన సీతమ్మకు ప్రభుత్వం ఐదు లక్షల బీమా వర్తింజేసి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని రమణమూర్తి కోరారు. తహశీల్దార్ పిడుగుపాటుకి మృతి చెందిన సీతమ్మకు బీమా విషయమై ఉన్నతాధికారులకు ప్రతిపాదిస్తామని తహశీల్దార్ టి.గోవింద్ తెలిపారు. జగనన్న బీమా ఇంటికి యజమాని మృతి చెందితే వర్తిస్తుందని తహశీల్దార్ పేర్కొన్నారు.

ఏకాదశి సందర్భంగా ప్రత్యేక పూజలు

– రామ నామ స్మరణతో మార్మోగిన రామాలయాలు



లక్కవరపుకోట, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలో తొలి ఏకాదశి పర్వదినం సందర్భంగా గురువారం దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. హిందువులకు పవిత్ర రోజు ఏకాదశి దీనిని శయన ఏకాదసి తోలి ఏకాదశి అని కూడా పిలుస్తారు. సంవత్సరంలో 24 అనగా ప్రతి నెల కృష్ణ పక్షంలో మొదటి శుక్ల పక్షంలో ఒకటి ఇలా మొత్తంగా రెండు ఏకాదశులు వస్తాయి. ప్రతి ఏకాదశికి ఒక ప్రత్యేకత ఉంటుంది. అయితే ఆషాడ మాసంలో వచ్చే ఏకాదశిని తొలి ఏకాదశి అని శయన ఏకాదశిగా కూడా పిలుస్తారు. ఈ రోజు నుంచి మహావిష్ణువు పాలసముద్రంపై శేష నాగుపై నిద్రిస్తారని పురాణాలు చెబుతున్నాయి. అందుకే ఈ ఏకాదశి హిందువులకు ప్రత్యేక మైనది గా భావిస్తారు. ఈ రోజు నుంచి ఉత్తర దిశగా వున్న సూర్యుడు దక్షణ దిశగా వాలి నట్లు కనిపిస్తాడు. అలాగే మనిషి కి గల 5 పంచేంద్రియాలు 5 జ్ఞానేంద్రియాలను కలిపి పని చేయించే ఏ కేంద్రియం ఈ పదకుండు కలిపి ఏకోన్ముకంగా పనిచేసే సమయమే ఏకాదశిగా పిలుస్తారని శాస్త్రాలు చెబుతున్నాయి. లింగం పేట, సంతపేట, ఎల్.కోట తదితర రామాలయాలలో ప్రత్యేక భజనలు నిర్వహించారు. ఈ సందర్భంగా రామ నామ స్మరణతో రామాలయాలన్ని మార్మోగాయి.

జిల్లా సిపిఎం పార్టీ విధానాలపై నిరసన

మక్కువ మండల కార్యదర్శి రాజీనామా

మక్కువ, జూన్ 29 ప్రభాతవార్త: గురువారం మక్కువ మండల కేంద్రంలో సిపిఎం పార్టీ సమావేశం జరిగింది. సిపిఎం పార్టీ జిల్లా కార్య దర్శి అనుసరిస్తున్న వైఖరిని నిరసిస్తూ మక్కువ మండల సిపిఎం పార్టీ నాయకులు చింతల తవిటి నాయుడు ఆ పార్టీకి రాజీనామా చేస్తున్నట్టు పత్రికా ప్రకటనలో తెలిపారు. కొత్తగా నియమితులైన పార్టీ జిల్లా కార్యదర్శి విధానాలు నచ్చక తాను రాజీనామా చేస్తున్నట్టు ఈ సందర్భంగా తెలియజేశారు. పార్టీ ప్రతిష్ట పార్వతీపురం మన్యం జిల్లాలో రోజురోజుకు దిగజారి పోవడం వలన కొత్తగా నియమితులైన జిల్లా కార్యదర్శి పై అనేక ఆరోపణలు ఉన్నప్పటికీ అదే నాయకుడిని జిల్లా కార్యదర్శిగా ఉంచడం వలన పార్టీని మొత్తం తమ గుప్పిట్లో ఉంచుకొని పార్టీని నడిపిస్తున్నందుకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు చింతల తవిటి నాయుడు అన్నారు.

సమస్యలపై జిల్లా కలెక్టర్‌కు నివేదిస్తా

– జనసేన నాయకురాలు లోకం మాధవి

నెల్లిమర్ల, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలోని పినతరిమి గ్రామ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని జనసేన నెల్లిమర్ల నియోజక వర్గ నాయకురాలు లోకం మాధవి స్పష్టం చేశారు. ఆమె బుధవారం రాత్రి ఆ గ్రామంలో గడప గడపకు జనసేన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా వీధుల్లో తిరిగి గ్రామస్తులతోనూ, ప్రధానంగా మహిళలతో నూ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు, మహిళలు తమ గ్రామంలో మురుగు నీటివ్యవస్థ బాగోలేదని, కొంత మంది అర్హులకు సైతం పింఛనులు మంజూరు కాలేదని, తాగు నీటి సదుపాయం లేదని ఆమె దృష్టికి తీసుకువెళ్లారు. ఇందుకు స్పందించిన ఆమె సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని వివరించారు. పవన్ కళ్యాణ్‌కు ప్రతి ఒక్కరు మద్దతుగా నిలవాలని కోరారు. ప్రజలకు జనసేన ఎప్పుడూ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు కరుమజ్జి గోవింద్, అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మతిభ్రమించినట్లు మాట్లాడడం తగదు

కురుపాం, జూన్ 29 ప్రభాతవార్త : మతిభ్రమించిన కోతిలా మాట్లా డటం ముఖ్యమంత్రి స్థాయికి తగదని జనసేన కార్య నిర్వాహక కార్యదర్శి బాబు పాలూరి అన్నారు. గురువారం కురుపాం ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన నాయకులు అధినేత పవన్ కళ్యాణ్ సమావేశాలకు వస్తున్న ప్రజాధరణ చూసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి మతి భ్రమించిందని అన్నారు.ఊరికొక బస్సు వేసి జనాలను సమావేశాలు తెప్పించడం తప్ప అసలైన ప్రజలు హాజరు కాలేదని విద్యార్థులతో సమావేశ మందిరాన్ని నింపి తుష్ మనిపించారని ఆయన అన్నారు. ప్రభుత్వ విధానాలను పవన్ కళ్యాణ్ ఎండగడుతుంటే దానికి సరైన సమాధానం చెప్పలేక వ్యక్తిగత దూషణలు చేయటం తగదని వారన్నారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణ కార్యదర్శి బాబు పాలూరి, పార్వతీపురం నియోజకవర్గం నాయకులు అక్కివరపు మోహన్‌రావు, గుమ లక్ష్మి పురం మండల అధ్యక్షులు కడ్రక మల్లేశ్వరరావు ,కురుపం నియోజకవర్గ నాయకులు నేరేడుమిల్లి వంశీ, గారా గౌరీ శంకర్, ఉపేంద్ర, పెంట శంకర్రావు, శ్రీరామ్, క్రాంతి, బొబ్బిలి, మండల అధ్యక్షులు సంచన గంగాధర్, బంకూరు పోలి నాయుడు ,కొమరాడ మండల అధ్యక్షులు తెంటు శ్రీకర్, చిన్నారావు, శశి, కిరణ్, ప్రేమ్ పాల్గొన్నారు.

గిరిజన ప్రాంతంలో వైద్య కళాశాల

- ఆకట్టుకున్న ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి ప్రసంగం
- మెచ్చి తనతో బటన్ నొక్కించిన సీఎం జగన్
- టిక్కెట్టు, గెలుపు ధీమాలో కార్యకర్తలు జోష్...

పార్వతీపురం, జూన్ 29 ప్రభాతవార్త : అందరూ సహకరించడం వల్లే సీఎం పర్యటన విజయవంతమైంది అని కురుపాం ఎమ్మెల్యే పుష్ప శ్రీవాణి అన్నారు. సహకరించిన నాయకులకు, కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలి పారు. అంతా అనుకున్నట్లే జరిగింది. వాతావరణం అనుకూలించి అన్ని రకాలుగా నాయకులు, కార్యకర్తలు సహకరించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జిల్లా పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. సీఎం జిల్లా పర్యటన ఖరారు నుండి 20 రోజులుగా కురుపాం నియోజకవర్గ ఎమ్మెల్యే పాముల పుష్ప శ్రీవాణి కంటిమీద కునుకు లేకుండా రాత్రి పగలు కష్టపడ్డారు. అసలే ఏజెన్సీ ప్రాంతం ఆపై కొత్తగా జిల్లా ఏర్పడిన తర్వాత జిల్లాకు మొదటిసారి ముఖ్యమంత్రి రానుండడం ఎవరికైనా ఒకింత కంగారు పడాల్సిన పరిస్థితి. పట్టుదల ఆత్మస్థైర్యంతో సహజంగా తనకున్న నమ్మకంతో అడుగులు వేసి పనులను చకచక కానిచ్చారు. ఒకవైపు వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పులు మూలంగా ఆందోళన చెందుతున్నప్పటికీ ఆమె పడ్డ శ్రమకు అన్ని సజావుగా సాగి కార్యక్రమం విజయవంతం అయింది అనాలి. ఇక సభలో మాట్లాడడం ఆమెకు కొత్త కాక పోయిన ప్పటికీ కార్యక్రమము నడిపించే వారికి ఆందోళన ఉండడం సహజం వాటిన అధిగమించి తనదైన శైలిలో మైకు అందుకున్న తర్వాత వెనక్కి చూడలేదు ప్రారంభ ఉపన్యాసంలో ఆమె మాట్లాడుతూ పదవులు ఉన్నప్పుడు లేనప్పుడు జగన్ వెంట, జనంతో కలిసి ఉన్నానని పదవి కంటే తనకు అన్న పట్ల విశ్వాసము, పని పట్ల నిబద్ధత ముఖ్యమన్నారు. పేదల తలరాతలు మార్చే నాయకుడు జగన్మోహన్ రెడ్డి ఫీజు రియంబర్స్‌మెంట్ పథకం వైయస్ రాజశేఖర్ రెడ్డి తీసుకువస్తే అమ్మ ఒడి జగన్మోహన్ రెడ్డి తీసుకువచ్చి విద్యారంగంలో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టారని అన్నారు. అమ్మ ఒడి అబద్ధం కాదు అక్షర సత్యం, జగన్ మేనిఫెస్టోను కాపీ కొడుతూ అబద్ధపు ప్రచారాలతో చంద్రబాబు నాయుడు ప్రజలను మభ్య పెట్టేందుకు పూనుకున్నారని ఎద్దేవా చేశారు. మేనిఫెస్టో కాపీ కొట్టగలరు కానీ జగన్ మేధస్సును కాపీ కొట్టలేరని వ్యంగ్యాస్త్రం విసిరినప్పుడు జగన్ చిరునవ్వులు చిందిస్తూ కనిపించారు. నారాహి వారాహి ఏదైనా జగన్ ముందు దాసోహం కావాల్సిందేనని హెచ్చరించారు. సునిశిత రీతిలో విపక్షాలను చలోక్తుల రూపంలో ఎండగడుతూ సబికులను ఆకట్టుకున్నారు. ఆమెను మెచ్చి జగన్మోహన్ రెడ్డి చెల్లెమ్మ ప్రజల కోసం అడిగిన నియోజకవర్గానికి ముఖ్యంగా కావలసిన గుమ్మడి గడ్డ రిజర్వాయర్, గుణుపూర్ రోడ్డులో వంతెన నిర్మాణము, జన్జవతి కాలువలో గరుగుబిల్లి మండలం ఉల్లి భద్ర వద్ద ఆక్టివేట్ నిర్మాణము అలాగే నియోజకవర్గానికి జీడి ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు చేయాలని సభ ముఖంగా ముఖ్యమంత్రిని కోరగా అన్నింటికీ మంజూరు చేస్తూ, వీటితో పాటు నియోజకవర్గ కేంద్రంలో మెడికల్ కాలేజ్ నిర్మితం హామీ ఇవ్వడంతో జన సందోహం ఉబ్బితబిబ్బయ్యారు. ఇలా ఆమె ప్రసంగం సబికులతో పాటు వేదికపై ఉన్న పెద్దలందరి మనసును దొచుకున్నారు. ఆమె చిత్తశుద్ధికి మెచ్చిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆప్యాయంగా చెల్లెమ్మ అంటూ ఆమె చేతుల మీదుగా బటన్ నొక్కి అమ్మ ఒడి కార్యక్రమాన్ని ఆవిష్కరించారు. దీంతో నాయకులు, కార్యకర్తల్లో ఈసారి టిక్కెట్‌తో పాటు గెలుపు ధీమాపై మరింత నమ్మకం ఏర్పడిందన్న దాంట్లో సందేహం లేకుండా పోయింది.

ఘనంగా బక్రీద్ వేడుకలు

గజపతినగరం, జూన్ 29 ప్రభాతవార్త : గజపతినగరం పట్టణంలో గురువారం ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక సంత తోట కాలనీలో గల మదీనా మసీదులో ఉదయం 8 గంటల నుంచి ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు చేపట్టారు.ముందుగా ముస్లింలంతా నమాజ్ చేశారు. అనంతరం ఒకరిని ఒకరు ఆలింగనం చేసుకొని బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు .ఈ సందర్భంగా మత గురువు కలీం రజా మాట్లాడుతూ, బక్రీదు త్యాగానికి ప్రత్యేక అన్నారు. త్యాగమయ జీవితం స్ఫూర్తిదాయకం అన్నారు. సేవ చేసే గుణాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. నిస్వార్థంతో సేవ చేయాలని, పూర్వీకుల త్యాగాలు మరువ రాదని బోధ చేశారు. మరో మత పెద్ద ఎస్.ఏ.షరీఫ్ మాట్లాడుతూ, గజపతినగరంలో షాది ఖానా లేకపోవడం వల్ల తమ వివాహ కార్యక్రమాలకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఎస్.ఏ.షరీఫ్, ఎస్.బాబా మియా, ఎస్.బాబులాల్, ఎస్.ప్యారా లాల్ తదితరులు పాల్గొన్నారు.

సిసి రోడ్డు, కాలువ నిర్మాణ పనులకు ఎమ్మెల్సీ శ్రీకారం

శృంగవరపుకోట, జూన్ 29 ప్రభాతవార్త : ఎస్.కోట మండల కేంద్రం వన్‌వే రోడ్డు నుండి మేజర్ పంచాయితీ కార్యాలయం వరకు జిల్లాపరిషత్ నిధులతో చేపట్టబోయే సిసి రోడ్డు, కాలువల నిర్మాణ పనులకు గురువారం 9 గంటలకు ఎమ్మెల్సీ రఘురాజు శంకు స్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కోట ఎంపిపి సొండి సోమేశ్వరరావు, జెడ్పీటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎం.పి.పి ఇందుకూరి సుధారాజు, మేజర్ పంచాయితీ సర్పంచ్ జి.సంతోషి కుమారి, ఉప సర్పంచ్ మోపాడ కుమార్, ఎం.పి.టి.సిలు దేవి, ఆదిలక్ష్మి, దారగిరి సన్యాసప్పడు, వార్డు మెంబర్లు సూరిబాబు, కృష్ణవేణి, మాజీ సర్పంచులు వెంకటరావు, బుజ్జి, పోతయ్య, రమణ, నాయకులు గౌరినాయుడు, మోపాడ శ్రీను, గంగరాజు, సూరి అప్పారావు, అర్జున్, సత్య నారాయణ, ప్రసాద్, రామారావు, రమేష్, రవి, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాలకొండ డివిజన్ విఆర్వోల సంఘ అధ్యక్షునిగా పొన్నాడ

వీరఘట్టం, జూన్ 29 ప్రభాతవార్త : పాలకొండ డివిజన్ విఆర్ఓల సంఘ అధ్యక్షునిగా మండలంలోని బొడ్లపాడు గ్రామానికి చెందిన వెంకట రఘు కుమార్‌ని విఆర్వోలు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఎన్‌జిఓ హోం గురువారం జరిగిన ఎన్ని కల్లో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు వంజ రాపు రమేష్‌నాయుడు, పార్వతీపురం రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు శంబంగి పురుషోత్తం నాయడులు ఎన్నికల అధికారులుగా వ్యవహ రించారు. అలాగే సహాధ్యక్షులుగా గేదెల భాస్కర రావు, బొత్తాడ శారద, జనరల్ సెక్రటరీగా కోట రామ చంద్రారావు, జాయింట్ సెక్రటరీలుగా గోపిశెట్టి కృష్ణారావు, పాలక ఉషారాణి, గవర వినోద్‌కుమార్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ సందర్భంగా అధ్యక్షునిగా ఎన్నికైనా రఘుకుమార్ విలేకర్లతో మాట్లాడుతూ విఆర్వోల సమస్యలను పరిష్కరిస్తానని, ప్రజలకు మరింత చేరువుగా ఉండి రెవెన్యూ సేవలను తమ సంఘం ద్వారా మరింత సులభతరం చేస్తామన్నారు.

జగనన్న సురక్షపై అవగాహన కార్యక్రమం

నెల్లిమర్ల, జూన్ 29 (ప్రభాత వార్త) : జగనన్న సురక్ష కార్యక్రమంలో భాగంగా నగర పంచాయితీ పరిధిలోని నాలుగో వార్డులో చైర్‌పర్సన్ బంగారు సరోజినితో పాటు జెసిఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, సచివాలయ కన్వీనర్లు బంగారు భాను, గురుమూర్తి, శంకరరావు తదితరులు ఇంటింటికి వెళ్లారు. వారికి అవసరమైన సర్టిపికేట్‌ల వివరాలను తెలుసుకుని నమోదుచేశారు. వారి సమస్యలను అభ్యంతరాలను అడిగి తెలుసుకున్నారు. జూలై ఆరో తేదీన జరుగునున్న క్యాంపెయిన్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గృహ సారథులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

జగన్ ఇదే నా మీ సంస్కారం : గురాన అయ్యలు

విజయనగరం, జూన్29 (ప్రభాత వార్త) : ఒక రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా బాధ్యతాయుతమైన స్థానంలో ఉన్న జగన్ మోహన్ రెడ్డి వ్యక్తిగతంగా అత్యంత నీచమైన స్థాయికి దిగజారి మాట్లాడితే ఎలా అని జనసేన నేత గురాన అయ్యలు ప్రశ్నించారు. గురువారం జీఎస్ఆర్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్‌పై జగన్ వ్యాఖ్యలు ఆయన అసహనానికి నిదర్శనమన్నారు. ప్రజల కోసం పోరాటం చేస్తే వ్యక్తిగత విమర్శలు చేస్తారా? మీపై, మీ కుటుంబంపై వ్యక్తిగత విమర్శలు చేస్తే తట్టుకోగలరా? అని ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ పెళ్ళిళ్ల వల్లనే రాష్ట్రాన్ని అభివృద్ధి చేయలేకపోయారా? అని జగన్‌ని ప్రశ్నించారు. రాజకీయాలలో అధికారం, విపక్షం అంటూ ఉండడం సహజమేనని దానిని గౌరవ ప్రదంగా తీసుకోవాలే తప్పా ఇలా వ్యక్తి గత విమర్శలకు దిగడం మంచి పద్ధతి కాదన్నారు. సమయం, సందర్భం లేకుండా నోటికి వచ్చిన్నట్లు ప్రతిపక్ష నేతలను కించపరుస్తూ మాట్లాడే ఇటువంటి ముఖ్యమంత్రి ఈ రాష్ట్రానికి ఉండడం చాలా దురదృష్టకరమన్నారు. ప్రభుత్వ సొమ్ముతో అధికారికంగా నిర్వహిస్తున్న కార్యక్రమంలో సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యార్థులకు నాలుగు మంచి మాటలు చెపితే బాగుండేదన్నారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో 6093 ఖైదీలు కాగలరు కానీ.. సత్యా నాదెళ్లలు కాలేరన్నారు. నాలుగు సంవత్సరాల నుండి రాష్ట్రంలో అరాచక, దుర్మార్గపు పాలన సాగుతోందని తెలిపారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి అభద్రత భావన ఉండటం వల్లనే తమ అధినేత పవన్ కళ్యాణ్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడడం సరైన పద్ధతి కాదని హెచ్చరించారు. కుంటి సాకులతో పేదవాడి పథకాలన్నీ తీసేసి నట్టేట ముంచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు ఈసారి ఎన్నికల్లో వైసీపీ పార్టీని ఓడిస్తేనే రాష్ట్రాభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఒక్క అవకాశం ఇవ్వమని అడిగిన జగన్..రాష్ట్ర ప్రజలకు తీరని ద్రోహం చేశారని తీవ్ర విమర్శలు గుప్పించారు. డబ్బు సంపాదనే ధేయ్యంగా వైకాపా నాయకులు వ్యవహరిస్తున్న తీరును ప్రజలు ఛీదరించుకుంటున్నారన్నారు. నియోజకవర్గాల్లో ఏం జరుగుతుందో ప్రజలు గమనిస్తున్నారని, రాబోయే ఎన్నికల్లో ప్రభుత్వానికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు డి.రామచంద్రరాజు, డి.రాజేంద్రప్రసాద్, సుంకరి అప్పారావు, రామకృష్ణ (బాలు), చక్రవర్తి, వంక నర్సింగరావు, వెంకటేష్, పిడుగు సతీష్, రాజేష్, నవీన్ కుమార్, పవన్ కుమార్, సురేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

చైతన్య రథయాత్రలో పాల్గొన్న కోళ్ల

కొత్తవలస, జూన్ 29 ప్రభాతవార్త : జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబునాయుడు అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన భవిష్యత్తుకు గ్యారంటీ చైతన్య రథయాత్ర విశాఖ దక్షిణ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే గండి బాబ్జీ ఆధ్వర్యంలో గురువారం విశాఖ దక్షిణ నియోజకవర్గంలో చైతన్య రథయాత్ర జరిగింది. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌ఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. ఈ కార్యకమానికి మాజీ మంత్రులు గంటా శ్రీనివాసరావు, కొండ్రు మురళి, బండారు సత్యనారాయణమూర్తి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ముందుగా బస్సు యాత్ర ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో శృంగవరపుకోట నియోజకవర్గ ఇన్‌ఛార్జి కోళ్ల లలితకుమారి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వహక కార్యదర్శి కోళ్ళ బాలాజీ అప్పల రాంప్రసాద్, విశాఖ టిడిపి పార్లమెంటరీ అధ్యక్షులు , టీడీపీ ఇంఛార్జ్ పల్లా శ్రీనివాసరావు, భీమిలి నియోజకవర్గ ఇంఛార్జ్ కోరాడ రాజబాబు, మాజీ ఎమ్మెల్యేలు పీలా గోవింద సత్యనారాయణ, ఎమ్మెల్సీలు దువ్వారపు రామారావు, వేపాడ చిరంజీవరావు, టిడిపి రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత, విశాఖ టీడీపీ పార్లమెంటరీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు బొబ్బిలి అప్పారావు మాస్టర్, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి కోళ్ల వెంకట రమణ (శ్రీను), మాజీ ఎంపీటీసీ ఎల్లపు సూరిబాబు, రాష్ట్ర టీడీపీ అయ్యారక సాధికార సమితి కన్వీనర్ బంగారు రమేష్, విశాఖ టీడీపీ పార్లమెంటరీ కార్యనిర్వాహక కార్యదర్శులు కొరుపోలు అప్పారావు, కొత్తవలస మండలం టీడీపీ సీనియర్ నాయకులు లాలం అర్జునరావు, వీరభద్రపురం మాజీ సర్పంచ్ పొట్నూరు వేంకట రత్నాజీ, పెద్ద ఎత్తున టీడీపీ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

రుషింగిలో జనసేనాని కోసం జనం బాట

వంగర, జూన్ 29 ప్రభాతవార్త : రాజాం నియోజకవర్గ జనసేన నేత ఎన్నిరాజు ఆధ్వర్యంలో గురు వారం జనం కోసం జనసేన కార్యక్రమం రుషింగిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నిరాజు విలేఖర్లతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకొచ్చి నాలుగు సంవత్స రాల్లో ఇప్పటివరకు 8 సార్లు కరెంటు బిల్లుల పెంచి ప్రజలపై విద్యుత్ చార్జీల భారం ప్రజలపై మోపారన్నారన్నారు. ఇంటింటికి జగనన్న స్టిక్కర్ల కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ప్రభుత్వం ప్రజాధనాన్ని కరెంటు బిల్లుల రూపంలో పెంచుకుంటూ రాష్ట్ర అభివృద్ధిని గాలికి వదిలేసి ఇష్టాను సారంగా వారికి తోచిన విధంగా రాష్ట్రాన్ని అస్తవ్యస్తంగా పరిపాలిస్తున్నారన్నారు. ప్రజల్లో మార్పు చైతన్య మొదలైందనీ, రేపు రాబోయే ఎన్నికల్లో వీళ్ళని ప్రజలే తరిమికొడతారని హెచ్చరించారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని రావణ కాష్ట చేశారని ఆయన మండిపడ్డారు.రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, ఎస్.సీ, ఎస్‌టీ, బీసీలపై తప్పుడు కేసుల అక్రమంగా బనాయించి రాష్ట్రాన్ని నియంతగా వ్యవహరిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. రానున్న 2024 ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ జనసేనకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వంగర, రేగిడి, రాజాం మండల నాయకులు, కార్యకర్తలు, మండల జనసైనికులు సాదేం రమేష్, తూముల యోగేంద్ర, యలకల శ్రీను బి.మహేష్, పైల కృష్ణ, బి.మధు, వై.అనిల్ గ్రామ జనసైనికులు పాల్గొన్నారు.

తొలకరి పలకరింపుతో పొలంబాట పట్టిన రైతన్నలు

గరివిడి, జూన్ 29 ప్రభాతవార్త : తొలకరి పలకరింపుతో పొలం బాట పట్టిన రైతన్న మేఘనాధుని కరుణతో హలాలు పట్టిన అన్నదాతలు వర్షపు జల్లులతో రైతు మోములో దరహాసం వెల్లివిరిసింది. చిటపట చినుకులు కురవడంతో రైతన్న మోము లో ఆనందం తొంగి చూస్తోంది. ఆలస్యంగా వచ్చిన రుతుపవనాలతో ఇతకాలం చినుకు చుక్క కోసం నిరీక్షించి నీరసించి పోయిన రైతు కళ్లల్లో వర్షపు ధారలతో ఆనందం పొంగి పోర్లుతోంది. ఇంతకాలం నీటి కోసం పరితపించే కర్షకులు కళ్లల్లో సంతోషం పెల్లిబికుతోంది. చిరుజల్లులతో సేద్యానికి రైతుబిడ్డలు సిద్ధమయ్యారు. ధరణి తల్లిని నమ్ముకున్న అన్నదాత కుటుంబాలు పొలాలు సాగులో చెమటోడ్చుతున్నారు. ఇంటిల్లిపాది పొలం దున్నడం, విత్తనాలు జల్లడం పనిలో నిమగ్నమయ్యారు. ఆశించిన స్థాయిలో వరుణుడు కరుణించకపోయినా పొలం దున్నేందుకు అలవసరమైన కొద్దిపాటి చినుకులు నేలరాలడంతో ఆ వర్షపు నీటితోను సాగుకి రైతులు సిద్ధమయ్యారు. మరింత వర్షం కురవాలని వరుణుడు కరుణించాలని రైతులు ఆత్రంగా నరీక్షిస్తూనే ఉన్నారు. ప్రకృతి కరుణిస్తే తమ పంటపొలాలను చిలకారుపచ్చని చీరు సింగారించుకుని నేత తల్లిగా చూసి మురిసి పోదామని వారు తపిస్తున్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్‌ను జరుపుకున్న ముస్లిం సోదరులు

లక్కవరపుకోట, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలో గురువారం బక్రీద్ సందర్భముగా వివిధ గ్రామాలలో గల ముస్లిమ్స్ తమ దైవమైన అల్లాకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఎల్ కోట మండల కేంద్రంలో గల మక్కా మస్జీద్‌లో మండలంలోని చుట్టూ పక్కల గ్రామాలకు చెందిన ముస్లిమ్‌లు సమావేశమై ఇమామ్ ఎస్ కె అబ్దుల్లా రహ్మాన్ అద్వర్యంలో నమాజ్ చేసి బక్రీద్ శుభాకాంక్షలు ఒకరి నొకరు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ గేదెల శ్రీనివాసరావు, జడ్పీటీసీ తూర్పాటి వరలక్ష్మి, మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి తదితరులు ముస్లిం సోదరులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నూర్ బాష, దూదేకుల కార్పొరేషన్ డైరెక్టర్ ఎస్.కె.మదీన, కోఅప్సన్ మెంబర్ ఎస్.కె.కాసీం,ఎస్ కె.దర్గా మదీనా తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సురక్ష ద్వారా ప్రజలందరికీ రక్షణ

- డిప్యూటీ సీఎం పీడిక రాజన్నదొర

సాలూరు, జూన్ 29 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థ ఏర్పాటు చేసి ప్రబుత్వం ద్వారా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ద్రవపత్రాలు అర్హులైన వారు ఏ ఒక్కరూ బాధపడకూడదని జగనన్న సురక్ష పథకాన్ని ఏర్పాటు చేశారని డిప్యూటీ సీఎం పీడిక రాజన్న దొర స్పష్టం చేశారు. గురువారం ఉదయం స్థానిక సీతారామ కళ్యాణ మండపంలో మున్సిపల్ కమిషనర్ హెచ్.శంకర్రావు ఆధ్వర్యంలో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా రాజన్నదిర హాజరయ్యారు. ఆయన మాట్లాడుతు ప్రజా ప్రతినిధులు అధికారులు జగనన్న సురక్ష కార్యక్రమంలో ద్వారా పట్టణంలో అన్ని వార్డుల్లో ప్రతి ఇంటికి వెళ్లి వారికి అందుతున్న సంక్షేమ పథకాలు గురించి ఆరా తీసి సమస్య లు ఉంటే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి ఒక్కరూ క్షేత్రస్థాయిలో ప్రజలకు జగనన్న సురక్ష పథకాన్ని వివరించి వారికి అన్ని విధాల సహాయ సహకారాలు అందించాలని కోరారు. చైర్‌పర్సన్ పువ్వుల ఈశ్వరమ్మ, వైస్ చైర్మన్ జర్జాపు దీప్తి, వంగపండు అప్పలనాయుడు, జర్జాపు ఈశ్వరరావు, సూరిబాబు, గిరి రఘు, రాపాక మాధవరావు, గొర్లె జగన్, వెంకటరమణ, మున్సిపల్ అధికారు, సచివాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి వేతనదారులకు కూల్ డ్రింక్స్ పంపిణీ

గజపతినగరం, జూన్ 29 ప్రభాతవార్త : మండలంలోని పిడిశీల గ్రామంలోని చెరువు వద్ద జరుగుతున్న ఉపాధి హామీ పనులను తెలుగుదేశం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కరణం శివరామకృష్ణ గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వేతనదారులతో మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకున్నారు. ఎండలు తీవ్రత దృష్ట్యా వేతన దారులకు శీతల పానీయాలు ఆయన పంపిణీ చేశారు. ఉపాధి పనులు జరుగుతున్న చోట మరిన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట టిడిపి నాయకులు లంక చిన్నమనాయుడు, లంక సత్యనారాయణ, కర్రి సత్యనారాయణ, మిత్తి రెడ్డి వెంకటరమణ, నాగరాజు, గోవింద, పలువురు నాయకులు పాల్గొన్నారు.

విఆర్వోల సంఘం జిల్లా కోశాధికారిగా రాజేంద్రప్రసాద్

వీరఘట్టం, జూన్ 29 ప్రభాతవార్త : పార్వతీపురం మన్యంజిల్లా విఆర్వోల సంఘం కోశాధికారిగా మండలంలోని కంబర గ్రామానికి చెందిన గుంట్రెడ్డి రాజేంద్రప్రసాద్‌ను జిల్లాలోని విఆర్వోలు అందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా కేంద్రం పార్వతీపురంలోని ఎన్‌జిఓ హోంలో గురువారం జరిగిన ఎన్నికల్లో శ్రీకాకుళం జిల్లా అధ్యక్షులు వంజ రాపు రమేష్‌నాయుడు, పార్వతీపురం డివిజన్ అధ్యక్షులు శంబంగి పురుషోత్తమనాయుడులు ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ఈ మండలంలోని విఆర్వోలకు జిల్లా కార్యవర్గంలో కీలకమైన పదవి దక్కడంపై పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అధికారులు నిర్లక్ష్యం ధోరణి కారణంగా

గాయాలు పాలైన జర్నలిస్టు తిరుపతి రావు

రాజాం, జూన్ 29 (ప్రభాత వార్త) : రాజాం నుండి చీపురుపల్లి వెళ్లే దారి పొడుగునా గోతులు ఏర్ప డడంతో వాహన చోదకులు నానా ఇబ్బందులు పడుతున్నారు. సుమారుగా రెండు సంవత్సరాల నుండి ఈ రహదారులపైన అధికారులు స్పందిం చకపోవడంతో ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ మధ్యకాలంలో వర్షాలు పడడంతో గుంతలలో నీరు చేరడంతో, రహదారి ఏదో, గుంత ఏదో తెలియని పరిస్థితిలో చాలా మంది గాయాలపాలవుతన్నారు. ఇటీవల కాలంలో గాయత్రి కాలనీకి చెందిన సీనియర్ జర్నలిస్ట్ తిరుపతిరావు ఇంటికి వెళుతుండగా మార్గ మధ్యలో ఎటువంటి హెచ్చరిక బోర్డులు లేకపోవడంతో గుంతలో పడి ప్రాణాపాయ స్థితికి చేరడంతో, తీవ్ర అవస్థకు గురయ్యారు. అధికారుల నిర్లక్ష్యణ ధోరణికి అర్థం పడుతూ స్థానిక మున్సిపల్ కమిషనర్ కృష్ణారావుపై, ఆర్ అండ్ బి అసిస్టెంట్ ఇంజనీర్ నాగభూషణం పైన, స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. పోలీస్ స్టేషన్‌లో న్యాయం జరగకపోతే కోర్టును ఆశ్రయించిడం జరుగుతుందని బాధితుడు చెప్పారు.

సెంచూరియన్ ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు

1న బాధ్యతల స్వీకరణ

నెల్లిమర్ల, జూన్ 29 ప్రభాతవార్త : సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్‌గా ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు నియ మితులయ్యారు. ఈయన ఇప్పటివరకు రెండు దఫాలుగా విశ్వ విద్యాలయం వైస్ చాన్సలర్‌గా పనిచేశారు. కాగా సెర్చ్ కమిటి ప్రతిపాదన మేరకు సెంచూరియన్ విశ్వవిద్యాలయం ఆయనను ఛాన్సలర్‌గా నియమించింది. వచ్చే నెల 1న ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం ఆయన ఎఐసిటిఇ అప్పిలేట్ కమిటి చైర్మన్‌గా కొనసాగుతున్నారు. గతంలో ఆయన ఎయు ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్‌గా, వైస్ చాన్సలర్‌గా, దామోదరం సంజీవయ్య జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం ఇన్‌చార్జ్‌గా వైస్ చాన్స లర్‌గా పనిచేశారు. అలాగే టైమ్స్ ఆఫ్ ఇండియాకు బ్రాండ్ అంబాసిడర్‌గా పనిచేశారు. ప్రస్తుతం స్వచ్ఛ విశాఖపట్నం బ్రాండ్ అంబాసిడర్‌గా ఉన్నారు. బెంగళూరు నుంచి వెలువడే నేషనల్ ఎలక్ట్రో మాగ్నటిక్ కంపాటబిలిటీ జర్నల్‌కు ప్రధాన సంపాదకునిగా వ్యవహరిస్తున్నారు. ఖరగ్‌పూర్ ఐఐటిలో టాపర్‌గా నిలిచి ఇంజినీరింగ్ విద్యనభ్యసించిన ఆయన ఇప్పటి వరకు 55 మంది విద్యార్థులకు పిహెచ్‌డికి మార్గనిర్దేశనం చేశారు. 535 పరిశోధన పత్రాలను ప్రచురించారు. ఇసిఇలో 5 పాఠ్య పుస్తకాలను రాయడంతో పాటు అనేక అవార్డులు, గౌరవాలను అందుకున్నారు. రక్షణ మంత్రిత్వ శాఖ నుంచి గౌరవ కల్నల్ బిరుదును అందుకున్నారు. రాష్ట్రపతి, ఎపి ముఖ్యమంత్రి, ఎపి, పశ్చిమబెంగాల్, రాజస్థాన్ గవర్నర్, కోల్‌కతా చీఫ్ జస్టిస్, ఇస్రో చైర్మన్ తదితర వారి నుంచి అనేక అవార్డులు అందుకున్నారు. దేశంలో విద్యలో అత్యుత్తమ సహకారం, వైజాగ్‌లో ఉత్తమ పౌరుడు, మదర్ థెరిసా అంతర్జాతీయ అవార్డు, రవీంద్రనాథ్ ఠాగూర్ మెమోరియల్ అవార్డు, వియత్నాం నేషనల్ యూనివర్శిటీ లైఫ్ టైమ్ అచీవ్‌మెంటు అవార్డు అందుకున్నారు. అతన్ని పోస్టల్ శాఖ మై స్టాంప్‌తో సత్కరించింది. ఆయన నేతృత్వంలో ఏయుకు నెక్ యుజిసిలో రెండో ర్యాంకు లభించింది

కలం పడితే కలదు సుఖం !

కాగితంమీద పెన్నుతో రాసి ఎన్నాళ్లవుతోంది. వారం నెల, ఏడాది? కంప్యూటర్, ఫోన్ వచ్చాక రాసే పద్ధతి మారిపోయింది. కానీ చేత్తో రాయడమనేది ఇటు మనసుకీ, అటు మెదడుకీ మంచిదంటున్నాయి అధ్యయనాలు.

- చేత్తో రాసినప్పుడు మెదడులో జ్ఞానేంద్రియాల్ని నియంత్రించే భాగాల్లో, అలాగే జ్ఞాపకశక్తికి మూలమైన హిప్పో క్యాంపస్‌లో కదలికలు వస్తాయి. దాంతో ఆయా భాగాల పనితీరూ మెరుగవుతుంది.
- కర్సివ్‌రైటింగ్ కలిపిరాత రాసేవాళ్లలో కొత్త విషయాన్ని నేర్చుకోవడంలో వేగంతోపాటు, జ్ఞాపకశక్తి మెరుగైనట్టు 'నార్వే యూనివర్సిటీ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ' తరగతి గదిలో విద్యార్థులపైన చేసి అధ్యయనంలో తేలింది.
- జాన్ హాప్కిన్స్ యూనివర్సిటీ అధ్యయనం ప్రకారం భాషాపరమైన నైపుణ్యాలు ఏదైనా అంశాన్ని టైప్ చేయడం, వీడియో రూపంలో చూడ్డంకంటే కూడా చేత్తో రాయడంవల్ల మెరుగ్గా ఉంటాయి.
- చేతి రాతతో శారీరక ఆరోగ్యమూ మెరుగవుతుంది. వివిధ రకాలైన శారీరక నొప్పులతో బాధపడుతున్నవారిచేత రోజూ కొన్ని నిమిషాలు రాయించగా నొప్పి తీవ్రత తగ్గడాన్ని గుర్తించారు. వారిలో కుంగుబాటు తీవ్రతా తగ్గింది.
- చేతి రాత ఎందుకు మంచిదో చెప్పడానికీ కారణలున్నాయి. నిమిషంలో సగటున 40 పదాలు టైప్ చేస్తే, చేత్తో 13 పదాల్ని రాయగలం. చేత్తో రాసినప్పుడు ఆ పదాలతో కొన్ని ఆలోచనలు చేయడానికి మెదడుకు సమయం ఉంటుంది. సమాచార శోషణకూ, భావాల్ని లోతుగా అర్థం చేసుకోవడానికీ వీలు పడుతుంది కాబట్టి అప్పుడప్పుడూ అయినా కస్త కలం పట్టండి. ❑

మహిళాసాధికారత కోసం కృషి ..

ఆ ప్రాంతానికి ప్రత్యేక సంప్రదాయ కళ ఉంది. అయితే షీలా పవల్ చొరవ తీసుకొనేవరకు అక్కడివారికి అది చేయూత కాలేకపోయింది. వారిలోని సృజనాత్మకత అందరికీ తెలిసేలా చేయగలిగారామె. వారికే పరిమితం చేసుకొన్న ఆ ఎంబ్రాయిడరీ కళను ఆమె దేశవ్యాప్తం చేశారు. మహిళాసాధికారత కోసం కృషి చేస్తున్న షీలా పవల్ స్ఫూరి తెలుసుకుందాం.

మిథిపూవ్ 70 ఏళ్ల వయసులోనూ.. తమిళనాడు నీలగిరిలోని పోర్తిమండు నుంచి వారినికొకసారి ఊటీ వస్తారు. ముప్పావుగంట ప్రయాణం చేసి మరీ అక్కడికి చేరుకొనే ఆమె తనతోపాటు తెచ్చిన ఎంబ్రాయిడరీ వస్త్రాలను షీలాకు అందించి తగిన ధరను తీసుకొని వెనుదిరుగుతారు. ఇలా మిథిపూవ్ ఒక్కరే కాదు. వందలమంది తోడా గిరిజన మహిళలు ఆర్థికంగా తమ కాళ్లపై తాము నిలబడేలా చేశారు షీలా. గతంలో తమ దుస్తులకు మాత్రమే వినియోగించే ఎంబ్రాయిడరీ కళను అందరికీ తెలిసేలా చేయాలనే ఆలోచనను షీలా చెప్పేవరకు వీరికి రాలేదు.

కలిసి పని చేసి.. ఊటీలో పుట్టిపెరిగిన షీలా తోడా గిరిజనులకు చదువు చెప్పేవారు. ఇక్కడి వారికి దుస్తులపై ఎంబ్రాయిడరీ చేసుకోవడం అలవాటు దీన్ని తోడా ఎంబ్రాయిడరీ అని పిలిచేవారు. ఎంతో కష్టమైన ఈ పనిని ఇక్కడివారు అతి సునాయాసంగా అల్లేస్తారు. దాదాపు 20 రకాల మోటిఫ్‌లుండే ఈ కళ వీరికి మాత్రమే ప్రత్యేకం. నేనూ నేర్చుకోవాలనుకున్నా. కానీ, ఇద్దరు పిల్లల పనులతో సమయం దొరికేది కాదు. వారు పెద్దయ్యే కొద్దీ ఇంటి అవసరాలు పెరగడంతో నేను కూడా ఏదైనా చేయాలనుకున్నా. కుషన్ కవర్లు, బ్యాగులు, టేబుల్‌క్లాత్‌లు సొంతంగా తయారుచేసి విక్రయించేదాన్ని నన్ను చూసి కొందరు గిరిజన మహిళలు తాము కూడా కవర్లు, బ్యాగులు తయారుచేసి ఇస్తామని, వాటిని విక్రయించి పెట్టమని అడిగారు. అది వారిని ఆర్థికంగా నిలబెట్టేలా ఉండాలని 20 మందితో ఒక స్వయం సహాయక బృందాన్ని ఏర్పాటుచేశానంటారు షీలా.

ఆ మహిళాబృందం తయారుచేసిన ఉత్పత్తులను షీలా మార్కెట్‌లో విక్రయించేవారు. కొన్నాళ్లకు సమీప గ్రామాల నుంచి మరికొందరు మహిళలు ఈ బృందంలో చేరడానికి ఆసక్తి చూపించారు. తాము ఎంబ్రాయిడరీ చేసిన శాలువాలను నావద్దకు తీసుకొచ్చారు. వాటిని పర్యాటకులకు అమ్మి పెట్టమని లేదా నన్ను కొనుగోలు చేయమని అడిగారు. ఎంతో కష్టపడి అల్లే షాల్స్‌కు

వెంటనే నగదును ఇవ్వగలిగితే తమకు సాయంగా ఉంటుందన్నారు. దాంతో 'శాలోం ఊటీ' పేరుతో సంస్థను ప్రారంభించి వారి ఉత్పత్తులను కొనడం మొదలుపెట్టా. ఆ తర్వాత వాటిని మార్కెట్‌లో విక్రయించేదాన్ని దాదాపు 250 మందిపైగా గిరిజన మహిళలు నాతో కలిసి పనిచేస్తూ నేను చెప్పే ఉత్పత్తులను తయారు చేసేవారు. మరో 200 మంది తాము సొంతంగా ఎంబ్రాయిడరీ చేసిన శాలువాలను మాకు విక్రయించి వెళతారు. ఇప్పుడు వీరందరికీ ముడిసరకును ఇవ్వడం ప్రారంభించా. ప్రస్తుతం ఈ మహిళలంతా వారానికి తలా రూ.5వేలు ఆదాయాన్ని అందుకుంటున్నారు. శాలువాలు సహా బ్యాగులు, దిండు కవర్లు వంటి 20 రకాలకుపైగా ఉత్పత్తులు ఆన్‌లైన్, ఎగ్జిబిషన్ల ద్వారా హైదరాబాద్, బెంగళూరు, ముంబయి, తమిళనాడు తదితర ప్రాంతాలన్నింటిలోనూ అమ్ముడవుతున్నాయి' అంటోన్న షీలా గత రెండు దశాబ్దాలుగా అందిస్తున్న ఈ ప్రోత్సాహం.. ఇప్పుడు వందలమంది గిరిజన మహిళలను ఆర్థికంగా నిలబెట్టింది. ❑

కండిషనర్ ఇలా కూడా !

కొన్ని ఉత్పత్తులు గడువు దాటితే ఏం చేయాలో తెలియదు. దీంతో చెత్తబుట్ట పాలు చేస్తాం. అలాంటి వాటిల్లో కండిషనర్ ఒకటి. కానీ దీన్ని ఎన్నో రకాలుగా తిరిగి ఉపయోగించుకోవచ్చని తెలుసా?

❖ పొడిబారిన పాదాలు పగుళ్లా? రాత్రిపూట ఈ కండిషనర్ రాసి మృదువుగా మర్దనా చేయండి. తడి ఆరాక సాక్సులు వేసుకొని పడుకొంటే సరి. ఓ వారం ఇలా చేస్తే పాదాల చర్మాన్ని మృదువుగా మార్చడమే కాదు. పగుళ్లూ తగ్గుతాయి.

❖ దీన్ని చేతివేళ్ల సంరక్షణకీ ఉపయోగించొచ్చు. వేళ్లు అందంగా కనిపించడానికి క్యుటికల్స్, గోళ్లు తొలగిస్తుంటాం కదా! పగుళ్లూ తగ్గుతాయి.

❖ బిగుతుగా అయిన గాజులు, ఉంగరాలను తీయడానికి సబ్బు నురగను ఉపయోగిస్తాం కదా! కండిషనర్‌ని వాడినా పని తేలిక అవుతుంది. గట్టిగా మారిన గడియలు, సరిగా పనిచేయని జిప్‌లకి దీన్ని రాయండి. తిరిగి గాడిలో పడతాయి.

❖. కళ తప్పిన చెప్పులు, బూట్లను ఈ కండిషనర్‌లో ముంచిన వస్త్రంతో తుడిచి చూడండి. తిరిగి మెరవడమే కాదు త్వరగా లెదర్ పాడవదు కూడా. దీంతో స్టవ్, ట్యాపులు సింకు వంటివీ శుభ్రం చేయొచ్చు.

❖ పిల్లల పెయింట్ బ్రష్‌లు ఒక్కో సారి గట్టి పడి పనికిరాకుండా పోతాయి. వాటిని ఈ కండిషనర్ కలిపిన గోరువెచ్చని నీటిలో నానబెట్టి చూడండి. తిరిగి ఎంచక్కా వాడుకోవచ్చు. ❑

నీటిలో తేలియాడేలా..

అతిథులను అలరించేలా పూలను రకరకాలుగా తీర్చిది దొడ్డచ్చు అంటున్నారు ఇంటీరి యర్ నిపుణులు.

- గులాబీ, తులిప్, జెర్బరా, చామంతి వంటి పూలు డైనింగ్ టేబుల్ లేదా టీపాయ్‌పై అలంకరించ డానికి బాగుంటాయి. ముందుగా గదికి తగినట్లుగా పూలను ఎంపిక చేసుకోవాలి. ఎలక్ట్రానిక్ వస్తువుల ప్యాకింగ్‌లో వచ్చే బబుల్ ర్యాప్‌ను గుండ్రంగా కత్తిరించుకుని ఒక్కో పువ్వు అడుగున అతికించాలి. ఇప్పుడు ఆ పూలను సగం నీటితో నింపిన గాజు పాత్రలోకి వేస్తే సరి. అవి మునగకుండా అందంగా తేలుతూ కనిపిస్తాయి. ఎక్కువ సమయం తాజాగానూ ఉంటాయి.

- పొడవాటి గ్లాసుల్లా ఉండే రెండు మూడు జార్స్‌ను ఎంపిక చేసుకోవాలి. విరిసీ విరియని మొగ్గల్లా ఒకేలా ఉండే లేత రంగు గులాబీలను తీసుకోవాలి. వీటి కాడలు పొడవుగా ఉండేలా కట్ చేయాలి. జార్స్‌లో సగంపైగా నీటిని నింపి అడుగున గోళీలను రెండు వరుసలొచ్చేలా వేయాలి. వీటి మధ్యలో గులాబీలనుంచాలి. నీటిలో మునిగి, తేలియాడుతూ.. గులాబీలు చూడచక్కగా ఉంటాయి.
- నాలుగైదు రంగుల తులిప్ పూలను ఎంచుకోవాలి. చిన్న వెడల్పాటి గ్లాసు లేదా గుండ్రని వెడల్పాటి జార్‌లను తీసుకొని అందులో సగం నీటిని నింపాలి. వీటిలో మునిగేలా పూల కాడను కట్ చేయాలి. వీటిని నీటిలో ఉంచగానే గ్లాసు లోపలే కనిపిస్తూ రంగురంగుల పూలు గదికే అందాన్ని తెస్తాయి. ఈ రకమైన పూల అలంకరణతో ఇంటిని ఫ్లవర్ వాజ్‌ల్లో పూలను సర్దడం పాత పద్ధతి. అదే జార్‌లో నీటిలో మునిగి తేలేలా పూలను సర్దడం కొత్త ట్రెండ్. ఇంటికొచ్చే

చిన్ని మనసులు జాగ్రత్త !

పిల్లలు తిరిగి చదువుల్లో పడుతున్నారు. వాళ్లకేం ఒత్తిడి అనుకుంటాం కానీ.. కొత్తవారి మధ్య ఇమడటం నుంచి కొత్త విషయాలు తెలుసుకోవడం వరకు ప్రతిదీ చిన్న బుర్రలపై భారం మోపేదే! అడ్డుకట్ట వేయాలంటే ఈ అలవాట్లు చేయండి.

- నచ్చిన మొక్కను ఎంచుకోమని కొనివ్వండి. దాని సంరక్షణ బాధ్యత వారికే అప్పగించండి. రోజూ నీరందించడం దాని చుట్టూ శుభ్రం చేయడం, చీడ పీడల గురించి పట్టించుకోవడం సహా వాళ్లనే చూసుకోమనండి. ఆ చిట్టినేస్తం వారి ఒత్తిడి, ఆందోళనలను దూరం చేస్తుంది.
- స్కూళ్లు మొదలయ్యాయంటే చాలు. చదువు తప్ప ప్రతిదీ అనవసరంగానే తోస్తుంది. మనకు ఏమాత్రం సమయం దొరికినా చదవొచ్చుగా, రాయొచ్చుగా అనేస్తాం. నిరంతరం మెదడుని చదువుతో నింపేస్తూ పోతే మానసికంగా అలసిపోతారు. ఓ గంట పెయింటింగ్, డ్యాన్స్.. ఇలా నచ్చినవి చేయనీయండి.
- నచ్చిన విషయం, స్నేహితులతో గొడవ.. ఏదైనా మనతో పంచుకోవడానికి వెనకెనకే తిరుగుతుంటారు. ఈ సారి నుంచి కాగితంపై పెట్టమనండి. ఇదో థెరపీ లాంటిదే ఆలోచించి అక్షరరూపం ఇస్తారు కదా.. ఒత్తిడి దూరమవుతుంది. భావోద్వేగాల పైనా, భావవ్యక్తీకరణ పైనా పట్టు వస్తుంది.
- కొత్త పాఠమో, పద్యమో నేర్చుకోమంటే 'అబ్బా.. అమ్మా' అనేస్తారు కానీ. భాష నేర్చుకోమనండి ఆత్మ విశ్వాసం పెరుగుతుంది. నేర్చుకున్నది ప్రయత్నించే క్రమంలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా పెరుగుతాయి.
- ఉదయాన్నే మన అరుపులు, కేకలే వాళ్లకిసుప్రభాతాలు. లేవమనో, ఆలస్యమవుతోందనో.. వాళ్ల కోసమే అరుస్తుంటాం. కానీ, ఆ అరుపులు చిట్టి మెదళ్లపై ప్రతికూల ప్రభావం పడేలా చేస్తాయట. శ్లోకాలు, వ్యాసంగీతం.. వంటివి పెట్టి లేపే ప్రయత్నం చేయండి. మనసు ఆహ్లాదంగా మారుతుంది. ❑

చెలి చిట్కా

కొవ్వొత్తులని కొద్దిసేపు ఫ్రిజ్‌లో ఉంచి ఆపై వెలిగిస్తే ఎక్కువ సేపు వెలుగుతాయి. ❑

పన్నీర్ వైట్ గ్రేవీ కూర

కావలసినవి : పనీర్ ముక్కలు - పావుకేజీ, నెయ్యి రెండు టేబుల్‌స్పూన్లు, బిర్యానీ ఆకు-ఒకటి, అనాసపువ్వు-ఒకటి, నల్ల యాలక్కాయ- ఒకటి, దాల్చిన చెక్క- అంగుళం ముక్క, పచ్చిమిర్చి-రెండు కస్తూరీ మేథి టీస్పూను , జీడి పప్పు-పావుకప్పు, పాలు పావు కప్పు, పెరుగు-అరకప్పు, ఉప్పు-రుచికి సరిపడా.

తయారీ : జీడిపప్పుని పాలలో ఇరవై నిమిషాలపాటు నానబెట్టాలి. తరువాత పేస్టులా రుబ్బుకోవాలి. బాణలిలో నెయ్యి వేసి వేడెక్కనివ్వాలి. కాగిన నెయ్యిలో పచ్చిమిర్చిని చీల్చివేయాలి. దీనిలోనే బిర్యానీ ఆకు, అనాస పువ్వు, యాలక్కాయ, దాల్చిన చెక్క వేసి వేయించాలి. ఇప్పుడు కస్తూరీ మేథి, జీడిపప్పు పేస్టు, పెరుగు, పనీర్ ముక్కలు, రుచికి సరిపడా ఉప్పు వేసి కలిపి పదిహేను నిమిషాలపాటు సన్నని మంటమీద మగ్గనివ్వాలి. నెయ్యి పైకి తేలిన తరువాత దించేసి సర్వ్ చేసుకోవాలి. రోటీ, చపాతీలోకి ఈ గ్రేవి మంచి సైడ్ డిష్. ❑

దిండుతోనూ వ్యాయామం !

ఇబ్బందే ! ఉపశమనానికి మంచం మీదచేసే ఈ వ్యాయామాలు ప్రయత్నించేయండి.

❖ మంచం మీద కాళ్లు కిందకి వేలాడేలా కూర్చోవాలి. కాళ్ల కింద వరకు దిండు అమర్చుకోవాలి. చేతులు వెనక ఆధారంగా చేసుకొని నెమ్మదిగా రెండు కాళ్లను పైకి లేపి, కొన్ని సెకన్లు ఉంచి, నెమ్మదిగా కిందకి దించాలి. ఇలా అయిదు సెట్లు చేస్తే సరి. తర్వాత ఒక కాలిని నేలకి అన్చి, మరోదాన్ని పైకి లేపాలి. వీలైనంత సేపు అలా ఉంచి, మరో కాలితో చేయాలి. అలా ఒక్కో కాలితో అయిదు సెట్లు చేయాలి.

❖ సుఖాసనంలో పడుకోండి. చేతులు కాళ్లకు పక్కగా ఉండాలి. మోకాళ్ల కిందుగా దిండును ఏర్పాటు చేసుకోవాలి. నెమ్మదిగా ఒక కాలిని పైకి లేపాలి. పది సెకన్లు ఉంచి, నెమ్మదిగా కిందకి దింపాలి. వీటిని ఉదయం, సాయంత్రం రెండుసార్లు చేస్తే కీళ్లు పట్టేసినట్లు ఉండటం, నొప్పి వంటివి క్రమంగా తగ్గుతాయి. ❑

ఇవి ఫ్రిజ్‌లో పెడుతున్నారా..

కనిపించిన ప్రతి ఆహారాన్ని ఫ్రిజ్‌లో పెట్టేయడం మనలో చాలామందికి అలవాటు కానీ, కొన్ని పదార్థాలను ఇలా పెట్టడం వల్ల లాంభం కంటే నష్టమే ఎక్కువట.

బ్రెడ్: దీన్ని ఫ్రిజ్‌లో ఉంచడం వల్ల త్వరగా తేమను కోల్పోయి ముందుగానే పాడవుతుంది. దీన్ని పొడిగా, చల్లగా ఉండే ప్రదేశంలో ఉంచితే సరిపోతుంది. లేదంటే బ్రాడ్ బ్యాగుల్లో భద్రపరచొచ్చు.

అరటిపండ్లు : వీటిని ఫ్రిజ్‌లో పెట్టడం కంటే.. గాలి తగలేలా వేలాడదీస్తే సరి. లోపలి చల్లదనంతో కాయ నల్లగా మారిపోయి క్రమంగా తినడానికి పనికి రాకుండా పోతాయి. మరీ పండిపోతే మాత్రం కొద్దిసేపు లోపల ఉంచితే మిగల మగ్గిపోకుండా ఉంటుంది. ❑

ఆధ్యాత్మికం

ఎందుకు మనకు భయం?

ఖాళీ చేతులతో వచ్చాం, ఖాళీ చేతులతోనే వెళ్లాం అని అందరికీ తెలుసు. కానీ సమస్య మనదాకా వస్తే, గిలగిల లాడిపోతాము. మనం ఎదుర్కొంటున్న సమస్య ఈ భూలోకంలో ఎవ్వరికీ మంచి వుండదన్నట్లుగా తల్లిడల్లిపోతాము.

పులి-గిలి

భయపడే మనల్ని చూసి ఎవరైనా నవ్వితే నా చెప్పులోకాళ్లు పెట్టి నిలబడు, నా బాధ నీకు అర్థమవుతుంది! అని ఎదురు మాట్లాడతాము. మనసు ప్రశాంతం చేసుకుని తాపీగా అదే భయాన్ని బాగా గమనిస్తే, భయమనే పులి చిన్నగా పిల్లిలా మారిపోతుందని తెలుసుకోము. భయపడుతూ కూర్చుంటే అదే గిలి ప్రాణాంతకమవుతుందని ఆలోచించం. గిలి ఎంత పని చేస్తుందో, ఒక సంఘటన చూద్దాం. పట్టణంలో పెద్ద పేరున్న నర్సింగ్ హూమ్ అది. ఆ రోజు డాక్టర్ గారి అబ్బాయి ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లబోతున్నాడు. అప్పుడే ఇద్దరు కరోనా పేషెంట్లు అడ్మిట్ అయ్యారు. వారి కేస్ హిస్టరీ అంతా డాక్టర్ గారి అబ్బాయే నమోదు చేశాడు. వైద్యానికి వచ్చిన వారిలో ఒకరు యూనివర్సిటీ ప్రొఫెసర్ కాగా మరొకరు దినకూలీ. సిబ్బందికి తగిన సూచనలు ఇచ్చి వైద్యం ప్రారంభించి డాక్టరుగారి అబ్బాయి అమెరికా వెళ్లిపోయాడు. కొన్ని నెలల తర్వాత మాటల సందర్భంలో తను అమెరికా వచ్చే రోజున అడ్మిట్ అయిన రోగుల పరిస్థితి ఎలా ఉందని తండ్రితో వాకబు చేశాడు. తండ్రి బాధగా ఆ ప్రొఫెసర్ అప్పుడే చనిపోయాడు. అని చెప్పాడు. ఆశ్చర్యంగా అదేమిటి ఎందుకలా జరిగింది? అని బాధపడ్డాడు అమెరికా అబ్బాయి. కొద్దిసేపటికి తేరుకుని మరి ఆ కూల పరిస్థితి ఏమిటి? అని అడిగాడు. అందుకు బదులుగా తండ్రి అతడు వెంటనే కోలుకున్నాడు. అంతే కాదు, ఈ మధ్యనే అతడికి బ్లాక్ ఫంగస్ కూడా వచ్చి బాగయ్యింది అని బదులిచ్చాడు. అమెరికా అబ్బాయి ఆశ్చర్యంగా అడ్మిషన్ సమయంలో నేను గమనించింది ఏమిటంటే.. ప్రొఫెసర్ శరీరం పట్ల ఎంతో శ్రద్ధ, ఆరోగ్యం మీద చక్కటి స్పృహ కలిగినవాడు. కూలీ ఆలోచనా విధానం ఈ ప్రాణం ఉంటే ఉండనీ, పోతే పోనీ.. అన్నట్లుగా అనిపించింది అని అన్నాడు. ఏమీ లేదు బాబూ.. ప్రొఫెసర్ తనకు వచ్చిన రోగం గురించి అనేక విషయాలు సేకరించి ఆందోళన చెంది నెత్తిమీదకు తెచ్చుకున్నాడు. అదే కూలీ తనకు ఏమి రోగం వచ్చిందో కూడా పట్టించుకోలేదు. మనం ఇచ్చిన వైద్యాన్ని తీసుకున్నాడు. బతికి బయటపడ్డాడు అని వివరించాడు తండ్రి. నిజమే పులికన్నా గిలి ప్రమాదమంటారు. నాకేమయ్యింది? నాకే ఎందుకొచ్చింది? నాకే ఎందుకిలా జరుగుతోంది. అని ఆలోచిస్తూ కూర్చుంటే మంచికన్నా చెడే ఎక్కువ జరుగుతుంది అని గుర్తించాడు అమెరికా అబ్బాయి.

- ఆర్.సి. కృష్ణస్వామి

ఉత్సాహంగా రోటరీ ఫ్యామిలీ మీట్

ఇచ్ఛాపురం, జూన్ 29, ప్రభాతవార్త

సోంపేట రోటరీ భవనంలో రోటరీ ఫ్యామిలీ మీట్ ఉత్సాహంగా జరిగింది. 50 మంది మాజీ అధ్యక్షులను సన్మానించారు. మాజీ గవర్నర్ సిహెచ్.కిషోర్. అసిస్టెంట్ గవర్నర్ దక్కత కృష్ణమూర్తిరెడ్డి సన్మానం నిర్వహించారు. రోటరీ అధ్యక్షులు మల్లా యుగంధర్ ఆధ్వర్యంలో మాజీ అసిస్టెంట్ గవర్నర్ పి.వి.రమణ, శివశంకర్, బెనర్జీ, సోమేశ్వరరావు, కృష్ణారావు, శ్రీకాంత్, కేసీపురి తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్ ప్రార్థనలు

ఇచ్ఛాపురం, జూన్ 29, ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ ప్రార్థనలు ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. లాలాపేట, కస్పావీధి మసీదులలో బక్రీద్ ప్రార్థనలు జరిగాయి. జమా మసీదు, ముత్తవల్లి, మహమ్మద్ అహ్మద్ ఆలీ, ఇమామ్, అనిసూల్ ఖాద్రి ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి.

జెసిఐ క్లబ్‌కు అవార్డు

ఇచ్ఛాపురం, జూన్ 29, ప్రభాతవార్త

స్థానిక జెసిఐ క్లబ్‌కు ది రైజ్ మెడికాన్ అవార్డు లభించింది. విశాఖపట్నం సాగరిక కన్వెన్షన్‌లో జరిగిన మెడికాన్ అవార్డు ఫంక్షన్‌కు జెసిఐ క్లబ్ సహా అధిత్యంగా వ్యవహరించింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు స్వరూప్‌కుమార్, కార్యదర్శి షన్ముఖరావు, శ్రావణ్, పైడిశెట్టి దినేష్, మాటూరి నవీన్‌కుమార్, సిహెచ్.పవన్‌కుమార్, అనుదీప్, నిర్మల పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటాలి

ఇచ్ఛాపురం, జూన్ 29, ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దేవేంద్రరెడ్డి అన్నారు. ఎలక్ట్రానిక్‌మీడియా ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఆసుపత్రి ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు పల్లంటి చిరంజీవి, గౌరవ అధ్యక్షులు పి.శంకరరావు, ఉపాధ్యక్షులు బొండాడ శంకర్, కార్యదర్శి పాలేపు దివాకర్, పిలక కృష్ణతేజ, మాధవరావు, సూర్య, మణి, తదితరులు పాల్గొన్నారు.

నేడు సంతబొమ్మాళి మండల సమావేశం

సంతబొమ్మాళి, జూన్ 29, ప్రభాతవార్త

సంతబొమ్మాళి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం శుక్రవారం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీఓ సిహెచ్ ప్రేమలీల ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం 10 గంటలకు ఎంపీపీ మేరుగు రాజేశ్వరి అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశానికి సభ్యులంతా హాజరు కావాలని ఆమె కోరారు. అలాగే మండలస్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో విధిగా హాజరు కావాలని ఆమె తెలిపారు.

తగ్గుతున్న ప్రాధాన్యత.. సభ్యుల హాజరు అంతంత మాత్రం

అనధికార సభ్యులదే హవా -కానరాని మండల స్థాయి అధికారులు -మొక్కుబడిగా మండల సమావేశాలు

సంతబొమ్మాళి, జూన్ 29, ప్రభాతవార్త

సమస్యలు పరిష్కారం వేదికంగా మూడు నెలలకు ఒకసారి జరుగుతున్న మండలస్థాయి సమావేశాలు మొక్కుబడిగా మారుతున్నాయి. గ్రామస్థాయిలో ఎన్నో సమస్యలు ఉన్నప్పటికీ వాటికి పరిష్కారమార్గాలు దొరుకుతాయని నిర్వహిస్తున్న ఈ సమావేశాలు రానురాను ప్రాధాన్యత కోల్పోతున్నాయి. ముఖ్యంగా పాల్గొనవల్సిన సభ్యులు హాజరు అంతంత మాత్రంగా కనబడుతుంది. సభ్యులు కాని వారి బినామీలే హాజరై సభ మర్యాదను మంట కలుపుతున్నారు. ఇదంతా అధికారులకు తెలిసినా తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. ఇదిలా ఉండగా మండలస్థాయి అధికారులు రావల్సి ఉన్నప్పటికీ పలు శాఖల అధికారులు కిందిస్థాయి సిబ్బందిని పంపి చేతులు దులుపుకుంటున్నారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ఎంపీపీ అధ్యక్షతన జరుపుతున్న మండల పరిషత్ సర్వసభ్య సమావేశంలో ప్రజాప్రతినిధులు, గౌరవ సభ్యులు, అధికారులు హాజరై అభివృద్ధి పనులు వివరించి సమస్యలపై చర్చించాల్సి ఉంది. అయితే సంతబొమ్మాళి మండల సర్వసభ్య సమావేశంలో ఈ పరిస్థితి భిన్నంగా మారింది. గత మూడు సమావేశాల్లో గౌరవ సభ్యులు హాజరు కాక కోరం లేక గంటల తరబడి సమావేశం ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. అలాగే ముఖ్యశాఖలకు సంబంధించిన అధికారులు కూడా సమావేశానికి రాకపోవడంతో సమస్యలు చర్చ అటుంచి మమ అంటూ సమావేశం ముగింపు పరిపాటిగా మారింది. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ సమావేశాలు ఇలా అర్ధాంతరంగా ముగుస్తుండడంతో ప్రజలకు ఒరిగేది ఏమిటి అని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. గత సమావేశాల్లో హాజరు కాని అధికారులపై చర్యలు కోసం కలెక్టర్‌కు తీర్మానం పంపించినప్పటికీ చర్యలు లేకపోవడంతో అధికారుల హాజరులో మార్పు కనబడలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ సమావేశ ప్రాధాన్యతను గుర్తించి గౌరవ సభ్యులు విధిగా హాజరై సభ మర్యాదను కాపాడాలని పలువురు కోరుతున్నారు. అలాగే హాజరుకాని మండలస్థాయి అధికారులపై సరైన చర్యలు తీసుకుంటే తదుపరి సమావేశానికైనా హాజరవుతూ సమస్యలు పరిష్కారం అవుతాయని పలువురు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.ఆ దిశగా శుక్రవారం జరుగనున్న సమావేశం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరుతున్నారు.

పట్టాలు ఇచ్చారు... ఇంటి స్థలాలు మరిచారు!

సంతబొమ్మాళి, జూన్ 29, ప్రభాతవార్త

రాష్ట్రంలో అర్హులైన నిరుపేదలందరికీ గృహ వసతి కల్పించడమే ప్రభుత్వ ధ్యేయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరాలని పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇచ్చిన కార్యక్రమం గత మూడు సంవత్సరాలుగా ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న విషయం తెల్సిందే. అయితే కొంత మంది స్థానిక రాజకీయ నాయకుల అధికారిక హుకుంతో పేద ప్రజలకు ఉండాల్సిన సంక్షేమ పథకాలు నీరుగారిపోతున్నాయనే విమర్శలు సంతబొమ్మాళి మండలంలో గట్టిగా వినిపిస్తోంది. హనుమంతు నాయుడుపేటలో సుమారు 20 మంది పేదలకు పట్టాలు ఇచ్చి మూడేళ్లు పూర్తయినప్పటికీ నేటికి ఇంటి స్థలాలు చూపకపోవడం హౌసింగ్ అధికారుల నిర్లక్ష్య వైఖరికి అద్దం పట్టేలా కనిపిస్తుంది. అయితే ఈ పేద ప్రజలకు ఇచ్చిన స్థలపై అటు రెవెన్యూ అధికారులు, ఇటు హౌసింగ్ అధికారులు పట్టించుకోవడం లేదని పేద ప్రజలకు న్యాయం చేయడం లేదని లబ్ధిదారులు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజలకు న్యాయం జరగక పోయినప్పుడు జగనన్న స్వచ్ఛ సంకల్పం పేరుతో ప్రత్యేక కార్యక్రమాలు ఎందుకు నిర్వహించాలని, గ్రామంలో పేదలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఇండ్ల స్థలాలు ఇచ్చి తమకు ఆదుకోవాలని ఇండ్ల స్థలాలు పట్టాలు పొందిన లబ్ధిదారులు, గ్రామస్తులు, అధికారులకు వేడుకుంటున్నారు.

రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణను కలిసిన బత్తిని లక్ష్మణ్

మందస, జూన్ 29, ప్రభాతవార్త

బీసీ సామాజికవర్గానికి చెందిన ఆరాధ్యుడు, సీఎం జగన్మోహన్‌రెడ్డి అత్యంత సన్నిహితులు, వైఎస్సార్‌సీపీ రాజ్యసభ సభ్యులైన మోపిదేవి వెంకటరమణను గురువారం బాపట్ల జిల్లా రేపల్లెలోని స్వగృహంలో బత్తిని లక్ష్మణ దంపతులు పాదాభివందనం చేస్తూ ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ అప్పలరాజు పనితీరును మెచ్చి డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన యూనివర్శిటీలో బోర్డు మెంబర్‌గా నామినేట్ చేశారని తెల్పడంతో మోపిదేవి వెంకటరమణ చాలా సంతోషం వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో మన వైఎస్సార్‌సీపీ పార్టీ కోసం మరింత కష్టపడి జగన్మోహన్‌రెడ్డి సిఎంగా గెలిపించాలని మోపిదేవి లక్ష్మణ్‌ను కోరారు.

ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమార్తె త్రయాంబికకు గ్రాడ్యుయేషన్ పట్టా



పాతపట్నం, జూన్ 29, ప్రభాతవార్త

పాతపట్నం ఎమ్మెల్యే రెడ్డి శాంతి కుమార్తె త్రయాంబిక ప్రియాంకరి లండన్‌లో గ్రాడ్యుయేషన్ పట్టా అందుకున్నారు. లండన్‌లో గల కార్టన్ బ్లూ విశ్వ విద్యాలయంలో కుల్నరీ ఆర్ట్ విభాగంలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్నారు. బుధవారం విశ్వ విద్యాలయంలో స్నాతకోత్సవం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రెడ్డి శాంతితో పాటు కుమార్తె ఐఎఎస్ అధికారి వేదిత, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఏకాదశి పూజల్లో నర్తు

కంచిలి, జూన్ 29, ప్రభాతవార్త

కంచిలి మందిరంలో గురువారం జరిగిన ఏకాదశి పూజల్లో ఎంఎల్‌సి నర్తు రామారావు పాల్గొన్నారు. రాధాకృష్ణ మందిరం, జగన్నాధస్వామి దేవాలయాల్లో ఆయనచే పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రామారావుతో పాటు ఇప్పిలి కృష్ణారావు, సోంపేట జెడ్పీటీసీ ప్రతినిధి తడక జోగారావు, కొల్లి ఈశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉపా చట్టం రద్దయ్యే వరకు పోరాడుదాం

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తల డిమాండ్

పలాస, జూన్ 29, ప్రభాతవార్త

ఉపా చట్టం తక్షణమే రద్దు చేయాలని మేధావులపై ప్రశ్నించే వారిపైన ఈ చట్టం పెట్టడం అన్యాయమని పలాసలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ కార్యాలయంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు అభిప్రాయపడ్డారు. తాడ్వాయి కుట్ర కేసులు కామ్రేడ్ సంధ్య, పిఓడబ్ల్యు జాతీయ కన్వీనర్, కవులు, కళాకారులు, ప్రొఫెసర్ హరిగోపాల్ వంటి మేధావులపై తెలంగాణ ప్రభుత్వం పెట్టిన కుట్ర కేసు దుర్మార్గమైనదని మరణించిన వారిపై కూడా ఈ కేసు పెట్టి ఉన్నారని ఈ కేసు తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఆదివాసీల పక్షాన, ప్రజల పక్షాన అణగారిన వర్గాల పక్షాన నిలబడిన మేధావులు ప్రజలపై ఎటువంటి విచారణ లేకుండా అన్యాయంగా, అక్రమంగా ప్రభుత్వాన్ని వ్యతిరేకించినటువంటి నేరస్తులుగా చేసిన జైల్లో బంధిస్తున్నారు. దేశభక్తులు ఈ రోజు జైల్‌లో మగ్గుతున్నారు. దేశద్రోహులు దేశాన్ని ఏలుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా వంటి నల్లచట్టాలు రద్దు చేయకపోతే ప్రజాస్వామ్యా నికి మనుగడ ఉండదని లౌకిక విలువలు మిగలవని ప్రపంచ దేశాల ముందు గొప్ప ప్రజాస్వామిక దేశమని పోజు పెడుతున్న భారత పాలకులు ఏం సమాధానం చెబుతారని ఆవేదన వ్యక్తం చేశారు. ముంచుకొస్తున్న హిందూ మతోన్మాద పాశజానికి వ్యతిరేకంగా పోరాటమే తక్షణం ప్రజల ముందు ఉన్న కర్తవ్యం. పోరాడుతున్న ప్రజల్ని ప్రశ్నిస్తున్న మేధావులను ప్రజల పక్షాన గొంతు విప్పిన కవులను, కళాకారులను, జర్నలిస్టులను ఉపా పేరుతో భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అట్లాంటి మేధావుల్ని కాపాడుకోవడానికి భవిష్యత్తులో మరిన్ని ఉద్యమాలు తీవ్రతరం చేయాలని అందుకు కార్యాచరణగా రౌండ్‌టేబుల్ సమావేశం నిర్వహించినట్లుగా చెప్పారు. సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి వంకల మాధవరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పౌరహక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు పత్రి దానేష, పిండి వెంకటరావు, సోమనాధం,సిపిఎం కార్యదర్శి నెయ్యిల గణపతి, సిపిఐ కార్యదర్శి చాపర వేణుగోపాల్, పిడిఎం రాష్ట్రనాయకులు వీరాస్వామి, పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు ఈశ్వరమ్మ, ఐఎఫ్‌టియు జిల్లా కన్వీనర్ జుత్తు వీరాస్వామి, అరుణోదయ జిల్లా కార్యదర్శి సోమేశ్వరరావు, అఖిలభారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు బైరు కూర్మారావు, మామిడి భీమారావు, పివైఎల్ జిల్లా కోకన్వీనర్ సోమేశ్వరరావు, పిడిఎస్‌యు వినోద్ పాల్గొన్నారు.

జూలైలో జరగబోవు మాదిగల మహాసభకు హాజరు కావాలి

ఆముదాలవలస, జూన్ 29, ప్రభాతవార్త

హలో మాదిగ... ఛలో హైదరాబాద్ అంటూ మాదిన రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు రుద్రపోగు సురేష్ మాదిగ గురువారం ఆమదాలవలస పట్టణంలో నియోజకవర్గం ముఖ్యనాయకుల సమావేశంలో పిలుపునిచ్చారు. జూలై నెలలో జరగబోవు మాదిగల మహాసభకు ఈ నియోజకవర్గం నుంచి ప్రతి ఇంటి నుంచి ఆ సభకు హాజరు కావాల్సిందిగా పిలుపునిచ్చారు. ఎస్సీ రిజర్వేషన్‌లను ఏ బి సి డిలుగా విభజించే వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను వదిలిపెట్టే ప్రసక్తే లేదని మాదిగలెవరూ నిరుత్సాహ పడవద్దని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు లోపింటి తేజేశ్వరరావు, ఎంఎస్‌పి నాయకులు బోసు మన్మధరావు, సీనియర్ నాయకుడు లోపింటి నారాయణరావు, ఫాస్టర్ రాడ విజయ్‌కుమార్, కంటిపాక కృపారావు మండల అధ్యక్షులు సవిరి ప్రసాద్, కూర్మాన దుర్గారావు, కూర్మాన అశోక్, పెంకి రాజశేఖర్, సిరిపురపు సంతోష్, మురపాక ఈశ్వరరావు, గొంటి గణపతి, నవిరి రాజారావు, పుట్టా నవీన్, నవిరి శివ, నవిరి మధు, పోలాకి మనోజ్, ఊరిటి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ తొమ్మిదేళ్ల పాలన స్వర్ణయుగం

ఆముదాలవలస, జూన్ 29, ప్రభాతవార్త

స్వతంత్ర భారతదేశంలో తొమ్మిదేళ్ల మోదీ పాలన స్వర్ణయుగమని బిజెపి నియోజకవర్గ కన్వీనర్ పేడాడ సూరపునాయుడు అన్నారు. గురువారం ఇందుకు సంబంధించిన బుక్‌లెట్‌లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదలకు ఇళ్ల నిర్మాణం, ఆహార భద్రత, మహిళల కోసం ప్రత్యేక రాయితీలు, స్వచ్ఛ భారత్, జాతీయ రహదారులు, ముద్రయోజన, వైద్యరంగంలో విప్లవాత్మకమైన మార్పులు, ప్రధానమంత్రి జన్‌ధన్ యోజన, స్మార్ట్ సిటీ, గిరిజనులు, మైనార్టీల కోసం ప్రత్యేక శ్రద్ధ, రైల్వే విమానయానంలో గణనీయమైన మార్పులు మోదీ పాలనకు తిరుగులేని నిదర్శనాలన్నారు. ఇవే కాకుండా అనేక రంగాల్లో ప్రపంచంలోనే భారతదేశం దూసుకుపోతుందని సూరపు నాయుడు పేర్కొన్నారు. కార్యక్రమంలో సింగూరు గోవిందరావు, మొదలవలస కృష్ణ, సంపతిరావు రామారావు, అర్జున్ శ్రీనివాసరావు, నాయకులు పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్

ఆముదాలవలస, జూన్ 29, ప్రభాతవార్త

త్యాగానికి ప్రతీకగా ఈదుల్-అదా (బక్రీద్) పండుగ నిలుస్తుందని ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం పేర్కొన్నారు. మనిషి సేవా నిరతి, క్షమాగుణం అలవర్చుకోవాలన్నది ఈ పండుగ ఉద్దేశ్యమని అన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా నియోజకవర్గం, జిల్లా, తెలుగు రాష్ట్రాల ముస్లిం సోదరులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఆ అల్లా దయతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

రైల్వే అండర్ టర్నల్‌వే రూఫ్‌టాప్ పనులు ఎంపీ పరిశీలన

ఆముదాలవలస, జూన్ 29, ప్రభాతవార్త

ఆముదాలవలసలో శ్రీకాకుళం రోడ్డు రైల్వే స్టేషన్ అండర్ టర్నల్‌వే రూట్ టాప్ పనులను శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణీకుల సౌకర్యార్థం అంతర్గత మార్గంలో నీరు నిలిచిపోతుందన్న ఫిర్యాదులతో అండర్ టర్నల్ రూఫ్ ఆఫ్ పనులకు రైల్వేశాఖ నుంచి నిధులు మంజూరు చేయించామని పనలు వేగవంతంగా సాగుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే అండర్ టర్నల్‌వేలో విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని రైల్వే ఐఓడబ్ల్యుబి శ్రీనివాసరావుకు సూచించారు. అలాగే రైల్వేస్టేషన్‌లో వసతి సౌకర్యాలపై డిఆర్ఎంతో ఫోన్‌లో మాట్లాడారు. ఎంపీతో పాటు ఆమదాలవలస మాజీ శాసనసభ్యులు కూనరవికుమార్, టీడీపీ నాయకులు ఎం.రమేష్, టి.విద్యాసాగర్, ఎం.దాసునాయుడు, బి.గోవిందరావు, గురయ్య, బి.గోవిందరావు, బి.శ్రీనివాసరావు, బి.అప్పారావు, ఆర్.విజయ్‌కుమార్‌లతో పాటు టీడీపీ నాయకులు పాల్గొన్నారు. అంతకు ముందు టీడీపీ కుటుంబ సభ్యులను పరామర్శించారు.

లారీ బోల్తా... డ్రైవర్‌కు గాయాలు

నందిగాం, జూన్ 29, ప్రభాతవార్త

ఆకుల రఘునాధపురం హైవే సమీపంలో బుధవారం లారీ బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలయ్యాయి. టెక్కలి నుంచి పలాస వైపు ఎలక్ట్రికల్ స్కూటీలతో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు గాయాలు కాగా హైవే అంబులెన్స్ సిబ్బంది చికిత్స నిమిత్తం టెక్కలి జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు. నందిగాం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సంపద తయారీ కేంద్రం పరిశీలన

నందిగాం, జూన్ 29, ప్రభాతవార్త

దిమిలాడ సచివాలయం పరిధిలోని చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని డివిజినల్ లెవల్ పంచాయతీ అధికారి ఐ.వి.రమణ బుధవారం ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రంలో జరుగుతున్న చెత్త సేకరణ కార్యక్రమాన్ని, చెత్త నుంచి వర్మీ కంపోస్టు తయారీ, వాటి వినియోగాన్ని సచివాలయ కన్వీనర్ నవజీవన్‌రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కేంద్రం నుంచి మరింత సంపద తయారు చేసి ఆదాయం పెంచుకోవాలని సూచించారు. అలాగే చెత్తను వివిధ రకాలుగా విభజించుకోవడంపై సూచనలు అందజేశారు. ఆయనతో పాటు సచివాలయ సిబ్బంది ఉన్నారు.

చలో హైదరాబాద్ కార్యక్రమంను విజయవంతం చేయండి

పలాస, జూన్ 29, ప్రభాతవార్త

ఎస్‌సి కులాల వర్గీకరణకై జూలైలో హైదరాబాద్‌లో చేపడుతున్న కార్యక్రమంను విజయవంతం చేయాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు రుద్రపోగు సురేష్ మాదిగ పిలుపునిచ్చారు. గురువారం పలాస పురుషోత్తపురంలో మాదిగ పోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎస్‌సి సబ్ 58 జాతులకు సంబంధించిన వారు వారు సమావేశంకు సిద్ధం కావాలన్నారు. ఎస్‌సి కులాలు ఎబిసిడి వర్గీకరణ జరగాలని దీని కోసం ప్రతి ఒక్కరు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంఆర్‌పిఎస్ నాయకులు, మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కోకన్వీనర్ లోపింటి తేజేశ్వరరావు, జిల్లా ఎంఎస్‌పి నాయకులు బోసి మన్మధరావు, జిల్లా నాయకులు ఉన్నాన అప్పలరాజు, పలాస ఎంఆర్‌పిఎస్ నాయకులు బాబ్జి, బోనెల బైరాగి, టొక్క శ్రీను, వెంకటేష్, శంబాన రామారావు, మీల జోగారావు, బెవర కృష్ణారావు, శంకర్, నొక్కు రాజారావు, యు.భీమారావు, కోల చిన్న, చల్ల అప్పలస్వామి, చింతల లోకనాధం, తదితరులు పాల్గొన్నారు.

జామియా మసీదులో ఘనంగా బక్రీద్ పండుగ

పలాస, జూన్ 29, ప్రభాతవార్త

దేశావ్యాప్తంగా ఈద్-అల్-అదా వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. ముస్లిం సోదరుల సామూహిక ప్రార్థనలతో అన్ని దర్గాలు, మసీదులు కిటకిటలాడుతున్నాయి. ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా పలాస కాశీబుగ్గ జామియా మసీదులో బక్రీద్ పండుగ వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు ఘనంగా ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకుని పండుగ శుభాకాంక్షలను తెలుపుకున్నారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారుపేరుగా తాము బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటున్నామని పలాస జామియా మసీద్ ఇమామ్ ముక్తర్ ఆలం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలాస జామియా మసీద్ ఇమామ్ ముక్తార్ ఆలం, ప్రెసిడెంట్ భాష, సెక్రటరీ బషీర్, జామియా మసీదు జమాత్ సభ్యులు, జబ్బార్, అబ్దుల్లాఖాన్, ఫర్దోష్‌ఖాన్, బబ్లూ, తమిమ్, లట్టు, ఖాదర్‌సాబ్, ఖాసిం, రాజేష్‌ఖాన్, అహమద్ షా, గౌస్, జిలాని, పప్పు, షమ్మీ, ఫకీర్, జహంగీర్, పెద్దలు, ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

అక్షర బ్రహ్మ దేవాలయ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కళావతి

కొత్తూరు, జూన్ 29, ప్రభాతవార్త

మండలం కారిగూడ గ్రామపంచాయతీలో గురువారం అక్షరబ్రహ్మ దేవాలయం ప్రారంభోత్సవం జరిగింది. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాలకొండ ఎమ్మెల్యే విశ్వాస రాయి కళావతి పాల్గొన్నారు. ఈమెతో పాటు ప్రారంభోత్సవ కార్యక్రమంలో కొత్తూరు పిఎసిఎస్ అధ్యక్షులు చింతాడ సూర్యనారాయణ సర్పంచ్ సవర లోధి, ఉపసర్పంచ్ సవర సింహాద్రి, మాజీ సర్పంచ్ అప్పారావులు కూడా హాజరయ్యారు. ఈ మేరకు వీరంతా మాట్లాడుతూ గ్రామంలో అక్షరబ్రహ్మ దేవాలయ నిర్మాణానికి కృషి చేసిన గిరిజన యువత గ్రామస్తులు, గ్రామపెద్దలకు ప్రత్యేక అభినందనలు తెల్పడం విశేషం. వీరిని ఆదర్శంగా తీసుకుని గ్రామ గ్రామాన ఇటువంటి కార్యక్రమాలు చేపట్టేలా ముందుకు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పలువురు వైకాపా నేతలు, కార్యకర్తలు, యువత, మహిళలు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

పలాసలో భవిష్యత్తుకు గ్యారంటీ

పలాస, జూన్ 29, ప్రభాతవార్త

పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో 3వ వార్డు పెంటి భద్రలో, పలాస మండలం గరుడకండి పంచాయతీ పాత జయదేవపురం గ్రామంలో భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వజ్జ బాబూరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల ఇళ్లకు కరపత్రాలు పంపిణీ చేసి తెలుగుదేశం పార్టీ మేనిఫోస్టోను ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ విజయంతోనే పేదలకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు నాగరాజు, ప్రధాన కార్యదర్శి నవీన్, గాలి కృష్ణ, నాబిల్లు శ్రీనివాస్, సవర రాంబాబు, కొవ్వూరు సురేష్, గురుటి సూర్యనారాయణ, గోల చంద్రరావు, కొత్త సత్యం, రామకృష్ణ, నరసింహులు, జాన అప్పారావు, తదితరులు పాల్గొన్నారు. గరుడకండి పంచాయతీ పాత జయదేవపురం గ్రామంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా పార్లమెంట్ జిల్లా కార్య దర్శి తమ్మినేని గంగారాం, మండల కార్యదర్శి దువ్వాడ సంతోష్‌కుమార్‌ల ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బూర్ల రాజు, యదుళ్ల నాయుడు, వడ్డీ యాదగిరి, ఢిల్లీ పాల్గొన్నారు.

కేన్సర్ రోగికి ఆర్థిక సహాయం

కంచిలి, జూన్ 29, ప్రభాతవార్త

కంచిలి మండలం ఎంఎస్‌పల్లి గ్రామంలో కేన్సర్ రోగికి ట్రూహ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు ఆర్థిక సహాయం అందజేశారు. ఎంఎస్‌పల్లి గ్రామానికి చెందిన చిన్నారి గిన్ని నైనిక కొద్ది కాలం క్రితం కేన్సర్ బారిన పడింది. చిన్నారికి వైద్య ఖర్చుల నిమిత్తం 20 లక్షల వరకు ఖర్చవుతుందని వైద్యులు చెప్పారు. విషయాన్ని తెలుసుకున్న కంచిలికి చెందిన ట్రూహ్యాండ్స్ ఫౌండేషన్ సభ్యులు వైద్యం కొరకు 10వేల రూపాయలు అందించారు. ట్రూహ్యాండ్స ఈ ప్రాంతంలో ఎవరికి ఆపద కలిగినా వెంటనే స్పందించి ఆర్థిక సహాయం అందజేయడంతో పలువురు ప

30-6Pg10:Layout 1 6/30/23 12:02 AM Page 1

ఆసీస్ లియాన్ ఈజ్ లయన్!

100 టెస్టులు రికార్డు

లండన్: ఆస్ట్రేలియా కీలక స్పిన్నర్ నాథన్ లియాన్ అనూహ్యారికార్డు సాధించాడు. ఇంగ్లండ్‌లోజరుగుతున్న యాషెస్ సిరీస్‌లో లార్డ్స్ వేదికగా జరుగుతున్న రెండో టెస్ట్‌మ్యాచ్ ఆస్ట్రేలియా తుదిజట్టులో చోటు సాధించిన లియాన్ అంతర్జాతీయ క్రికెట్‌లో వరుసగా 100 టెస్టులు ఆడిన ఏకైక బౌలర్‌గా రికార్డుసాధించారు. మొత్తం ఇలా వరుసగా 100 టెస్టులు ఆడిన ఆరో ఆటగాడిగా లియాన్ నిలిచాడు. లియాన్‌కంటే ముందు ఈ జాబితాలో ఐదుగురున్నారు. వారంతా బ్యాటర్లు. వరుసగా వందటెస్టులు ఆడిన తొలి బౌలర్‌గా కూడా లియాన్ రికార్డు సాధించాడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ ఆలిస్టర్‌కుక్ 159, అలన్‌బోర్డర్ 153, మార్క్‌వా 107, సునీల్ గవాస్కర్ 106, బ్రెండన్ మెక్కల్లమ్ 101లు ఉన్నారు. వరుసగా అత్యధిక మ్యాచ్‌లు ఆడిన ఆటగాడిగా 159 టెస్టులతో ఇంగ్లండ్ మాజీ ప్లేయర్ ఆలిస్టర్‌కుక్ అగ్రస్థానంలో ఉన్నాడు. 35ఏళ్ల నాథన్ లియాన్ 2011 ఆగస్టు 31 ఆస్ట్రేలియా తరపున అరంగేట్రంచేసాడు. శ్రీలంకతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో తొలిసారి ఆస్ట్రేలియా జెర్సీ ధరించి బరిలోకి దిగాడు. 2013నుంచి నిర్విరామంగా టెస్టుక్రికెట్ ఆడుతున్నాడు. అప్పటినుంచి టెస్టుల్లోప్రధాన స్పిన్నర్‌గా కొనసాగుతున్నాడు. ఇప్పటివరకూ మొత్తంగా 122 టెస్టులాడిన లియాన్ 495 వికెట్లు తీసాడు. మరో ఐదు వికెట్లు తీస్తే 500 వికెట్లను పూర్తిచేస్తాడు. టెస్టుల్లో ఇప్పటివరకూ 500 వికెట్లను ఏడుగురు బౌలర్లు మాత్రమే తీసారు. లియాన్ మరో ఐదు వికెట్లు తీస్తే ఈజాబితాలో ఎనిమిదో బౌలర్‌గా నిలుస్తాడు. 12 ఏళ్లుగా ఆసీస్ జట్టులో ఉన్నాడు. వన్డేలు, టి20లతోపోలిస్తే టెస్టులే ఎక్కువ ఆడాడు. 2012లో వన్డేల్లో అరంగేట్రంచేసిన ఈ ఆసీస్ స్పిన్నర్ ఇప్పటివరకూ 29 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. జాతీయ జట్టులోకి వచ్చిన ఐదేళ్ల తర్వాత అంటే 2016లో తొలి టి20 ఆడాడు. కెరీర్‌లో రెండు టి20ల్లో మాత్రమే ప్రాతినిధ్యం వహించాడు. ఇంగ్లండ్ వేదికగా యాషెస్ సిరీస్ జరుగుతోంది. ఉత్కంఠభరితంగా సాగిన తొలిటెస్టులో బజ్‌బాల్ టీమ్ ఇంగ్లండ్‌పై విజయం సాధించిన ఆస్ట్రేలియా ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో ఉంది. రెండో టెస్టులో గెలిచి సిరీస్ సమంచేయాలని ఇంగ్లండ్ జట్టు మంచి పట్టుతో ఉంది.

రీఎంట్రీకి సిద్ధం అవుతున్న క్రికెటర్లు!

ఎన్‌సిఎలో భారీ ఎత్తున శిక్షణ

ముంబయి: వన్డే వరల్డ్‌కప్ సమీపిస్తున్నవేళ టీమిండియాకు మరింత కలిసొస్తోంది. జట్టుకు దూరం అయిన ఆటగాళ్లు అక్టోబరులోజరిగే వన్డే వరల్డ్‌కప్‌నాటికి సిద్ధం అవుతున్నారు. గాయాలతో వీరంతా దూరం కావడంతో తుదిజట్టు ఎంపికలో మార్పులుచోటుచేసుకుంటున్నాయి. కానీ అనూహ్యంగా అనుకున్న లక్ష్యంకంటే వేగంగా రికవరీ అవుతున్న క్రికెటర్లు మళ్లీ జట్టులోకి వచ్చే ఛాన్స్ ఉంది. బెంగళూరులోని జాతీయ క్రికెట్ అకాడమీలో పేస్‌హార్స్ జస్‌ప్రీత్ బుమ్రా, కెఎల్‌రాహుల్, శ్రేయస్ అయ్యర్‌లు కోలుకుంటున్నారు. తొడగాయంతో ఐపిఎల్‌మధ్యనుంచే వెళ్లిన కెఎల్‌రాహుల్‌ప్రస్తుతం వేగంగా రికవరీ అవుతున్నాడు. చాలాకాలంగా దూరం అయిన పేసర్ జస్‌ప్రీత్‌బుమ్రా సైతం ఫిట్‌గా ఉన్నాడు. బుమ్రా, రాహుల్ సాధ్యమైనంత త్వరగా టీమిండియాకు అందుబాటులో ఉంటారని అంచనా. అయితే శ్రేయస్ అయ్యర్‌పరిస్థితిపై స్పష్టతలేదు. బుమ్రా గత మార్చిలో వెన్ను శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఐపిఎల్ 16సీజన్‌కు దూరం అయ్యాడు.

బుమ్రా వేగంగా కోలుకుంటున్నాడు. జాతీయ క్రికెట్ అకాడమీలో ఉన్న బుమ్రా ప్రాక్టీస్‌కూడా చేస్తున్నాడు. బుమ్రా రోజుకు ఏడు ఓవర్లపాటు బౌలింగ్‌చేస్తున్నాడట. అందువల్లనే ఆగస్టులో ఐర్లాండ్‌తో భారత్ ఆడే టి20 సిరీస్‌లో ఆతడు పునరాగమనంచేస్తాడని వార్తలు వినిపిస్తున్నాయి. ఐర్లాండ్‌తో ఆగస్టు 18 నుంచి 23మధ్యలోభారత్ 3 టి20 మ్యాచ్‌లు ఆడుతుంది. పాండ్యా కెప్టెన్సీలో భారత్ జట్టు అక్కడికి వెళుతుంది. దీనితో బుమ్రా ఐర్లాండ్ టూర్‌తో రీఎంట్రీ ఇచ్చి ఆసియాకప్‌నాటికి పూర్తిగా రెడీ అవుతాడని చెపుతున్నారు. వచ్చేనెలలోబుమ్రా కొన్ని ప్రాక్టీస్ మ్యాచ్‌లు ఆడతాడనితర్వాతనే ఫిట్‌నెస్‌పై ఒక అంచనాకు వస్తారని తెలుస్తోంది. అయితే బుమ్రాలాంటి కీలకపేసర్ పునరాగమనం పరంగా తొందరపడితే అసలుకే మోసం వస్తుందని మాజీకోసం రవిశాస్త్రి ఇటీవల వెల్లడించిన సంగతి తెలిసిందే. రికవరీకాకముందే మ్యాచ్‌లు ఆడిస్తే మళ్లీ గాయం తీవ్రత పెరుగుతుందని హెచ్చరించాడు.

చీఫ్‌సెలక్టర్ రేసులో అజిత్ అగార్కర్!

న్యూఢిల్లీ: బిసిసిఐ చీఫ్ సెలక్టర్ పదవిని భర్తీచేసేపనిలో దరఖాస్తులు ఆహ్వానించిన బిసిసిఐ ఈ పదవికి ప్రముఖులపేర్లనుపరిశీలిస్తోంది. స్టింగ్ ఆపరేషన్‌లో చేతనశర్మ ఆఫ్‌దిరికార్డు అంశాలు లీక్‌చేయడంతో ఆతడే స్వచ్ఛందంగా వైదొలిగాడు. ఈక్రమంలోనే సెలక్షన్ కమిటీ సభ్యుడుఎస్‌ఎస్‌దాస్ తాత్కాలిక చీఫ్ సెలక్టర్ బాధ్యతలునిర్వర్తిస్తున్నాడు. ప్రస్తుతం చీఫ్‌సెలక్టర్ పదవికి వీరేంద్రసెహ్వాగ్‌పేరుకుడూఆ ప్రస్తావనకు వచ్చింది. ఇపుడు మాజీ దిగ్గజం అజిత్ అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని అంచనా. చేతన్‌శర్మ ఉద్వాసన తర్వాత సెలక్షన్ కమిటీలో నార్త్‌జోన్‌నుంచి ఖాళీ ఉంది. ఈ క్రమంలోనే నార్త్‌జోన్ ప్లేయర్లనుంచి దరఖాస్తులు తీసుకున్నారు. వీరిలో షార్ట్‌లిస్ట్ అయిన వారిని ఇంటర్వ్యూచయేసేందుకు క్రికెట్ అడ్వయిజరీ కమిటీ రెడీ అయింది.జట్టు మేనేజ్‌మెంట్‌తో అభిప్రాయభేదాలు వస్తే వాళ్లముందు ధైర్యంగా నిలబడే వ్యక్తిని ఎంచుకోవాలని సిఎసి అనుకుంటున్నట్లు బిసిసిఐ వర్గాలు చెపుతున్నాయి. ఈక్రమంలోనే భారత్ తరపున మంచి రికార్డు ఉన్న అజిత్ అగార్కర్‌పేరు బయటకు వచ్చింది. అంతర్జాతీయ కెరీర్‌లోభారత్ తరపున ఎన్నో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడిన అగార్కర్ 2007లో టి20 ప్రపంచకప్ గెలిచిన జట్టులోసభ్యుడు. గతంలోకూడా అగార్కర్‌కు ఈ పదవి దక్కుతుందని వార్తలొచ్చాయి. కానీ ఈ సారి దాదాపుగా ఖరారయిపోయిందని టాక్.మరికొన్ని వారాల్లోనే చీఫ్ సెలక్టర్‌పదవిలో అగార్కర్‌బాధ్యతలు స్వీకరిస్తాడని సమాచారం.

వన్డేవరల్డ్‌కప్‌పై గంగూలీ ఆసక్తికరపోస్ట్

న్యూఢిల్లీ: భారత్‌లో వన్డే వరల్డ్‌కప్ జరుగనున్న నేపథ్యంలో బిసిసిఐ మాజీ బాస్ సౌరభ్ గంగూలీ ఉద్వేగభరిత పోస్టుపెట్టాడు. కరోనాకారణంగా తాను ఫీఫ్‌గా ఉన్న కాలంలో ప్రపంచకప్ నిర్వహించలేకపోయానని, ఈ వరల్డ్ కప్ ఎంత గొప్పగా ఉంటుందని ఆసక్తిగా ఉన్నట్లు చెప్పాడు. అద్భుతమైన వేదికలు చక్కగా కేటాయించారని ఇన్ని వేదికలు ఉన్నాయని మరేదేశం కూడా గర్వంగా చెప్పుకోలేదన్నాడు. అలాగే ప్రపంచం మొత్తం గుర్తుంచుకునేవిధంగా ఈ టోర్నీని బిసిసిఐ నిర్వహిస్తోందన్న ఆశాభావం వ్యక్తంచేసాడు. ప్రపంచం మరిచిపోలేనంతగొప్పగా బిసిసిఐ ఈ టోర్నీ నిర్వహిస్తుంది. బిసిసిఐ జైషా, రోజర్‌బిన్నీ అందరికీ కంగ్రాట్స్ అని గంగూలీ ట్వీట్‌చేసాడు. గంగూలీ అధ్యక్షుడుగా ఉన్నపుడు 2021 టి20 క్రికెట్‌వరల్డ్‌కప్‌ను భారత్‌లోనిర్వహించాలని అనుకున్నారని కానీ కరోనాకారణంగా ఈ టోర్నీని యుఎఇకి తరలించాల్సి వచ్చింది.

బట్లర్‌కోసం రాజస్థాన్ భారీ ఆఫర్!

జైపూర్: ఐపిఎల్ స్టార్ జోస్ బట్లర్‌కోసం రాజస్థాన్ రాయల్స్ ఫ్రాంచైజీ బంపర్ ఆఫర్ ఇచ్చేందుకు రెడీ అవుతోంది. గ్లోబల్‌క్రికెట్‌లో ఆతడినితమ ఫ్రాంచైజీకి రాబట్టుకోవాలని ప్లాన్‌చేస్తోంది. రాజస్థాన్ రాయల్స్‌కు ఆడే బట్లర్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో పార్ల్ రాయల్స్‌కు ఆడుతున్నాడు. అయితే కరీబియన్‌ప్రీమియర్‌లీగ్‌లో మాత్రం బార్బడోస్ రాయల్స్‌కు ఆడటం లేదు. అందుకోసం ఒక భారీ డీల్‌ను తయారుచేసి మొత్తం రాజస్థాన్ రాయల్స్‌కు కట్టిపడేయాలనిచూస్తోంది. ఇంకా బట్లర్‌ముందు ఈ ఆఫర్ ఉంచలేదు. అదే సమయంలో వైట్‌బాల్‌క్రికెట్‌లో చాలా కెరీర్ ఉన్న బట్లర్ ఈ డీల్‌కు సమ్మతిస్తాడా అన్నది ప్రశ్నగా ఉంది. రాజస్థాన్‌తోనే కాకుండా ముంబయి ఇండియన్స్ ఫ్రాంచైజీకూడా ఇలాంటి ఒక ఆఫర్‌రెడీచేసింది. ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ జోఫ్రా ఆర్చర్‌కు దీన్ని ఇవ్వాలని అనుకుంది. ప్రస్తుతం ఆర్చర్ ఐపిఎల్‌లో ముంబయి ఇండియన్స్ సౌతాఫ్రికా టి20 లీగ్‌లో ఎంఐ కేప్‌టౌన్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ డీల్ ఒప్పుకుంటే ఆర్చర్ మిగతా లీగ్‌లు కూడా ఆడే ఛాన్స్ ఉంటుంది. ఐఎల్‌టి20, ఎంఎల్‌సి వంటి లీగ్స్‌లో ముంబయి తరపున ఆడాలి. అయితే అందుకోసం తమ దేశ క్రికెట్ బోర్డుతో జాతీయ కాంట్రాక్టుకూడా వదులుకోవాలి. అందువల్లనే ఇసిబి ఇపుడు జాతీయ కాంట్రాక్టుల కాలపరిమితిని పెంచేయోచనలో ఉంది.

ఆటగాళ్లకు నాలుగేళ్లపాటు నేషనల్ కాంట్రాక్టు ఇవ్వడం, వారి జీతభత్యాలు భారీగా పెంచడంద్వారా తమ ప్లేయర్లు ఫ్రాంచైజీ క్రికెట్ ఆడకుండాచేసేందుకు ఈసీబీ ప్రయత్నిస్తోంది. బట్లర్, ఆర్చర్ మాత్రమేకాకుండా లియామ్ లివింగ్‌స్టోన్, శామ్‌కర్రన్ వంటి కీలకప్లేయర్లకు కూడా ఇలాంటి ఆఫర్లు ఇచ్చేందుకు ఫ్రాంచైజీలు సిద్ధంగా ఉన్నాయి.

యాషెస్ రెండోటెస్ట్

స్మిత్ సెంచరీ..416 పరుగులకు ఆసీస్ ఆలౌట్!

లండన్: యాషెస్ సిరీస్‌లోభాగంగా లార్డ్స్‌వేదికగా జరుగుతున్న రెండో టెస్టులో ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 416 పరుగులకు ఆలౌట్ అయింది. స్టీవ్‌స్మిత్ 110పరుగులతో సెంచరీ చేయగా ట్రావిస్‌హెడ్ 77, డేవిడ్ వార్నర్ 66 పరుగులుచేసారు. 339/5 ఓవర్‌నైట్ స్కోరుతో రెండోరోజు ఆటను ప్రారంభించిన ఆసీస్ తొలి సెషన్‌లోనే తమ పోరాటాన్ని ముగించింది. రెండో రోజు ఆట ప్రారంభం అయిన కాసేపటికే అలెక్స్ కేరీ వెనుదిరిగాడు. తర్వాత స్టార్క్ కూడా ఆరుపరుగులుచేసి ఔట్ అయ్యాడు. ఈ దశలో కమిన్స్ స్మిత్‌కు జతకలిసాడు. ఇద్దరూ కలిసి 8వ వికెట్‌కు 35పరుగులుజోడించి జట్టుస్కోరును 400 దాటించారు. ఈ దశలో స్మిత్ టెస్టుల్లో 32వ సెంచరీ మార్కును సాధించాడు. తర్వాత కాసేపటికే స్మిత్ ఔట్ కావడం, తర్వాత ఇంగ్లండ్ బౌలర్లు టెయిలెండర్ల పనికానిచ్చారు. ఇంగ్లండ్ బౌలర్లలో జోష్‌టంగ్, ఓలి రాబిన్సన్‌లు చెరో మూడు వికెట్లు తీస్తే జోరూట్ రెండు, ఆండర్సన్, బ్రాడ్‌లు ఒక్కోటిచొప్పున వికెట్లు పడేసారు. తర్వాత తొలి ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ వికెట్ నష్టానికి 145 పరుగులుచేసింది. జట్టు విజయానికి 271 పరుగులు దాటాల్సి ఉంటుంది.

వర్క్‌ఫ్రం ఆఫీస్‌పై ఇన్ఫోసిస్ ప్రత్యేకత: సిఇఒ

ముంబై, జూన్ 29: వర్క్ ఫ్రం ఆఫీస్ విధానంపై ఇన్ఫోసిస్ సిఇఒ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా ఆఫీస్ నుంచి పనిచేసేలా వారికి అనువైన అవకాశాన్ని కంపెనీ కల్పిస్తోందని, అయితే తమ క్లయింట్లలో కొందరు వారి ప్రాజెక్ట్‌లను ఆఫీస్ నుంచే నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారని తాజాగా పేర్కొన్నారు. ఇన్ఫోసిస్ 42వ వార్షిక సర్వసభ్య సమావేశంలో షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ సలీల్ పరేఖ్ స్పందిస్తూ, భవిష్యత్తులో మరింత సామాజిక మూలధనం అవసరమని, కొత్త విషయాలు నేర్చుకునేందుకు, శిక్షణ మొదలైన

వాటి కోసం ఒకరితో ఒకరు కనెక్ట్ అవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. 'మేము ఉద్యోగులకు అనువైన విధానాన్ని అమలు చేస్తున్నాం. ఉద్యోగులు ఇంటి నుంచి లేదా హైబ్రిడ్ విధానంలో పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉన్నారని విశ్వసిస్తున్నాం. క్లయింట్‌లకు అవసరం అయినప్పుడు మాకు క్యాంపస్‌లో పనిచేసే ఉద్యోగులు ఉన్నారు. దీర్ఘకాలిక ప్రాతిపదికన సామాజిక అనుసంధానం, బృందంగా పని చేయాల్సినచోట ఆ మేరకు పనిచేసే ఉద్యోగులు ఉంటారు' అని సిఇఒ పరేఖ్ అన్నారు. సిఇఒ పరేఖ్ అభిప్రాయాలను ఇన్ఫోసిస్ ప్రతిధ్వనిస్తోందని ఇన్ఫోసిస్ చీఫ్ ఫైనాన్షియల్ ఆఫీసర్ నిలంజన్ రాయ్ అన్నారు ఉద్యోగులు కొన్నిరోజుల పాటు ఆఫీస్‌కు వచ్చి పని చేసేలా ప్రోత్సహిస్తున్నాం. ఇది సామాజిక మూలధనాన్ని పెంచుతుందని నమ్ముతున్నాం. వర్క్ ఫ్రం ఆఫీస్ అన్నది మా క్లయింట్ అవసరాలపై ఆధారపడి ఉంటుంది. క్లయింట్లు పట్టుబట్టినట్లయితే ఉద్యోగులు ఆఫీస్‌కు వచ్చి పనిచేయాల్సి ఉంటుంది అని వివరించారు. దక్షిణఅమెరికా, మిడ్‌లీస్ట్ ప్రాంతాల్లో వ్యాపారం గురించి మరొక షేర్‌హోల్డర్ అడిగిన ప్రశ్నకు పరేఖ్ బదులిస్తూ, ఇన్ఫోసిస్ ఆ రెండు ప్రాంతాలలో ఉనికిని కలిగి ఉందని, అయితే ఆదాయంలో వాటివాటా చాలా తక్కువగా ఉందని చెప్పారు. కాగా ఇన్ఫోసిస్‌లో ప్రపంచ వ్యాప్తంగా దాదాపు 3.4లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు.

యుబిఎస్‌లో భారీ లేఆఫ్స్!

వాషింగ్టన్, జూన్ 29: ఈ యేడాది ఉద్యోగులకు కలిసిరాలేదు. ఎక్కడ చూసినా లేఆఫ్స్ అనే మాటే వినిపిస్తోంది. ఇటీవల ఏర్పడిన బ్యాంకింగ్ సంక్షోభం వల్ల కుప్పకూలిన క్రెడిట్ సూయిస్‌ను యుబిఎస్ గ్రూప్ టేకోవర్ చేసిన విషయం విదితమే. ఈ డీల్ ప్రభావం యుబిఎస్ గ్రూప్ భావిస్తున్నట్లు కూడా వెల్లడించింది. ఈ నిర్ణయం వల్ల లండన్, న్యూయార్క్, ఆసియాలోని క్రెడిట్‌సూయిస్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకుకు సంబంధించిన బ్యాంకర్లు, వ్యాపారులు, సహాయక సిబ్బంది ప్రభావితమవుతారని నివేదిక పేర్కొంది. దాదాపు అన్ని కార్యకలాపాలు ప్రమాదంలో పడతాయని తెలిపింది. క్రెడిట్ సూయిస్‌లో ప్రస్తుతం 45వేల మంది పనిచేస్తున్నారు. కాగా ఈ మొత్తం హెడ్ కౌంట్‌ను 30 శాతానికి లేదా 35వేల మందిని తగ్గించాలని యుబిఎస్ భావిస్తున్నట్లు సమాచారం. కేవలం రెండు బ్యాంకుల స్విస్ దేశీయ వ్యాపారాలను విలీనం చేస్తే దాదాపు 10వేల ఉద్యోగాలు కోతకు గురవుతాయని తెలుస్తోంది. ఈ విషయంపై వ్యాఖ్యానించడానికి యుబిఎస్ నిరాకరించింది. ఆస్ట్రేలియా, చైనాల నుంచి ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకర్లు తగ్గడంతో వచ్చే నెల నుంచి క్రెడిట్ సూయిస్‌లో ఈ విభాగానికి సంబంధించి సిబ్బందినియుబిఎస్ తగ్గించనున్నట్లు కూడా తెలిపింది. యుబిఎస్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ సెర్గియో ఎర్మోట్టి కూడా క్రెడిట్ సూయిస్సే స్వాధీనం అనంతరం ఉద్యోగాల కోతల గురించి స్పందించారు. కొన్ని బాధాకరమైన నిర్ణయాలు తప్పవని హెచ్చరించారు. అయితే ఎంత మందిని తొలగిస్తారు అనే గణాంకాలు మాత్రం వెల్లడించలేదు.

గుజరాత్‌కు మైక్రాన్ టెక్నాలజీస్

గాంధీనగర్, జూన్ 29: ప్రపంచంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో ఒకటిగా ఉన్న భారత్ కొత్త రంగాల్లోకి విస్తరించాలని ప్లాన్ చేస్తోంది. ప్రపంచ అవసరాలకు అవసరమైన ఉత్పత్తులను మేక్ ఇన్ ఇండియాకింద జరిగేలా చేసేందుకు ముమ్మర ప్రయత్నాలుచేస్తోంది. తాజాగా భారత దేశపు మొట్టమొదటి సెమీకండక్టర్ చిప్‌లతయారీ యూనిట్‌ను ఏర్పాటు చేసేందుకు మైక్రోన్ టెక్నాలజీతో గుజరాత్ ప్రభుత్వం మధ్య ఒప్పందం జరిగింది. ఒప్పందం ప్రకారం ఫ్యాక్టరీని గుజరాత్‌లోని సనంద్‌లో ఏర్పాటుచేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. దీనికింద కంపెనీ దేశంలో రూ.22,540 కోట్లు లేదా 2.75బిలియన్ డాలర్లను పెట్టుబడిగా పెట్టాలని నిర్ణయించింది. కేంద్ర ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ సమక్షంలో మెగా పెట్టుబడి ఒప్పందం జరిగింది. ఇందులో మైక్రాన్ భారతప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయానికి 50% ఆర్థిక సహాయాన్ని అందుకోనుంది. అలాగే ఒప్పందం ప్రకారం గుజరాత్ ప్రభుత్వం నుంచి మొత్తం ప్రాజెక్ట్ వ్యయంలో 20% ప్రోత్సాహకాలను పొందుతుందని వెల్లడైంది. ప్రపంచంలో అతిపెద్ద జనాభాతో కూడిన భారత మార్కెట్ భారత్ సెమీ కండక్టర్‌చిప్‌ల దిగుమతిపై ఆధారపడి ఉన్నందున తయారీ రంగం వృద్ధి చెంది డిమాండ్ పెరుగుతుందని భావిస్తున్నారు. దేశంలో మైక్రాన్‌పెట్టుబడి సెమీకండక్టర్ ఉత్పత్తిలో గ్లోబల్ హబ్‌గా మారాలనే భారత ఆశయాలను సుస్థిరం చేయనుంది. అమెరికా-చైనాల మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలతో కంపెనీలు తమ కార్య కలాపాలను చైనా నుంచి ఇతర సురక్షితమైన దేశాలకు తరలిస్తున్నాయి. ఇది ఇండియాకు కలిసొస్తోంది.

కళతప్పిన బులియన్ మార్కెట్

ముంబై, జూన్ 29: దేశంలో బంగారం ధరలు గతంలో ఎన్నడూ లేనంత వేగంగా పడిపోతున్నాయి. అయితే రేట్లు తగ్గుతున్నప్పటికీ డిమాండ్ మాత్రం పెరగడం లేదని వ్యాపార వర్గాలు చెబుతున్నాయి. గత కొన్ని రోజులుగా పడిపోతున్న పసిడి ధరలు, గురువారం కూడా అదే ధోరణిని కొనసాగించాయి. ఈ క్రమంలో 10గ్రాముల 22 క్యారెట్ల పసిడి ధర రూ.200 తగ్గింది. 24 క్యారెట్లు రూ.210 మేర తగ్గింది. 22 క్యారెట్ల 10 గ్రాముల ధర చెన్నైలో రూ.54,370, ముంబైలో రూ.53,850, ఢిల్లీలో రూ.54వేలు, కోల్‌కతాలో రూ.53,850, బెంగళూరులో రూ.53,850, వడోదరలో రూ.53,900, జైపూర్‌లో రూ.54 వేలు, మధురైలో రూ.54,370, పాట్నాలో రూ.53,900, నాసిక్‌లో రూ.53,880గా ఉన్నాయి. విజయవాడ, విశాఖపట్నంలలో రూ.53,850 గా ఉండగా, 24 క్యారెట్లు 10 గ్రాములు చెన్నైలో రూ.59,300, ముంబైలో రూ.58,750, ఢిల్లీలో 58,900 రూపాయలు, కోల్‌కతాలో 58,750 రూపాయలు, బెంగళూరులో రూ.58,750, వడోదరలో రూ.58,800, జైపూర్‌లో రూ.58,900, మధురైలో రూ.59,300, పాట్నాలో రూ.58,800, నాసిక్‌లో రూ.58,750గా, విజయవాడ, విశాఖపట్నంలలో రూ.58,750గా కొనసాగుతున్నాయి. అదేవిధంగా దేశంలో కిలో వెండి ధర రూ.71,900గా కొనసాగుతోంది.

ఐపిఒ లిస్టింగ్ రూల్స్ మార్చేసిన సెబి..

ముంబై, జూన్ 29: భారతీయ స్టాక్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి, ముంబై స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో ఐపిఒలను జారీచేసే కంపెనీల లిస్టింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని నిర్ణయించింది. ప్రస్తుతం కొనసాగుతున్న 6 రోజుల లిస్టింగ్ ప్రక్రియను మూడు రోజులకు తగ్గించేందుకు ఆమోదం తెలిపింది. సెబి ప్రకటించిన టిప్లస్3 రోజుల ప్రక్రియను రెండు దశల్లో అమలు చేయబడనుంది. కొత్త ఐపిఒ లిస్టింగ్ ప్రక్రియ సెప్టెంబర్ 1, 2023న లేదా ఆ తర్వాత రానున్న అన్ని ఐపిఒల కోసం కంపెనీలు 3 రోజుల నుంచి 6 రోజుల మధ్య ఎంచుకోవడానికి అవకాశం ఉంటుంది. మే నెలలోనే సెబి అధ్యయన నివేదిక పేరుతో ఐపిఒ లిస్టింగ్ వ్యవధిని టిప్లస్6 రోజుల నుంచి టిప్లస్3కి తగ్గించాలని నిర్ణయించింది. ఈ మార్పు కంపెనీలతో పాటు ఇన్వెస్టర్లకు కూడా మేలు చేస్తుందని సెబి అభిప్రాయపడుతోంది. గత కొన్ని సంవత్సరాలుగా సెబి దేశంలోని ఐపిఒ ఫ్రేమ్‌వర్క్, కంపెనీలు ఐపిఒ అప్లై కోసం ఫైలింగ్, డ్రాఫ్ట్ రెడ్ హెరింగ్ ప్రాస్పెక్టస్ ప్రక్రియను క్రమబద్ధీకరించడానికి చర్యలు తీసుకుంటోంది.

కోటక్ మహీంద్రా బ్యాంకు రూపే క్రెడిట్ కార్డులు!

న్యూఢిల్లీ, జూన్ 29: ప్రైవేట్ రంగ కోటక్ మహీంద్రా బ్యాంకు తన క్రెడిట్ కార్డు వినియోగదారులకు కొత్తగా రూపే కార్డులను తీసుకొచ్చింది. దీనికోసం నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ (ఎన్‌పిసిఐ)తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ ఒప్పందం ద్వారా వినియోగదారులు రూపే క్రెడిట్ కార్డులను యుపిఐ యాప్‌లలో వాడుకోవచ్చని ప్రకటించాయి. కోటక్ రూపే క్రెడిట్ కార్డులను యుపిఐకి అనుసంధానం చేయడం ద్వారా భౌతికంగా కార్డును వెంట తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదని కోటక్ మహీంద్రా బ్యాంకు వెల్లడించింది. క్యూఆర్ కోడ్, పిఒఎస్ పరికరాల వద్ద క్రెడిట్ కార్డు నుంచి లావాదేవీలను నిర్వహించవచ్చని, ఇ-కామర్స్ లావాదేవీలకోసం కూడా వాడుకోవచ్చని తెలిపింది. యుపిఐ చెల్లింపులకు రివార్డు పాయింట్లు, 50 రోజుల వరకు వడ్డీ లేకుండా వినియోగించవచ్చని వివరించింది. ఈ రూపే క్రెడిట్‌కార్డులను ఫోన్‌పే, గూగుల్ పే, భీమ్, మొబిక్విక్ వంటి యాప్‌లలో ఉపయోగించవచ్చు. కాగా రూపేకార్డులను యుపిఐతో అనుసంధానం చేసుకునే సదుపాయాన్ని వివిధ బ్యాంకులు అందుబాటులోకి తీసుకొచ్చాయి.

వాణిజ్యం

షావోమికి చుక్కలు చూపిస్తున్న భారత్

వాషింగ్టన్, జూన్ 29: చైనాకు చెందిన దిగ్గజ మొబైల్ ఉత్పత్తుల సంస్థ షావోమీ గత కొంత కాలంగా భారత్‌లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఇడి కేసులతో పాటు, మార్కెట్ షేరు కూడా పడిపోవడంతో షావోమీ ఇండియా సంస్థలో మార్పులకు సిద్ధమైంది. దీనిలో భాగంగానే భారీగా లేఆఫ్‌లు విధిస్తోంది. తన కంపెనీలో ఉద్యోగుల సంఖ్యను 1000 దిగువకు తీసుకొచ్చేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టింది. ఈ యేడాది ఆరంభం నాటికి షావోమీ ఇండియాలో దాదాపు 1400-1500మంది ఉద్యోగులున్నారు. ఇటీవల ఇందులో 30 మందిని కంపెనీ తొలగించింది. రానున్న రోజుల్లో మరింత మందికి పింక్

స్లిప్‌లు అందేఅవకాశాలున్నట్లు తెలుస్తోంది. సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా ఉద్యోగుల సంఖ్యను 1000దిగువకు తీసుకు రావాలని ప్రయత్నిస్తోంది. దీనిపై షావోమీ అధికార ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ, ఇతరకంపెనీల మాదిరిగానే సంస్థ మార్కెట్ స్థితి, వ్యాపార అంచనాల ఆధారంగా ఉద్యోగుల సంఖ్యపై మేం నిర్ణయాలు తీసుకుంటున్నాం. మాకు సిబ్బంది అవసరమైనప్పుడు తప్పకుండా మళ్లీ నియామకాలు చేపడుతాం' అని చెప్పినట్లు ఒక నివేదిక వెల